సంపుటము – V
నెం. 2

11 సెప్టెంబరు, 1996
బుధవారము,
(శక. సం. 1918)
భాద్ర. –20)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయసూచిక

		పేజీ.నెం.
1.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. ..	123
2.	స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు. ..	147
3.	జీరోఅవర్. ..	161
4.	అర్జీల సమర్పణ. ..	169
5.	ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయము : ..	170
	మెదక్‌జిల్లాలో ప్రయివేటు బస్సులు, జీపులు, ఇతర వాహనములవల్ల జరిగిన వివిధ రోడ్డు ప్రమాదాలలో మరణించిన వ్యక్తులపై ఆధారపడిన వారికి నష్టపరిహారాన్ని ఇచ్చుట గూర్చి.	
6.	సభాసమక్షములో ఉంచిన పత్రములు. ..	173
7.	1996–97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన: (ఐదవరోజు) ..	174
	1. అభ్యర్థన నెం. XX – వైద్య ఆరోగ్య సేవలు (ప్రవేశపెట్టబడినది) (తరువాయి మూడవ కవరులో)	

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1997

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉపసభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి
		శ్రీ ఎం. రాజయ్య
		శ్రీమతి వై. సీతాదేవి
		శ్రీ జి. అప్పల సూర్యనారాయణ
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి. సుబ్బారావు
		శ్రీ ఎస్.డి. కమలాకర్
ఉప కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ ఎమ్.వెచ్. కేశవరావు
		శ్రీ కె. తుల్జానందసింగ్
		శ్రీ అహమద్ అతావుల్లా
		శ్రీమతి టి. అంజనీబాయి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఎన్. సువర్ణరాజు
		శ్రీ ఖాజామొయినుద్దీన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి
		శ్రీ ఆర్. అంజయ్య
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
		శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
లా రిపోర్టర్	:	శ్రీ పి. కాశిరాజు

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న 2364 (2) ను సభ్యుని కోరిక మేరకు వాయిదా వేస్తున్నాను.

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

పోలీసు వ్యవస్థ పునర్ వ్యవస్థీకరణ

122.

*2808–సర్వశ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం), కె. రామకృష్ణ (అనంతపూర్), కె. బిక్షం (బూర్గంపహాడ్), జి. మల్లేష్ (అసీఫాబాద్), ఎం. ఆంజనేయులు (పెందుర్తి):– హోంశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మానవహక్కుల సంఘం చేసిన సూచనమేరకు పోలీసు శిక్షణా పాఠ్యప్రణాళికలో పౌరహక్కులను చేర్చాలని నిర్ణయించడం జరిగినదా;

(ఆ) రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను పునర్వ్యవస్థీకరించుటకై ప్రతిపాదనలేమైనా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవా; అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

హోం శాఖమంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):– (అ) అవునండి.

(ఆ) లేదండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, చాలా ముఖ్యమైన ప్రశ్న కాబట్టి మంత్రిగారు చాలా తేలికగా అవునండి, లేదండి అని సమాధానం ఇచ్చారు. పౌర హక్కులు అంటే మానవుడికి జీవించే హక్కు ఎక్కడియినా వున్నది. సగౌరవంగా జీవించే హక్కు వున్నది. దానిని కాల రాయడానికి ఫైరింగ్స్, లేకపోతే ఎన్‌కౌంటర్, థర్డ్ డిగ్రీ మెథడ్స్ ఇలాంటివి అప్పుడే చేస్తున్న పరిస్థితి ఇప్పుడు పోలీసు వ్యవస్థలో వున్నది. మానవహక్కుల సంఘం కొన్ని రెకమెండేషన్స్ చేసింది. ఇప్పుడు పోలీసు శిక్షణ పాఠ్యాంశాలలో.

* An astirisk before the name indicates confirmation by the Member.

పౌరహక్కులు కాపాడడం కోసం సిలబస్ పెట్టామన్నారు· ఆ సిలబస్‌లో ప్రధానమైన అంశాలు ఏమిటి? పోలీసులు కూడా మానవులే· వాళ్ళ మీద ఎలాంటి దురుద్దేశ్యం లేదు· దురదృష్టవశాత్తు సమాజంలో ఒక రకమైన అభిప్రాయం వున్నది· ప్రతీ దానికి, ఏ ఇష్యూ వచ్చినా ఎ·పి·ఎస్·పి· కానీ లేకపోతే సి·ఆర్·పి· కానీ, మరొకరు కానీ, స్పెషల్ ట్రయినింగ్ పొందిన వాళ్ళను బయటకు తీసుకువచ్చి బజారులో పెడుతున్నారు· ఇలా గాకుండా పోలీసు స్టేషన్‌కు, ప్రజలు వెళ్ళితే వారిని సగౌరవంగా సాదరంగా కూర్చోబెట్టి కంప్లయింట్ తీసుకునే పరిస్థితుల వైపు ప్రయాణం చేయడం కోసం వ్యవస్థలో వ్యవస్థాపరమైన మార్పులు ఏమయినా తీసుకువస్తారా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, మానవహక్కుల సంఘం యాక్ట్ 1993వ సంవత్సరంలో వచ్చింది· యాక్ట్ ప్రకారం అయితేనేమి, సంఘం చేసిన రెకమెండేషన్స్ ప్రకారం అయితే ఏమి ఇక్కడ మనకు ఇన్ సర్వీసెస్ కోర్సులు, ఇండక్షన్ కోర్సులు మానవహక్కుల సంఘం కోర్సులలో ఇంక్లూడ్ చేసిన విషయం వారు చెప్పినట్లుగా వాస్తవం· అదేవిధంగా ఆ సంఘం రెకమెండ్ చేసినవి 21 వున్నాయి· అవి చదవమంటే చదువుతాను·

మిస్టర్ స్పీకర్:– టేబుల్ మీద పెట్టండి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ప్రధానమైనవి చదవమనండి·

Sri A. Madhava Reddy:- In service course, induction course, human rights course, international human rights instruction, obligation of the Government and responsibilities of police, human rights and constitutional provisions in 3 and 4 of the constitution, violation of human rights by police and other connected Government agencies, court guidelines on the use of handcuffs, torture and rape, human rights and enforcement, anti-terrorist law, complainsts of violance, mechanism for investigation, enquiry at D.S.P. level, etc. ఇవన్నీ కూడా కొత్తగా ట్రయినింగ్ పొందే వాళ్ళ దగ్గర అయితే ఏమీ, అదే గాకుండా ఇన్ సర్వీసులో వున్న వాళ్ళందరికీ కూడా ఈ కోర్సులు ఇన్‌క్లూడ్ చేశాము· వాళ్ళకు ట్రయినింగ్ కూడా యివ్వడం జరుగుతుంది· గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఈ రోజులలో కష్టడీ డెత్ కానీ, డెత్ ఎన్‌కౌంటర్స్ కానీ, పోలీసు వాళ్ళ చేతులలో ఎవ్వరయినా తనివి పోయినా ఎప్పటికప్పుడు మానవహక్కుల కమీషన్‌కు ఆ విషయాలు వెంటనే తెలియజేస్తున్నాము· వీడియో, కెమరా తీసి కూడా అవన్నీ చంపించడం జరుగుతుంది· అదేవిధంగా కస్టోడియన్, వయలెన్స్ నివారణ చర్యలు ఈ రోజు కొన్ని వర్కషాప్స్ ద్వారా నిర్వహిస్తున్నాము· రేంజ్ లెవల్‌లో, ఇంతవరకు కాకినాడ, ఏలూరు రేంజ్‌లో ఒక వర్కషాప్ నిర్వహించాము· అదేవిధంగా గుంటూరు రేంజ్‌లో కూడా నిర్వహించాము· ఇవ్వరు రేంజ్

లోపల వున్న ఆఫీసర్స్‌ను అందరిని పిలిచి ఈ విధంగా ఈ రోజు కన్వోడియన్ డెత్స్ అంటే వాస్తవానికి ఏదయితే తప్పులు చేశారో అవన్నీ కూడా తగ్గించి శాస్త్రీయ పద్ధతుల్లో సమాచారం వాళ్ల దగ్గర నుంచి తీసుకొని న్యాయం చేయాలనే ఆలోచనతోటి కన్వోడియన్ డెత్స్, వయలెన్స్, డెత్ ఇవన్నీ నివారించడం కోసం ఈ రోజు వర్క్‌షాప్స్ నిర్వహించడం జరుగుతున్నది· మరి కోర్సులలో కూడా ఇవన్నీ ప్రవేశపెట్టడం జరిగిందని ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్రేకల్):– అధ్యక్షా, మంత్రిగారు ఒక వైపు మానవ హక్కుల కమీషన్ అని చెప్పి ఈ అంశాలన్నీ చెప్పారు· ఇప్పటికీ కూడా మనం మధ్య యుగాల నాటి పద్ధతులనే నేరస్థుల మీద అనుసరిస్తున్నాము· పశువులను కొట్టినట్లు కొట్టి పద్ధతిలో వాళ్లను చిత్రహింసలుపెట్టి పద్ధతిని నివారించడానికి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు ఏమిటి? అసలు నేరస్థులు వున్నా కూడా వాళ్ల దగ్గర డబ్బులు తిని వదిలివేసి, నేరస్థుడు కాని వాడిని కొట్టి పద్ధతి ఇప్పుడు ప్రధానంగా వున్నది· దానిని ఆపడానికి ఇంతవరకు ఏమి ప్రయత్నం చేశారు? ఇలాంటివి జరిగిన చోట ఏమి చర్యలు తీసుకున్నారు? ఇలాంటి సంఘటనలు ఎన్ని జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– నేను చెప్పాను సర్· లాకప్ డెత్స్ విషయానికి వచ్చినప్పుడు ఏదయినా ఇన్సిడెంట్ జరిగిన సందర్భంలో నేరస్థులను పట్టుకొచ్చినప్పుడు థర్డ్ డిగ్రీ మెథడ్స్ ఏ మాత్రం అవలంభించకుండా శాస్త్రీయ పద్ధతులలో విషయాలను రాబట్టాలనే ఆలోచనతోటి ఈ రోజు అక్కడ వర్క్‌షాప్స్‌ను కూడా మేము కండక్ట్ చేయడం జరుగుతున్నది అదేగాకుండా ఈ మధ్యన కొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నాము· ఒక్కొక్క నిందితుని తీసుకువచ్చి వారం రోజులు, 10 రోజులు అక్కడ లాకప్‌లో పెట్టడం, హింసించడం ఇవన్నీ జరుగుతున్నాయనే· ఆలోచనతోటి, ఇలాంటివి కొన్ని దృష్టికి వచ్చిన సందర్భంలో ఇన్‌స్పెక్షన్స్, సర్‌ప్రైజ్ విజిట్స్ కూడా పెట్టాము· రికార్డ్స్ మెయింటైన్ చేయడం కోసం, నిందితులను పట్టుకొచ్చి వేధించే సంఘటనలను నివారించడం కోసం ప్రతి నెల డి·ఎస్·పి· రెండు పోలీసు స్టేషన్స్‌ను సర్‌ప్రైజ్ విజిట్ చేస్తారు· అదేవిధంగా డి·ఐ·జి· సర్‌ప్రైజ్ విజిట్ చేసినట్లయితే అన్నీ నివారించడానికి అవకాశాలు వుంటాయనే ఆలోచనతోటి ఈ వర్క్‌షాప్స్‌తో పాటు సర్‌ప్రైజ్ విజిట్స్, ఇన్‌స్పెక్షన్స్ ఇంకా కొన్ని అదనంగా తీసుకోవడం జరుగుతున్నదని కూడా ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను·

శ్రీ ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్):– ఇది నిజంగా అందరిని ఆందోళనపరిచే విషయం· రాజధాని మొదలుకొని కుగ్రామం వరకు మంత్రిగారు ఎప్పుడయినా విజిట్ చేస్తే తెలుస్తుంది· ఏ పోలీసు స్టేషన్‌కు వెళ్లినా లోపల లాకప్ రూములు వుంటాయి· ఫ్యాటి నిర్వహణ సక్రమంగా లేదు· నిందితుడిని అనుమానం మీద కానీ లేకపోతే ఇంకోరకంగా తీసుకువస్తే చట్టప్రకారంగా 24 గంటలకంటే ఎక్కువ వుంచకూడదు· కొన్ని, కొన్ని సందర్భాలలో ఏ నేరం చేయకపోయినా నెలల తరబడి అలా వుంచడం తరువాత లాకప్ డెత్ జరగడం జరుగుతున్నది· ఈ మధ్యకాలంలో పోలీసు వ్యవస్థ గురించి, ఒక ముఖ్యమంత్రి వస్తే, ఒక పరిపాలన వున్నా కూడా ఏదో పోలీసు వ్యవస్థను మార్చాలని ఎన్నో చర్చలు

చేసుకున్నాము. ఇప్పటికి కూడా థర్డ్ గ్రేడ్ మెథడ్స్ గురించి చెప్పడానికి కూడా వీలులేదు. కొన్ని, కొన్ని సందర్భాలలో అవి సభలో మాట్లాడుకోడానికి కూడా వీలు లేని శిక్షలు వేస్తున్నారు. కంట్రోల్ రూమ్ దగ్గరకు వెళ్ళి చూస్తే ఎన్నో వాహనాలు శిథిలం అయిపోయి వున్నాయి. వీటి విషయం గురించి పట్టించుకునే వారే లేరు. మనం ఇప్పుడు 21వ సెంచరీలో వున్నాము. అందుచేత ప్రభుత్వం ఏ మెథడ్స్ అవలంభిస్తుందనే మాట స్పష్టంగా చెప్పకుంటే, మానవహక్కుల కమీషన్ చేసిన సూచనలను అయిన అమలుచేయండి కానీ ఇప్పుడున్న పద్ధతిని మార్చడానికి వెంటనే ఏమీ నిర్ణయం తీసుకుంటారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు కోదండరెడ్డిగారు చెప్పిన సంఘటనలు మా దృష్టికి వచ్చాయి. గతంలో లాకప్ డెత్‌లు జరుగుతున్న విషయం వాస్తవమే. అది కాదనడం లేదు. అందుకనే రేంక్ లెవల్‌లో వర్క్‌షాప్స్ నిర్వహిస్తున్న సంగతి చెప్పాను. ముఖ్యంగా సర్‌ప్లైజ్ విజిట్స్ ఇదే కారణంతోటే పెట్టడం జరిగింది. ఇన్‌స్పెక్షన్స్ కూడా పెట్టాము. ఇవన్నీ వర్క్‌షాప్స్‌లో చాలా వివరంగా చర్చించడం జరుగుతున్నది. రెండు రోజులు వర్క్‌షాప్ జరుగుతున్నది. వర్క్‌షాప్స్‌కు ఎక్స్‌పర్ట్స్‌ను, ప్రొఫెసర్స్‌ను పిలిపి వాళ్ళ ద్వారా కొన్ని క్లాసులు కండక్ట్ చేయడం జరుగుతున్నది.

8-40 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, నేరస్థులను శిక్షించవద్దని మేము అనడం లేదు. నేరస్థులను ఏ రకంగా శిక్షిస్తున్నారంటే పశువులకంటే అధ్వాన్నంగా గొడ్డును బాదినట్లు బాదుతున్నారు. థర్డ్ డిగ్రీ ఇంప్లిమెంట్ చేస్తున్నారు. మొసళ్ళను ఎక్కిస్తున్నారు. లాకప్ రూమ్స్ ఎలా వున్నాయంటే మరుగుదొడ్ల కంటే అధ్వాన్నంగా వున్నాయి. వాటిని ఎప్పుడు బాగుచేస్తారు? మానవహక్కుల కమీషన్ ఏ రకంగా సూచన చేసిందో తెలియదు కానీ డి.జి.పి. రిటైర్డ్ రామచంద్రారెడ్డిగారు కూడా ఈ పోలీసు హక్కుల గురించి, వాళ్ళు నిర్వహించే బాధ్యతల గురించి ఒక కమీషన్ రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టును ప్రభుత్వం అమలుపరుస్తుందా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నేను క్లియర్‌గా చెప్పాను. మానవహక్కుల గురించి కమీషన్ వున్నది. వాళ్ళు రెకమెండేషన్స్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన రెకమెండేషన్స్ అన్నీ కూడా అమలుచేస్తున్నాం. ఇన్‌సర్వీసెస్ కానీ, అదేవిధంగా ఇండక్షన్ కోర్సెస్‌లో ఇవన్నీ నిర్వహించడం జరుగుతుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ ప్రకారం వాళ్ళు ఇచ్చే సూచనలు కానీ, వాళ్ళు ఇచ్చే ఆదేశాలు కానీ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్నది. అదేవిధంగా రామచంద్రారెడ్డిగారే కాదు ఎవ్వరయినా మంచి సలహాలు ఇచ్చినప్పుడు మరల డిపార్ట్‌మెంటీను స్క్రీమ్ లైన్ చేయడం కోసం తప్పకుండా సలహాలు తీసుకొంటాము. వాళ్ళు ఇచ్చిన రెకమెండేషన్స్‌ను తప్పకుండా అమలుపరచడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. బద్దం బాల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా లాకప్ రూమ్స్ విషయానికి వచ్చినప్పుడు వాస్తవంగా ఇప్పుడు అనలు పోలీసు స్టేషన్లకు బిల్డింగ్స్ లేనివి కూడా చాలా వున్నాయి. అందుకనే సభ్యులందరిని విజ్ఞప్తి చేశాను.

శ్రీ సిపాచ్· వితల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, మానవహక్కుల కమీషన్ సూచనలు ధిక్కరించిన కేసులు ఏమయినా ప్రభుత్వం దృష్టికి వచ్చాయా? అందులో 24 గంటలు పోలీసు స్టేషన్‌లో వుంచబడిన కేసులు ప్రభుత్వం దృష్టికి వచ్చాయా? ఏ వ్యక్తిని కూడా కోర్టు అనుమతి లేకుండా 24 గంటలు పోలీసు స్టేషన్‌లో వుంచడానికి వీలులేదు· ప్రతి రోజు ఎన్నో కేసులు జరుగుతున్నాయి· ఎంతమంది అధికారుల మీద వ్యక్తిగతంగా చర్య తీసుకున్నారో చెప్పగలరా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– వితల్‌రెడ్డిగారు అడిగిన టోటల్ వివరాలు నా దగ్గర లేవు· అలాంటివి ఏమయినా మా దృష్టికి వచ్చినప్పుడు చర్యలు తీసుకుంటున్నాము· విచారణ చేయిస్తున్నాము· సంబంధిత అధికారుల మీద చర్య తీసుకొంటున్నాము· ఎక్కడ ఎవ్వరిని స్పేర్ చేయడం లేదు·

శ్రీ ఎం· ఆంజనేయులు:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చూస్తే వారి వ్యవస్థ సంతృప్తికరంగా వున్నట్లు కనబడుతున్నది· జాతీయ మానవహక్కుల కమీషన్ వారు చెప్పినవన్నీ అమలుపరుస్తున్నామని చెప్పారు· ఇది వాస్తవం కాదు· రెండవ నివేదిక సిన్ననే పార్లమెంట్‌లో పెట్టారని వారు చెప్పారు· మన దేశంలో పోలీసు సంస్కరణలకు సంబంధించి చాలా కమిటీలు వచ్చాయి· ఈ కమిటీల సంస్కరణలు, మంత్రిగారు చెప్పే సమాధానాలు ఎలా వున్నాయంటే చాలా బాగా సజావుగా వున్నది, మేము చాలా బాగా చేస్తున్నాం అనేవిధంగా వున్నది· ఇక దీనిని అభివృద్ధి చేయడానికి సంస్కరించడానికి మానవహక్కుల కమీషన్ చేసిన సూచనలు, నివేదిక రెండును, పోలీసు సంస్కరణ నివేదిక రెండులో వున్న అంశాలను కానీ వీటనన్నిటిని కూడా చిత్తశుద్ధితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుజరపడం మంచిది· ఇప్పుడు కేంద్రంలోను, రాష్ట్రంలోను ఏ ప్రభుత్వాలు వున్నా వాటికి చిత్తశుద్ధి లేదనేది దీనిలో కనబడుతున్నది· అందుకనే ఇప్పటివరకు ప్రభుత్వం అమలుపరచినవి ఏవో స్పష్టంగా చెప్పడం లేదు· సంస్కరణల నివేదిక రెండులో చెప్పిన సిఫారస్‌లను అన్నిటిని ప్రభుత్వం అమలుపరచడానికి సిద్ధపడుతున్నారా?

శ్రీ సిపాచ్· రాజిరెడ్డి (జనగాం):– అధ్యక్షా, పోలీసు స్టేషన్‌లో ప్రతి కంప్లయింట్‌దారుని డబ్బులు అడుగుతున్నారు· కంప్లయింట్ దగ్గర డబ్బులు తీసుకోకుండా మెటీరియల్ సప్లయి చేస్తారా? క్రైయిమ్ పోలీసు వాళ్లు వసూలు చేసిన వాటిని దొంగతనం పాలయిన వారికి 50 శాతం, లేదా 20 శాతం కూడా యివ్వడం లేదు· వాళ్లకు పూర్తిగా ఇప్పించే కార్యక్రమం తీసుకుంటారా?

మిస్టర్ స్పీకర్:– ఈ క్వశ్చన్ ఇప్పుడు ఎర్మైడ్ కాదు· క్వశ్చన్‌ను అర్థం చేసుకోవాలి· పోలీసు డిమాండ్ వచ్చినప్పుడు మాట్లాడండి·

శ్రీ బి·సి· దివాకరరెడ్డి (తాడిపత్రి):– అధ్యక్షా, మంత్రిగారు 24 గంటల లోపు హాజరు పరుస్తున్నామని చెప్పారు· 24 గంటలు కాదు గదా 24 రోజుల్లో కూడా హాజరు పరచని సంఘటలు మంత్రిగారి అశ్రకే తెలుసు· అధికారులు ఇచ్చినది ఇక్కడ వల్లించడం

కాదు· నిజంగా ఏమీ జరుగుతున్నదనేది వారికి స్పష్టంగా తెలుసు· అనుమానస్పులు ఎవ్వరయినా వుంటే వారి ఇంటిలో వున్న పిల్లలను తీసుకువెళ్ళి నెలల పర్యంతం పోలీసు బందిఖానాలో పెడుతున్నారు· ఇది మరి మంత్రిగారి దృష్టికి రాలేదా? దీనిపైన ఒక సభా సంఘాన్ని నియమించండి· మేము ఇవన్నీ ప్రూవ్ చేస్తాము· దయచేసి వారు సభా సంఘాన్ని వేయాలని కోరుతున్నాను·

శ్రీ డి· శివరాం (కందుకూరు):– మంత్రిగారిని డిక్టేట్ చేసినట్లు మాట్లాడడం మంచిది కాదు·

8·50 ఉ· శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– ఆయన మంత్రిగాకపోయినా ఏదో మాట్లాడుతున్నారు· మధ్యన ఆయనకు ఎందుకు·

మిస్టర్ స్పీకర్:– నాకు తెలుసు· నేను హౌస్‌ను మ్యానేజ్ చేస్తాను· దయచేసి కూర్చోండి· నాగేశ్వరరావుగారు మాట్లాడండి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– చాలా ప్రాముఖ్యత కలిగిన అంశం కాబట్టి అడుగుతున్నాను· సిలబస్‌లో ఏ తారీఖు నుంచి ఈ అంశాలన్నీ చేర్చారు? చాలా చర్చా గోష్ఠులు పోలీసు ట్రయినింగ్ క్యాంప్‌లలో ఇవన్నీ పెట్టామని చెబుతున్నారు· చేర్చిన తరువాత గత సంవత్సరాలలో పోలీస్ వారి హక్కులను కాపాడడం కోసం లాకప్ డెత్‌లు తగ్గాయా, లేదా? ఫ్లోరింగులు తగ్గాయా? ఎన్‌కౌంటర్స్ తగ్గాయా? థర్డ్ డిగ్రీ మెథడ్స్ అష్టయీ చేయడం తగ్గిందా, లేదా? మానవహక్కుల కమీషన్ రెకమెండేషన్స్ చేసిన తరువాత, వారు సిలబస్‌లో పెట్టిన తరువాత కంపారిటివ్ స్టడీలో ఏమి ఫలితాలు వచ్చాయి? మంచి వయిపు ఫలితాలు వచ్చాయా, లేకపోతే ముఖ్యమంత్రిగారు ఫోన్ చేసిన తరువాత ఫ్లోరింగులు చేసే ఫలితాలు వచ్చాయా? దయచేసి చెప్పండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు వివిధ ప్రశ్నలు వేశారు· ఎవ్వరయితే పోలీసు వేషులలో వసిషోయారో ఆ విషయాన్ని వెంటనే మానవహక్కుల కమీషన్‌కు తెలియపరచడమే గాకుండా, వీడియో తీసి ఆ క్యాసెట్లను కూడా పంపించడం జరుగుతున్నది· వాళ్ల రెకమెండేషన్స్‌లో వున్నదాని ప్రకారం పంపించడం జరుగుతున్నది· రాఘవరెడ్డిగారు అడిగారు· క్వాయిమ్ విషయానికి వచ్చినప్పుడు రికవరీ విషయంలో 50 శాతం కూడా రావడం లేదని చెప్పారు· అందరికీ తెలుసు· ఈ రోజు సి·బి·సి·ఐ·డి·కి కొన్ని కేసులు ఇచ్చి స్పెషల్ ఫోర్స్ కూడా పెట్టాము· ఈ రోజు 7 కోర్సులు కూడా పెట్టాము· ఎందుకంటే డెకాయిటీస్ కానీ, రాబరీస్ కానీ జరిగిన సందర్భాల్లో కొంతవరకు దీనితోటి డెకాయిటీస్, రాబరీస్ తగ్గుముఖం కూడా పట్టాయి· తగు వర్యలు కూడా తీసుకొంటున్నాము· రికవరీ కోసం కూడా తగు ప్రయత్నాలు చేయడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను· అదేవిధంగా నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ ఎప్పటి నుంచి సిలబస్ స్టార్ట్ చేశారని అన్నారు· ఈ యూక్ట్ 1993వ సంవత్సరంలో వచ్చింది· 1994వ సంవత్సరం నుంచి ఆ సిలబస్‌లో వేర్పడం జరిగింది· ఒక బ్యాచ్ కూడా వచ్చింది·

ముఖ్యంగా వాస్తవానికి వారు చెప్పినట్లుగా మానవహక్కుల కమీషన్ రెకమెండేషన్స్ ప్రకారం ఈ రోజు లాకప్ డెత్స్ అయితేనేమి, ఎన్‌క్వౌంటర్స్ అయితేనేమి, ఇదే గాకుండా హింసించే విధానాన్ని అరికట్టడం కోసం తగు చర్యలు తీసుకొంటున్నాము· ఈ సందర్భంగా గౌరవసభ్యులకు మనవిచేసేది ఇంకా వారి సలహాలు ఏమయినా వుంటే వాటిని పరిగణనలోకి తీసుకొని తప్పకుండా అమలుచేయడం జరుగుతుంది· దివాకరరెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు· వారి చక్కటి సలహాలేకాదు, వారు సహకరించినట్లయితే బాగుంటుంది· ఎందుకంటే వారికి ఆ ప్రాంతంలో జరిగే విషయాలు బాగా తెలుసు· అందుకనే దివాకర రెడ్డిగారిలాంటి వారి సహకారం వుంటే శాంతిభద్రతలు బాగా కాపాడే అవకాశాలు వుంటాయి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– 1994వ సంవత్సరం నుంచీ సిలబస్‌లో చేర్చాము అన్నారు· ఇప్పటివరకు ట్రయినింగ్ క్యాంపులు ఇస్తున్నారు· ఈ కోచింగ్ వలన వచ్చిన నెట్ రిజల్ట్ ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– పోలీసు డిమాండ్ వచ్చినప్పుడు మాట్లాడండి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– డిమాండ్స్ ఏమిటండీ? కంపారిటివ్ స్టడీ వుండదా? చంపుతాము అంటారా? ఫైరింగులు, థర్డ్ డిగ్రీ మెథడ్స్ అప్లయ్ చేస్తూ వుంటారా? ఎక్కువ అవుతున్నాయా, తక్కువ అవుతున్నాయా చెప్పమనండి· ఆడవాళ్లను కూడా తీసుకు వెళ్లి హింసిస్తున్నారు· రిజల్ట్ ఏమిటి?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– మానవహక్కుల కమీషన్ యాక్ట్ 1993వ సంవత్సరంలో వచ్చింది· 1994వ సంవత్సరం నుంచీ ఆ సిలబస్‌లో చేర్చాము· దాని తరువాత ఒక్కటే బ్యాచ్‌కి మొన్న మనం ట్రయినింగ్ కూడా యివ్వడం జరిగింది· వాళ్లు కోర్సెస్‌ను ఇంటర్‌ప్రెట్ చేయడం జరిగింది· ఈ యాక్ట్ వచ్చిన తరువాతనే లాకప్ డెత్ ఇవన్నీ తగ్గించడం కోసం వర్కషాప్స్ నిర్వహిస్తున్నాము· చర్యలు తీసుకొంటున్నాము· వెంటనే రిజల్ట్ ఏ రావు గదా·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– పోలీసు స్టేషన్లలోనే మహిళలపైన అత్యాచారాలు జరుగుతున్నాయి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– పౌర హక్కులు కాపాడబడుతున్నాయా? లేక ఇంకా తగ్గిపోతున్నాయా?

మిస్టర్ స్పీకర్:– ఒక్క క్వశ్చన్ మీదనే 25 నిమిషాలు అయిపోయింది· దయచేసి కూర్చోండి· పోలీసు డిమాండ్ చర్చకు వచ్చినప్పుడు మాట్లాడండి·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మానవహక్కుల కమీషన్ రెకమెండేషన్స్ పోలీసు స్టేషన్లలో ఇంప్లిమెంట్ కావడం లేదు· రాష్ట్రప్రభుత్వమే లాకప్‌డెత్స్, ఇవన్నీ పోత్సహిస్తున్నట్లు వున్నది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– నాది ఒక సబ్‌మిషన్ సర్·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– గౌరవసభ్యులకు నేను విజ్ఞప్తి చేశాను· 1993వ సంవత్సరంలో యాక్ట్ వచ్చింది· 1994వ సంవత్సరంలో కోర్సులు ఇంక్లూడ్ చేశాము· తరువాత ఒక బ్యాచ్ వచ్చింది· ఈ రోజు పోలీసు చేతుల్లో జరిగే ఎన్‌కౌంటర్స్ కానీ, లాకప్ డెత్స్ వీటన్నిటిని నివారించడం కోసం తగు చర్యలు తీసుకొంటున్నాము· దీనికి ప్రజా ప్రతినిధుల సహకారం కావాలి· ఇక్కడ మాట్లాడిన ప్రజాప్రతినిధులు కూడా రికవరీ కావడం లేదని చెబుతున్నారు· మనమే పోలీసుల మీద ప్రెజర్ తెస్తాము· ఇక్కడ శాసనసభలో మనం ఏమి మాట్లాడినా బైట కూడా మనం ఏమి చేస్తున్నాం అనేది అందరికి తెలుసు· పోలీసులు ఏమి చేస్తున్నారో, మనం ఏమి చేస్తున్నామో, పోలీసుల మీద మనం ఏమి ప్రెజర్స్ తీసుకువస్తున్నామనేది కూడా ఒక్కసారి గమనించాలి· అందుకనే ఒక పోలీసు డిపార్ట్‌మెంట్‌దే కాదు· ప్రజాప్రతినిధుల సహకారం, ప్రజల సహాకారం వుంటే తప్పకుండా నివారించగలుగుతాము· వీటన్నిటిని కూడా మనం అందరం కలసి నివారిద్దాము·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టిన తరువాత సత్ఫలితాలను ఇస్తుందా? ఇస్తూ వుంటే ఏ రకంగా ఎన్ని సత్ఫలితాలు వచ్చాయి?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ఈ సిలబస్ ప్రవేశపెట్టిన తరువాత ఒక్కటే బ్యాచ్ మొన్న ట్రయినింగ్‌కు వెళ్ళింది· సత్ఫలితాలు మనకు వెంటనే తెలియవు గదా·

123– ఎ·పి·ఐ·ఐ·సి·లో ఆర్థిక అపనిర్వహణ

*2848–సర్వశ్రీ ఎం·ఎ· గఫూర్ (కర్నూల్), బి· వెంకటేశ్వరరావు (మధిర), శ్రీమతి పి· భారతి (సత్తెనపల్లి), సర్వశ్రీ ఎన్· రామమోహనరావు (మంగళగిరి), ఎన్· రాఘవరెడ్డి (నిడుమోలు), పి· రామయ్య:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం మరియు ఇతర ప్రదేశాలలో 'సివిల్ కన్‌స్ట్రక్షన్' వ్యవహారంలో ఎ·పి·ఐ·ఐ·సి·లో పెద్ద ఎత్తునవాటు వేసికొన్న ఆర్థిక అపనిర్వహణ ప్రభుత్వానికి విదితమేనా;

(ఆ) ఎ·పి·ఐ·ఐ·సి· వారు నియమావళి ఉల్లంఘించి అనేక ప్రైవేటు సంస్థలకు 'బ్రిడ్జ్‌లోన్'లను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా, అయినచో, ఆ సంస్థలనుండి వసూలుకాకుండా మిగిలివున్న సొమ్ముఎంత;

(ఇ) ఋణాలను మంజూరు చేసే విషయంలో నియమనిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై చర్య ఏదైనా తీసికొన్నారా, అయినచో, దాని వివరములేవి?

ముఖ్యమంత్రి తరపున రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి· దేవేందర్‌గౌడ్):– (అ) లేదండి·

(ఆ) కాదండి· డైరెక్టర్లమండలి ఆమోదించిన మార్గదర్శక సూత్రాల ప్రకారము, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ, ప్రైవేటు పార్టీలకు బ్రిడ్జి రుణాలు మంజూరు చేసి, విడుదల చేసింది·

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు·

శ్రీ ఎం·ఎ· గఫూర్:– అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ, ప్రభుత్వ సంస్థ· ఇది ఒక రకంగా చెప్పాలంటే పాపల పుట్టగా చెప్పవచ్చు· మంత్రిగారు సమాధానం లేదండీ, కాదండీ అని చెబుతున్నారు· ఇప్పటికే సివిల్ కన్‌స్ట్రక్షన్స్ విషయంలో విశాఖపట్టణంలో షెడ్ కట్టారు· అది కూలిపోయింది· విజయవాడలో ఇళ్లు కట్టారు· అవి కూలిపోయాయి· ఆంధ్రప్రదేశ్ కంజ్యూమర్ ఫోరం కూడా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థను నష్టపరిహారం యివ్వమని చెప్పింది· తరువాత గుంటూరులో ఈ సంస్థ కట్టిన బిల్డింగ్స్ పర్చేజెస్‌లో చాలా లోపాలు జరిగాయని విజిలెన్స్ వాళ్లు రిపోర్టు ఇచ్చారు· ఆ తరువాత కొండపల్లిలో ఓవర్ హెడ్ ట్యాంక్ కట్టారు· మొత్తం లీకేజీ అవుతున్నది· ఇప్పుడు సివిల్ కన్‌స్ట్రక్షన్స్‌లో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుంటున్నది· అవినీతిపరులైన ఇంజనీర్లు, అధికారులు, కాంట్రాక్టర్లతో లాలూచీపడి సబ్ స్టాండర్డ్ వర్క్స్ చేస్తున్నారు· గవర్నమెంట్ పనులన్నీ కూడా ఈ సంస్థకే ఇస్తున్నారు· గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్‌లోని పనులలో ఎక్కువ భాగం వీళ్లకే ఇస్తున్నందువలన కాంట్రాక్టర్స్, ఇంజనీర్లు కొల్యూడ్ కావడం వలన నిధులన్నీ కూడా కాంట్రాక్టర్లకే చేరుతున్నాయా అంటే లేదండీ, కారండీ అని చెప్పే పద్ధతి సరైనది కాదు· ఇంతవరకు విజయవాడలో ఇళ్లు కూలిపోతే కంజ్యూమర్ ఫోరం వాళ్లు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థకు వ్యతిరేకంగా స్ట్రిక్చర్స్ పాస్ చేస్తే ఆ ఇంజనీర్స్ మీద చర్య తీసుకుందా? ఇందులో బాధ్యులుగా వున్న వాళ్లను సి·ఇ·గా· ప్రమోషన్ ఇచ్చి హైదరాబాద్‌కు వేసిన మాట వాస్తవం కాదా? విజిలెన్స్ వాళ్లు రిపోర్టు ఇచ్చినా దాని మీద ఏమి చర్య తీసుకున్నారా? ఎవ్వరిని అయినా సస్పెండ్ చేశారా? ఏమి ఎకౌంట్‌బులిటీ చేశారు?

9·00 ఉ· మూడవది, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ చెప్పితే డబ్బులిచ్చాం అంటున్నారు· అసలు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌కు స్వంత ఎంటిటీ ఎక్కడ ఉంది? ఇది గవర్నమెంట్ ఆర్గనైజేషన్· గవర్నమెంట్ ప్రయర్ అప్రూవల్‌తోనే ఇచ్చారా? కోట్లాది రూపాయలు ఈనాటికి కూడ వాళ్ల దగ్గరే ఉంది· ఆ డబ్బుని రాబట్టుకోవడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతున్నది? ఫెయిర్‌గ్రోత్ కార్పొరేషన్ దగ్గర నిలిచిపోయిన నొమ్ముని రాబట్టుకోవడానికి ఏమి చర్య తీసుకొంటున్నారు?

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా 18 కోట్ల 60 లక్షల 28 వేల రూ·లు ఈ సంస్థ ఇచ్చింది· అయితే 1974 నుండి 1980 వరకు ఈ లోనింగ్ ఇవ్వడం జరిగింది· 1980లోనే ఆ స్కీమ్‌ను ఆపివేశారు· అసలు వాళ్లు మెజారిటీగా

ఇచ్చేటి షుగర్ ఫ్యాక్టరీస్ వాళ్లకే· అదేవిధంగా కొన్ని ప్రయివేట్ కంపెనీస్ కూడ ఇవ్వడం జరిగింది· వాటిని రికవరీ చేయడంలో వాళ్లు కూడ పెద్దగా శ్రద్ధ చూపలేదన్న మాట వాస్తవమే· వారు ఇంకా రికవరీ చేయాలి· ఈ వ్యవహారమంతా 16 సంవత్సరాల క్రిందట జరిగింది· నేను ఫైల్స్ చూశాను· వారి నుండి వెంటనే రికవరీ చేయమని నేను చెప్పడం జరిగింది· పోతే గఫూర్‌గారు చెప్పినట్లు కన్‌స్ట్రక్షన్ విషయంలో కన్యూమర్ ఫోరమ్ ఎ·పి·ఐ·ఐ·సి· మీద స్ట్రిక్చర్ పాస్ చేసిన మాట కూడ వాస్తవమే· వాళ్లు 404 ఇళ్లు కట్టారు· దాంట్లో 8 ఇళ్లు సబ్–స్టాండర్డ్‌గా ఉన్నాయని చెప్పడం జరిగింది· ఇదంతా 1977 నుండి 1981 వరకు జరిగిన కార్యక్రమం· అందువల్ల 8 ఇళ్లకు 30 వేల రూ·లు పొందిన వారు డబ్బులు కూడ పే చేయడం జరిగింది· అదేవిధంగా గుంటూరు విషయం గురించి కూడ గౌరవ సభ్యులు చెప్పారు· గుంటూరులో వాళ్లు ఒక వర్క్ చేయడం జరిగింది· దానిపై విజిలెన్స్ కమీషన్ వారు హైదరాబాద్ నుండి వెళ్లి ఇన్‌స్పెక్ట్ చేసి, ఆ వర్క్ సబ్–స్టాండర్డ్‌గా ఉందని చెప్పడం జరిగింది· అప్పటికే వీళ్లు 13 లక్షల రూ·లు పే చేశారు· దానిని రికవరీ చేయమని వెంటనే మేము ఆర్డర్స్ కూడ ఇవ్వడం జరిగింది· అయితే కంట్రాక్టరు కోర్టుకు వెళ్లాడు· కంట్రాక్టరుపై వీళ్లు క్రిమినల్ కేసు పెట్టడం జరిగింది· ప్రస్తుతం విషయం లిటిగేషన్‌లో ఉంది·

శ్రీ ఎస్· రాఘవరెడ్డి:– నాకు అర్థం కావడం లేదు – ఒక వైపు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెప్పి, అవస్థలుపడుతున్నామని చెప్పి, ఆ భారాన్ని ప్రజల మీద రుద్దుతూ, మరో వైపు ఇటువంటి కార్పొరేషన్ల డబ్బులు అనవసరంగా నిలిచిపోతున్నాయి· ఫేయిర్ గ్రోత్ కార్పొరేషన్‌కు 8 కోట్ల రూ·లు ఇచ్చారు· అందులో నుండి ఇంకా 5 కోట్ల 93 లక్షల రూ·లు రావాలి· దానిని వసూలు చేయడానికి ఏ చర్య లేదు· అసలు ఇట్లా ఎవరెవరికి ఎంతెంత ఇచ్చారు? వాటిని వసూలు చేయడానికి మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అది ఒకటి· పోతే, ఎ·పి·ఐ·ఐ·సి· వాళ్లు భూములిస్తామన్నట్లుగా చేసే వ్యవహారంలో ఎంత డబ్బు పోతున్నది చూడకుండా, ఈ పద్ధతిలో ఉంటే ఎట్లా? ఇది 1979 లో జరిగిందా, 1981లో జరిగిందా అన్నది ప్రశ్న కాదు· ఎ·పి·ఐ·ఐ·సి· డబ్బుల్ని అక్కడక్కడ వృధా చేస్తున్నది· దీనిని అరికట్టడానికి ఏమి చర్య తీసుకొంటున్నారు? మేము ప్రశ్న వేసిన తరువాత అయినా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి కదా· మేము ప్రశ్న వేసేది దేనికి? మాకేమైనా కంతశోషా? ఇక్కడ ఎంత గోల పెట్టినా ఏమి చర్య తీసుకోకపోవడం పట్ల నాకు ఆశ్చర్యం వేస్తున్నది· ఇప్పటికైనా వసూలు చేయడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు? ఇంజనీర్ల మీద ఏమి యాక్షన్ తీసుకొన్నారు? వారికి ప్రమోషన్ ఇచ్చి, సి·ఇ·గా చేసి, మళ్లీ అక్కడె కూర్చొబెట్టారు ఇంకింత తినడానికి·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– కన్సర్వ్ అధికారులపైన డిపార్ట్‌మెంటు వారు యాక్షన్ తీసుకొన్నారు· ఇది 1980లో జరిగిన వ్యవహారం· ఈ మధ్య కాలంలో ఎ·పి·ఐ·ఐ·సి· యాక్టివిటీస్‌లో కొంత మార్పు వచ్చింది· మీరు అన్నట్లుగా అప్పుడు ఉన్న పరిస్థితుల్లో వారు సబ్–స్టాండర్డ్ వర్క్ చేశారు· ఆ విధమైన ఆరోపణలు కొన్ని సంస్థలు కూడ చేశాయి· అవకతవకలకు పాల్పడిన ఉద్యోగస్తుల ఇంక్రిమెంట్లు ఆపు చేయడం జరిగింది· డిపార్ట్‌మెంట్‌పరంగా తీసుకోవలసిన చర్యలను అధికారులపై అప్పుడే తీసుకోవడం జరిగింది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– రావలసిన డబ్బులు రాబట్టడానికి ఏమి చేశారు?

శ్రీ టి·. దేవేందర్‌గౌడ్:– ప్రయివేట్ కంపెనీ వాళ్ళు కట్టవలసిన డబ్బులు కట్టేశారు మీకు కావాలంటే ఆ కంపెనీల లిస్ట్ మీకు ఇస్తాను· మెజార్టీ కంపెనీలు షుగర్ ఫ్యాక్టరీస్‌కు సంబంధించినవే·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఫెయిర్ గ్రోత్ కార్పొరేషన్‌లో కూడ మన డబ్బు ఉంది· అక్కడ డిపాజిట్‌లో పెట్టారు· సుమారు 5 కోట్ల 93 లక్షల రూ·లు ఇంకా రావలసి ఉంది· అసలు, డబ్బులు లేక ఈ ప్రభుత్వం అవస్థపడుతుంటే, ఉన్న డబ్బుని తీసుకోవడానికి మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటరెటా?

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– జీరు క్వశ్చన్ వేసింది "బ్రిడ్జ్ లోన్స్" గురించి· దానికి సంబంధించి నా దగ్గర సమాచారం ఉంది· ఇంకా ఎక్కడైనా లోనింగ్ ఇచ్చారేమో నేను కనుక్కొంటాను· బ్రిడ్జ్ లోన్ స్కీమ్‌ను 1980లోనే ఆపివేయడం జరిగింది· 1980 నుండి మళ్ళీ చేపట్టలేదు·

శ్రీ ఎం·ఏ· గఫూర్:– కొంతకాలం జరిగిన మాట వాస్తవమే· నేను మనవిచేసేదేమిటంటే, జవహర్ ఆటోనగర్‌లో తప్పులు జరిగాయని అసోసియేషన్ వాళ్ళు కంప్లయింట్ ఇచ్చారు· ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు· మీగతా విషయాల్లో మీరు యాక్షన్ తీసుకొని ఉండవచ్చు· కాని విజయవాడలో స్పెసిఫిక్ ఇన్‌స్టాన్స్‌లో యాక్షన్ లేదు· అవినీతికి పాల్పడిన వ్యక్తిని తిరిగి సి·ఇ·గా ప్రమోట్ చేస్తూ అక్కడే ఉంచడం జరిగింది· ఈ బ్రిడ్జిలకు సంబంధించి వర్క్స్ చేసింది ఎవరు భద్రాచలం పేపర్ బోర్డు వాళ్ళు· వాళ్ళు ఏమైనా పేద వాళ్ళా? ఐ·టి·సి· వాళ్ళ దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడానికి ఏమిటి ఇబ్బంది? అటువంటి ప్రయివేట్ కంపెనీల దగ్గర వసూలు ఎందుకు చేయరు? ఫేయిర్ గ్రోత్ కార్పొరేషన్ విషయం మన అందరికీ తెలుసు· బ్యాంక్ స్కామ్‌లో ఈ కార్పొరేషన్‌కు భాగస్వామ్యం ఉంది· వారి దగ్గర డబ్బులు డిపాజిట్ చేశారు· మీరు ఎందుకు వారి దగ్గర నుండి రికవరీ చేయలేకపోతున్నారు?

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గౌరవసభ్యులు కార్పొరేషన్ దగ్గర పెట్టిన డిపాజిట్ గురించి అడుగుతున్నారు· దానికి సంబంధించినంతవరకు తగిన చర్యలు మేము తీసుకొంటున్నాం· అయితే మీరు బ్రిడ్జ్ లోన్ గురించి అడిగారు, దానికి సంబంధించిన టోటల్ ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర ఉంది· ఎవరెవరికి, ఎప్పుడు లోనింగ్ చేసింది····

శ్రీ ఎం·ఎ· గఫూర్:– అధ్యక్షా, ఇష్టం వచ్చినట్లు వాళ్ళు (ఎ·పి·ఐ·ఐ·పి) పంమకుంటున్నారు· కంట్రాక్టర్స్‌తో కొల్యూడ్ అవుతున్నారు· రూల్స్‌కు విరుద్ధంగా చేస్తున్నారు·

శ్రీ టి· దేవేందర్ గౌడ్:– వీ కాంట్ డిస్కస్ ది హోల్ యాక్టివిటీస్ ఆఫ్ ది కార్పొరేషన్ సియర్· కార్పొరేషన్ యొక్క మొత్తం యాక్టివిటీస్ గురించి డిస్కస్ చేయాలంటే మీరు ఇంకొక రకంగా అడగండి, అప్పుడు రెస్పూ చేయవచ్చు·

శ్రీ ఎం·ఎ· గఫూర్:– మాకు యాక్టివిటీస్ గురించి అక్కర్లేదు· డబ్బులు రాబట్టుకోండి అని చెపుతున్నాం·

శ్రీ టి· దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, ఇవ్విన డబ్బుల్ని ఖచ్చితంగా రాబట్టుకోవడానికి అన్ని చర్యలు తీసుకొంటాం· 1980లోనే బ్రిడ్జి లోనింగ్ స్కీమ్ అవిచేశారు· అయితే 1980 తరువాత కార్పొరేషన్ వాళ్ళు రికవరీ చేయలేదు· ఇందులో కొన్ని పబ్లిక్ సెక్టార్ కంపెనీలు కూడ ఉన్నాయి· ఎ·పి· కార్బన్డ్స్, కర్నూలు, కృషి ఇంజనీరింగ్, ఎ·పి· స్కూటర్స్ ఇలా కొన్ని కంపెనీలు చెల్లించవలసి ఉంది· సాల్వెంట్ ఫ్యాక్టరీ వాళ్ళు ఇవ్వాలి· అయితే ఇవన్నీ మూతపడ్డాయి· ఇదీ పరిస్థితి· ఇలాంటి పరిస్థితుల్లో ఎ·పి·ఐ·ఐ·సి వాళ్ళు రికవరీ చేయలేకపోతున్నారు· వెంటనే రికవరీ కోసం చర్యలు తీసుకోమని మేము కోరుతున్నాం·

శ్రీకాకుళం జిల్లాలోని పెడిగాం ప్రాజెక్టు

124–

*827–శ్రీ జి·ఎస్·ఎస్· శివాజీ (సోంపేట):– పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీకాకుళం జిల్లాలోని "పెడిగాం" ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతంలో ఒరిస్సా సరిహద్దులోగల తుంబవద్ద ఒక ప్రాజెక్టును నిర్మించినందువలన "పెడిగాం" ప్రాజెక్టు ఆయకట్టుకు నీరందని విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ ఇబ్బందిని అధిగమించడానికి "పెడిగాం" ప్రాజెక్టును అభివృద్ధిపరచాలని నిర్ణయించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):– (అ) ఒరిస్సా ప్రభుత్వం, ఒరిస్సా సరిహద్దులో తుంబా వద్ద ఎగువ ప్రవాహంపై ఒక ప్రాజెక్టును నిర్మించినందువల్ల పెడిగాం ప్రాజెక్టు క్రింది ఆయకట్టుకు తక్కువగా నీరు అందుతున్నది·

(ఆ) హెడ్వాల్రీక్ పనితీరును మెరుగుపరచేందుకు, సుమారు రూ· 150·00 లక్షల వ్యయంతో పెడిగాం ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని ప్రతిపాదించడమయింది·

(ఇ) కాలువ వ్యవస్థను మెరుగుపరచేందుకు ఆర్·ఐ·డి·ఎఫ్· II (నాబార్డ్ సహాయం) క్రింద నిధులను కేటాయించడానికి ప్రతిష్ఠాదనలను రూపొందించడం జరిగింది·

శ్రీ జి·ఎస్·ఎస్· శివాజీ:– అధ్యక్షా, ఇది మరో ఆల్‌మట్టిలాంటి చిన్న వివాదం· తమరికి తెలుసు – నేను మూడుసార్లు ఈ శాసనసభకు ఎన్నికయ్యాను· ఈ ప్రశ్న ఈ శాసనసభలో మూడుసార్లు రావడం జరిగింది·

9·10 ఉ· కాబట్టి మీ టోక్యాన్ని, మీ స్పష్టమైన ఆదేశాలను నేను కోరుతున్నాను· ఎందుకంటే యిది ప్రతిసారీ వస్తోంది· సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు· మొదటిసారి కె·ఇ· కృష్ణమూర్తిగారు, తరువాత రామచంద్రారెడ్డిగారు ఆన్సర్ను ఇచ్చారు· అయితే అది సమస్యగానే వున్నది· మీడియం యిరిగేషను క్రింద ఆయకట్టు ప్రాంతం పూర్తిగా దెబ్బతింటోంది· 'బి' కి సమాధానం ప్రతిపాదించడమైనది అన్నారు· ఇది ఏ స్థాయిలో వున్నదీ అన్నది నా ప్రశ్న· రూపొందించడం జరిగింది అన్నారు· ఈ రూపొందించడం ఏ స్థితిలో వున్నది? ఎప్పుడు చెబుతారు? అసలు దీనికి పరిష్కారం వుంటుందా వుండదా? అవసరమైతే మీరు టోక్యం చేసుకుని, స్పష్టమైన సమాధానం చెప్పించాలని మరీ మరీ విజ్ఞప్తి చేస్తున్నాను·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, ఈ ప్రాజెక్టు మహేంద్రతనయ నదిపైన ఉన్నది· ఇది ఒరిస్సా యింటర్ స్టేట్ నది· 4,984 ఎకరాలకు నీళ్లు అందించే స్కీముపై దీని మీద యింటర్‌స్టేట్ ఎగ్రిమెంటు ఏమీ లేదు· అందువల్లనే ఒరిస్సా ప్రభుత్వం మనపైన ప్రాజెక్టు కట్టుకున్నారు· అందువల్ల నీరు సరిగ్గా అందకపోవడం కొంతవరకూ నిజమే· దీనివల్ల 750 ఎకరాలకు నీరు సరిగ్గా అందడం లేదు· ఒరిస్సా ప్రభుత్వంతో దీని విషయమై ఉత్తరప్రత్యుత్తరాలు జరిగాయి· దీని మీద మనకు యింటర్ స్టేట్ ఎగ్రిమెంటు లేదు· మా పరిధిలో నీరు మా రైతులు వాడుకుంటున్నారు, ఎగ్రిమెంటు ఏమీ లేదని, కాబట్టి తాము ఏమీ చేయలేమని అన్నారు· ఆ ప్రాజెక్టు నుంచి కాలువలోకి నీరు వదలడం కోసం చీఫ్ ఇంజనీరు నుంచి లెటర్ వ్రాయడం జరిగింది· సమాధానం రావలసి వుంది· ఒరిస్సా ప్రభుత్వం నుంచి వదిలే అదనపు నీరు అట్లావుంచి, మనకు మామూలుగా వచ్చే నీరు అయినా సక్రమంగా వినియోగించుకుంటే మంచిది· కెనాల్సు రిపేరు చేపట్టి, ఆయకట్టును స్థిరీకరించుకోడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం వుంది·

శ్రీ జి·ఎస్·ఎస్· శివాజీ:– ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారా లేదా? సమాధానం వచ్చిందా లేదా? రెండవది, రెవేరియన్ రెట్లు దెబ్బతింటున్నాయి కనుక ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే అవకాశం వుందా? ఉంటే ఎప్పుడు వెడతారు?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– ఒరిస్సా ప్రభుత్వంతో రెండు మూడుసార్లు లెటర్లు వ్రాసి సంప్రదించడం జరిగిందది· అప్పర్ రెవేరియన్ రెట్లు మీద ఎగ్రిమెంటు లేదు కనుక, మా దగ్గర నీళ్లు మేము వాడుకుంటున్నామన్నారు· మీ వద్ద నీరు మేము వాడుకోమని, ఎగ్రిమెంటు లేదని అన్నారు· అందువల్ల న్యాయస్థానానికి వెళ్లే అవకాశం లేదు·

సి·బి·సి·ఐ·డి· కేసుల పరిష్కారం

125–

*895–సర్వశ్రీ జి· విజయరామారావు (గజ్వేల్), డి· వాసుదేవరావు (రామాయణపేట), కె· సదాశివరెడ్డి (సంగారెడ్డి), ఇ· పెద్దిరెడ్డి (హుజూరాబాద్):– హోం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపగలరా:

(అ) సి·బి·సి·ఐ·డి·కి అప్పగించిన కేసులు పరిష్కారంలో తీవ్రమైన జాప్యం జరుగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, విచారణలను వేగవంతం చేయడానికి తీసుకున్న దిద్దుబాటు చర్యలేవి?

హోంశాఖమంత్రి (శ్రీ ఎ· మాధవరెడ్డి):– (అ) దర్యాప్తు చేయడానికి విచారించడానికి సి·బి·సి·ఐ·డి·కి అప్పగించిన కేసులు చాల సంక్లిష్టమైనవి మరియు స్వాభావికంగా సంచలనాత్మకం అంశంతో కూడుకున్నవి· కొన్ని కొన్ని సమయాలలో దర్యాప్తు వేపట్టడానికి మన రాష్ట్ర సరహద్దులను కూడా దాటవలసి వస్తుంది· సి·ఐ·డి· చేపట్టిన కేసుల విషయంలో దర్యాప్తులు జరపడంలో తాత్సారంగాని లేదా ఆలస్యం గాని జరగలేదు·

(ఆ) సి·ఐ·డి· చేపట్టిన కేసుల దర్యాప్తులో మరింతగా సామర్థ్యాన్ని, కట్టుదిట్టంగా అమలుపరచే చర్యలను మెరుగుపర్చడానికి, ఈ విషయంలో కేసును శీఘ్ర తరం చేసే అనేక ప్రతిపాదనలను వేపట్టి మరియు మానవశక్తి, మౌలిక సదుపాయాలతో సి·ఐ·డి· వ్యవస్థను పటిష్టపరచడానికి చర్యలు తీసుకోవడమయినది·

డాక్టర్ డి· విజయరామారావు:– అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో సి·బి·సి·ఐ·డి·కి అప్పగించిన కేసులు చాలా సంక్లిష్టమైనవి, మరియు స్వాభావికంగా సంచలనాత్మకం అంశంతో కూడుకున్నవని అన్నారు· కొన్ని సంవత్సరాలుగా సిబిసిఐడి వద్ద పెండింగులో, దర్యాప్తు చేయకుండా కొన్ని కేసులు మిగిలిపోయాయి·

మిస్టర్ స్పీకర్:– స్పెసిఫిక్ కేసులుంటే చెప్పండి·

డాక్టర్ డి· విజయరామారావు:– నల్గొండ జిల్లాలో 1991లో భగవాన్‌సింగ్ అనే గిరిజన వ్యక్తి ఒక స్వచ్ఛందసేవా సంస్థలో పనిచేస్తూ, రాజకీయ కక్షల వల్ల మర్డరు చేయబడ్డాడు· 1991లో ఈ కేసును సి·బి·సి·ఐ·డి·కి అప్పగిస్తే యింతవరకూ ప్రోగ్రెస్ కనబడలేదు· అలాగే మెదక్ జిల్లాలో తూప్రాన్‌లో జరిగిన కేసుతో సహా రెండు మూడు కేసులున్నాయి· ఇలాంటికేసులు మన రాష్ట్రంలో ఎన్ని సి·బి·సి·ఐ·డి·కి అప్పగించబడినాయి? తీవ్రమైన జాప్యంతో పరిష్కరించిన కేసులెన్ని? 3 లేక 5 సంవత్సరాల కంటే ఎక్కువ సమయం తీసుకున్న కేసులెన్ని?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– సిబిసిఐడికి గత 10 సంవత్సరాలలో యిన్వెస్టిగేషను నిమిత్తం యిచ్చిన వాటి వివరాలు· 1978లో 206, 1988లో 145, 1989లో 185, 1990లో 144, 1991లో 170, 1992లో 183, 1993లో 214, 1994లో 187, 1995లో 127, 1996 జూన్ వరకూ 120, మొత్తం 1682 కేసులు వారు టేకప్ చేశారు. అందులో యిప్పటివరకూ 1,316 ఫైనలైజు చేయడం జరిగింది· ఇవి కాకుండా ఎంక్వయిరీ కొరకు కొన్ని యిచ్చాం· గత 5 సంవత్సరాలు చూసినట్లయితే అలా యిచ్చినవి 1,984 యివ్వడం జరిగింది· 1992లో 396, 1993లో 325, 1994లో 390, 1995లో 313, 1996లో జూన్ వరకూ 560 మొత్తం 1984 యిచ్చాం· అందులో 1,446 డిస్పోజ్ చేయడం జరిగింది· విజయరామారావుగారు అడిగింది మొదట్లోనే చెప్పాను· ఈ కేసులలో కొన్ని యింపార్టెంట్ కేసులు మాత్రమే సిబిసిఐడికి యివ్వడం జరుగుతోంది· ప్రివెన్షన్ విషయాలకు వస్తే అక్కడక్కడ కొంత ఆలస్యం జరుగుతోంది· మన రాష్ట్రానికి సంబంధించినవి, యితర రాష్ట్రాలకు సంబంధించినవి కూడా వున్నాయి· వాటికి సమయం తీసుకోవడం జరుగుతోంది· ఈ మధ్యనే కొన్ని యింపార్టెంట్ కేసుల కొరకు స్పెషల్ కోర్టులు కావాలని అడిగేము· చీఫ్ జస్టిస్‌గారిని అడిగితే 7 స్పెషల్ కోర్టులు – హైదరాబాదు, అనంతపూర్, కర్నూల్, తిరుపతి, కరీంనగర్, వరంగల్లు, విశాఖపట్నంలలో యిచ్చారు· ఇచ్చేక 280 కేసులు ఎన్‌క్వైరీ చేయడం జరిగింది· ఎంత పనిచేస్తున్నప్పటికీ కొంత డిలే జరిగే కొన్ని పెండింగు వుంటున్నాయి· ఆలస్యం తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నాం· ఈ సంవత్సరం ఆ విషయంలో మెరుగు కనబడుతోంది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మంత్రిగారు సమాధానం చెబుతూ సంక్లిష్టమైనవి, సంచలనాత్మకమైనవి కొన్ని కేసులు ఆలస్యం అవుతున్నాయన్నారు· ఇలాంటి కేసులు ఎన్ని వున్నాయి? వాటిల్లో ఎన్ని పరిష్కరించబడ్డాయి? అట్లాగే 1984 కేసులు యిచ్చామన్నారు· వాటిల్లో 1446 కేసులు డిస్పోజ్ కాగా యింకా 500 వున్నాయన్నారు· వాటిని పరిష్కరించడానికి ఎంతకాలం నుంచి ఆగివున్నాయి? సిబిసిఐడికి గత 10 సంవత్సరాల నుంచి 1682 యిచ్చామన్నారు· అందులో 1316 ఫైనలైజు కూడా చేశారన్నారు· వివరాలు చెప్పగలరా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, టోటల్ కేసులు వివరాలు యిప్పుడు చెప్పడం కష్టం· వివిధ డిపార్టుమెంటులకి సంబంధించినవి గత 5 సంవత్సరాల కాలంలో యిచ్చినవి 1984 అయితే అందులో 1446 డిస్పోజ్ చేశాం· 1992లో ఒకటి పెండింగు వుంది· 396 కంప్లీట్ చేశారు· 1993లో 325 వుండగా 321 కంప్లీట్ చేస్తే 4 పెండింగువున్నాయి· 1994లో 390లో 33 పెండింగు వున్నాయి· 1995లో 313కి 168 డిస్పోజ్ చేయగా, 1996లో 560 కేసులకు 205 డిస్పోజ్ చేశారు· 355 మిగిలాయి· 1996లో ఎక్కువ ఉన్నాయి·

9·20 ఉ· శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, సాధారణంగా సున్నితమయిన కేసులు సి·బి·సి·ఐ·డి·కి అప్పజెపుతారు· మా జిల్లాలో జరిగిన ఒక మిస్టీరియస్ మర్డర్ కేసు సి·బి·సి·ఐ·డి·కే అప్పజెపితే దానిని త్వరగా పూర్తి చేయకపోవడంతో ఫస్ట్రేటెడ్‌గా

మర్డర్లు జరుగుతున్నాయి. కాబట్టి ఇటువంటి సెన్సిటివ్ కేసులు స్పీడప్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? కొత్తకాచారం గ్రామంలో గత సంవత్సరం మిస్టీరియస్ మర్డర్ జరిగింది. దీనిని సి.బి.సి.ఐ.డి.కి అప్పగించారు. సంవత్సరకాలం జరిగింది. దీనికి ఫర్దర్ కాంప్లికేషన్స్ వస్తున్నాయి కాబట్టి వెంటనే తగుచర్యలు తీసుకొంటారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– చాలావరకు ఇంపార్టెంట్ కేసులే ఇస్తున్నారు. వాటిని పరిష్కారం చేసి చర్య తీసుకొంటున్నామని గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. కొన్ని చోట్ల చిన్న చిన్న కేసులు సి.బి.సి.ఐ.డి.కి ఇవ్వాలని రికమండ్ చేస్తున్నారు. అందువలన కేసులు ఎక్కువయి చాలా ఇబ్బంది కలుగుతోంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– చిన్నకేసు కాదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మీరు చెప్పింది ఇంపార్టెంట్ కేసే. ప్రతిచిన్నదానికీ సంవత్సరానికి 6, 7 వందలు పంపేప్పటికి ఆలస్యం అవుతోంది. ఇంపార్టెంట్ కేసులను మాత్రం స్పెషల్డ్రైవ్ క్రింద తీసుకొంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్పల్లి):– అధ్యక్షా, సంక్లిష్టము, సంచలనాత్మకం కానే కాదు. సంబంధిత రికార్డులు పరిశీలిస్తే, పోలీసు డిపార్ట్మెంట్లో పనికి రానివాళ్లను, ప్లేరవీ చేసుకోలేని వాళ్లను, ఈ డిపార్ట్మెంట్లో వేస్తారు. అందువలన జాప్యం అవుతోంది. దీనిమీద ఎంక్వయిరీ వేసి ఇది పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– వారు లా అండ్ ఆర్డర్లో పనిచేస్తారు కాబట్టి వారికి తెలుస్తుంది. ఈ డిపార్ట్మెంటుకు అడిషినల్ డి.జి.పి. దొరగారు ఉన్నారు. వారు మంచి ఆఫీసరే.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు కూడా సంచలనాత్మకమయిన మంత్రిగారే. డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ సబ్ ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, డి.ఎస్.పి. ఎస్.పి. అందరూ ప్లేరవీకి నోచుకోని వారే. మిమ్ములను ఎట్రాక్ట్ చేయలేని వాళ్లు. ప్లేరవీలు చొందలేని వాళ్లు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– వారి అభిప్రాయం ప్రకారం తగు చర్యలు తీసుకొంటాము. కావాలంటే వివిధ డిపార్ట్మెంట్స్లో ప్రతిపక్ష నాయకులు చెప్పినవి కూడా మా వద్ద లిస్ట్ ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు ట్రాన్స్ఫర్ చేస్తున్నారని అన్నారు. మేము ఎవరి ట్రాన్స్ఫర్ కోసం గానీ, ప్లేరవీ కోసం గానే దీనిమీద మీరు చర్య తీసుకొన్నట్లుగానే ఉంటే స్పీకరుగారి ముందు ఉంచండి. లేకపోతే సి.బి.సి.ఐ.డి.కి పంపండి.

126– హుడావారు రిక్రియేషన్ జోనులను వాణిజ్య ప్రయోజనాల నిమిత్తం మార్పుట

*2710–శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్‌లోని ఏవైనా రిక్రియేషన్ జోనులను హుడావారు వాణిజ్య లేదా నివాస ప్రయోజనాల నిమిత్తం మార్చుతున్నారా;

(ఆ) అయినచో, అందుకుగల కారణములెవ్వి; మార్చదలచిన ప్రాంతములెవ్వి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ టి· సీతారాం):– అధ్యక్షా, ఈ ప్రశ్న నాన్ ఫాంలో వేశారు· గవర్నమెంట్ ఎటువంటి వాటికి కన్వర్షన్ లేకప్ చేస్తుంది అంటే Conversions will be taken up ....

(Interruptions)

శ్రీ ఎం· కోదండరెడ్డి:– సార్, మంత్రిగారు సమాధానంలో కాదని, ఈ ప్రశ్నకు తావులేదని అన్నారు· ఇది హైదరాబాద్ సిటీలో మీరు చూస్తున్నారు· దీనిపై చాలా హౌస్ కమిటీలు వేయడం జరిగింది· ఈ రిక్రియేషన్ జోన్లను కాపాడవలసిన బాధ్యత హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మీద ఉంది· అట్లాగే 'హుడా' మీద కూడా ఉంది· రిక్రియేషన్ జోన్‌కుగానీ, పార్కుకు గానీ దరఖాస్తు పెట్టుకోడానికి – జూబిలిహిల్స్ హౌసింగ్ సొసైటీ రిక్రియేషన్ జోన్ క్రింద వదిలిపెట్టిన భూములు ప్లాట్లు చేసి అమ్మతున్న మాట వాస్తవమా? ఆ విషయంలో మీ దృష్టికి వచ్చిందా? ప్రభుత్వం దీని విషయంలో ఎటువంటి చర్య తీసుకొంటుంది? హైదరాబాద్ సిటీలో లేఅవుట్ పార్కు, రిక్రియేషన్ జోన్ క్రింద వదలిపెట్టిన భూములలో అనాధరైజ్డ్ కనస్ట్రక్షన్స్ వచ్చాయి· ప్లాట్లు చేసి అమ్ముకొంటున్నారు· మీరు కలక్టరు ఆఫీసు దగ్గర, మరొక భూములు వేలం వేస్తున్నాను· ఆ భూములను కాపాడవలసిన బాధ్యత ఉంది· కాదండీ, లేదండీ అంటే కాదు· గత రెండు సంవత్సరాల నుండీ మార్పిడికోసం ఏమయినా దరఖాస్తులు వచ్చాయా?

శ్రీ టి· సీతారాం:– గౌరవసభ్యులు హుడా ఫార్మేషన్ దగ్గర నుండి రిక్రియేషన్ జోన్స్ మీద, రెసిడెన్షియల్ జోన్స్ మీద వేశారు· 75లో మనకు హుడా ఫార్మేషన్ జరిగింది· అప్పటి నుండి ఇప్పటివరకు కేసులు వున్నాయి· ఈ రెండు మూడు సంవత్సరాల నుండి కూడా వున్నాయి· జూబిలీహిల్స్ గురించి గౌరవసభ్యులు ఏదయితే ప్రశ్న వేశారో దాని గురించి సమాచారం పాసన్ చేస్తా, modification to plan involving conversion.... 1979 నుండి 96 వరకు మన వద్ద ఎన్ని ఎకరాలు కన్వర్షన్ జరిగిందనే వివరాలు గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను· 1979లో 2 ఎకరాలు, 1980లో 20, 1981లో 169, 1982లో 11, 1983లో 114, 1984లో 6, 1985లో 20, 1986 లో ఏమీ లేదు· 1987లో 131, 1988లో 104, 1989లో 27, 1990 లో 144, 1991లో 97, 1992లో 105, 1993లో 131, 1994 లో 150, 1995లో 65, 1996 లో 5 ఎకరాలు కన్వర్షన్‌కు అనుమతి ఇవ్వడం జరిగింది· గౌరవసభ్యులకు ఈ సమాచారం తమ

ద్వారా పాసాన్ చేయమంటే చేస్తాను· జూడీటోపిల్స్ గురించి అడిగారు· దానికి వేరే ప్రశ్న వేస్తే తప్పకుండా ఆ సమాచారం చెప్పడానికి సిద్ధంగా వున్నాను·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– కొన్నివందల ఎకరాలు రిక్విజిషన్ జోన్లుగా మార్చి వేశారు· ఆ పేదరాలు ఖండజేస్తారా?

శ్రీ టి· సీతారాం:– అధ్యక్షా, అలాంటి ఇన్సిడెంట్స్ ఉంటే ప్రభుత్వానికి తప్పకుండా తెలియపరచవలసిందిగా గౌరవసభ్యులు శ్రీ కోదండరెడ్డిగారిని కోరుతున్నాను· ప్రభుత్వ దృష్టికి రాకుండా కన్వర్షన్ చేసినవారికి ఆ చార్జీలు కాక, పెనాల్టీ కూడా వేస్తుంది· వారిపై చట్టపరంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలో తప్పకుండా తీసుకొంటాము· దయచేసి అటువంటివి వుంటే ప్రభుత్వదృష్టికి తెండి· We will take stern action against such type of persons.

127– గుండ్లకమ్మ నదిపై ఎత్తిపోతల పథకాలు

*2456–సర్వశ్రీ వి· యల్లమందారావు (వినుకొండ), ఎన్· శ్రీరాములు (దర్శి), జి· వెంకటరెడ్డి (మార్కాపూర్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) ప్రకాశం, గుంటూరు జిల్లాలలో ప్రవహిస్తున్న గుండ్లకమ్మ నదిపై తలపెట్టిన కొత్త ఎత్తిపోతల పథకాలకు నీరులేదను విషయం వాస్తవమేనా;

(ఆ) వేలాది ఎకరాలలో రైతులు నిర్మించుకొన్న చేపల చెఱువులకు గుండ్లకమ్మ నదిలోని నీటిని వినియోగించుకొనుటకు కోసం ఎత్తిపోతల పథకాలకై వారు అనుమతిని పొందారా?

(ఇ) లేనిచో, అనుమతిలేకుండా, ఎత్తిపోతల పద్ధతిద్వారా నీటిని వాడుకొంటున్న వ్యక్తులపై తీసికొనతలపెట్టిన చర్యఏమి?

ముఖ్యమంత్రి తరపున మద్యనిషేధ అమలుశాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):– (ఆ) ఇప్పటికే వున్న పథకాలు బృహత్ ప్రణాళిక రికార్డులలోని వివిధ వర్గాల క్రింద ప్రతిపాదించిన పథకాల ప్రకారం గుండ్లకమ్మ నదిలో నికరంగా మిగులు జలాలు లభ్యంగా లేవు·

అయితే గేదింగులను నిర్వహించటం ద్వారా ఒక ప్రత్యేక ప్రదేశం వద్ద నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రీజనరేషను ప్రవాహాలను నిర్ధారించిన సందర్భంలో మాత్రమే, నాగార్జునసాగర్ కుడి కాలవ అడ్వైసర్స్ బోర్డు మరియు చీఫ్ ఇంజనీరు ఆమోదంతో మాత్రమే తదుపరి ఎత్తిపోతల పథకాలను పరిశీలించవలసి వుంది·

(ఇ) గుండ్లకమ్మ నదినుండి చేపల చెరువులకు నీటిని పొందటానికి ఏ విధమైన ఎత్తిపోతల పథకాల కోసం నీటిపారుదల శాఖ ఎట్టిమంజూరు ఇవ్వలేదు·

(ఇ) నీటిని అక్రమంగా తీసుకునే డిఫాల్టర్లపై తగిన చర్యను తీసుకోవడం జరుగు తుంది·

9·30 ఉ· శ్రీ వి· యల్లమందరావు:– ఈ గుండ్లకమ్మ నది ప్రకాశం, గుంటూరు జిల్లాలలో ప్రవహిస్తోంది· ఇది చాలా మంది రైతులకు జీవనాధారం· దీని మీద ప్రభుత్వ పథకాలు అమలులలో ఉన్నవి· కొన్ని పూర్తయినవి ఉన్నాయి· కొన్ని పూర్తి కావలసినవి ఉన్నాయి· మిగులు జలాలు లేవని మంత్రిగారు చెబుతున్నారు· రీ జనరేటెడ్ వాటర్ ఎంత ఉంది? చేపల చెరువుల యజమానులు ఎం·ఆర్·ఓ· పర్మిషన్స్ తీసుకొచ్చి వందలాది ఎకరాలలో చేపల చెరువులు వేయడం జరుగుతోంది· ఈ విధంగా అక్రమంగా నీటిని టాప్ చేస్తూ ఉంటే ఈ ప్రభుత్వ పథకాల పరిస్థితి ఏమవుతుందని మంత్రిగారివి అడుగుతున్నాను·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, మాస్టర్ ప్లాన్ రికార్డుల ప్రకారం వాస్తవంగా మిగులు జలాలు లేవు· నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రీ జనరేటెడ్ వాటర్ 5,984 మిలియన్ ఘనపుటడుగులు ఆ నదిలో ప్రవహిస్తోంది· ఇప్పటికీ నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4244, ఎ·పి·ఎస్·ఐ·డి·సి· – 6721, నీటి పారుదల శాఖ, 701, పంచాయతీరాజ్ శాఖవారివి 65, సాంఘిక సంక్షేమ శాఖ వారివి 25, మొత్తం 11,756 స్కీములు ఇప్పటికి ఆ నది మీద పనిచేస్తున్నాయి· అదేవిధంగా రిజర్వాయర్ స్కీములకు కూడా గతంలో ప్రపోజల్ ఉంది· కనుక వీటన్నిటిని దృష్టిలో వుంచుకుని రీజనరేటెడ్ వాటర్ ఖచ్చితంగా, నిక్కచ్చిగా ఆ నదిలో ప్రవహించే పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ఆ తరువాతనే కొత్త పథకాలకు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది·

శ్రీ జె· వెంకటరెడ్డి:– అధ్యక్షా, ప్రస్తుతం నీరు లేదని అన్నప్పటికీ, కొన్ని కొత్త పథకాలు ప్రతిపాదనలో ఉన్నాయి· అటువంటివి ఏమైనా ఉంటే, ఎన్ని స్కీములు మీ దృష్టిలో ఉన్నాయో తెలుపగలరా? ఎం·ఆర్·ఓ· సర్టిఫికెట్లు పొంది కొంతమంది ఈ నీరు వాడుకుంటున్నారని తెలుస్తోంది· అంతకుముందు ఉన్న స్కీములు దెబ్బతింటున్నాయనే అనుమానం వస్తోంది· డిఫాల్టర్స్ ఉంటే, ఎంతమంది ఉన్నారు? వారి మీద చర్య తీసుకున్నారా? అటువంటివి మీ దృష్టికి ఏమైనా వస్తే తెలుపగలరా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఐ·డి·బి· – జిల్లా డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డుకు ఈ అధికారాలున్నాయి· డిఫాల్టర్స్ గురించి కాని, లేక ఇల్లీగల్ టాపింగ్ జరుగుతోందని ప్రభుత్వానికి ఏ విధంగా కంప్లయింట్స్ రాలేదు· గౌరవ సభ్యులు ఐ·డి·బి·లో సభ్యులు, వారు జిల్లా కలెక్టరు అధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో అధికారుల నుంచి సమాచారం పొందే అధికారం వారికి ఉంది· ఏమైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే, ఇక్కడ నుంచి కూడా దానిమీద యాక్షన్ తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది·

శ్రీ ఎన్. శ్రీరాములు:– అధ్యక్షా, ప్రకాశం జిల్లా, గుంటూరు జిల్లాలలో గుండ్లకమ్మ నది ప్రవహిస్తోంది. ఈ నదిపై ఎత్తిపోతల పథకాలు కొన్ని జరుగుతున్నాయి అక్కడక్కడ కొన్ని కొన్ని చేపల చెరువులు కూడా నిర్మించడం జరుగుతోంది. ఆ కలుషితమైన వాటర్ పశువులు కాని, లేక పెర్సన్‌కు కాని వాడితే అవి నష్టంపోతాయా లేదా అనేది తద్వారా మీ అంచనాల ప్రకారం వచ్చే నష్టం ఎంత అనేది తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా కొన్ని ఎత్తిపోతల పథకాల గురించి మీరు చెబుతున్నారు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు సి.ఇ. కాని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కాని పర్మిషన్స్ ఇవ్వాలని చెబుతున్నారు. అవి లేకుండా ఎం.ఆర్.ఓ. గారు ఎంతో కొంత డబ్బు తీసుకొని కొన్ని సర్టిఫికేట్స్ ఇచ్చినందువల్లనే ఆ కలుషితమైన నీరు వస్తోంది. దానిని ఎప్పటిలోగా నివారించగలరు? ఎం.ఆర్.ఓ. ఇచ్చిన పర్మిషన్స్‌ను రద్దు చేయగలరా? ఆ విషయాన్ని ఎప్పటిలోగా నిర్ధారించగలరు?

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూర్):– అధ్యక్షా, ఈ గుండ్లకమ్మ రివర్ నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు వచ్చిన తరువాత ఒక జీవనదిలాగ తయారైంది. అది మాకు చాలా ముఖ్యం అయినది. ఏ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము కావాలన్నా ఫ్రాడ్యాలిక్ క్లియరెన్స్ కావాలి. ఫ్రాడ్యాలిక్ క్లియరెన్సు ఈ స్కీములకు కావాలంటే, ఇంజనీర్లు చెప్పేది – 'There is no availability of water'. ఎల్లకాలం నీరు పారుతోంది, రీజనరేటింగ్ వాటర్ ఎక్కువ ఉంది. దాని అసెస్‌మెంట్ తప్పు చేశారు. మాకు మెట్ట ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. మెట్ట ప్రాంతాలకు సంబంధించినంత వరకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను ఎక్కువగా చేయవలసిన అవసరం తప్పకుండా ఉంది.

ఇంక రెండవది, ప్రకాశం జిల్లాలో ఈ చేపల చెరువులకు సంబంధించినంత వరకు చాలా గొడవలున్నాయి. ఇష్టంవచ్చినట్లు పెంచుకోవడం, నీటి తగాదాలు వంటివి చాలా జరుగుతున్నాయి. అక్రమంగా వాటర్ తీసుకుని చెరువులు పెట్టుకొని, దీనిని పెద్ద ఇండస్ట్రీగా పెట్టుకుని, భూస్వాములు, పెద్ద పెద్ద పెట్టుబడిదారులు దీనిని వ్యాపారంగా చేసుకుంటున్నారు. దీనిని అరికట్టడానికి చర్యలు తీసుకున్నారా? చర్యలు తీసుకోలేదని అంటున్నారు. ఏమి చర్యలు వీరి మీద తీసుకోబోతున్నారని అడుగుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– గౌరవ సభ్యులకు నేను గతంలో తెలియజేశాను. నాగార్జునసాగర్ రీ జనరేటింగ్ వాటర్ వచ్చిన తరువాతే ఆ నదిలో నీరు ప్రవహించే పరిస్థితి ఉంది. నాగార్జునసాగర్ రీ జనరేటింగ్ వాటర్‌కు సంబంధించి మీగులు జలాలు ఉన్నాయి. కంజెక్టివ్ యూజ్ వాటర్ మేనేజ్‌మెంట్ పర్‌ఫెక్ట్‌గా చేసుకోగలిగితే రీ – జనరేటింగ్ వాటర్ దక్కే పరిస్థితి ఉంది. అయినప్పటికీ ఇప్పటికీ ఉన్న వాటర్ ప్రవాహాన్ని బట్టి అవసరమైన చోట ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. ఇల్లీగల్ టాపింగ్‌కు సంబంధించి ప్రభుత్వం దృష్టికి ఏమీ రాలేదు. ప్రభుత్వం ఇక్కడ నుంచి మంజూరు ఇచ్చిన దాఖలాలు లేవు. ఐ.డి.బి. మీటింగు ద్వారా వర్యలు తీసుకోమని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలున్నాయి. ఎర.ఆర్.ఓ.కు కేవలం 10 ఎకరాల లోపల అయితేనే యాక్షన్ తీసుకోవడానికి అధికారం ఉంది. ఒకవేళ అటువంటివి ఏమైనా జరిగి ఉంటే, మా దృష్టికి వస్తే తప్పకుండా ప్రభుత్వపరంగా యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, ఫ్రాడ్యులిక్ క్లియరెన్సు····· They are tapping for fish ponds illegally, Sir.

Mr. Speaker:– He will get it verified and take necessary action. (To the Minister) You get it verified.

Sri Tummala Nageswara Rao:– Yes, Sir.

128– **నర్సీపట్నంలో ఆంధ్రా బాక్సైట్ ప్రాజెక్టు**

*3084–సర్వశ్రీ ఎస్· వెంకటేశ్వరరావు (ఎల్లవరం), వై· శ్రీనివాసులు రెడ్డి (రాపూర్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలలో 700 మిలియన్ టన్నుల బాక్సైట్ నిక్షేపాలు లభ్యమౌతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు ఖనిజాన్ని వినియోగించుకొనడానికై రూ· 400 కోట్ల పెట్టుబడితో నర్సీపట్నంవద్దనూ, కృష్ణదేవిపేటవద్దనూ 1986లో ఆంధ్రా బాక్సైట్ ప్రాజెక్టును స్థాపించిన విషయం వాస్తవమేనా;

(ఇ) ఆ ప్రాజెక్టులు ఇప్పటివరకు కార్యరూపం ధరించలేదను విషయం వాస్తవమేనా; అయినచో, అందుకుగల కారణములేవి; ఆ ప్రాజెక్టును పునరుద్ధరించడానికి తీసికొన్న చర్యలేవి?

ముఖ్యమంత్రి తరఫున భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):–(అ) అవునండి·

(ఆ) లేదండి·

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు·

శ్రీ జి· దేముడు (చింతపల్లి):– అధ్యక్షా, ఈ కృష్ణదేవిపేటలో ఇండోనేషియా వారు అల్యూమినియం ఫ్యాక్టరీ నిర్మించడానికి చర్యలు తీసుకున్న మాట వాస్తవమేనా? అది ఏ కారణం చేత నిలుపుదల అయినదో చెప్పాల్సిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· ఈ విషయం మీద ఈ జిల్లాలో ఎన్నోసార్లు అన్ని పార్టీలవారూ కూడా ర్యాలీలు, ధర్నాలు చేశారు· కనుక మంత్రిగారు వివరంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి ప్రాంతాలలో విలువైన బాక్సైట్ నిక్షేపాలున్న మాట వాస్తవం· అయితే గౌరవ్య

సభ్యులు చెప్పినట్లుగా అక్కడ ఆంధ్రా బాక్సైట్ కంపెనీ ప్రత్యేకంగా రిజిష్టరు అయిన దాఖలాలు లేవు. ఈ బాక్సైట్ నిక్షేపాలన్నీ దట్టమైన అటవీ ప్రాంతాలలో ఉన్నందువల్ల దానిని ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి పరిశీలన్ రావడంలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఎ.వి.ఎం.డి.సి. వారి కోక్యంతో 400 హెక్టార్లకు అనుమతి పొందడానికి ఈ రోజు మార్గం సుగమమైంది. దీనిని ఎక్స్‌ప్లాయిట్ చేయడం కోసం 31 లైసెన్సులు పెండింగులో ఉన్నాయి. రాబోయే కొన్ని రోజులలో అనుమతి పొందడానికి అవకాశం ఉంది.

129- **పిడుగురాళ్లలో సున్నపు బట్టీలు**

*1526–సర్వశ్రీ సి. రామచంద్రారెడ్డి (వాయల్‌పాడు), జి. వీరశివారెడ్డి (కమలాపురం), ఎస్. చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి), ఎ. సుదర్శన్ (సూర్యాపేట), బి. నరశింహులు (షాద్‌నగర్), సి. కనక సుందరరావు (తాడేపల్లిగూడెం), ఎ.జె.వి.బి. మహేశ్వరరావు (అల్లవరం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయం తెలిపెదరా:

(అ) పిడుగురాళ్లలోని సున్నపుబట్టీలలో ప్రతిరోజు రెండువేల టన్నుల సున్నాన్ని ఉత్పత్తి చేయుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) టన్నుకు రూ. 27.50 చొప్పున వేసిన రాయల్టీ అంచనా రూ. 3.17 కోట్లుండగా కేవలం రూ. 1.5 కోట్ల రాయల్టీని, వాణిజ్య పన్నుల డిమాండు రూ.2.60 కోట్లుండగా రూ. 1 కోటి రూపాయల వాణిజ్య పన్నును ప్రభుత్వం వొందుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ధనవంతులైన వ్యక్తులు, అధికారులతో కుమ్మక్కై పనివారుగా తమ పేర్లను నమోదు చేయించుకొని పన్ను రాయితీలను, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలినుండి ఋణములను వొందుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, పన్ను రాయల్టీ ఎగవేతను అరికట్టుటకు తీసికొన్న చర్యలేమి?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– (అ) అవునండి.

(ఆ) కాదండీ. రవాణా చేసిన సున్నపు రాళ్లపై ఖనిజాల రాయల్టీగా సంవత్సరానికి రూ. 1.4 నుండి 1.5 కోట్ల మేరకు మొత్తాన్ని వాస్తవంగా వసూలుచేయడం జరుగుతున్నది. సున్నపు రాయిని ప్రధాన ఖనిజంగా ఉపయోగించినప్పుడు, మెట్రిక్ టన్నుకు రూ. 25/– రేటు చొప్పున, చిన్నతరహా ఖనిజంగా ఉపయోగించనప్పుడు, టన్ను ఒక్కంటికి రూ. 10/– ల. చొప్పున ఈ రాయల్టీని వసూలు చేయడం జరుగుతున్నది. ఆమోదిత పథకాల క్రింద సున్నపు బట్టీలకు మినహాయింపులను అనుమతించినందువల్ల, సంవత్సరానికి దాదాపుగా రూ. 35.23 లక్షల మొత్తాన్ని అమ్మకం పన్నుగా వసూలు చేయడమయింది.

(ఇ) కాదండీ. ఆమోదిత పథకాల ప్రకారం, రాయితీలను వర్తింపచేయడమయింది.

(ఈ) పన్ను, రాయల్టీ ఎగవేతను నిరోధించటానికి తగినంత పాలనాయంత్రాంగం వుంది·

9·40 ఉ· శ్రీ ఎస్· చంద్రమోహన్ రెడ్డి:– అధ్యక్షా, పిడుగురాళ్ల పట్టణంలో భవాని అంజనేయులు బ్రదర్స్ వారికి, మరొకరికి మాత్రమే పన్నుల మినహాయింపు ఇచ్చారు· మైనింగ్ లైసెన్స్ లేకుండా మైనింగ్ వారు చేస్తున్నారు· 11 ఎకరాలలో మాత్రమే మైనింగ్ చేయాలని లైసెన్స్ ఉండగా వారు 60 ఎకరాలలో మైనింగ్ చేస్తున్నారు· సంవత్సరానికి దాదాపు 60 లక్షల రూపాయల వరకు వారు పన్నులు ఎగేస్తున్నారు· 1989 వ సంవత్సరం నుంచి ఈ అంజనేయులు అనే వ్యక్తి అక్రమ రవాణా చేస్తున్నారు· ప్రభుత్వం ఇంతవరకు అతనిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు·

ప్రకాశం – గుంటూరు జిల్లాలకు కొండమూడు సెంటర్ వద్ద చెక్‌పోస్ట్ లేకపోవడం వల్ల అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలియవచ్చింది· ఇటీవల ఆరు, ఏడు మాసాల క్రితమే ఒక చెక్ పోస్ట్ పెట్టారు· అయినప్పటికీ అక్రమ రవాణా జరుగుతోంది· దీనివల్ల కోట్లాది రూపాయల ఆదాయం ప్రభుత్వం కోల్పోతోంది· దీని విషయమై ఒక హౌస్ కమిటీని వేస్తే గానీ ఈ అక్రమ రవాణా ఆగదని చెపుతున్నాను·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– పిడుగురాళ్ల ప్రాంతములో పిలువైన సున్నపు రాయి గనులు ఉన్న మాట వాస్తవమే· వీటిపైన ఆదాయం రెండు రకాలుగా వస్తుంది· ఒకటి ఖనిజ రూపంలో వచ్చే రాయల్టీ· రెండవది సేల్స్ ట్యాక్స్ రూపంలో వచ్చేది· వాణిజ్య పన్నుల రూపంలో వచ్చేవాటిలో 150 వాహనాలు ఏవైతే ఉన్నాయో వాటిని 44 మందికి ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల వారి వద్ద నుంచి లోన్ తీసుకొన్నందువల్ల ఈ వాణిజ్య పన్నులు కట్టాల్సిన పని లేదనే విధానం ఉండడం వల్ల వారి దగ్గర నుంచి పన్నులు వసూలు చేయడానికి వీలు లేకుండా పోయింది· ఇటీవలే ప్రభుత్వం ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది· ఆ నిర్ణయం ప్రకారం, వీరు కూడా అందరితోబాటు పన్నులు చెల్లించాలని చెప్పడం జరిగింది· దీనివల్ల ఆదాయం పెరుగుతుంది· కొండమూడు వద్ద చెక్‌పోస్ట్ పెట్టడం జరిగింది· అక్రమ రవాణా జరుగుతూ ఉంటే దానిని అరికట్టి ఈ రాయల్టీని రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది·

ప్రభుత్వరంగ సంస్థలు

130–

*3119 శ్రీ కె· రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం): ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది వియములు తెలిపెదరా:

(అ) అనావశ్యకమైన లేదా ప్రస్తుతకాలానికి అనుగుణంగాలేని లక్ష్యాలున్న ఏవైనా ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వం గుర్తించిందా;

(ఆ) అయినచో, అట్టి ప్రభుత్వరంగ సంస్థల పేర్లేమి; వాటికి సంబంధించి తీసికొనతల పెట్టిన చర్యఏమి?

ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థిక శాఖమంత్రి (శ్రీ టి· అశోకగజపతిరాజు):-
(అ) లేదండి, ఈ విషయం ఇంకా పరిశీలనలో ఉన్నది·

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు·

Sri K.R. Suresh Reddy (Balkonda):- Hon'ble Speaker Sir, the Hon'ble Minister, to the question 'Whether the Government have identified any public Sector Undertakings whose objectives have become redundant or irrelevant to the present days, 'replied, 'No, Sir.' and at the sametime stated that' the matter is still under consideration.' This issue has come up many a time in the Assembly. Is it a fact that one Subrahmanyam Committee has been constituted to go into the functions of all these public sector undertakings? If there is a Committee formed, what is the report of the Committee? Has it identified any specific public sector undertakings which needed closure? Secondly, we have A.P. State Meat and Poultry Development Corporation. It has been reported in the press that the Corporation has been incurring heavy losses and recently they have bought one abattoir, in which deal, lot of corruption has taken place. Further, there the employees till today have been paid their salaries and their D.A. Sir, this is a specific case. Has this been brought to the notice of the Government, where the employees have not been paid their salaries and where corruption takes place in the purchases?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, it is a fact that there is a Committee headed by one Subrahmanyam. There is also a Cabinet Sub-Committee looking into the whole gamut. No decision has yet been taken. As soon as any decisions are taken, they will be made public. This is all what I can say. Sir, he has talked about corruption in the A.P. Meat and Poultry Development Corporation in the purchase of one abattoir. I am not aware of it and I will get information on that.

Sir, as far as the salaries are concerned, where the Corporations have capacity of paying, they paid them, and the the rest have not paid.

స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు

3599-(SNQ)-R-Sarvasri M. Kodanda Reddy, J.C. Diwakar Reddy, P. Nageswara Rao, Gade Venkata Reddy, K. Ram Bhupal Reddy, Baddam Bal Reddy, Y.S. Vivekananda Reddy and Ch. Vidyasagar Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that M/s. Southern Granites Company, Ongole, Prakasam District has to pay more than Rs.1 Crore towards sales tax to the Government on the basis of Assessment of 1991, 1992 and 1993 years;

(b) whether it is also a fact that Commissioner of Sales Tax has set aside the orders of the lower authorities under Section 20(1) of the Andhra Pradesh General Sales Tax Act; and

(c) if so, the proposed action to get that amount to the Government?

Finance Minister on behalf of Chief Minister (Sri P. Ashok Gajapathi Raju):- (a) Yes, Sir. The assessments made by the Additional Commissioner were subsequently revised by the Commissioner of Commercial Taxes and they were remanded to the Commercial Tax Officer for re-assessment since the turnovers adopted were found to be incorrect. Fresh demands would be raised after completion of the re-assessment proceedings.

(b) Yes, Sir.

(c) Action as per statute would be taken after the re-assessment proceedings are completed.

శ్రీ ఎం· కోదండరెడ్డి:– అధ్యక్షా, ఈ విషయంపై ప్రస్తావించడానికి కాస్త ఎక్కువ సమయం కేటాయించాలి· ఎందుకంటే 5 కోట్ల రూపాయల పన్నులు చెల్లించాలని నిర్ధారించడం జరిగింది· ఇంతవరకు పన్నులు చెల్లించలేదు· ఔర్నవర్ ఆధారంగా వేసి అడిషనల్ కమీషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పన్నులు విధించారు· కమీషనర్ దగ్గరికి వెళితే నిర్ధారించిన పన్నులు వసూలు చేయకుండా క్రింది అధికారికి అంటే ···

మిస్టర్ స్పీకర్:– దయచేసి మీరు ప్రశ్న వేయండి·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– అశోకగజపతిరాజుగారు కమర్షియల్ ట్యాక్స్ మినిష్టర్‌గా ఉన్న సమయంలో వారు అనేక పేపర్లు మాకు పంపించి మా సహాయ సహకారాలు కోరేవారు· ఈ విషయంకు సంబంధించి ఒక ఉన్నతాధికారి, ఫ్లైన్ క్రింది అధికారికి పంపించి మళ్లీ రీ అసెస్‌మెంట్ చేయమని అడగడానికి ఏమి అవసరం వచ్చింది? నో మోటోగా· ఎవరూ ఈ విషయంలో అర్జీ పెట్టుకోలేదు· 1991, 92, 93 సంవత్సరాలకే కాకుండా 1996 వరకు ఈ కంపెనీ ఎంత బాకీ ఉంది? ఆ డబ్బు అసెస్‌మెంట్ స్టేజ్‌లో ఎంత అని నిర్ధారించబడింది?

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, you may kindly recollect that black granite has a lot of impact in this House and that commodity in those years was prone to misuse and that this House had also discussed it. In the year 1990-91, APGST sought to be avoided was Rs. 7.56 lakhs, during 1990-91 CST sought to be avoided was Rs. 10,10,000/-, during 1991-92 again APGST sought to be avoided was Rs. 65,22,000/- and during 1992-93 again APGST sought to be avoided was Rs. 29.44 lakhs. Sir, like this that Company was registered as an assessee under the A.C.T.O. assessment which is below Rs. 2000/- turnover and subsequently under DCTO assessment which is again below Rs. 15 lakh turnover while it is actually a C.T.O. assessment. Sir, this organisation sought to avoid tax tremendously. There is no doubt about it. The arrears by 1992-93 appear to be Rs. 112 lakhs. This is the position, Sir. What happened is the Enforcement people discovered this evasion and the Addl. Commissioner (Enforcement) as per law raised the demand. The Commissioner also as per law thought that .....

(Interruptions)

Sir, it is my misfortune that the House, particularly my Hon'ble friend, Sir Kanna Lakshminarayana does not like to hear my voice.... Again the Addl. Commissioner as per law did an assessment. The Commissioner also as per law, in his wisdom, decided to remand the case back for re-assessment feeling that the granite was not valued at the correct prices and that it was under-valued. The result is that the Government still did not get the money. This is the position, Sir.

9·50 ఉ· శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మంత్రిగారి కథనం ప్రకారం కోటీ 12 లక్షల రూపాయలు అవాయిడ్ చేయబడింది· ప్రతి సంవత్సరం యిది యింకా ఎక్కువ అవుతున్నదని, వారు ఎగవేస్తున్నారని చెప్పారు· ఈ విధంగా అది ఇప్పటికి 5 కోట్ల వరకు చేరుకుంది· అంతేగాక వారు తీసే గ్రానైట్ లెక్క కట్టలేము అంటున్నారు· వీలువ ఎంత వుంటుందో లెక్కించలేమంటున్నారు· గ్రానైట్ ఎంతవున్నది అన్న విషయం, ప్రత్యేకించి యింతని ఎవరూ లెక్క చెప్పజాలరు· అంతనీ, యింతనీ 100 క్యూబిక్ మీటర్ అనీ యిలా చెపుతూ, కోటీ, 12 లక్షల దాకా ఎగవేశారు· అందులో లెక్కకు వచ్చిన దానిని ప్రభుత్వం, ఈ ప్రభుత్వం వచ్చినప్పుడు, ఆ ప్రభుత్వం వున్నప్పుడు, మా కాలం కాదు, మీ కాలం అంటూ, వారు మంత్రిగా వున్నారు, మీరు మంత్రిగా వున్నారంటూ కాకుండా ప్రభుత్వానికి రావలసిన దానిని రాబట్టుకునేందుకుగాను ఏమి చర్యలు చేపడుతున్నారు? అవకాశం వున్నంతవరకు రాబట్టుకునేందుకుగాను ఎటువంటి కఠిన చర్యలు చేపట్టబోతున్నారు? ఏమీ చేయబోతున్నారో చెప్పండి?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, as far as computation of granite is concerned, there is no difficulty. The question is this is a case of total fraud. The turn overs reported in the returns are totally under-valued both in quantities and in price. There is no doubt about this. This unit decided and admitted to evade commercial taxes completely. There is no doubt about it.

Mr. Speaker:- What is the action you have taken?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the Additional Commissioner (Enforcement) finalised an assessment. The Commissioner of Commercial Taxes found fault saying that the granite was under - valued and remanded it because even in law the Commissioner has power to do so and he did it as

per law. Both the things have been done as per law. The result is that the C.T.O. has given notice to the parties and the parties are still to appear before him. In the bargain no money has come to the exchequer. Sir, this is the situation.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, అశోకగజపతిరాజుగారు దీని గూర్చి చాలా తేలికగా అలోచిస్తున్నారు. ఈ కంపెనీ మొదలు పెట్టిన దగ్గర నుంచీ యింతవరకూ నయా పైసా సేల్స్ ట్యాక్స్ పే చేయలేదు. తరువాత దీనిపై విజిలెన్స్ వేసినప్పుడు, ఆ డిపార్టుమెంటు వారు చెక్ చేసిన తరువాత 1992-93లో ఎస్సెస్ చేసి కోటీ 12 లక్ష రూపాయలు కట్ట మన్నారు. ప్రాపర్టీస్ ఎటాచ్ చేసిన తరువాత జాయింట్ సెక్రటరీ, కమీషనర్ లాస్ట్ ఇయర్ ఈ ఆర్డర్ పాస్ చేశారు. అయ్యా, ఇందులో నష్టాలు వస్తున్నాయి, కాబట్టి మేము రిమైండ్ చేస్తున్నాము అన్నారు. మరి సేల్స్ యిలా జరుగుతూ వున్నప్పుడు ప్రభుత్వం కోటీ 12 లక్షల రూపాయల సేల్స్ ట్యాక్స్ ఎలా వేశారు? అంటే ఆ కంపెనీకి సహాయం చేయడానికి ప్రభుత్వం ఈ ఆర్డరు పాస్ చేసిందా? గోవిందరాజు, కమీషనరు 1995లో ఆర్డరు పాస్ చేసిన తరువాత డెప్యూటీ కమీషనరును రీ ఎస్సెస్ చేయడానికి వేశారా? ఇంతవరకూ ఒక్కపైసా వారు పే చేయలేదు. అస్సెస్‌మెంట్ యిప్పటికి 4 కోట్ల రూపాయలకు చేరుకుంది. ప్రభుత్వానికి పైసా ఆదాయం రాలేదు. ఇందులో ఇన్వాల్వ్ అయిన వారిపై ఏమి యాక్షను తీసుకుంటారు? ఏ విధంగా రికవరీ చేస్తారు? కనుక దీనిపై ఒక సభా సంఘాన్ని వేయండి. ప్రతి సంవత్సరం ఈ గ్రానైట్ కంపెనీల ద్వారా ప్రభుత్వానికి రావలసిన ఆదాయం 7, 8, 10 కోట్ల రూపాయలు వుండగా నెల్లూరు జిల్లాలో ఎంత ఆదాయం వస్తున్నదనే, వాటిని రాబట్టేందుకు ఏమి చర్యలు తీసుకుంటారని నేను అడుగుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, what the Hon'ble Member says is partly correct and partly incorrect. He is correct as far as the non-payment for substantial money to the exchequer is concerned. It is difficult to believe whether the tax itself runs into crores of rupees if the assessee claimed to be an A.C.T.O. assessee or D.C.T.O. assessee. Sir, Hon'ble Members know that ACTO assessee has below Rs. 2000/- turnover and DCTO assessee has below Rs. 1,50,000/- turnover. This Company was claiming an assessment of ridiculously low level. There are no two things about it. They definitely sought to evade tax. They were caught by the enforcement. The Enforcement Officer passed his award when assessing the thing as per law. There was a small loophole in the sence that the then Act-now we have recently

amended it, that is a different matter had no provision of appeal for the assessee. He went to the S.T.A.T. and recently we have amended ti. That part we have taken care of. This is definitely a fraud on the Government sought by the party. Sir, no officer, however high he is, will be unduly protected. But there is only one angle to it. This is more of a technical subject and more of a legal subject. I don't think House Committee is of any use here. But I thank the Members for putting this question.

10·00 ఉ· శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఈ హౌస్‌లో చంద్రబాబునాయుడుగారు మాతో బాటు ఉన్నప్పుడు గెలెక్సిగ్రాన్సెట్స్‌కు ఉన్న ప్రాధాన్యతను బట్టి చాలా చర్చ జరిగింది· Now the Government is in financial crisis. ఫైనాన్స్ క్రైసెస్ వల్ల ప్రభుత్వం చాలా ఇబ్బందుల్లోపడి రెండు నెలలపాటు చర్చించి అనేక పన్నులు వేశారు· ప్రభుత్వానికి రావలసిన కొన్ని కోట్ల రూపాయలు ఎగవేస్తూ ఉంటే మంత్రిగారు లెటర్‌పేస్‌తో సమాధానం ఇస్తున్నారు· I am sorry for this. With all responsibility I am telling this. మనకు రావలసిన సేల్స్ ట్యాక్స్ ఒక కోటి 10 లక్షల రూపాయలు అంటున్నారు· 4, 5 కోట్ల రూపాయలు ఎగవేత వేస్తుంటే వారి ఎడల మీకు ఉండవలసిన వైఖరి ఏమిటండీ? మీరు లైసెన్స్ క్యాన్సిల్ చేయడానికి ప్రయత్నం చేశారా? ఇంత సేల్స్ ట్యాక్స్ పెరిగే వరకు ప్రభుత్వం ఏమీ చేస్తున్నది? Government is a continuous one whether it is Congress or T.D.P. What are they doing? ఎవరైనా సరే అపీల్ చేసుకోడానికి సుమోటో ఏది చేయాలన్నా పార్టీ పేమెంటు కట్టకుండా, ఏ రకమైనటువంటి రిలీఫ్ ఇవ్వడానికి వీలులేదు· ఇందులో ఒక రూపాయి కట్టకుండా కోట్ల రూపాయలు ఎగవేస్తూ ఉంటే What is the Government doing? రాష్ట్రాభివృద్ధి కోసం పేదవాళ్లపైన రైతులపైన పన్నులు వేశామని ముఖ్యమంత్రిగారు చెప్పారు· ఇటువంటి సేల్స్ ట్యాక్స్ ఎగగొట్టే మహానుభావులను గోళ్లు ఊడగొట్టి డబ్బు వసూలు చేయడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు? ఈ ఎగగొట్టే వాళ్ల లైసెన్సును క్యాన్సిల్ చేస్తారా, అరెస్టు చేస్తారా? చెప్పమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:– Sir, we are not taking this in the lighter vein. It is a very very serious matter. Evasion of taxes is extremely a serious matter. There are no two things about it. Sir, he has asked about cancellation of licences. I will definitely get that examined. I am very clear on that. What has happened is ....

(Interruptions)

Mr. Speaker:- Let him complete .....

Sri P. Ashok Gajapathi Raju:- Please allow me to complete .... I am not disputing any fact. I am in fact no less interestede than you in protecting the revenue of the Government. That part I am very very clear. What happened is by law the Addl. Commissioner made an assessment of what he found a fraud. By law, the Commissioner of Commercial Taxes has taken a decision to remand the case back to the C.T.O. When you remand a case, what happens? Again the whole gamut gets opened. If it has gone in appeal to the High Court, he would have to pay atleast 50% of the admitted tax. That he has not done. So, I cannot blame anybody because nothing has been does illegally. But the result of it is that the Government has lost its revenue. The Commissioner of Commercial Taxes remanded it back to the C.T.O. The net result is that the company's demands are still to be raised in legal terms. This is what the situation remains, Sir.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, పన్ను ఎగవేతదారుడని నిర్ధారణ అయిపోయింది. ప్రభుత్వానికి చెల్లించవలసిన డబ్బును మొదటిసారి ఎసెస్‌మెంటు చేయడం జరిగింది. రీ ఎసెస్‌మెంటు చేయడం జరిగింది. మొదటి ఎసెస్‌మెంటు ఎంత? రీ ఎసెస్‌మెంటు ఎంత? అందులో భేధం ఏమిటి అనేది కావాలి. పన్ను ఎగవేత జరిగింది. ప్రభుత్వం అతని దగ్గర నుంచి డబ్బు కలెక్టు చేసుకోవాలి. అధ్యక్షా, మీరు మా రెస్క్యూకు వచ్చి ఈ సమస్య పరిష్కారం చేయాలి. ప్రభుత్వం కాక, బ్యాంకర్లు కూడా అప్పులు ఇస్తారు. వారు ఇన్‌స్టాల్‌మెంటు కట్టకపోయినా, డబ్బు ఎగవేసినా 24 గంటల్లో వాళ్ల ఇంటికి పోయి వసూలు చేసేటటువంటి పరిస్థితి ఉన్నది. ఎసిటిఓలు, డిసిటిఓలు ఇంత వ్యవస్థ ఉన్నా డబ్బు వసూలు కాలేదు. ఈ సమస్య మంత్రిగారి దగ్గరకు వచ్చింది. తరువాత అసెంబ్లీకి వచ్చినా కూడా ఒక్క పైసా కలెక్టు కాలేదు. మన అసమర్థత అద్దం పట్టినట్లుగా ఉంది. హౌస్ కమిటీకి ఒప్పుకోరు, ఒక్కపైసా వసూలు చేసేటటువంటి ఆలోచన కాదని పద్ధతి కాని మంత్రిగారి దగ్గర, సంబంధిత అధికారుల దగ్గర ఉన్నట్లు కనిపించడం లేదు. కాబట్టి మీ ద్వారా మంత్రిగారు ఒప్పుకొంటే మనందరంపోయి డబ్బులు వసూలు చేసుకొద్దాము. ఆకస్మిక తనిఖీ ముఖ్యమంత్రిగారే కారు, మీరు కూడా చేయండి. మేము కూడా వస్తాము. Let us evolve a policy. మీగతా రాష్ట్రాలతో పొల్చుకుంటే మీరు ట్యాక్సెస్ సరిగ్గా చేయడంలేదు. ప్రతి బడ్జెట్‌లో కాని, ఓటి అన్ ఎకౌంటులో కాని తక్కువ చూపిస్తారు. "మాకు కెపాసిటీ లేదు" అంటారు. మా సూచన మీరు తీసుకోకపోతే స్వావలంబన ఏ విధంగా సాధిస్తారు? Let him take our suggestions. అది కూడా ఆలోచన చేయండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I had already brought to the notice of this August House that in 1991 general sales tax of Rs. 7,66,000/- was due, in 1990-91 CST of Rs. 10,10,000/- was due, in 1991-92 GST of Rs. 65,22,000/- was due, in 1992-93 Rs. 29,44,000/- under GST was due. That totals to that accounting year up to 1994-95 Rs. 112,32,000/- Sir, this Company was registered under ACTO which was ridiculously low. The turnover of Rs. 2000/- and less is registered with ACTO. That itself is fraud. Then the second fraud was that it was registered under the DCTO, again which was a fraud. Then when all this came to light, it went to the Addl. Commissioner (Enforcement), who in the best of his knowledge, according to law, made an assessment. Now there is a provision in the Act, legislated here, that without prejudice to revenue the Commissioner of Commercial Taxes can revise the assessments or can take other action as he thinks fit. Now this is what the Act says. So, he thought it fit-the Commissioner of Commercial Taxes thought it fit to take it on record and remand it back to the concerned C.T.O., so that the assessments can be re-done.

(Interruptions)

Please allow me to continue. If I am not allowed the continuity of thought, how do you expect me to explain to the House? I rescind that I am not supporting anybody. It is not my duty to support the erring officer. I am not an advocate for the officers of the Government here. I am not defending anybody. The Commissioner, in his wisdom, has done this. This is what the position is. Now what the net results is that the assessments are all re-opened and nothing is finalised. No amounts have been paid. This is the situation, Sir.

10.10 ఉ. Sri Ch. Vidyasagar Rao:- Can't we finalise it within 24 hours?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, For any assessment, there are procedures as per law. Notices have to be served to

the parties and reasonable time has to be given. If we want to finalise it within 24 hours then courts may object for the action of the government. We cannot go against the law.

10·10 ఉ· శ్రీ బి· వెంకటేశ్వరరావు:– మేము ఈ కరెంటు, ఇతర వగ్నేరా పన్నులు పెంచిన సందర్భములో చాలా స్పష్టముగా చెప్పాము· ఈ రాష్ట్రములో చాలా ఖనిజ సంపద ఉంది, వందల కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు అని చెప్పాము· ఇంతకంటె నగ్న సత్యమ్మెనది ఇంక ఏమీ లేదు· అనేకమంది చెప్పారు, వారు తప్పించుకు పోతూ ఉంటే దానిని మాట్లాడకుండా – చీమకుర్తిలో, ఆ సందర్భములో కాంగ్రెస్ గవర్నమెంటు ఉంది, ప్రతిపక్షములో మనము ఉన్నాము· ఆ సందర్భములో చీమకుర్తిలో గెలాక్సీ గ్రానయిట్ అమెరికాలో తప్ప ఇంక ఎక్కడా దొరకదు అలాంటి మంచి గ్రానయిట్ ఉంది, దీనిని కొల్లగొడుతున్నారు అని చెప్పి తెలుగుదేశం వారు, మేమందరం కలిసి గోల చేశాము· ఇక్కడ నాకు అర్థం కావలసింది ఏమిటంటే అదనపు కమీషనర్ రీఎసెస్‌మెంటు చేశారు అంటున్నారు, సవరించారు అంటున్నారు, చేసే అధికారం ఉందా, ఉంటే చెప్పండి· కేబినెట్ ఆమోదం, ప్రభుత్వ ఆమోదం లేకుండా చేసే అధికారం ఉందా? నాకు తెలియదు, చెప్పండి· ఏది ఏమ్మెనా ఇందులో ఈ లాబీచే కుస్తీ ఏమిటో మాకు అర్థం కావడం లేదు· ఇట్లా అనేకం ఉన్నాయి· అందుకని దయచేసి ప్రభుత్వం ఇప్పటికైనా దీనికి బాధ్యులైన వారందరిపైన కఠినమ్మెన చర్య తీసుకుంటారా, ఆ డబ్బులు వసూలు చేస్తారా, లేదా? మీరు బాగా ఆలోచించండి దయచేసి· వెలుగులోకి వచ్చినప్పుడు తప్ప మీరు ఒప్పుకోరు· ఇలాంటివి అనేకం జరుగుతున్నాయి, అలాంటి వాటి గురించి ఆలోచించాలి· బాధ్యులైన వారికి శిక్ష కఠినంగా ఉండాలి·

Sri P. Ashok Gajapathi Raju:– He has asked on certain issues. The previous government has given illegal stays. The act does not permit the government to give any stay on taxation matters. It is only Officers who have to give stays. When I was in opposition. I had raised this question at that time. The act does not envisage the state Government going into any assesse's order. It is physically impossible for the cabinet to directly pass assessment orders which are over three lakhs in number. The act has been legislated by this August House. The responsibilities and duties of each and every officer have been defined in the act. Sir, the cabinet does not come into the picture except in fixing rates of taxation for commodities. A huge scandal took place in the Galaxy Granite case. Even in commercial taxes there was a fraud during that period. This is what has happened.

Legally, the additional commissioner is responsible for his acts. The commissioner also is correct as per law. He is empowered to take action under the act as he deems fit. There was a lacunae. It was also accepted that we have corrected in the subsequent ordinance which will be coming before this House. That also I have mentioned in my answer. By the orders of the Commissioner the tax due to the exchequer was delayed. But the demands are being raised and assessment is being done by the Commercial Tax Officer. Legally, we are taking steps to recover the revenue due to the government. This is going on one side. We are not going to protect anybody. Law will take its own course. We do not advocate protection.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఈ రికవరీ ట్యాక్స్ వేసేటందుకు మనము ఒక ఆక్టు తయారుచేశాము, అసెంబ్లీ అనుమతి ఇచ్చింది. దాని పరిధిలో రికవరీ ట్యాక్స్ వేయాలి గవర్నమెంటు అయినా, అధికారులు అయినా, దానికి వ్యతిరేకముగా కమీషనర్‌గారు సవరించవలసిన అవసరం ఎందుకు వచ్చింది? సవరించినప్పటికైనా కానీ ఆక్టులో అమెండ్‌మెంటు తీసుకురావాలి. కాబట్టి అడిషనల్ కమీషనర్ నిర్ధారించిన ప్రకారంగా డబ్బులు వసూలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. కాబట్టి, వెంటనే ప్రభుత్వం అడిషనల్ కమీషనర్‌గారు నిర్ధారించిన ప్రకారం ఆయన దగ్గర వసూలు చేయవలసి ఉంది. దానిని పరిశీలించేటందుకు తరువాత మూడ్నాము. ఇప్పుడు సుమారు పదిహేను, పదహారు కోట్ల రూపాయలు రావలసి ఉన్నాయి. మీరు వెంటనే వసూలు చేసేటందుకు పూనుకుంటారా?

Mr. Speaker:- What is the action to be taken by the Government?

Sri P. Ashok Gajapathi Raju:- I will put it correctly. Legally, under the act the Additional Commissioner has taken a decision. Then the Commissioner for Commercial Taxes remanded the case and asked to revise the case. With that action, legally speaking, the Additional Commissioner's order cannot be implemented. It is something like when the Hon'ble High Court gives its judgement, it holds good till the Supreme Court accepts it or revises it. This is the type of situation we are in. The then Commissioner acted to the best of his knowledge. But the result was the government lost its revenue.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ (పెదకూరపాడు):– మంత్రిగారు చాలా ఇంటిలిజెంట్‌గా 'ఆ'ను అడ్డం పెట్టుకొనిచెప్పారు· మరి కమీషనర్‌ను, అధికారులను ఎందుకు హ్యారెక్ట్ చేస్తున్నారు, వేద్దాము అనుకుంటున్నారు? మాకయితే తెలియదు కానీ, it is a very clear case. ఎప్పుడు అడిషనల్ కమిషనర్ ఎసెస్ చేశారు? దానిని suo motto the Commissioner has remanded to the Deputy Commissioner for the revision.'ఆ' లో ఉంది, ఎప్పుడు? దానికి అయినా అడిషనల్ కమీషనర్ చేసిన దానికన్నా అడిషనల్ ఇన్‌కమ్ రావాలనేటటువంటి పరిస్థితులోనే The Commissioner suo motto can take action. This was provided in the legislation. ఇక్కడ అట్లా కాదు· చాలా పెద్ద పెద్ద చేతులు మారాయి· ఈ కేసును హషప్ చేద్దామనే ఉద్దేశముతో – ఎప్పుడు కమిషనర్ దీనిని సెట్ ఎస్నెడ్ చేసి అర్డర్ డెప్యూటీ కమిషనర్‌కి పంపించారు, ఎంత కాలమయ్యింది? అధ్యక్షా, మీకు కనుక గుర్తు ఉంటే లాస్ట్ అసెంబ్లీలో కోదండరెడ్డిగారు మాట్లాడుతూ సేమ్ కేస్ రిఫర్ చేశారు· ఇప్పటికి ఏడు మాసాలు అయింది· అప్పుడయితే అశోకగజపతిరాజుగారు ఏమీ జరగలేదు అన్నారు, ఇప్పుడు జరిగింది అంటున్నారు· ఇదే కేసు విషయంలో కోదండరెడ్డిగారు ఏడు మాసాల క్రితం ఈ అసెంబ్లీలో రెవెన్యూ డిమాండ్ మీద మాట్లాడుతూ రిఫర్ చేసినప్పుడు ఏమి జరగ లేదని అన్నారు· ఇప్పుడు జరిగింది అంటున్నారు· ఈ సబ్జక్ట్ వచ్చినప్పుడు అప్పుడు ఏమీ జరగలేదనీ ఇప్పుడు జరిగిందని ఇన్ని రకాలుగా మంత్రిగారు దీనిని హషప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు· దీని వెనుక ఎంతోమంది పెద్దలు ఉన్నారు· ఇది ఒక్కటే కాదు· ఈ కంపెనీకి 25 ఎకరాల ల్యాండ్, ఎసెస్‌మెంట్ చేసినా కూడా వారికి అప్పచెప్పారు· ఈ ప్రభుత్వానికి అంత ఇంటరెస్ట్ ఉంది· ఈ పార్టీ మీద· చాలా వాల్యుబుల్ లాండ్ అప్ప చెప్పారు·

శ్రీ పీ· నాగేశ్వరరావు:– మీ ద్వారా ఒక సబ్మిషన్ ముఖ్యమంత్రిగారికి చెప్పాలనే అభిప్రాయముతో ఉన్నాను· ఇది చాలా పెద్ద వ్యవహారం· సూమోటోగా కమిషనర్ ఒక అర్డర్ పాస్ చేశారు· అయనకు అధికారం ఉండవచ్చు· కాని, ప్రభుత్వానికి రావలసిన సేల్స్ టాక్స్ కొన్ని కోట్ల రూపాయలు రాకుండా ఆయన అడ్డుపడ్డాడు· The government has got every right. గవర్నమెంటుకు ఏమీ చేతకాదు అంటే ఇక్కడ మనం ఆర్గ్యూ చేసినా అనవసరం· అయన అకేషన్‌కి రయిజ్ అయి ఇక్కడ అపోజిషన్‌లో ఉన్నప్పుడు ఈ గిలాక్సీ గ్యానయిట్ గురించే ఒంగోలు, వీమకుర్తి గురించి అనేక వర్షాలు చేశాము· ఇప్పుడు వారే ఎవేడెన్ చేస్తూ, ఉంటే మనకు ఏమీ చేతకాదు· ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని చెప్పడం I am pained to hear it from by learned friend Mr. Ashok Gajapathi Raju garu. మీ ద్వారా ఈ గవర్నమెంటును కోరుతున్నాను· తక్షణమే చర్యలు తీసుకొని అటాచ్ చేసినటువంటి ప్రాపర్టీని వేలం వేసి ఈ లెవెన్స్ కేన్సిల్ చేసి ఈ ప్రభుత్వానికి రావలసిన డబ్బులు రాబట్టకపోతే ప్రజలు అపార్థం చేసుకుంటారు, మా మీద పన్నులు వేయడానికి సిద్ధపడినటువంటి ప్రభుత్వం ఈ పెద్దపెద్ద వారి దగ్గర వసూలు చేయడంలో వెనుకాడుతోందనే అభిప్రాయం ఉంటుంది· రయిజ్ సీ·ఎమ్·గారు ఇంటర్‌వెన్ అవ్వాలని కోరుతున్నాను·

10.20 శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రిగారు చేసిన చట్ట వివరణ నాకు ఉ. అర్థం కాలేదు. ఎ.సి.టి.ఓ. చట్ట ప్రకారమే చేశారు, డి.సి.టి.ఓ. చట్ట ప్రకారమే చేశారు, మంత్రిగారు కూడా చట్టబద్ధంగానే సమాధానమిస్తున్నారు. కాని మేము ఏమంటున్నామంటే ట్యాక్స్ ఎవేడర్ను 24 గంటలలో అరెస్టు చేయడమో లేక అతని దగ్గర పన్ను వసూలుచేయడమో చేయాలి అంటే అలా చేయడానికి వీలులేదు, అతనికి కూడా చట్టబద్ధత ఉంది అంటున్నారు. అధ్యక్షా, ఇదంతా మాస్టంటే మీ అధ్యక్షతన మంత్రిగారు, మేము అందరం కలిసి పన్ను ఎగవేతదారులను సమర్థిస్తూ ఆర్గ్యుమెంట్ చేసినట్టుగా ఉంది .....

మిస్టర్ స్పీకర్:– కాదు ....

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– మీరు చేయడంలేదు, కానీ మేము అలా చేసినట్టుగా కనిపిస్తోంది. అందువల్ల చట్టాలలో వున్న లొసుగులనుగానీ, బ్యూరోక్రటిక్ డిలేస్‌నుగానీ వీటన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కొని పరిపాలనా సంస్కరణలు తెచ్చి పన్ను ఎగవేతదారుల ముక్కు పిండి వసూలు చేయవలసిన అవసరం ఉంది. అందుకు మీరు ఏం చేస్తారో చెప్పండి, ఏం చేయాలో ప్రతిపక్షాలనుంచి సజెషన్ ఇస్తున్నాం. కావాలంటే మీరు అందరినీ ఆయన గ్రామానికి తీసుకువెళ్లండి, ఇండస్ట్రీకి తీసుకువెళ్లండి, సింగిల్ పిండో సిస్టం చేయండి, అతని దగ్గర రికవరీ చేయండి అంటున్నాం. అయితే ఆ విధంగా రికవరీ చేయడానికి వీలులేదు, ఎందుకుంటే హైకోర్టు మధ్యలో వచ్చింది అన్నారు, ఆయనకు చట్టబద్ధత ఉంది అంటున్నారు. అలాంటప్పుడు మీరు చేసేది ఏమిటని అసలు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, కమర్షియల్ ట్యాక్స్ కమీషనర్ సువోమోటో చేశారని కూడా మంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ కేసును మీరు మా దృష్టికి తెచ్చారు, మేము ఇమీడియట్‌గా యాక్షన్ తీసుకోకపోతే అప్పుడు మీరు బ్లేమ్ చేయాలి కాని మొత్తం ఇవరల్మెడ్ చేసి మాట్లాడడం కరెక్ట్ కాదని తెలియజేస్తున్నాను. నేను వాలా సందర్భాలలో చెప్పాను, ఇలాంటి సంఘటనలు ఉంటే మా దృష్టికి తెండి, మాకు సహాయం చేయండని మీ అందరికీ చెప్పాను. ఇందులో ఏ మాత్రం కాంప్రమైజ్ లేదు, తప్పనిసరిగా చర్య తీసుకొంటామని మీకు తెలియజేస్తున్నాను. సి.టి.ఓ. 11, నెల్లూరు, అతనికి షోకాజ్ నోటీసు ఇవ్వడం, మళ్లీ రీఎసెస్‌మెంట్ చేయడం – ఈ స్టేజీలో ఉంది. నేను అవసరమైతే అసెంబ్లీ అవగానే మీముల్ని పిలిపించి మాట్లాడతాము, మీతో మాట్లాడిన తరువాత ఏ విధమైన చర్య అంటే ఆ విధమైన చర్య తీసుకొంటాం, ఏం చేశామో కూడా మళ్లీ మీకు తెలియజేస్తాను. ఇందులో కాంప్రమైజ్ లేదు, ఏ చర్య తీసుకొనేందుకైనా నేను సిద్ధంగా వున్నానని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:– ఇప్పటికే పదినిమిషాలు అయింది, తరువాత ఛాంబర్‌లో డిస్కస్ చేయండి....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– చాలా రిలవెంటన్ ప్రశ్న అధ్యక్షా, మీరు నిర్ధారించిన రేట్లు సక్రమంగా లేవన్న నిర్ణయానికి ఏ సందర్భంలో వచ్చారు? రివిసెస్‌మెంట్ చేయడానికి ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుంది? రైతుల విషయంలో కరెంట్ మోటార్లకు అదనంగా 30 వేల రూపాయలు వసూలుచేశారు, అయినా కరెంట్ కనక్షన్ ఇవ్వకుంటే బాధ్యుల్నైన అధికారులపై చర్య తీసుకోలేని ప్రభుత్వం ఈ విషయంలో మాత్రం చర్య తీసుకొంటుందంటే ఎట్లా నమ్మాలి? .....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీరు ఏం చెపితే అది చేద్దామన్నాను, నోటీసు ఇవ్వమంటే నోటీసు ఇస్తాం, అరెస్టు చేయమంటే అరెస్టు చేస్తామని చెప్పినా కూడా వారు ఈ విధంగా మాట్లాడడం సరికాదు. నేను మీ అందరితో మాట్లాడి చర్య తీసుకొని ఏం చర్య తీసుకొన్నారో ఈ సభలో మళ్ళీ చెపుతానన్నాను, ఇంతకంటే ఇంకేం కావాలండీ? ....

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

(ఈ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు సభనుంచి నిష్క్రమించారు)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా .....

మిస్టర్ స్పీకర్:– టీరో అవర్‌కు పోదాం, ఇప్పటికే గంట అయిపోయింది .....

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, టీరో అవర్‌కు అతీతంగా ఒక విషయం. మీ దృష్టికి తెస్తున్నాను. మీ ఆదేశాలను ధిక్కరించే విధంగా, మిమ్మల్ని సవాలుచేసే విధంగా "వార్త" పత్రికలో వచ్చింది, దాని గురించి ఇప్పుడు చర్చించవలసిన అవసరం ఉంది. నా పైన అవాస్తవాలతో కూడిన కేవలమైన ఆరోపణలు వచ్చిన సందర్భంలో ఈ సభలో నేను ప్రస్తావించాను. దానిపై మీరు నిర్ణయం చేశారు. ప్రివిలేజ్ కమిటీకి రెఫర్ చేశారు. అయితే మీ ఆదేశాలను సవాలుచేసే విధంగా "వార్త" పత్రికలో వ్యాసం వచ్చింది. అందువల్ల దీనిని మీరు సభా హక్కుల ఉల్లంఘనగా పరిగణించి తగిన చర్య తీసుకొంటారని ఆశిస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, ఈ సందర్భంలో మీ హక్కులేమిటో, మా హక్కులేమిటో మేరు చెప్పాలి .....

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, నేను ఈ సభలో ప్రస్తావించి, నాపైన వచ్చిన ఆరోపణలను సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. దానిపైన మేరు నిర్ణయం చేశారు, ప్రివిలేజ్ కమిటీకి రెఫర్ చేశారు. కాని మీ నిర్ణయాన్ని సవాలు చేసే విధంగా ఈ రోజు పత్రికలో వ్యాశారు, ఆర్టికల్ వ్రాసినవారి పేరు టంకసాల అశోక్.

Mr. Speaker:- You send it to me. I will look into the matter.

శ్రీ సివాచ్· విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, ఎకడమిక్ ఇంటెగ్రిస్ట్‌తో ఛైర్‌కు ఒక సజెషన్ ఇస్తున్నాను· ఆర్టికల్స్ 105 (3), 194 (3) క్రింద చట్ట సభలకు వున్న అధికారాలేమిటో క్లోడీకరించబడకపోతే లేదా నిర్వచింపబడకపోతే ఇలాంటి సమస్యలు వస్తాయి, కాబట్టి ఇప్పటికైనా మీరు ఆలోచించి దీని గురించి రూల్స్ కమిటీలోగాని, ఇతరత్రాగానీ చర్చ చేయాలని మనవిచేస్తున్నాను·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, లాస్ట్ సప్లిమెంటరీ అడిగేందుకు నేను రిక్వెస్ట్ చేస్తే తమరు అనుమతించారు· ఇందులో చాలా కుంభకోణం ఉందని చెప్పాం· ముఖ్య మంత్రిగారు వెళ్లిపోయారు, అయినప్పటికీ అశోకగజపతిరాజుగారు సమాధానమిస్తారు, మాకేం అభ్యంతరం లేదు· ఒక్క మాట మనవిచేస్తున్నాను· Two fundamental issues have been raised. In the first instance, the Commissioner has called for the record and set aside the orders of the Additional Commissioner. I would like to know whether he is empowered to do it or not. రెండవది అతను ఈ విధంగా చేయడానికి కారణాలేమిటి? Malafide intention is there on the part of the Commissioner. What action you are going to take against the Commissioner who had set aside the order? Are you prepared to constitute a House Committee?అన్ని విషయాలను కూడా విచారణ చేయవలసి ఉంది, ఇందులో బాధ్యతాయుత పదవులలో వున్నవారికి కూడా సంబంధం ఉంది· అన్ని విషయాలూ బయటకు రావాలంటే హౌస్ కమిటీ వేయవలసిన అవసరం ఉంది· కాబట్టి హౌస్ కమిటీని నియమించి అన్ని విషయాలను వెలికితీయాలని మనవిచేస్తున్నాను·

10·30 ఉ· Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, I will just read out ...

Mr. Speaker:- The question is whether the government is prepared for a House Committee or not.

Sri P. Ashok Gajapathi Raju:- It is no use to have a House committee because it is a technical issue. The Chief Minister is going to convene a meeting with the leaders. I will read out the section so that the issue will become clear.

"The Commissioner for Commercial Taxes may suo motto call for and examine record of any order passed on proceedings recorded by any authority, officer or person subordinate to him, under the provisions of this act including sub section 2 of this section and if such order or proceedings is detriment to the interests of the government, may make such enquiry or cause such enquiry to be made and subject to the provisions of this act may initiate proceedings to revise, modify or set aside such order or proceedings and may pass such order in reference there to as he thinks fit."

That is the position as per law. Now, there is no illegal activity. But the action of the Commissioner has resulted in delayed revenues to the exchequer. What should have come to the exchequre has not come. This is a fact and I had accepted it.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- మాకు అర్థం అయింది. అధ్యక్షా, మంత్రిగారు ఏ రకంగా సబ్‌మిట్ చేయడానికో లేదా సపోర్ట్ చెయ్యడానికో చూస్తున్నారు. వారి బాధ మీకు అర్థం అయి ఉంటుంది. ఇందాకటి నుంచి ఆయనను రక్షించడానికి పడే బాధ ...

Sri P. Ashok Gajapathi Raju:- If running commentary comes, how can I answer?

The Hon'ble Chief Minister has offered to meet all the Floor Leaders on this issue. We have to intention to protect anybody. Constitution of a House Committee will not serve the purpose. There is no need for a House Committee.

శ్రీ వి. వెంకటేశ్వరరావు:- తమరు అర్థం చేసుకోండి. మా ఆవేదనంతా డబ్బు వసూలు చెయ్యాలనే. పలుగురాళ్ల విషయంలో కమిటీ వేశారు. అట్లాగే పోయింది. కాంగ్రెస్ గవర్నమెంట్ ఉండగా అడిగితే వాళ్ళు తొలిపేశారు. ఈ ప్రభుత్వం అదేరకంగా ఉంది. ఇది బాగా లేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఎప్పుడు పిలుస్తారు?

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, Hon'ble Chief Minister is at it. He will convene a meeting at the earliest. We are more interested in protecting the revenues of this state.

Sri Gade Venkat Reddy:- Speaker Sir, with regard to Sri Vittal Reddy's case, I would like to submit something. Sir, the matter has been discussed in the House by various Members. A news item has been published today in "Vaartha" paper on the privilege notice given by Sri C. Vittal Reddy. After listening to all the views expressed by the Members, the Speaker was kind enough to refer this matter to Privileges Committee. So the matter has already been referred to the Privileges Committee. Now, it is property of the Privileges Committee. In today's "Vaartha" paper a news item appeared written by Mr. T. Ashok wherein he questioned the privilege notice of Sri C. Vittal Reddy and said whether it comes under privilege or not. He has discussed about it. He says that it does not come under privilege. So he is questioning the authority and ruling given by Hon'ble Speaker. When the matter has been referred to the Privileges Committee, I feel that publishing of news item comes under contempt of this House. I request the Hon'ble Speaker to look into the matter and necessary action should be taken under the provisions of law. Under the provisions of law, he has committed comtempt of this House. My opinion is that it is not desirable to publish such a news against the views expressed by the Hon'ble Speaker in the House which comes under contempt.

Mr. Speaker:- Send the paper to me, I will look into the matter.

కీరో అవర్

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్ష, నెల్లూరు జిల్లా, నాయుడుపేట మండలం పిల్లమట్టూర్ గ్రామానికి సంబంధించినది· ఇక్కడ అగ్రవర్ణాల వారు, హరిజనులు, పేద వారు అంతా ఉన్నారు· కానీ దురదృష్టం – ఏ పార్టీ అని కాదు కానీ, అల్పసంఖ్యాక వర్గాల వారి మీద, హరిజనుల మీద, పేద రైతుల మీద అగ్రవర్ణాల వారి దౌర్జన్యం ఎక్కువగా ఉంది· వాళ్ళు తాము పండించుకునే పంటను కూడా తెచ్చుకునే అవకాశం లేకుండా పోయింది· భూస్వామ్య వర్గాల దౌర్జన్యం నడుస్తోంది· స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అవుతున్నా, అక్కడున్న ఇద్దరు, ముగ్గురే దౌర్జన్యం చేస్తున్నారు· హరిజనులను, గిరిజనులను పారీ పోలాలను వారు పాగుచేసుకోకుండా చేస్తున్నారు· అక్రమంగా స్వాధీనం చేసుకుని, దౌర్జన్యం చెయ్యడం చాలా ఘోరమైన విషయం·

ఆ గ్రామంలో సి.సి.ఆర్. గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి అనే వారు ఎలక్షన్స్‌లో పోటీ చేశారో లేదో కానీ, వారికి సపోర్ట్ ఇవ్వలేదని వారి పంటలు తీసుకోవడం పంపుసెట్లు తీసుకోవడం చేస్తున్నారు. ఇది చాలా అన్యాయం. అక్రమం. అక్కడ ఎవరయినా హరిజన, గిరిజన బలహీనవర్గాల వారిని సపోర్ట్ చేసినా వాళ్లు అక్కడ ఉండడానికి వీలు లేదనే పరిస్థితిగా ఉంది.

శ్రీ ఎం. రాజయ్య (ఆంధోల్):- హరిజనులు అనే పదం ఉపయోగించరాదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఐ యాం సారీ. దళితులకు సంబంధించి వారి కుటుంబ ఆస్థుల మీద ఈ విధంగా దౌర్జన్యం చేస్తున్నారు. వారి స్త్రీల మీద దౌర్జన్యాలు చేసే పరిస్థితి ఉంది. ఆ భూస్వాములకు వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడడానికి వీలులేదు. వారి పంటలు వారు తీసుకోడానికి లేదు. ఈ రకంగా ఉంది. దీని మీద కఠినమైన చర్యలు తీసుకోవాలి. కలెక్టరుకు, పోలీసులకు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించి ఉన్నతాధికారిని పంపి ఎంక్వయిరీ చేసి, వారి మీద తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను హోం మంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు స్పందించి తగిన సమాధానం చెప్పే అవసరం ఉంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రెండు అంశాలున్నాయి. రెవెన్యూకి కూడా సంబంధం ఉంది. హోం శాఖాపరంగా చట్టపరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకుంటాము న్యాయం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- హరిజనుల మీద హెరాస్‌మెంట్‌కు సంబంధించినది. పోలీసు కంప్లయింట్ ఇచ్చారు. కలెక్టరుకి చెప్పారు. వారికి రక్షణ ఇచ్చే బాధ్యత ఉంది. మంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- దళితుల మీద జరిగే అన్యాయంపై తప్పకుండా చర్య తీసుకుంటాము. సేద్యం అంటున్నారు. వారికి హక్కుందో లేదో తెలియదు. రెవిన్యూ మంత్రిగారు చెప్పాల్సి వుంటుంది.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- ఇది లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్. హరిజనులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేదు. స్కూల్ ఫార్మర్స్.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- పేపరాలు ఇవ్వండి. చర్య తీసుకుంటాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- స్టేట్‌మెంట్ ఇవ్వండి.

10.40 శ్రీ ఎ. మాధవరెడ్డి:- ప్రతి దానికి స్టేట్‌మెంట్ ఎందుకు? ఇన్‌ఫర్మేషన్ తెప్పించి

శ్రీ జి·ఎమ్·ఎన్·పి· ప్రసాద్ (తాడికొండ):– అధ్యక్షా, ఇది ట్రాన్స్‌పోర్ట్ మినిష్టరుగారికి సంబంధించిన ప్రశ్న· గత కొద్ది మాసాల క్రితం గుంటూరు పట్టణంలో ప్రైవేటు సిటీ బస్‌లు సరిగా తిరగడం లేదని అలాగే ఎన్నో యాక్సిడెంట్స్ ప్రైవేటు బస్‌ల వల్ల జరుగుతున్నాయని పట్టణంలో పెద్ద ఆందోళన జరిగింది· ఆ సమయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు గుంటూరు పట్టణం వచ్చినప్పుడు చాలా మంది పెద్దలు, ప్రజా సంఘాలు అక్కడున్న సిటీ బస్‌లను జాతీయం చేయాలని కోరడం జరిగింది· సిటీ బస్‌లు తిరగకుండా ఆందోళన జరిగిన సందర్భంలో ఆర్·టి·సి· బస్‌లు తిరగాలని ప్రభుత్వం ఆదేశించింది· 150 ఆర్·టి·సి బస్‌లను వారు తిప్పడం జరిగింది· కొంతమంది యజమానులు కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకున్నందున 100 బస్‌లు తిరుగుతున్నాయి· 50 ఆర్·టి·సి· బస్‌లు తిరుగుతున్నాయి· రెండు బస్‌లు తిరుగుతున్నందున ప్రైవేట్ వారికి నష్టం వస్తున్నదని వారు అపేశారు· తద్వారా సుమారు 250 మంది ఉద్యోగాలు కోల్పోయారు· ఆ ఉద్యోగాలు కోల్పోయిన వారు ప్రభుత్వ దృష్టికి, కలెక్టర్‌గారి దృష్టికి అలాగే మా జిల్లా మంత్రిగార్నైన గౌరవనీయ శివప్రసాదరావుగారి దృష్టికి తెచ్చారు· కాని ఉద్యోగులను ఏ విధంగానూ ప్రభుత్వం అడ్జస్ట్ చేయలేదు· దీనికి ఒక్కటే పరిష్కారం· రూట్లను నోటిఫై చేసి తప్పకుండా ఆర్·టి·సి· వారి బస్‌లను తిప్పమనండి· లేకపోతే 250 మందికి ఉద్యోగాలు లేవు కనుక ఆర్·టి·సి· బస్‌లు విత్‌డ్రా చేసి ప్రైవేటు వారికి ఇస్తే ఆ బస్‌లు తిరిగే పరిస్థితి ఉంది వారి ఉద్యోగాలు ఉంటాయి· సిరుద్యోగుల్నైన వారు కొన్ని రోజుల నుంచి రిలే హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారు· వారిని ఎవరూ పట్టించుకోవడం లేదు· ప్రభుత్వం స్పందించి ప్రైవేట్ బస్‌లయినా పెట్టాలి· లేదా ఆర్·టి·సి· వారిని నేషనలైజ్ చేసే పరిస్థితి ఉంటే ఉద్యోగాలు వస్తాయి· దీనిని పరిష్కారం చేయాలని కోరుతున్నాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:– సభ్యులు నేషనలైజ్ చేయమని అడుగుతున్నారు సమాధానం చెప్పమనండి·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– గతంలో గుంటూరు పట్టణంలో ప్రైవేటు సిటీ బస్‌లు తిరిగే చోట ఎక్కువగా స్పీడ్‌గా వెళ్లినందువల్ల యాక్సిడెంట్స్ అవుతున్నాయని ప్రజలు విజ్ఞప్తి చేశారు· దానికి ప్రభుత్వం స్పందించి వెంటనే జాతీయం చేయకుండా ఆర్·టి·సి· బస్‌లను ప్రవేశపెట్టడం జరిగింది· 250 మంది ఉద్యోగాలు పోయాయి ఆర్·టి·సి·లో తీసుకోమన్నారు· అది దీనికి సంబంధించిన విషయం కాదు· ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఆర్·టి·సి· బస్‌లను తిప్పడం జరిగింది· ఈ విషయం అప్పుడు పరిగణనలోకి తీసుకోలేదు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, జాతీయం చేయమన్నారు· ఉద్యోగులను ఆర్·టి·సి·లోకి తీసుకోమన్నారు·

Mr. Speaker:– He will look after it. Please resume your seat. During Zero Hour two persons from the same party will not be allowed to speak.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ముఖ్యమంత్రిగారు గుంటూరు వెళ్లినప్పుడు వాగ్దానం చేశారు. సిటీ బస్‌లను జాతీయం చేస్తామన్నారు. కావాలంటే వెరిఫై చేయమనండి. జాతీయం చేస్తే ప్రైవేట్ బస్‌లలో ఉండే వర్కర్స్‌ని ఆర్.టి.సి. బస్‌లలో పెట్టుకోవడం అనవాయితీ. ప్రైవేట్ బస్‌ల స్థానంలో ఆర్.టి.సి. బస్‌లను నడుపుతున్నారు. కమిట్‌మెంట్ ఇచ్చి ఆలోచన చేయమనండి.

Mr. Speaker:- On behalf of the Minister, somebody will note it down.

(At this juncture, Sri G.M.N.V. Prasad and Sri M.B. Chowhan stood up and tried to speak)

Why do you waste the time of the House? It is the responsibility of the Government to note it down.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, ఇది మార్కెటింగ్ శాఖకు సంబంధించిన విషయం. వ్యాపారాబాదు గడ్డ అన్నారం పళ్ల మార్కెట్ ఉంది. ఆ మార్కెట్ మాయా బజార్‌లో తయారయింది. రైతులను దోపిడీకి గురి చేస్తున్నారు. నల్గొండ జిల్లా నుంచి పళ్లు తీసుకువస్తుంటే మార్కెట్ రేటు, కమీషన్‌కు సంబంధించి నూటికి నలభై శాతం తరుగు పేరుతో తీసి వేసి రైతులను దోపిడీకి గురి చేస్తున్నారు. మార్కెట్ ఫీజు విషయంలో ఛార్జీలు ఎక్కువ తీసుకుంటున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన దానికంటే ఎక్కువ తీసుకుంటున్నారు. బిల్లులు కూడా కట్ చేసుకుంటున్నారు. పళ్ల మార్కెట్‌కు సంబంధించి రైతులను దోపిడీకి గురి చేస్తున్నారు. మార్కెట్‌లో కనీస సౌకర్యాలు లేవు. మొత్తం దోపిడీ చేస్తుంటే మార్కెట్‌కు సంబంధించిన అధికారులు, కమీషన్ ఏజెంట్స్‌కు వత్తాసు వచ్చినందు వల్ల రైతులకు నష్టం జరుగుతోంది. రైతులకు ఉపయోగపడడం లేదు. ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకుని అక్రమమైన దోపిడీని అరికట్టి రైతులకు ఉపయోగపడే విధంగా మార్కెట్‌ని తీర్చిదిద్దమని కోరుతున్నాను. దానినీ తీర్చిదిద్దడానికి సిద్ధంగా ఉన్నారా, లేదా.

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):- నాకు స్వయంగా అలా అన్యాయం జరిగింది బత్తాయి పళ్లు తీసుకువెళితే.

శ్రీ టి. రమేష్‌రెడ్డి:- గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. నేను రేపే వెళ్లి ఇన్‌స్పెక్ట్ చేసి అక్కడ జరిగిన అవకతవకలు నా దృష్టికి వచ్చిన వాటి విషయంలో తప్పకుండా చర్య తీసుకుంటాను. నల్గొండ జిల్లా నుంచి వస్తే రైతులు మోసపోతున్నారన్నారు పరిశీలిస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సభ్యులు కూడా నష్టపోయారని చెబుతున్నారు.

శ్రీ ఎన్· నరసింహారెడ్డి:– హామాలీల విషయంలో కూడా అన్యాయం జరుగుతోంది·

మిస్టర్ స్పీకర్:– ఒక్క విషయం జీరో అవర్‌లో ఒకే పార్టీకి సంబంధించిన వారు ఇద్దరు ఎలా చెబుతారు· కూర్చోండి· మంత్రిగారు రేపు వెళ్లి తనిఖీ చేస్తామన్న తరువాత ఇంకా ఏమిటి?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, నా అంశం ప్రభుత్వ పనితీరుకు సంబంధించినది· రాష్ట్రంలో ఉన్న ఉద్యోగస్థులు వివిధ డిపార్టుమెంటులలో ఉన్నవారు వేలాది మంది సస్పెండ్ అయి ఉన్నారు· నాన్ గెజిడెడ్, గెజిడెట్ ఆఫీసర్స్ కాని ఎ·సి·బి· కేసులో ఉన్న వారు కాని, డిసిప్లినరీ యాక్షన్‌ను అనుసరించి వేలాది మంది సస్పెండ్ అయి ఉన్నారు· వీరి కోసం ప్రభుత్వం గతంలోనే ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది· జి·ఓ· ఎం·ఎస్· నెం· 86, తేదీ 8·3·94 లో దీని ప్రకారం ఏ ఉద్యోగి అయినా సస్పెండ్ అయితే 6 మాసాలలో పరిశీలించాలి· లాస్ట్ కటాఫ్ డేస్ టూ ఇయర్స్· రెండు సంవత్సరాల లోపు అతని కేసు పరిష్కారం కాకపోతే అతనని రీఇన్‌స్టేట్ చేయాలని రూలు ఉంది కాని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోవడం లేదు· కొన్ని వేల మంది సస్పెండ్ అయిన వారున్నారు· ఇంటిలో కూర్చుని ట్రిబ్యునల్ కోర్టు తీర్పు ఇచ్చిన తరువాత వారి జీత భత్యాలు వారికి ఇచ్చే పరిస్థితి ఉంది· కనుక వారిని రీ ఇన్‌స్టేట్ చేయాలి· 4 వేల మంది సస్పెండు అయి ఉన్నారు· వారి మీద ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు· రెండు సంత్సరాలు దాటి పోయ్యింది· ఒక వైపు ప్రభుత్వం పని తీరు నిర్ణయం తీసుకోవడంలో వైఫల్యం అయింది· పదవీ విరమణ జరిగిన అధికారులను దాదాపు 12 మందిని ఎలక్ట్రిసిటీ బోర్డులో మీరు అపాయింట్‌మెంట్ చేయడం జరిగింది· నెలకు లక్షలాది రూపాయలు ఇస్తున్నారు· కాబట్టి మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను· ఇవన్ని రెవ్యూ చేస్తారా? రాష్ట్ర వ్యాప్తంగా వివిధ డిపార్టుమెంటులలో సస్పెండ్ అయిన ఉద్యోగస్థులను రెండు సంవత్సరాల తరువాత వారిని రీ ఇన్‌స్టేట్ చేసే అవకాశం ఉండి వారి యొక్క శ్రమను ఏ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకొంటుంది?

Sri P. Ashok Gajapathi Raju:– We have noted the contents of what has been stated by the Hon'ble Member. On humanitarian grounds, it is incorrect to keep under indefinite suspension.

Mr. Speaker:– While paying more than half of the salary to the incumbent.

Sri P. Ashok Gajapathi Raju:– It is a loss on all sides. Though, it is incorrect, the practice is continuing. We will definitely look into the matter and try to correct it.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– అధ్యక్షా, ఇది కూడా ఫైనాన్స్ మినిష్టర్‌గారికి సంబంధించిన విషయం· ప్రైవేటు ఎయిడెడ్ జూనియర్ కాలేజీ

లెక్చరర్లకు పోయిన 4 నెలల నుంచి జీతాలు లేవు· ప్రతి సంవత్సరం వారి కొరకు రూ·44 కోట్లు బడ్జెట్‌లో ఎలకేట్ చేస్తున్నారు· పోయిన సంవత్సరం రూ· 25 కోట్లు వేశారు· అప్పుడే చాలా బాధ అయింది· ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా ఎలకేట్ చేయలేదు· ప్రైవేట్ ఎయిడెడ్ జూనియర్ కాలేజ్ లెక్చరర్లకు నాన్ టీచింగ్, టీచింగ్ స్టాఫ్‌కి 4 నెలల నుంచి జీతాలు దొరకడం లేదు· పాపం వారు ఆకలితో వస్తున్నారు·

10·50 ఉ· ప్రైవేటు ఎయిడెడ్ జూనియర్ కళాశాలలకు బడ్జెట్ ఎలకేషన్ గురించి ఆర్థిక మంత్రిగారు జవాబివ్వాలి· బడ్జెట్ ఎలకేషన్ గత సంవత్సరం రూ· 25 కోట్లు కాగా, ఈ సంవత్సరం ఒక్క నయాపైసా కూడా కేటాయించలేదు·

శ్రీ పి· అశోకగజపతిరాజు:– దేని గురించి మాట్లాడుతున్నారు? మరలా రిపీట్ చేయ మనండి·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– బడ్జెట్ ఎలకేషన్ గురించి మాట్లాడుతున్నాను· గతంలో ప్రతీ సంవత్సరం రూ·39 కోట్లు కేటాయించేవారు· గత సంవత్సరం ఆ ఎలకేషన్ రూ· 25 కోట్లకు తగ్గించారు· ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా పెట్టలేదు· ప్రైవేటు ఎయిడెడ్ జూనియర్ కళాశాలలలోని టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి గత నాలుగు నెలలుగా జీతాలు లేవు·

Sri Bashiruddin Babu Khan:- Speaker Sir, as soon as the Governmet releases the amount towards arrears, the same will be paid to the staff of the aided colleges in the state.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, బడ్జెట్ ఎలకేషన్ గురించి ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పాలి·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the Member is talking about the Education Department. The Education Minister will take care of it.

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, 500 MBBS Doctors who were appointed batch-wise for the last 7 years, were paid very meagre amount. These Doctors went to the Supreme Court and the Supreme Court had given a judgement in November, 1995 stating that these Doctors should be paid their full salary from 01.04.1990. Through you, I would like to bring the plight of these Doctors to the kind attention of

the Government and I would like to know from the Government whether the Government is going to implement the judgement given by the Supreme Court or not as these Doctors are under going from many trials and troubles.

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం తప్పకుండా పరిశీలిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను·

శ్రీ పి· పురుషోత్తమరావు (సిర్పూర్):– అధ్యక్షా, ఇది హోం శాఖ మంత్రిగారికి సంబంధించింది· పీపుల్స్ వార్ గ్రూప్ మీద బ్యాన్ యింపోజ్ చేసిన తరువాత అదిలాబాదు జిల్లాలో, నా నియోజకవర్గంలో, గ్రామాలలోని యువకులు విలేజ్ కమిటీ మెంబర్స్‌గా వున్నారనే దృష్టితో, బ్యాన్ యింపోజ్ చేసిన మరునాడు నుండి, ఆ యువకులను, యువతులను రోజూ పోలీసు స్టేషనుకు వచ్చి అటెండెన్స్ వేయించుకోవాలని చెప్పడం జరిగింది· రోజూ ప్రతి గ్రామం నుండి 20, 30 మంది యువతీ యువకులు ఉదయం పోలీసు స్టేషనుకు వెళ్ళి సాయంత్రం దాకా అక్కడ పెట్టి చాకిరీ చేసి రాత్రికి యింటికి చేరుకోవడం జరుగుతోంది· తిరిగి మరునాడు ఉదయమే మరలా పోలీసు స్టేషనుకు వెళ్ళే పరిస్థితి గ్రామాల్లో వుంది· కొన్ని గ్రామాలవారు 8 రోజులకు ఒకసారి పోతూ వుండగా, కొన్ని గ్రామాలవారు రోజూ పోలీసు స్టేషనుకు పోవలసి వస్తోంది· గ్రామాలలో ఐడెంటిఫై చేయబడిన యువతీ యువకులు ఎటువంటి పనిపాట లేకుండా రోజూ పోలీసు స్టేషన్ చుట్టూ తిరగవలసి వస్తున్నది· తప్పు చేస్తే కోర్టుకు పంపించండి· కోర్టు కేసులు ఏమీ లేకపోయినా కేవలం అటెండెన్సు పేరుతో విలేజ్ కమిటీ మెంబర్స్ అనే దృష్టితో ఉదయం 8·00 గంటలకు పోలీసు స్టేషనుకు వెడితే, గడ్డి చెక్కడం, ఇటుకపని మొదల్నైనవి చేయించి రాత్రి ఎనిమిది గంటలకు యింటికి పంపడం జరుగుతోంది· అటెండెన్స్ పేరుతో పోలీసులు చేసే అకృత్యాలు అన్నీ యిన్నీ కావు· ప్రతి వారినీ ఈ రకంగా హింసిస్తున్నారు· ఎవర్నైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు చేస్తే కోర్టుకు పంపించండి· అనాథర్నెడ్డిగా తీసుకువచ్చి, అటెండెన్సు పేరుతో రోజూ ఉదయం నుండి రాత్రి దాకా పోలీసు స్టేషనులో పనీ పాటా చేయించడం సబబు కాదు· చాలా భయంకరమైన పరిస్థితి·యువకులు ఊర్ల నుండి పారిపోతున్నారు· నాలుగు నెలలుగా ఇండ్లకు రావడం లేదు· వీటి విషయంలో విచారించి పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు యివ్వండి· ఇటువంటి కార్యక్రమాలు జరగకుండా నివారించండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను· పోలీసు స్టేషన్‌లో ఏమీ పని వుంటుంది చేయించడానికి?

శ్రీ పి· పురుషోత్తమరావు:– మాకు పని లేక మంత్రిగారికి చెప్పలేదు·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– కాదు చెప్పింది నోట్ చేసుకున్నాను·

శ్రీ డి. శివరాం:– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించింది. పాలేరు నది మీద సిన్న సాయంకాలం ఒక బ్రిడ్జి పడిపోవడం జరిగింది. ఇది నేషనల్‌హైవే నంబర్ ఐదు మీద ఉంగుటూరు, సింగ రాయకొండలకు ఘధ్య ఉంది. అందువల్ల నేషనల్ హైవే మీద ట్రాఫిక్ ఆగిపోవడం జరిగింది. గత సంవత్సర కాలం నుండి ఈ బ్రిడ్జి విషయం ప్రభుత్వ దృష్టికి తేసుకు వస్తూనే వున్నాము. జిల్లా సమీక్షా సమావేశాల్లో కూడా ఈ అంశం ప్రస్తావిస్తున్నాము ఈ ప్రమాదం వల్ల హూర్తి ట్రాఫిక్ ఆగిపోవడం, నేషనల్ హైవే మీద ట్రాఫిక్‌ను యితర రోడ్డ మీదకు డైవర్ట్ చేయడం వల్ల ఆ రోడ్డు కూడా పాడైపోయే పరిస్థితి ఏర్పడడం జరుగుతోంది. ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

11.00 శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి):– 5వ నెంబరు గల నేషనల్ హైవేలో వున్న ఉ. కృష్ణమాచంద బ్రిడ్జి కూలిపోవడం వల్ల ప్రకాశం జిల్లాలోని జనానికి ఇబ్బంది కలుగుతున్నది. ముఖ్యంగా వేలాది మంది ప్రయాణీకులు అర్ధంతంగా చిక్కుకుపోయారు వారికి ఆహారంగాని, నీరుగాని, సప్లయిచేసే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. రోడ్లన్ని జామ్ అయ్యాయి. ఎక్కడివి అక్కడ లారీలు, వెహికిల్స్ జామ్ అయ్యాయి. ఇమ్మీడియేట్‌గా క్లియర్ చేసి, తక్షణమే మరమ్మత్తులు చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన బ్రిడ్జి. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేయడానికి ప్రభుత్వపరంగా ప్రతిపాదనలను పంపించాం. వెంటనే చర్యలు తీసుకుంటాము.

వచ్చామని, రైతుల సంక్షేమమే మా ధ్యేయం అని వీరు చెపుకొంటున్నారు· కానీ, రైతుల గురించి మీకు సరైన ప్లానింగ్ లేదు, సరైన అలకేషన్ లేదు· దీనివల్లనే ఈ పరిస్థితి ఏర్పడింది· ఈ విధానాన్ని మార్చుకొని విద్యుచ్ఛక్తి బోర్డుని ఇంప్రూవ్ చేయాలి· అగ్రికల్చర్ సెక్టార్‌పై ఇంత పెద్ద భారం వేయడం తగదు· ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు· వీళ్ళా తేస్తున్నామనీ వారు చెపుతూనే విద్యుచ్ఛక్తి బోర్డులో రిటైర్ అయిన అధికారులనే తిరిగి నియమించుకొంటున్నారు· గత రెండు మాసములలో 12 మంది అధికారులను వేరు కొన్నారు· ఒక్కొక్క అధికారికి 10 వేల రూపాయలు, 20 వేల రూపాయల చొప్పున జీత భత్యాలు ఇస్తున్నారు· ఈ విధంగా చేస్తూ విద్యుత్ బోర్డుపై భారం వేస్తున్నారు· ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని, కరెంటు సరిగా సప్లయి చేయాలన్న ఉద్దేశ్యంతోనే రేట్లు పెంచామని చెపుతున్నారు· మీరు పెంచిన రేట్లను మేము ఒప్పుకొన్నా ····· Sir, commonsense says when we increase something, at the same time we have to increase the quality of service also. లక్షలాది మంది వినియోగదారులు ఉన్నారు· వారికి మీరు ఏమి చేస్తున్నారు· విద్యుత్ ఛార్జీలు పెంచిన తరువాత ముఖ్యమంత్రిగారు 9 గంటలు కరెంటు సరఫరా చేస్తామని స్పష్టంగా చెప్పారు· ఈ విషయమ్మై డే టు డే, అవర్ టు అవర్, మానిటర్ చేస్తున్నామని చెప్పారు· వీరు చెప్పిన ప్రకారం ఏ ప్రాంతంలో కూడా కరెంటు ఇవ్వలేకపోతున్నారు· కాలిపోయిన ట్రాన్స్‌ఫారంలను 48 గంటలలో రీప్లేస్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు· ఆ ఆదేశాలు సెక్రటేరియట్ దాటి వెళ్లలేదు· బోర్డులో కేబుల్ వైర్స్ లేని పరిస్థితి ఉంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 45 సి·లకు వైగా మాట్లాడారు· కూర్చోండి·

(అంతరాయం)

శ్రీ కె·ఆర్· సురేష్‌రెడ్డి:– మంజూరైన సబ్ స్టేషన్స్‌ని ఇంతవరకూ ప్రారంభించ లేదు· మొన్ననే ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌లో ఒక స్టేట్‌మెంట్ చేశారు· వనసంరక్షణ ఉద్యమాన్ని చాలా పెద్ద ఎత్తున ఒక కోటి ఎకరాలలో చేస్తామని చెప్పారు· ఈ విషయమ్మై ఒక్క నయాపైసా కూడా కేటాయించలేదు· ఆ తరువాత ఆటవీశాఖ మంత్రిగారు ఒక కార్యక్రమంలో ఒక కోటి ఎకరాలలో కాదు 35 లక్షల ఎకరాలలో అని చెప్పారు· ఒక్క పైసా కూడా కేటాయించకుండా ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ స్కీంలో, రోజ్‌గార్ స్కీంలో ఇస్తామన్నారు· But, Sir the allocation is not there at all. It is very less. Sir, Rs. 2.7 crores were alloted for EAS and Rozgar Yogana, whereas the requirement is almost Rs. 67.00 crores. వెట్టి పెరిగినట్టు మీరు నిధులు ఇవ్వాలంటే ఎట్లా సరిపోతాయి. Sir, there is also a proposal to handover the total forests to some private people. We are seeing in the newspapers and also hearing that CCSD is holding meeting with some private people from US etc. What is there that this Government want to do to

NRIs etc. What is there that this Government want to do to sell the forests to some private people? Sir, there is not a clear-cut policy. In Hyderabad city, in many places there are no road dividers. Eventhough in some places they are there రోడ్డు డివైడర్సని చూస్తే అవన్నీ నల్లగా డస్ట్ పట్టి ఉన్నాయి· ఈ పొల్యూషన్ వల్ల మన లంగ్స్ పొజీషన్ కూడా అదేవిధంగా వున్నది· Nothing has been done as far as pollution control is concerned. Previously, we had a Minister dealing with Pollution Control. ఎన్విరాన్‌మెంట్‌ని రక్షించడానికి ఒక కనస్ట్రక్టివ్ లాంగ్‌టరం పాలసీ పెట్టి చేయాలి· అలా చేయడం లేదు· వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతోంది· మీ కారు పరిస్థితే చూడండి· We do not see any concrete steps being taken by the Government. Most of the Government vehicles are totally in a helpless position. No doubt, APSRTC is the main contributor for the pollution. ఈ రోజు జంటనగరాలలో ఎక్కడికి వెళ్లినా ఎ·పి·ఎస్·ఆర్·టి·సి· బస్సులు వెదజల్లే కాలుష్యం వల్ల వెనుక వెళ్లే స్కూటరిస్ట్‌లు మాస్క్ ధరించాల్సిన పరిస్థితులు ఏర్పాడుతున్నాయి లేకపోతే ఎక్కువ కాలం బ్రతకలేరు· అందుకని ··· we have to wear masks. We need to have some kind of co-ordination with Pollution Control Board. Sir, Pollution does not mean and only confine to smoke coming from vehicles. It may be in various forms. లేకపోతే వచ్చే తరాల వారికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయి· ఈ పొల్యూషన్ కంట్రోల్ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా లేదు· Sir, there is a no pollution control. There is no environmental control. So, I request through you the Hon'ble Chief Minister..... పొల్యూషన్ విషయమై ప్రభుత్వం సరిగా స్పందించదు· అలాగే ఇరిగేషన్‌లో కూడా చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి· కన్నీళ్లతో ఈ ప్రాజెక్టులకు నీరు వెళుతోంది కానీ, మీరు కట్టించిన ప్రాజెక్టుల ద్వారా సాగునీరు వెళ్లని పరిస్థితులు ఉన్నాయని తెలియజేస్తున్నాను· ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు· ముఖ్యమంత్రిగారు, ప్రజలను సలహాలు ఇవ్వమంటున్నారు కాబట్టి మేము చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని కార్యక్రమాలు చేయండి· ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను·

*శ్రీ కె· రామకృష్ణ:- అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి ముఖ్యంగా వెనుకబడిన, అనావృష్టికి గురైన ప్రాంతాలకు సంబంధించి సాగునీటికి అత్యంత

* An asterisk before the name indicates confirmation by the Member.

ప్రాముఖ్యత ఇవ్వాల్సి ఉంది· ముఖ్యంగా ఈ రోజు రైతాంగంలో ఎంతో చైతన్యం వచ్చింది· వారు కూడా ఎన్నో విషయాలను అబ్జర్వ్ చేస్తున్నారు· రాష్ట్రవ్యాప్తముగా సాగు చేయుటకు యోగ్యమైన రెండువందల రెండు లక్షల ఎకరాలలో 1/3 వంతు భూమికి మాత్రమే సాగునీరు అందజేయగలమని మీరు అంటున్నారు· సర్కారు, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలోని ముఖ్యంగా టెయిల్‌ఎండ్ ప్రాంతాలలో రైతులు ఎంతో ఇబ్బందులుపడుతున్నారు· ప్రభుత్వం వారు ఏదో రైతులకు చైతన్యం తక్కువగా ఉంది, వారు సక్రమంగా చేయలేకపోతున్నారని చెపుతున్నారు· నేను ఆవరణాత్మకంగా చెపుతున్నాను· ఎక్కడైతే కాలువలు ఉన్నాయో వాటి ద్వారా సక్రమంగా నీటిని రైతులకు అందజేయడానికి సరైన చర్యలు మీరు చేపట్టడం లేదని చెపుతున్నాను· ఉదాహరణకు అనంతపూర్ జిల్లాలో పెచ్·ఎల్·సి· కెనాల్‌కి సంబంధించి అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా ఈ రోజు వరకు ఏదైతే చేయడానికి అవకాశం ఉందో దానిని చేయడం లేదు· గత ప్రభుత్వాలు కూడా విఫలమైనాయి· అక్కడ ఎస్·సి· పోస్టులు అనేకం వేకెంట్‌గా ఉన్నా ఫిలప్ చేయలేదు· ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ 8 మంది కావాలంటే ఇప్పుడు అక్కడ ఒక్కరే ఉన్నారు·

12·00 మ· డి·ఇ·లు 35 మంది వుండాల్సి వుంటే అందులో 9 పోస్టులు ఖాళీగా వున్నాయి· అసిస్టెంటు ఇంజనీర్స్ 44 పోస్టులు వున్నాయి· అయితే నిజానికి నీటి సామర్థ్యాన్ని బట్టి టెయిల్‌ఎండ్ ఏరియాలకు నీటిని సక్రమంగా యివ్వాలన్నా, అవసరమైన వెహికిల్స్ ఇతరత్రా సౌకర్యాలు లేక నీటిని పంపిణీ చేయలేకపోతున్నారు· మరి ఈ విషయమై ప్రభుత్వానికి తగు శ్రద్ధ లేదు·

ఈనాడు ప్రభుత్వం శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు మరియు శ్రీశైలం ఎడమగట్టు కాలువ గురించి విదేశాల నుంచి నిధులు తీసుకుంటున్నామన్నారు, మంచిదే· అయితే వీటి విషయమై తగు శ్రద్ధ వహించి సత్వర చర్యలు చేపట్టాలని కోరుతున్నాను· ఎన్·టి· రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు తెలుగుగంగ ప్రాజెక్టు గూర్చి ఎన్నోసార్లు చర్చలు జరపడం, అనేక వాదోపవాదాలు చేయడం జరిగాయి· అయితే ఈ రోజు దానికి కెటాయించిన కేటాయింపు మాత్రం 100 కోట్ల రూపాయలు· కనీసం 200 కోట్ల రూపాయలు కేటాయిస్తారని ఆశించగా 100 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు· అందరం కూడా దీనికి ఎక్కువ కేటాయిస్తారని ఆశించాము· కడప జిల్లా బ్రహ్మంగారి మఠం రిజర్వాయరుకు ఇయర్‌మార్క్ చేయబడలేదు· రాయలసీమ జిల్లాలు కడప, కర్నూలు ప్రజలు మద్దాసు నుంచి డబ్బు తీసుకున్నారు గనుక వారికి నీరు యివ్వడానికి మాత్రమే మాస్తున్నారనీ, తమకు సాగునీరు యివ్వరేమోనని అనుకుంటున్నారు· తెలుగుగంగ సమీక్షం సెప్టెంబరు 15వ తేదీకల్లా మద్దాసుకు నీరు యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది· తెలుగోడు రిజర్వాయర్ ద్వారా 70 వేల ఎకరాల భూమికి సాగునీరు వస్తుందని రాయలసీమ ప్రాంత ప్రజలు ఆశిస్తున్నారు· మరి అందుకు ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను· ఫిబ్రవరి, మార్చిలలో ముఖ్యమంత్రిగారు 1989లో

ఎన్·టి·ఆర్· గారిచే మొదలుపెట్టబడిన హంద్రీ-నీవా, గండికోట ప్రాజెక్టు, గాలేరు-నగరి ప్రాజెక్టులకు తిరిగి శంకుస్థాపనలు చేశారు· కారణం 1989 తరువాత అధికారంలోకి వచ్చినపార్టీ 1994 వరకు ఈ ప్రాజెక్టుల విషయం విస్మరించడమే· అయితే ఈ రోజు టి·డి·పి· వారు తిరిగి ఈ ప్రాజెక్టులను శంకుస్థాపనల ద్వారా ముందుకు తీసుకు వచ్చారు· ఇవి మూడు కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో అత్యంత ప్రాధాన్యతను కలిగి వున్నాయి· అయితే అత్యంత ప్రాధాన్యం కలిగి వున్న గండికోట ప్రాజెక్టుకు 50 కోట్ల రూపాయలు ఈ బడ్జెటులో కేటాయిస్తామని ముఖ్యమంత్రిగారు బహిరంగ సభలో ప్రజలకు హామీ యిచ్చారు· కానీ ఈ రోజు బడ్జెటులో 30 కోట్లు మాత్రమే కేటాయించారు· ఇది చాలా ఆశ్చర్యదాయకం· కడప జిల్లాలో లక్షా 30 వేల ఎకరాల భూమికి, చిత్తూరు జిల్లాలో ఒక లక్షా 60 వేల ఎకరాలకు సాగునీటిని అందించే గాలేరు నగరి, గండికోట ప్రాజెక్టులకు కనీసం 50 కోట్ల రూపాయలను కేటాయించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను·

అలాగే కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకుగాను, హంద్రీనీవా గురించి అత్యంత కరువు పీడిత ప్రాంతమైన ఉరవకొండలో జరిగిన బహిరంగభలో 60 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం బడ్జెటులో అడిగితే ముఖ్యమంత్రిగారు 40 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి, ఈ రోజ 25 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు· దాదాపు 4 జిల్లాలలో 6 లక్షల ఎకరాలకు సాగునీటి నిమిత్తం ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి వాగ్దానం మేరకు 40 కోట్ల రూపాయలను కేటాయించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను·

అలాగే ప్రకాశం జిల్లాలో కొంతభాగం, కడపజిల్లాలో కొంత ప్రాంతానికి సాగునీటి అందించే వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు· అక్కడ జరిగిన సభలో ముఖ్య మంత్రిగారు 50 కోట్ల రూపాయలు ఆ ప్రాజెక్టుకు కేటాయిస్తామని చెప్పి, 25 కోట్ల రూపాయలను కేటాయించారు· కనుక ఈ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ముఖ్య మంత్రిగారు బహిరంగ సభలో చెప్పినట్లుగా, హామీలు యిచ్చిన వాటిని పూర్తి చేయవలసిందిగా తమ ద్వారా మనవిచేస్తున్నాను·

అలాగే నల్గొండ జిల్లాకు చెందిన శ్రీశైలం ఎడమగట్టుకాలువ ద్వారా 3 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీటిని పంపిణీచేసే పథకాన్ని పూర్తి చేయాలి· కోట్లాది రూపాయల ఖర్చయ్యే ప్రాజెక్టు యిది· దీనికి బడ్జెటులో ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతున్నాను· ఈ నాలుగు ప్రాజెక్టులను పూర్తి చేయడానికి 6 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి· కనుక ఈ విషయం పార్టీ విభేదాలు లేకుండా అందరం సమిష్టిగా ఆలోచించాలి· వీటిని పూర్తి చేసేందుకు కావలసిన 6 వేల కోట్ల రూపాయల బడ్జెటును కేటాయించే స్థితి ప్రభుత్వం దగ్గర లేదు· కార్యాచరణలో వారిష్యుడు 2000 సంవత్సరానికి అల్మట్టి డ్యాం నిర్మాణం పూర్తి చేస్తే మనం పూర్తిగా బయటపడతాము· కాబట్టి మీ ద్వారా

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన (ఐదవరోజు)

నా విజ్ఞప్తి ఏమంటే కర్ణాటకలో బాండ్స్ విడుదల చేసి, ప్రాజెక్టులకు అవసరమైన డబ్బు సేకరించినట్లుగా ఇక్కడ కూడా బాండ్స్ విడుదల చేసి ప్రాజెక్టులకు అవసరమైన నిధిని సేకరించండి. అందుకుగాను ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి దానికి కొన్ని పవర్స్ యివ్వాలని, ఈ విషయమై తమరు ఆలోచించాలని కోరుతున్నాను. అలాగే సెంట్రల్ నుండి కూడా ప్రాజెక్టుకవసరమైన గ్రాంట్స్‌ను సేకరించే ఏర్పాటు చేయాలనీ కోరుతున్నాను. ఇంతకు ముందు మిత్రులు చెప్పినట్లుగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సెకండ్ స్టేజ్‌కు శంకుస్థాపన చేయబడిందిగానీ, దాని అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు చేయడం లేదు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలైన తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో ప్రధానంగా రైతాంగం అసంతృప్తిగా వుంది. దీనిని మీరు గమనించాలి. నిధులు కేటాయింపులలో ఈ ప్రభుత్వం బాధ్యతారహితంగా వుందని నేను ఆరోపిస్తున్నాను.

12.30 మ. ప్రధానంగా ఈ రోజు అనంతపూర్ జిల్లాలో పెన్న అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయరు దాదాపు పూర్తి కావచ్చింది. దీనిపై 100 కోట్లకు పైన ఖర్చు పెట్టడం జరిగింది. గతంలో 1972 సంవత్సరంలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా ప్రారంభించబడిన ఈ పిఏబిఆర్ ప్రాజెక్టు అయిపోయినా కూడా ప్రభుత్వం నిర్లక్ష్యానికి ఫలితంగా నిలిచిపోయింది. 100 కోట్లు ఖర్చుపెట్టినా ఒక్క టి.ఎం.సి. కూడా నీరు ఇవ్వడంలేదు. డ్యాంకు, లింక్ చానెల్‌కు 60 కోట్లు కావలసి ఉంటే 44 కోట్లు 39 లక్షలు ఖర్చు పెట్టాము. రైట్‌కెనాల్‌కు 72 కోట్లు కావలసి ఉంటే 42 కోట్లు 79 లక్షలు అయితే లెఫ్ట్ కెనాల్‌కు 13 కోట్లు 42 లక్షలు ఖర్చుపెట్టాము. మొత్తం 110 ఖర్చు పెట్టి, కాలువలు కూడా సిద్ధంగా వుండి దీనికి కేటాయింపులు జరగలేదు. ప్రభుత్వం విడుదలే 100 కోట్లు పైన ఖర్చుపెట్టిందో అది నిరుపయోగంగా ఉందని మనవిచేస్తున్నాను సెంట్రల్ గవర్నమెంట్ గానే, స్టేట్ గవర్నమెంట్ గానీ ఏ రాజకీయపార్టీ అధికారంలో వున్నా, ఎవరు ప్రతిపక్షంలో వున్నా, డబ్బుకు ఇబ్బందిపడుతున్నామని అంటున్నారు. మరి డబ్బు ఖర్చుపెట్టినచోట రైతులకు సత్వలితాలు ఇవ్వడానికి అవకాశం ఉన్నచోట ఈ ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి అవలంభించడం తగదు. వెంటనే అఖిలపక్ష కమిటీ సమావేశం ఏర్పాటు చేసి పిఏబిఆర్, ధర్మవరం, యాడికి కెనాల్‌లకు నీటి కేటాయింపులు జరపాలి. ముఖ్యమంత్రిగారు చొరవతీసుకోవాలి. ఇరిగేషన్ శాఖమంత్రిగారు కూడా ఇందులో బాధ్యత పంచుకోవాలి. ప్రతిపక్ష నాయకులు కూడా కల్పించుకొని వెంటనే దీనికి రావలసిన వాటిని ఇవ్వండి. గౌరవనీయులు అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీనిని అఖిలపక్ష ఒప్పందం జరిగింది. దానిమేరకు 10 టి.ఎం.సి. కేటాయించాలని మనవిచేస్తున్నాను.

ఈ రోజు మంత్రిగారి రిపోర్టు చూస్తే తుంగభద్ర డ్యాం లో లెవెల్ కెనాల్‌కి కె.సి. కెనాల్స్ ఆధునికీకరణకు డబ్బు కేటాయించడం జరిగింది. హెచ్.ఎల్.సి.కి కూడా కేటాయించవలసి ఉంది. అక్కడి రైతులు ఇబ్బందిపడుతున్నారు. అక్కడ గత సంవత్సరం 14 సార్లు గండ్లు పడ్డాయి. అక్కడ ఈ రోజు పోలీసులు కాపలా కాస్తున్నారు. కెనాల్ ఎప్పుడు తెగిపోతుందో చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. దీని ఆధునీకరణకు ముఖ్యమంత్రిగారు ఎంతో కొంత డబ్బు కేటాయిస్తామని అంటున్నారు. ఈసారయినా డబ్బు కేటాయించాలని

మనవిచేస్తున్నాను· ఇటీవల మాతోటి శాసనసభ్యులు, రాయలసీమ జిల్లాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు రాయలసీమ జిల్లాల్లో కలిసినప్పుడు కనీసం 20 కోట్లు ఈ బడ్జెట్‌లో ముఖ్యమంత్రిగారు ఈ హెచ్‌ఎల్‌సి మోడర్నైజేషన్‌కు కేటాయిస్తారని ఈసారి బడ్జెట్‌లో తప్పకుండా కేటాయిస్తారని భావించాము· అక్కడ అత్యంత నిర్లక్ష్యానికి గురయిన పరిస్థితి ఉంది· అక్కడి రైతులు కనీసం ఒక్కపంట కూడా సక్రమంగా పండించుకోలేక పోతున్నారు దీనిని ఆదుకోకపోతే ఎన్ని పథకాలు చెప్పినా, ఎన్ని చేసినా ఉపయోగం ఉండదని మనవి చేస్తున్నాను· వీటితోపాటు ఈ రోజు వంద కోట్ల రూపాయలు ఈ ప్రాజెక్టుల మీద ఖర్చు చేస్తున్నాము· టెండర్లు పిలుస్తున్నారు· టెండర్లు పిలిచినప్పుడు ఏమి జరుగుతుందో రాయలసీమవాసిగా మీకు తెలుసు· దౌర్జన్యంతో ఎక్సస్ టెండర్లు వేయించి, పాటపాడుకోడానికి వచ్చేవాళ్లను రానివ్వకుండాచేసి గుత్తనోమ్ముగా తీసుకొంటున్నారు· కె·సి· కెనాల్ మోడర్నైజేషన్ టెండర్లు, పెడవలి, మద్దిలేరు వంటి వాటిని 60, 70 ఇంకా 100 శాతం వరకు ఎక్సెస్ టెండర్లు వస్తున్నాయి· ముఖ్యమంత్రిగారు శ్రమదానం అంటున్నారు· 20 వల రూపాయలు కావాలంటే 10 వేలకు శ్రమదానం చేయండనే, 10 వేలు ఇస్తామనే అంటున్నారు· కూలివాడిని శ్రమదానం చేయమని చెప్పారు· కోట్ల రూపాయల టెండర్లు ఎక్సెస్ పాడుకొని తీసుకొంటుంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది? ఇది గతం నుండే జరుగుతోంది· అనేకసార్లు ప్రభుత్వదృష్టికి తీసుకురావడం కూడా జరిగింది· సి·ఎం· గారికి ఫ్యాక్స్ మెసేజిలు కూడ పంపాము· ఎటువంటి వర్యలు తీసుకోవడంలేదు· ముఖ్యమంత్రిగారు శ్రమదానం గురించి చెబుతున్నారు· ప్రజలు నమ్ముతున్నారు· అక్కడ కోట్ల రూపాయల ప్రభుత్వ ధనానికి గండికొట్టి దొంకొని పోతున్నారు· దీనిని కంట్రోల్ చేయండి· టెండర్స్ వేసేప్పుడు అన్నీ లెక్కకట్టి వేస్తున్నారు· అటువంటప్పుడు 49 శాతం ఎక్సెస్ టెండర్లను ఏ విధంగా ఆమోదిస్తున్నారు? అందువలన ప్రజలు మీ చిత్తశుద్ధిని శంకిస్తున్నారు· ఇప్పుడయినా మించిపోయింది లేదు· వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెడుతోంది· ఇది సద్వినియోగం కావాలంటే, సత్ఫలితాలు ఇవ్వాలంటే, సక్రమంగా పనులు జరగాలంటే చట్టం చేయండి· జి·వో· పాస్ చేయండి· టెండర్లు పిలిచేప్పుడు 10, 15 శాతం కంటే ఎక్కువ శాతం ఎక్సెస్‌కు అవకాశం ఇవ్వకపోతే ఇది కంట్రోల్ అవుతుంది· అవేక పోట్ల తెలుగుగంగ టెండర్లు గానీ, ఈ రోజు ఆంధ్రదేశంలో రిత్ల్ల టెండర్లు పెట్టాలంటే రెట్వేవారికే వేతగావడం లేదు· గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఆ ప్రాంతంలో అజమాయిషీ చేస్తున్నవారే చెప్పుచేతల్లోకి టెండర్లు పోతున్నాయి· దీనికి కంట్రోల్ చేయలేకపోతే శ్రమదానానికి వీలువ ఉండదని మనవిచేస్తున్నాను·

ఇక మైనర్ ఇరిగేషన్ గురించి చెబుతున్నారు· ఇది అత్యంత ముఖ్యమయినదని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు· మెట్టప్రాంతాలకు సాగునీటి కాలువలు కొన్నిచోట్ల రావు· అటువంటిచోట మైనర్ ఇరిగేషన్‌కు అత్యంత ప్రాముఖ్యత ఉంది· దీనిమీద బడ్జెట్‌లో 100 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది· కనీసం 300 కోట్లు అయినా ఈ మైనర్ ఇరిగేషన్‌కు కేటాయించితే గానీ దీనికి న్యాయం జరగదు· 100 కోట్ల వలన ఎలాంటి

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన (ఐదవరోజు)

ప్రయోజనం లేదు. తెగిపోయిన చెరువులు, బండ్ స్ట్రెంగ్థెన్ చేయడానికి సరైన కేటాయింపులు జరగలేదు. దీనికి ప్రధాన కారణం డబ్బు పెద్ద మొత్తంలో కేటాయించకపోవడమే నని మనవిచేస్తున్నాను. అనంతపూర్ జిల్లాలో 28 చెరువులు తెగిపోయాయి. దానికి 7 కోట్ల రూపాయలు కావాలని చెప్పారు. వర్షాలు బాగాపడ్డాయి కాబట్టి తెగిపోతాయని కాపలా కాస్తున్నారు. దానికి 5 కోట్లు ఇస్తే కానీ కాదని చెబుతున్నారు. ఒక్క జిల్లాకు 12 కోట్ల రూపాయలు తెగిపోయిన చెరువులకు మరమ్మత్తులకు అయితే, రాష్ట్ర వ్యాప్తంగా 23 జిల్లాలలో మెట్ట ప్రాంతాలు కలిగిన తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో చెరువులకు గండ్లుపడ్డచోట ఇంకా ఎక్కువగా కేటాయించవలసి ఉంది. ఇది అతిముఖ్యమయిన సమస్యగా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. మరొక్కసారి దీనిని గురించి ఆలోచించండి. దీనిని తప్పకుండా పెంచాల్సిన అవసరం ఉంది. వంద కోట్లతో మైనర్ ఇరిగేషన్ ఏమాత్రమూ సాధ్యపడదని తెలియజేస్తున్నాను. వారికి వెహికల్స్ లేవు. స్టాఫ్ లేదు. చాలా ఇబ్బందికరంగా వుంది. మరొక్కసారి పునరాలోచన చేయండి. దీని గురించి చెప్పాలంటే చాలా వుంది. దీని మెటీరియల్ కూడా మా వద్ద ఉందని తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్ వలన ఎట్టి పరిస్థితులలో కూడా మైనర్ ఇరిగేషన్‌కు ఉపయోగం జరగదు.

మేజర్ ఇరిగేషన్ అయితే విదేశాల నుండి కొన్ని ఫండ్స్ వస్తాయనే ఆశ ఉండవచ్చు. నమ్మకం వుండవచ్చు. ఎలక్ట్రిసిటీ గురించి రైతులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చెస్తున్నారు. పట్టణాలలో వుంటున్న ప్రజలు కూడా బాధపడుతున్నారు. మన రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీ కరువు వున్న మాట అందరూ గుర్తించారు. దీనిని నివారించడానికి ప్రైవేటు వ్యక్తులతో సంప్రదింపులు జరిపాము. మేము ప్రైవేటైజేషన్‌ను వ్యతిరేకించినా ఈ రాష్ట్రంలో వున్న అవసరాలరీత్యా, కొంతవరకు ప్రైవేటుగా పోవడం అవసరం అని అనుకొంటున్నాము. ముఖ్యంగా డిమాండ్స్‌కు సంబంధించి ఏటా 10 శాతం, 15 శాతం ఉందని చెబుతున్నారు. పెరుగుతున్న డిమాండ్‌ను మనం చేరుకోలేకపోతున్నాము. అందువలన ధర్మల్ పవర్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని కూడా అనుకొన్నాము. ధర్మల్ పవర్‌కు కూడా ఇవ్వాలి. ఆ అవకాశం ఉన్నచోట కూడా పనులు వేగంగా జరగడంలేదు. రాయలసీమ ధర్మల్ పవర్ ప్లాంటుకు ముద్దనూరు 420 ఎం.వి. రెండు యూనిట్లుగా పనిచేస్తోంది. సెకండ్ స్టేజీకి పనులు సక్రమంగా జరగడంలేదు. ధర్మల్ పవర్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని అంగీకరించిన సందర్భంలో కూడా దీని కోసం డబ్బు కేటాయించలేదు.

12.40 మ. ఇతర దేశాల నుంచి కూడా కొన్ని సంస్థలు ముందుకు వస్తే మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి వారికి సక్రమమైన సహకారం లేదని, ఇక్కడ ఉన్న అధికారులే వారిని నిరుత్సాహపరుస్తున్నారని కొన్ని విషయాలు మా దృష్టికి వచ్చాయి. ముఖ్యంగా కె.ఎఫ్.డబ్ల్యూ. అనే జర్మనీ సంస్థ ముందుకు వచ్చి 40 శాతం గ్రాంటు ఇస్తాము, అదేవిధంగా 60 శాతం సాఫ్ట్ లోనే ఇస్తాము మీరు ఇక్కడ పెట్టండి అంటే ఇక్కడ ఉన్న కొంతమంది చీఫ్ ఇంజనీర్స్ అయ్యా, ఈ రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీ పెట్టవద్దు, పెద్ద

రిటరన్స్ రావు ఎందుకంటే మేము అతి తక్కువ దరకు రైతులకు ఇస్తూ ఉన్నామని చెప్పి వారిని నిరుత్సాహపరచిన ఘటనలు ఉన్నాయని మనవిచేస్తున్నాను· అందుకోసం ఏ ప్రభుత్వం అయినా కాని ఏ రాష్ట్రం అయినా కాని, ఏ దేశం కాని ముందుకు పోవాలంటే విదేశీ సంస్థల నుంచి మనము తప్పకుండా డబ్బు రాబట్టాలి· దానిని ఖర్చుపెట్టాలి అప్పుడు మాత్రమే మనకు ఇంతోఅంతో అభివృద్ధి సాధ్యమవుతుంది· ఈవేళ అతి ముఖ్యంగా భావిస్తున్నటువంటి ఎలక్ట్రిసిటీకి సంబంధించి ఇతర దేశాల నుంచి, విదేశీ సంస్థల నుంచి కూడా తీసుకురావాలని మనవిచేస్తున్నాను· అదేవిధంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నంత లంచగొండితనం రోజురోజుకు పెచ్చుమీరి పోతోందని అందరూ కూడా ఈవేళ చెపుతున్నారు· ఈవేళ ట్రాన్స్‌ఫార్మర్ పోయింది అంటే రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు· వారికి డబ్బులు ఇస్తే కాని మళ్ళీ ట్రాన్స్‌ఫార్మర్ వారు తీసుకురావడం లేదు· మనము చెపుతున్నాము – 40 గంటలలో, 36 గంటలలో పెడుతున్నామని చెప్పడం తప్ప అక్కడ గ్రామస్థాయిలో మాత్రం సక్రమంగా అమలుజరగడం లేదు· ఈవేళ ఎక్కడికి పోయినా కండక్టర్స్ కొరత తీవ్రంగా ఉంది, ట్రాన్స్‌ఫార్మర్స్ కొరత తీవ్రంగా ఉంది· ఒక అనంతపురం జిల్లాలోనే 500 ట్రాన్స్‌ఫార్మర్స్ ఇస్తే కాని లోవోల్టేజి సమస్య తగ్గించలేమని ఎస్·ఇ· గారు చెపుతున్నారు· అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా ట్రాన్స్‌ఫార్మర్స్ కొరత ఉండగా మరి దానిని సరిచేయనందువల్ల ఈ రాష్ట్రములో రైతులు, ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి వస్తూ ఉంది· ముఖ్యంగా, రేట్లు పెంచి కూడా మాకు సక్రమంగా కరంట్ సరఫరా చేయడంలేదని దీనిపైన ప్రజలలో అసమ్మతి రానురాను పెరుగతోందని మనవిచేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

పెంచినది వసూలుచేయలేదంటున్నారు· కాశిరెడ్డిగారు,కనీసం రేపు ఎక్కువరేట్లు వసూలు చేసినాక అయినా సరే ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ కండక్టర్స్ ఇస్తే మేము కూడా సంతోషిస్తామని అది చేయాలని మనవిచేస్తున్నాను· ఈవేళ ఎలక్ట్రిసిటీకి సంబంధించి అందరు కూడా చెపుతున్నారు· పిల్‌ఫరేజ్ ఉంది అంటున్నారు· దొంగతనంగా చాలా మంది వాడుతున్నారు అంటున్నారు· దొంగతనంగా పేదవాడు తన గుడిసెకు బల్బు వేసుకొని వాడు కూడా తీసుకొని ఉండవచ్చు· వాడు కూడా కొంత వాడవచ్చు కాని ప్రధానంగా ఎవరు పెడుతున్నారు, ఇండస్ట్రియలిస్ట్స్, సినిమా థియేటర్స్, పెద్ద పెద్ద హాస్పిటల్స్ వారు, అదేవిధంగా హౌలట్స్ వారు స్కేట్ టెమ్‌లో డైరక్ట్ కనక్షన్స్ తీసుకొని వాడుతున్నారు· కాని నేను మనవిచేస్తున్నాను· ఈ పెద్దవాళ్ళు అందరూ దొంగతనంగా కరంటు వాడుతున్నారు అంటే వీరు స్వతంత్రంగా వాడడంలేదు· ఈ డిపార్ట్‌మెంటులోని వ్యక్తులు వారితో లాలూచీ పడి వేలాది రూపాయలు లంచాలు తినడం వల్లనే వీరు వాడుతున్నారని నేను మనవిచేస్తున్నాను· అందుకోసం దీనిని మాత్రం ఈ రోజు కంట్రోలు చేయకపోతే ఇది తప్పకుండా రాబోయే కాలములో తీవ్రమైన నష్టానికి గురవుతాము· ఇప్పుడు రేట్లు పెంచినా సరే రేపు ఎసిఎస్‌ఇటిని ఎవరం కాపాడ లేము· మీరు స్పెషల్ స్క్వాడ్ వేసి ఎక్కడికక్కడ దీనిపైన చర్యలు చేపట్టండి·

అప్పుడు మాత్రమే దీనిని సరిచేయడానికి అవకాశం ఉంది· శాసనసభ్యులుగా మీకు కూడా తెలుసు· ఈవేళ ఎమ్·ఎల్·ఏ·లు సూచించిన రెండు కాలనీలకు మాత్రమే కరంట్ ఇస్తాము అంటున్నారు· ఈ రోజు ఎక్కడికి వోయినా సరే అనేకచోట్ల కొత్త కాలనీలు వస్తూ ఉన్నాయి· వారు అడుగుతున్నారు· కనీసం ఒక 10 పోల్స్ ఇచ్చి కరంట్ ఇప్పించలేడా ఈ ఎమ్·ఎల్·ఏ· అని వారు సిలదీసి అడుగుతున్నారు· సంత్సరానికి ప్రతి ఎమ్·ఎల్·ఏ·కి కూడా 10 ప్రాంతాలు కనీసం సూచించే పద్ధతిలో ఉండాలి· అప్పుడు కాని కనీసం మనము ఏమి ఇవ్వకపోయినా కరంట్ అయినా ఇవ్వడానికి అవకాశం ఉంటుందని చెప్పి నేను మనవి చేస్తున్నాను· ఈ రోజు వరల్డ్ వైడ్‌గా ఆలోచిస్తున్నారు· గాలిమరలకు సంబంధించి· దీనివల్ల కూడా విద్యుత్తు వస్తుంది· మరి దీని పైన కూడా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి ఎందుకంటే డబ్బు పెట్టేది కాదు· ఎక్కడయితే గాలి ఎక్కువగా ఉంటుందో అక్కడ దీనిని ఉత్పత్తి చేస్తే దాని వల్ల కూడా మనకు ఎక్కువ ఉపయోగకరంగా ఉంటుంది· ఏది ఏమైనా ఎ·పి·ఎస్·ఇ·బి· పైన అనేకసార్లు ఏదో ఒక వివాదం పత్రికలలో వస్తూ వుంది· వారి లంచగొండితనం విషయాలే కాని లేదంటే రిటైర్డైన వారందరిని కూడా తీసుకొని వారందరికి వోదాలు కల్పించి వేలాది రూపాయలు, కార్లు వారికి కట్టబెడుతున్నారని చెపుతున్నారు· అదేవిధంగా ఇంజనీర్స్ పోస్ట్స్ భర్తీ చేసేటప్పుడు అందులో రిజర్వేషన్స్ కూడా సక్రమంగా పాటించడం లేదని చెపుతున్నారు· చివరకు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లినా సరే బి·సి· రిజర్వేషన్స్ సక్రమంగా ఇవ్వలేదంటే దానిని సక్రమంగా సెట్‌రైట్ చేయడానికి బోర్డు వారు ముందుకు రావడం లేదు· మరి ఇన్ని వివాదాలలోకి కూరుకువోయిన ఈ ఎ·పి·ఎస్·ఇ·బి·ని ప్రక్షాళన చేయవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉందని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను·

చివరిది అయినా సరే అతి ముఖ్యమైనది ఈ వేళ ఎన్విరాన్‌మెంట్· మొత్తం ఎక్కడ చూసినా ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతూ ఉంది· డిమాండ్స్‌లో అన్నీ కలిపి పెట్టడంతో ఇబ్బందిగా ఉంది· ఎన్విరాన్‌మెంట్ విషయంలో యుఎన్ఓలో చర్చలు జరుగుతూ ఉన్నాయి· యుఎస్ఓ వారు కాకుండా సెంట్రల్ గవర్నమెంటు వారు ఎన్విరాన్‌మెంట్ కోసం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నారు· అందులో భాగంగా మన రాష్ట్రముఖ్యమంత్రిగారు మన అసెంబ్లీకి కూడా రెండు రోజులు శెలవు పెట్టించి వెట్టు నాటమన్నారు, చాలా సంతోషం· ఈ విషయంలో మేము మనవిచేసేది ఈ రోజు ఎవర్నైతే దీనికి సంబంధించి వాటర్ వొల్యూషన్, ఎయిర్ వొల్యూషన్ చేస్తున్నారో దానికి సంబంధించి పెద్ద పెద్ద ఫ్యాక్టరీల వారికి లైసెన్సులు ఇచ్చేటప్పుడు మొదట్లోనే పట్టుపట్టాలి· ప్రభుత్వం అనేక విషయాలలో ముందు గట్టిగా చెపుతారు కాని వట్టాన్ని అమలుపరిచే విషయంలో మాత్రం చాలా సడలిత వైఖరి అవలంబిస్తున్నారు· అంతేకాకుండా అల్‌రెడీ ఇప్పుడు ఉండే వారు ఎవర్నైతే కలుషితం చేస్తున్నారో వాతావరణాన్ని వారికి అస్మిటికి నోటీసులు ఇచ్చి పరి చేయవలసిన అవసరం ఉంది· ఈవేళ 35 లక్షల ఎకరాలలో వెట్టు పెంచాలని చెపుతున్నారు· ఈ డిగ్రేడెడ్ ఫారెస్ట్స్‌లో దీని కోసం సెంట్రల్ గవర్నమెంటు వారు దాదాపుగా రూ· 36 కోట్లు కేటాయించారు· ఆరు ఏళ్లలో ఇది ఖర్చు పెట్టాలని చెపుతున్నారు· ఇది అతి ముఖ్యమైన

సబ్జక్ట్· యువకులను అందరిని ఇందులో ఇన్‌వాల్వ్ చేయమంటున్నారు· మరి రూ·327 కోట్లు కేంద్రము నుంచి డబ్బు వస్తోంది, మరి దీని కోసం చేయవలసిన అవసరం ఉంది· పర్యావరణానికి సంబంధించి సెపరేట్‌గా ఒక చర్చ జరిపి దీనిని చేయాలి· మూడు వందల కోట్లకు పైగా సెంట్రల్ గవర్నమెంటు ఇస్తున్నప్పుడు ఇది టైమ్‌బౌండ్ ప్రోగ్రాము కాబట్టి దీనిని అమలుపరచడంలో రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, అంతేకాకుండా 35 లక్షల ఎకరాలలో చెట్లు పెంచే కార్యక్రమం కొనసాగించాలి అంటే మరి లక్షలాది మందిని ఇన్‌వాల్వ్ చేయవలసిన అవసరం ఉంది· లక్షలాది మందిని ఇన్‌వాల్వ్ చేయాలంటే కోట్లాది రూపాయలు మనము ఖర్చుపెడుతూ ఉన్నప్పుడు అది సద్వినియోగం చేయవలసిన బాధ్యత కూడా మన పైన ఉంది· నేను మనవిచేస్తున్నాను· వనసంరక్షణ సమితి పేరుతో లేదా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారి పేరుతో ఇదీ వారికి అప్పచెపితే మాత్రం దీని వల్ల లాభం జరగదు· అందుకోసం దీనిపైన మరొకసారి చర్చించి మంచి నిర్ణయాలు తీసుకోగలరని ఆశిస్తున్నాను·

శ్రీ ఎన్· నరసింహారెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్రి జనాభాలో నూటికి 75 శాతం వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు· వ్యవసాయాభివృద్ధి ప్రధానంగా నీటివసరులు, విద్యుచ్ఛక్తి మీద ఆధారపడి ఉన్నది· మరి మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు దాటినా నీటివనరుల కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఈవేళ మన రాష్ట్రములో 35 శాతం మాత్రమే నీటివనరుల ద్వారా ఇరిగేషన్ సోర్సెస్ మనము సాధించుకున్నాము· మరి ఇది చాలా తక్కువ· అయితే వెస్ట్ బెంగాల్‌లో 1975లో 30 శాతం నీటివనరులు ఉంటే ఈవేళ 1995 నాటికి 50 శాతాన్ని వారు సాధించుకున్నారు· ఇంకో అయిదు సంవత్సరాలలో ఇంకా 20 శాతం పెంచుకుంటామని చెప్పేసి వెస్ట్ బెంగాల్ ప్రయత్నం చేస్తూ ఉంది· మరి 36 శాతం ఉండడం అంటే మనము ఎందుకు ఈ రకంగా ఉన్నామని చెప్పి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది· మనము డబ్బు ఖర్చుపెడుతున్నాము· వందల కోట్లు ఖర్చుపెడుతూ ఉంటే పనులకాడికి వస్తే చాలా పరిమితమైన పనులు జరుగుతున్నాయి· ఈ ప్రాజెక్టుల కోసం జరిగే ఖర్చులో వందల కోట్ల దుర్వినియోగం జరుగుతోంది· పననులలో 30 శాతం పని జరుగుతోంది· 70 శాతం వరకు దుర్వినియోగం జరుగుతోంది· దీని మీద సరయిన చెకప్ కాని సరయిన నియంత్రణ కాని లేకపోవడం వల్ల అడ్డుకోలుగా దుర్వినియోగం అవుతున్నట్లు మనకు కనిపిస్తూ ఉంది· మనకు తెలుసు· ఇదివరకు వరల్డ్ బ్యాంకు నుంచి అప్పు తీసుకువచ్చి శ్రీరాంసాగర్ మొదటి దశ, అదే విధంగా శ్రీశైలం రైట్ బేంక్ కెనాల్‌కు డబ్బు తీసుకువస్తే దానికి కావలసిన పనులు సగం కూడా జరగకుండా అప్పు మాత్రం మిగిలిపోయి పనులు ఆగిపోయిన పరిస్థితి వీర్నపడి మళ్లీ తిరిగి అప్పు కోసం మనం వెళ్లవలసిన పరిస్థితి వచ్చింది· ఇదేరకంగా సబ్సిడీ, ఈ రకంగా డబ్బును దుర్వినియోగం చేసే విధంగా తీసుకురావడం ఇది సరయిన పద్ధతి కాదని మనకు కనిపిస్తూ ఉంది·

12·50 అదేవిధంగా గత 5 సంవత్సరాలనుంచి గణాంకాలను పరిశీలించినట్లయితే ఆయకట్టు మ· పెరగడంలేదు కాని రోజురోజుకూ తగ్గిపోతున్నది· అందుకు కారణం పంట కాలువల నీర్వహణ సరిగా లేకపోవడంవల్ల టెలెండ్‌లో వున్న లక్షలాది ఎకరాల భూములకు నీరు అందక అలాగే ఉండిపోతున్నాయి· ఉదాహరణకు మా జిల్లాలో నాగార్జునసాగర్ క్రింద 2 లక్షల 75 వేల ఎకరాల భూమి వుంటే అందులో రెండు లక్షల ఎకరాలు మాత్రమే సేద్యంలోకి వస్తోంది, మిగతా 75 వేల ఎకరాలు సేద్యయోగ్యమైన భూమే అయినప్పటికీ కాలువల నిర్వహణ సరిగాలేకపోవడం వల్ల నీరు అందక అలాగే వుండిపోయే పరిస్థితి ఏర్పడింది· ఒకవైపు మనం ఆయకట్టును పెంచే ప్రయత్నం చేస్తుంటే మరోవైపు కాలువల నిర్వహణ సరిగా లేక, ఈ విషయంలో సమగ్రమైన అవగాహనలేక ఈ విధమైన పరిస్థితి నిర్మించింది· గతంలో పంట కాలువల మరమ్మత్తులో లబ్దిదారులను భాగస్వాములను చేయాలని 'కాడా'లో నిర్ణయించినా ఆ పనులు సక్రమంగా జరగడంలేదు· దీనికి ప్రభుత్వమే ప్రజలకు జవాబు చెప్పవలసిన అవసరం ఉంది· నిన్నకాక మొన్న నాగార్జునసాగర్‌కు సంబంధించిన కుడి, ఎడమ కాలువలకొరకు నీధులు కేటాయించామన్నారు· ర్నెట్ కెనాల్ పనులను లబ్దిదారులకు అప్పగించారు, కాని లెఫ్ట్ కెనాల్ పనులను లబ్దిదారులకు ఇవ్వలేదు· ర్నెతులకు పనులను అప్పగించిన చోట్ల అధికారులు ముందే వారి నుంచి 5 నుంచి 6 శాతం వరకు లంచాలు తీసుకొని టెక్నికల్ సాంక్షన్ ఇచ్చారు, ఆ పనులు పూర్తయ్యేసరికి 30, 40 శాతం డబ్బు లంచాల రూపంలో పోయే పరిస్థితి ఉంది· అదేవిధంగా కేటాయింపుల విషయం చూస్తే గత సంవత్సరం 700 కోట్ల రూపాయలు ప్రాజెక్టుల కొరకు కేటాయించారు తప్ప అదనంగా స్కీములకు ఏమైనా కేటాయించారా అంటే చాలా పరిమితమనే చెప్పాలి· ఈ సంవత్సరం కూడా 850 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టామన్నారు· మీరు ప్రభుత్వ పాలసీకి సంబంధించిన స్టేట్‌మెంట్ ఇచ్చారు, పాలసీకి సంబంధించిన డ్యాకుమెంట్ అసలు ఏ నిజాన్ని సూచిస్తుందో తెలియని పరిస్థితి ఉంది· అసలు మీ లక్ష్యం ఏమిటి? మీరు డబ్బు కేటాయించినప్పటికీ ఆ మేరకు భూమి సేద్యంలోకి రానప్పుడు ఈ పాలసీ డాకుమెంట్ నిరుపయోగంగా ఉన్న పరిస్థితి ఉంది· పాలసీ డాకుమెంట్ అనేది ఈవేళ వున్న సమస్యలకు పరిష్కారం సూచించేదిగా ఉండాలి తప్ప ఇలాంటిదేమీ లేకుండా వుండడం పర్లేంది కదని మేము అభిప్రాయపడుతున్నాం· అదేవిధంగా కృష్ణా నదిలోని మిగులు జలాలను రెండు వేల సంవత్సరంలోగా వినియోగించడం జరగుతుందని ఈ ప్రభుత్వంగానీ, గత ప్రభుత్వాలుగానీ శాసనసభలోగావీ, బయటగావీ అనేక సందర్భాలలో చెప్పడం జరిగిందే కాని కృష్ణా నది మీద మనం ప్రారంభించిన ప్రాజెక్టుల్ని పూర్తి చేసుకోనే విధంగా నీధులను కేటాయించామా, పనులు ఎలా కొనసాగుతున్నాయనేది చూస్తే రెండు వేల సంవత్సరంనాటికి మనం నీటిని ఉపయోగించుకొనే పరిస్థితిలో లేమని మనవిచేస్తున్నాను· దీనివల్ల రెండు వేల సంవత్సరాల తరువాత మనం మీగులు జలాలపై హక్కును కోల్పోయే ప్రమాదం ఉంది· మనకు ఎల్లకేటీ వేసిన వీటిని వాడుకోకపోవడంవల్ల ఈ రోజున అలమట్టి మన నెత్తిన కూర్చుని ప్రమాదకర పరిస్థితులు నిర్మించబోతున్నాయి· కృష్ణానదీ జలాలను మనం పూర్తిగా వాడుకోవటానికి అనేక ప్రమాదాలు వచ్చే పరిస్థితి ఉందని మనవిచేస్తున్నాను· 50 ఏళ్ళ స్వాతంత్ర్యంలో మనం

అనేక ప్రాజెక్టులిని ప్రారంభించినా నేటికీ ఒక్క దానిని కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి ఉంది· నాగార్జునసాగర్‌ను ప్రారంభించి 40 సంవత్సరాలు దాటింది, అయినా నేటికీ పూర్తి కాలేదు· అదేవిధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టును ప్రారంభించి 30 సంవత్సరాలు దాటింది· అట్లాగే వంశధారను ప్రారంభించి 30 సంవత్సరాలు దాటింది· అయినా వీటిని పూర్తి చేసుకోలేని పరిస్థితి ఉంది·

అదేవిధంగా వెనుకబడిన ప్రాంతాల్నైన తెలంగాణా, రాయలసీమ విషయం తీసుకొంటే నిత్యం కరువుకు గురయ్యే పరిస్థితి ఉంది· ఈ సమస్యకు పరిష్కారం ఏమిటో కాగితాల మీదనే చెపుతున్నాం తప్ప శాశ్వతంగా కరువును నివారించేందుకు చర్యలు తీసుకోవడం లేదని మనవిచేస్తున్నాను· పరిస్థితి ఇదేవిధంగా వున్నట్లయితే అది ప్రాంతీయతత్వాలను పెంచేందుకే పనికి వస్తుంది తప్ప మరొకటి కాదు· పట్ట సభలలో అనేకసార్లు ఈ ప్రాంతాలకు అన్యాయం జరుగుతోంది, న్యాయం చేస్తామని చెపుతున్నప్పటికీ న్యాయం జరగడంలేదు· ఉదాహరణకు శ్రీశైలం ఎడమగట్టు కాలువ పరిస్థితి ఏమిటని అడుగుతున్నాను· అక్కడి పనులు నత్తనడక నడుస్తున్నాయి· తెలుగుగంగ ప్రాజెక్టు, అట్లాగే శ్రీశైలం ఎడమగట్టు కాలువ పనులు ఒకేసారి మొదలు పెట్టినా ఎడమగట్టు కాలువ పనులు దాదాపు నిలిచిపోయాయి, కాని తెలుగుగంగ పని దాదాపు 60 శాతం పైన జరుగుతోంది· ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్ నీటితో బాధపడుతూ శ్రీశైలం ఎడమగట్టు కాలువ కావాలని ఆందోళన చేస్తే ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న ఎన్·టి· రామారావుగారు 1983లో శంఖుస్థాపన చేసి ఏడేళ్లలో పూర్తిచేస్తామన్నారు· ఈ రోజున మనం 1996వ సంవత్సరంలో ఉన్నా దానికి అతీగతీ లేకుండా వున్న పరిస్థితి ఉంది· అంతేకాదు, ఆ ప్రాజెక్టుకోసం గత సంవత్సరం బడ్జెట్‌లో రూ· 100 కోట్లు కేటాయించి లిఫ్ట్ ద్వారా నీటిని తీసుకువస్తామనీ, 1998 నాటికి పాసగల్లు చెరువుదాకా నీటిని తెస్తామని ఈ ప్రభుత్వం శాసనసభలో చెప్పింది· అయితే నూరు కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ అందులో ఖర్చయింది రూ· 13 కోట్లే· ఆ రూ· 13 కోట్లలోనూ సిబ్బంది భత్యాలకు· రూ· 3, 4 కోట్లుపోతే, భూ సేకరణకు మరో రూ· 3, 4 కోట్లు పోతే పనులు జరిగింది రూ· 3, 4 కోట్ల మేరకు మాత్రమే, అదీ పరిస్థితి· అధ్యక్షా, మీకూ, మాకూ, ప్రపంచ ప్రజలందరికీ అక్కడ జరిగింది ఏమిటో తెలుసు· గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో 500 మంది అభ్యర్థులుగా నామినేషన్ వేసి నిరసనను తెలియజేయవలసివచ్చిందంటే ఈ సమస్య తీవ్రత ఎంతటితో మనం గుర్తించవలసిన అవసరం ఉంది· అంతేకాదు, అక్కడ సుమారు 600 ఫ్లోరైడ్ గ్రామాలు ఉన్నాయి· ఈ ఫ్లోరైడ్ గ్రామాలకు మంచి నీటి సౌకర్యం కావాలంటే శ్రీశైలం ఎడమగట్టు కాలువను సత్వరమే తేవలసిన అవసరం ఉంది· ఫ్లోరైడ్ గ్రామాలకు నెదర్లండ్స్ అసెప్టెన్స్ వ్యాగ్రాం క్రింద డబ్బు ఇస్తామంటే ఆ ప్రాజెక్టును ఎస్·ఎల్·బి·సి·కి సింక్రనైజ్ చేసినట్లయితే వారు వోర్స్ క్రింద కొంత డబ్బు ఇచ్చే అవకాశం ఉంది· వారు రూ· 100 కోట్ల దాకా వోర్స్ కోసం ఖర్చుపెట్టే అవకాశం ఉంది కాబట్టి మనం కాలువ పనులు చేసుకోవచ్చు· ఇవన్నీ విషయాలూ ప్రభుత్వం అలోచన

చేసి పనులను వేగవంతం చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· అదేవిధంగా గత శాసనసభలో ఎల్·ఏ·క్యు· వేసినప్పుడు మంత్రిగారు సమాధానమిస్తూ శ్రీశైలం ఎడమగట్టు కాలువకు రూ· 100 కోట్లు కేటాయించి భర్తుపెడతామని హామీ కూడా ఇచ్చారు· ఆ సందర్భంలో దాదాపు రెండు గంటలపాటు చర్చ జరిగింది· సభ మొత్తం ఎజెన్డాలోకి వచ్చి దీని ప్రాధాన్యతను గుర్తించడం జరిగింది· అదేరోజు ముఖ్యమంత్రిగారు మంత్రిగారు శాసనసభ్యులను సమావేశపరిచి పనులను వేగవంతం చేయడానికి ప్రయత్నించేస్తామన్నారు· కాని ఈ రోజున రూ· 100 కోట్లు బదులు రూ· 50 కోట్లు కేటాయిస్తే ప్రజలు దీనిపై ఆలోచన చేయవలసిన పరిస్థితి వస్తున్నది· దీనివల్ల తెలంగాణా ప్రాంత ప్రజలు అనుమానాలు పెంచుకొనడానికి అస్కారం ఏర్పడుతోంది· కాబట్టి శ్రీశైలం ఎడమగట్టు కాలువ పనుల కోసం మంత్రిగారు చెప్పిన ప్రకారం వంద కోట్ల రూపాయలు కేటాయించవలసిన అవసరం ఉంది· లిఫ్ట్ పథకం కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించి ఆరు నెలలు అయినా ఫైల్స్ ఈ ఆఫీసునుంచి ఆ ఆఫీసుకు తిరగడంలోనే సరిపోతే, ఈ రకమైన లెథర్జీ ఉంటే మనం ప్రాజెక్టులను సాధించుకోలేమని మనవిచేస్తున్నాను· అందువల్ల ఈ విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించవలసిన అవసరం ఉంది· అనుకొన్న సమయంలో పనులు ప్రారంభిస్తేనే మనం ప్రాజెక్టుల్ని పూర్తి చేయగలుగుతాం· టెండర్సును ఆగష్టులో పిలుస్తామన్నారు· కాని ఇప్పుడు సెప్టెంబరు కూడా గడిచిపోయి అక్టోబరు మాసంలో ప్రవేశించబోతున్నా టెండర్సును మాత్రం పిలవని పరిస్థితి ఉంది· అదేవిధంగా ఈ రోజున అక్కంపల్లినుంచి పానగల్లుదాకా 50 కోట్ల రూ·ల పనులు ప్రారంభిస్తామన్నారు, కాని ఈ పనులు చేయడానికి ఒక్క కాంట్రాక్టరు కూడా ముందుకు రాని పరిస్థితి ఉంది· పనులు చేసినా డబ్బులు రావన్న కారణంగా వారు పనులు మొదలు పెట్టకుండా ఉన్నారు· శ్రీశైలంకు సంబంధించిన ఒక పనికి రూ· 23 కోట్లు అవుతుందని అంచనావేస్తే ఒక కాంట్రాక్టరు పదిన్నర కోట్లకే ఆ పనిని చేస్తానని టెండరు వేశారు· అతనికి ఆ పనిని అప్పగిస్తే ప్రభుత్వానికి రూ· 10 నుంచి 12 కోట్ల దాకా డబ్బు ఆదా అయ్యే పరిస్థితి ఉంది· కాబట్టి ఇలాంటి అంశాలనన్నింటినీ దృష్టిలో పెట్టుకొని నిధులు కేటాయించి తొందరలో పనులు పూర్తి అయ్యేటట్లు చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

1·00 | డబ్బు కేటాయించాలి· కాంట్రాక్టర్లు పనులు వేసినా వారి డబ్బులు చెల్లించవు· | నందుకు కాంట్రాక్టర్లు పనులు మొదలు పెట్టడం లేదు· శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి ఒక కాంట్రాక్టరు రూ· 23 కోట్ల పనిని రూ· 10·50 కోట్లకు వేస్తానని వస్తే అతనికి టెండర్ ఇవ్వి, పని ఇచ్చారు· సకాలంలో డబ్బు ఇస్తే రూ· 10 కోట్ల నుంచి రూ· 12 కోట్ల వరకు ప్రభుత్వానికి మిగులు వచ్చే అవకాశం ఉంది· ఇటువంటివి ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని, అవసరమయిన నిధులు కేటాయించి, పూర్తి అయ్యేటట్లు చూడవలసిన అవసరం ఉంది· వనరుల సమీకరణ చెయ్యాలి· ప్రాజెక్టులు పూర్తి చెయ్యాలి· శ్రీరాంసాగర్ రెండవ దశ ప్రాముఖ్యతగల ప్రాజెక్టు· శ్రీరాంసాగర్ రెండవ దశ మూసీలో కలుస్తుంది· శ్రీశైలం ఎడమ కాలువ కూడా మూసీలో కలుస్తుంది· తర్వాత కృష్ణా

గోదావరి నీరు అనుసంధానం అవుతాయి· గోదావరి నీరు మూసీలో పడితే అక్కడి నుంచి కృష్ణాలో కలిస్తే కృష్ణా డెల్టా కూడా పులిచింతల క్రింద గోదావరి నీరు వాడుకునే అవకాశం ఉంది· ఈ శ్రీరాంసాగర్ రెండవ దశకు ప్రాముఖ్యత ఇచ్చి వెంటనే దీనిని చేపట్టాలి· ఈ సంవత్సరం ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేశారు· రూ· 25 కోట్లు బడ్జెటులో పెడతామని వారు ప్రకటించారు· అట్లాగే పెట్టారు· అదొకటే కాదు· ఈ నాటికే సంబంధించిన విదానం లేదు· కావలసిన ప్రణాళిక లేదు· సిబ్బంది, కావలసిన ఏర్పాట్లు ఏమీ లేకుండా బడ్జెట్‌లో రూ· 25 కోట్లు పెట్టి, మార్చి నాటికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చెయ్యకుండా ఉంటే ఏ రకంగా సబబు? నిధులు కేటాయించడం ఒక అంశం· కేటాయించింది సక్రమంగా ఖర్చు చెయ్యడానికి చర్యలు తీసుకోవాలి· వనరుల సమీకరణకు గతంలో మా పార్టీ చాలా సూచనలు చేసింది· వాటిపై పట్టింపు లేదు· మన ప్రక్కన కర్నాటక రాష్ట్రం ఉంది· వేల కోట్లు సమీకరించుకుని, ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేస్తున్నారు· మన ప్రాజెక్టులు పూర్తి చెయ్యడానికి అవసరమయిన బాండ్స్‌ను సేకరించి ఈ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఖర్చు చెయ్యాల్సిన అవసరం ఉంది· పట్టణ కేంద్రాలలో వేలాది, కోట్లాది రూపాయలు విలువ గల భూములు భూబకాసురులు ఆక్రమించుకుంటున్నారు· కొంత ప్రభుత్వ భూమి ఉంది· ఇది అన్యాక్రాంతం అవుతోంది· అట్లా కాకుండా కాపాడాలంటే ప్రభుత్వం బహిరంగ వేలం వేస్తే ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు వచ్చి, తద్వారా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకోడానికి ఖర్చు చేసుకునే అవకాశం ఉంటుంది·

కేటాయింపుల విషయానికి వస్తే ఈ ప్రాజెక్టులకు రూ· 850 కోట్లు కేటాయించారు కానీ ఏ ప్రాజెక్టు కూడా పూర్తి అయ్యే విధంగా లేదు· బెంగాల్‌లో చూస్తే రూ· 170 కోట్లు బడ్జెటులో కేటాయించారు· నూటికి నూరు శాతం ఉపయోగపడే విధంగా చేసుకున్నారు· ఈ సంవత్సరం రూ· 225 కోట్లు పెట్టుకున్నారు· అంతా ఖర్చు చేస్తామంటున్నారు· వచ్చే సంవత్సరం కూడా ఇదే రకంగా కేటాయించుకుని, ఖర్చు చేస్తామంటున్నారు· 5 సంవత్సరాలలో అదనంగా 20 శాతం నీటి వసతి కల్పిస్తున్నట్లు చెబుతున్నారు· ఇక్కడ అటువంటి పరిస్థితి లేదు· మన డబ్బు 30 శాతం అధికారుల వల్ల దుర్వినియోగం, 30 శాతం కాంట్రాక్టర్ల వల్ల దుర్వినియోగం అయి, 35, 40 శాతానికి మించి పని జరగడం లేదు· దీనిపైన తగిన విధంగా దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది· మధ్యతరహా ప్రాజెక్టులు ఉన్నాయి· ఇవి చాలా ప్రాముఖ్యత కలిగినవి· వీటి విషయంలో సరైన శ్రద్ధ తీసుకుని, సరైన కేటాయింపులు చేస్తే వెంటనే సత్ఫలితాలు సాధించుకునే అవకాశం ఉంది· మన ప్రభుత్వ కేటాయింపులు చూస్తే ఒక కోటి, ఆరకోటి ఈ విధంగా ఉంటాయి· ఈ రకంగా ఉంటే ఈ శతాబ్దం చివరికి కాదు, వచ్చే దశాబ్దంలో కూడా ఈ ప్రాజెక్టులు ప్రజలకు ఫలితాలు ఇవ్వవు· టెంబౌండ్ థ్రోగ్రాం పెట్టి వీటిని పూర్తి చెయ్యాలి· వీటి ప్రాముఖ్యత గుర్తించి ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చెయ్యాలని కోరుతున్నాను· చిన్న నీటిపారుదల పనులు చాలా ప్రాముఖ్యత కలిగినవి· గత కాంగ్రెస్ ప్రభుత్వం అంతకు ముందు సంవత్సరం రూ· 100 కోట్లు కేటాయించింది· పనుల వరకూ వస్తే వారు ప్రకటన చేశారు· రూ· 50 కోట్లకు సంబంధించిన పనులు కాగితాల మీద తప్ప

భూమి మీద లేవని అనాడు అన్నారు· అంటే నిధులు ఎట్లా దుర్వినియోగం అయినాయో అనేది కనిపిస్తోంది· ఈ చిన్ననీటి పారుదలకు సంబంధించి ఈ సంవత్సరం రూ· 100 కోట్లు పెట్టారు· ఏ ప్రాజెక్టు కూడా పూర్తి కాని పరిస్థితి ఉంది· ఈ మొత్తం చాలదు· ఇంకా రూ· 200 కోట్లు రూ· 300 కోట్లయినా ఉండాలి· మధ్యతరహా ప్రాజెక్టులకు సంబంధించి ఆసిఫ్‌నగర్ థానల్ నెజాం కాలం నాటి ప్రాజెక్టు· దాని క్రింద 55 వేల ఎకరాల భూమి సేద్యం అవుతుంది· చాలా ప్రాధాన్యత కలది· దీని మేనేజిమెంట్ సరిగ్గా లేదు· మా జిల్లాకు ముఖ్యమంత్రిగారు, హోం మినిస్టర్‌గారు వచ్చినప్పుడు వీటి ప్రాముఖ్యత ఉందని జిల్లా ప్రజలు చెబితే ముఖ్యమంత్రిగారన్నారు· లక్షలాది ప్రజల ముందు చెప్పారు· ఈ థానల్ రెనొవేషన్‌కి రూ· 80 లక్షలు ఇస్తామన్నారు· శాసనసభలో కూడా ఈ ప్రస్తావన వస్తే మంత్రిగారు రూ· 80 లక్షలు స్పెషల్ గ్రాంట్ ఇస్తామన్నారు· అంతేకాక ఆ డబ్బుని రైతుల ద్వారా ఖర్చు చేయించి సక్రమంగా వినియోగించేట్లు చేస్తామన్నారు· కానీ బడ్జెట్‌లో రూ· 80 లక్షలు కేటాయించలేదు· మా వద్ద మూసీ ప్రాజెక్టు ఉంది· 5 టి·ఎం·సి· కెపాసిటీ కలది· మూసి గేట్లు చాలావరకూ పాడయినాయి· మూడు గేట్లు అత్యవసరంగా మరమ్మత్తు చేయ్యాలి· నిధులు ఇస్తామన్నారు కానీ బడ్జెటులో కేటాయించ లేదు· దిండి ప్రాజెక్టు ఉంది· అది మధ్య తరహా ప్రాజెక్టు·· దేవరకొండ ప్రాంతానికి – డి·పి·ఎ·పి· పనికి వచ్చేది· దీనికి రూ· 1 కోటి 30 లక్షలు అవుతుందని, సి·ఎం·గారు నల్గొండకు వచ్చిన సందర్భంగా నిధులు ఇస్తామన్నారు· బడ్జెటులో రూ· 50 లక్షలు మాత్రమే కేటాయించారు· ఇదే కాకుండా మరొక్కరూ· 130 లక్షలు బడ్జెటులో పెట్టాలని మనవిచేస్తున్నాను· మరొక విషయం గమనించాలి· వెస్ట్ బెంగాల్‌లో చిన్న నీటిపారుదల పనులకు రైతాంగానికి అంటే లబ్ధిదారులకు ఇచ్చి మాటికి నూరు శాతం దుర్వినియోగం జరగకుండా సక్రమంగా పనులు చేయిస్తున్నారు· మన వద్ద ఆ విధానం లేదు· ఇక్కడ కూడా ఆ విధానం పెడితే బాగుంటుంది· గ్రామ పంచాయతీల పర్యవేక్షణ పెట్టి, సాంకేతిక సిబ్బంది పర్మెన సహకారం ఇచ్చేట్లు చేస్తే బాగుంటుంది· మన వద్ద ఆ పద్ధతి లేదు· చిన్న నీటి పనులకు సంబంధించిన పనులు లబ్ధిదారులతో పని జరిపించే విధానం ఉండాలి· తద్వారా పర్యవేక్షణ చేయ్యాలి· దాంతో దుర్వినియోగం లేకుండా ఉంటుంది· నా అనుభవం చెబుతున్నాను· నల్గొండ జిల్లాలో మునుగోడు అనకట్ట నిధులు లేకపోతే, రూ· 50 లక్షలు ఖర్చుతాయని అంటే ఒక స్వచ్ఛంద సంస్థ మంచి 30 లక్షల రూపాయలు ఇ·ఇ·సి· నిధులు తెప్పించుకుని టెక్నికల్ శాంక్షన్ కోసం తిరగాము· సంవత్సరంన్నర నేను స్వయంగా తిరిగాను· నాగార్జునసాగర్ పెట్టారు· పి·డి·ఒ· ఆఫీసుకు డిజైన్ మార్చాలని పంపారు· డబ్బులు ఇవ్వక్కరలేదు· డిజైన్ ఇవ్వండి అంటే ఒక సంబంధిత అధికారి కామెంట్ వేశారు· ఈ ఎర·ఎస్·వి· ఊరికే తిరుగుతున్నాడు, రూ· 50 లక్షల డిజైన్ వాలదు, రూ· 1 కోటికి పైగా అయ్యేట్లు డిజైన్ ఇస్తాను, ఎట్లా కడతారో మాస్తాను అవే తీరు మాస్తే చాలా వీస్తువోవాల్సి వస్తుంది· వివరకు ముఖ్యమంత్రిగారి దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకువెడితే టెక్నికల్ శాంక్షన్ ఈ రోజో, రేపో ఇస్తామని అంటున్నారు· వాస్తవంగా డబ్బు స్వచ్ఛంద సంస్థ పెట్టుకోకుండుంటే ముందించి వెంటనే పర్మిషన్ ఇచ్చి ఉంటే ఈపాటికి ప్రాజెక్టు పూర్తి అయి, మొన్నటి వర్షాలకు అక్కడున్న

మూడు, నాలుగు చెరువులు సిండి, వేలాది ఎకరాల భూమి సేద్యం అయ్యేది· అధికారుల అలసత్వంతో ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం నిధులు లేవు కనుక తమకు ఉపయోగం లేదనే భావంతో సంవత్సరం మీద ఎనిమిది నెలల పాటు తిప్పించుకున్న పరిస్థితి ఉంది·

1·10 మ· దీనిని బట్టి అర్థం అవుతోంది ఏమిటంటే యంత్రాంగం ఏ రకంగా ఉన్నారో, ఏ రకంగా వారు పని చేయడానికి శ్రద్ధ చూపుతున్నారో అన్నది· వాస్తవంగా ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో ఉద్యోగులు 40 శాతం పైన అధికంగా ఉన్నారని ప్రభుత్వం సమర్పించిన వైట్ పేపర్‌లో ఉంది· 40 శాతం సిబ్బంది అధికంగా ఉంటే దీనిని ఏ విధంగా స్ట్రీమ్‌లైన్ చేయాలి, ఎలా ఉపయోగించుకోవాలి, ఏ ప్రాజెక్టు దగ్గర ఎవరెక్కడికి వేయాలన్న ఆలోచన పోయింది· ఒక ప్రాజెక్టు దగ్గర ఉద్యోగస్థులు లేరు· ఒక ప్రాజెక్టు దగ్గర పని లేదు· అక్కడ ఉద్యోగులున్నారు· ఈ రకంగా చేస్తే ఎలా? ఏదయినా అంటే 5 పాయింట్ ఫార్ములా అంటున్నారు· ట్రాన్స్‌ఫర్ చేయడానికి లేదంటున్నారు· 6 పాయింట్ ఫార్ములా అధిగమించమని మేము చెప్పడం లేదు· ప్రాజెక్టులు ఓవరాల్‌గా చూడండి· ఓవరాల్‌గా 6 పాయింట్ ఫార్ములా నిష్పత్తి మెయిన్‌టెయిన్ చేసి ట్రాన్స్‌ఫర్ చేయడం ద్వారా సిబ్బందిని ఎక్కడెక్కడ వేశారో అక్కడ మార్చుకునే అవకాశం ఉంది· అందుకని ప్రభుత్వాన్ని ఆలోచన చేయమని కోరుతున్నాము·

అదేవిధంగా యంత్రాలు అనేక ప్రాజెక్టులలో తుప్పు పట్టిపోతున్నాయి· కోట్లాది రూపాయల యంత్రాలు వీలువ గలవి ఉపయోగం లేకుండా ఉన్నాయి· శ్రీశైలం ప్రాజెక్టు దగ్గరనున్న వీటిలో ఎ·బి·సి· గ్రేడ్ మెషినరీ ఉంది· ఎ గ్రేడ్ అంటే దాదాపు కొత్తది· రూ·1·50 లక్షల వీలువైన మెషినరీ· గత సంవత్సరంలో తీసుకున్నవి నిరుపయోగంగా ఉన్నాయి· 200 టన్నుల స్టీల్ అక్కడ ఉపయోగం లేకుండా ఉంది· ఒక ప్రాజెక్టులో స్టీల్ లేక పని ఆగిపోయింది· ఇక్కడున్న స్టీల్ వాడుకోలేని పరిస్థితి· ఇంకొక చోట తుప్పు పట్టి ఉంది· బి గ్రేడ్, సి గ్రేడ్ మిషనరీ ఇవన్ని అక్కడ ఉండడం వల్ల దొంగలు ఎత్తుకు పోతున్నారు· ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నారు· ఇటు మెషినరీ వాడుకోలేకుండా ఉంది· ప్రాజెక్టులు ఎలా కడతాము? మెషినరీ ఎక్కడెక్కడ ఉపయోగమో అక్కడ ఉపయోగించి వాటిని స్ట్రీమ్ లైన్ చేసి వాటిని సక్రమంగా వినియోగించుకోగలిగినప్పుడే ప్రాజెక్టుల యెడల తగినంత శ్రద్ధ మాపే అవకాశం ఉంటుంది· తద్వారా వాటిని అనుకున్న ప్రకారం సాధించగలుగుతాము· ప్రభుత్వం ఆ వైపు ఆలోచన చేయాలి·

అదేవిధంగా పవర్ సంగతి చూస్తే అనేక వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము· పనులు నత్త నడక నడుస్తున్నాయి· గత సంవత్సరం మొత్తంగా చూస్తే 45 మెగావాట్లు మాత్రమే అదనంగా అందించగలిగాము· అది కూడా ప్రైవేటీ రంగంలో ప్రభుత్వరంగంలో ఒక్క యూనిట్ కూడా సాధించుకోలేని పరిస్థితి· వెస్ట్ బెంగాల్‌లో గత సంవత్సరం 740 మెగావాట్లు ఉత్పత్తి చేసుకున్నారు· ఇవ్వాళ మన దగ్గర 6200 మెగావాట్లు అయితే వెస్ట్ బెంగాల్‌లో 5760 మెగావాట్లు ఉంది· మన దగ్గర విద్యుత్

కొరత ఉంది. ఎస్టీ బెంగాల్‌లో విద్యుత్ కొరతలేదు. అక్కడ పర్ క్యాపిటా కన్జంప్షన్ కన్నా కొంత ఎక్కువ ఉంది. మన దగ్గర తక్కువ ఉంది. దానికి కారణం విద్యుత్ చోరీ విపరీతంగా జరుగుతోంది. అక్కడ విద్యుత్ చోరీ జరగడంలేదు. దీనికి ఆలోచన చేయ వలసిన అవసరం ఉంది. ఇవ్వాళ ఎలక్ట్రిసిటీ బోర్డులో విద్యుచ్ఛక్తి 22 నుంచి 25 శాతం వరకూ చోరీ జరుగుతోంది. దీని విషయంలో సరయిన శ్రద్ధ లేదు. 1995-96 లో 52,600 కేసులు పరిశీలించినట్లయితే 12000 వేల కేసులలో అక్రమ విద్యుత్తు వినియోగం జరిగినట్లు రుజువయింది. ఏప్రిల్ 1996 నుంచి 26861 కేసులలో 7,237 కేసులు ఫీల్డరేట్ డిటెక్ట్ అయింది. ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారుల చొరవ వల్ల ఇది జరుగుతోంది ఈ చోరీలో అధికారులు కుమ్మక్కయినట్లు కనిపిస్తుంది. ఈ విషయంలో సరయిన చెక్ లేదు. సరయిన సామర్థ్యం కలిగిన పని విధానం లేకపోవడంవల్ల ఈ పని జరుగుతోంది. వీజీలెన్స్ తగినంత విధంగా పనిచేయడం లేదు. దీనిని సమర్థవంతంగా పని చేయించవలసిన అవసరం ఉంది. వీజీలెన్స్ సమర్థవంతంగా పని చేస్తున్నదని ప్రభుత్వం ప్రకటన చేసింది. కాని అది పని చేయవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను.

అదేవిధంగా బోర్డుకు అవసరమైన కొనుగోలు చేస్తున్నది. నూతన ఆర్థిక పారిశ్రామిక విధానం వల్లనయితేనేమి, ఆర్థిక విధానం వల్లనయితేనేమి ధరలు విపరీతంగా పెరిగాయి. కొనుగోలు మీద దీని బడ్జెట్ 20 నుంచి 25 శాతం పెరుగుతోంది. కొనుగోలు చేసేటప్పుడు అవకతవకలు జరుగుతున్నాయి. జరగకుండా చూసుకోవలసిన అవసరం ఉంది. సంవత్సరానికి రూ. 1000 కోట్ల నుంచి 1200 కోట్ల వరకు బోర్డు కొనుగోలు చేస్తున్నది. సరయిన చెకప్ ఉండవలసిన అవసరం ఉంది. లైన్ లాసెస్ అరికట్టాలి. 220 కె.వీ., 33 కె.వీ., 400 కె.వీ. లైన్లను పురాతనమైనవి స్టేట్ లైన్స్ తక్కువగా ఉండడం వల్ల ఇవ్వాళ అనేక మెగావాట్ల విద్యుత్తును కోల్పోతున్నాము. లైన్ లాసెస్ అరికట్టవలసిన అవసరం ఉంది. ఈ పరిస్థితి అరికట్టినట్లయితే విద్యుత్తు బోర్డు బాగుపడే అవకాశాలున్నాయి. అందుకు తగు చర్యలు తీసుకోవాలి.

అనేక సబ్ స్టేషన్స్‌లో ఓవర్‌లోడ్ ఉన్నాయి. ఓవర్ లోడ్ ఉన్న సబ్‌స్టేషన్స్ దగ్గర కొత్తగా సబ్‌స్టేషన్స్ నిర్మించవలసిన అవసరం ఉంది. అదేవిధంగా లాసెస్ తీసేయాల్సిన అవసరం ఉంది. 220 కె.వీ. లైన్స్ సబ్ స్టేషన్స్ 6 వరకూ ప్రారంభించారు. వాటికే అతీ గతీ లేదు. నార్కట్ పల్లిలో 220 కె.వీ. లైన్ ముఖ్యమంత్రిగారు, హోం మంత్రిగారు శంకుస్థాపన చేశారు. అది శంకుస్థాపన దశలోనే ఉంది. పూర్తి చేయడానికి తగినంత పర్యటు తీసుకోలేని పరిస్థితి ఉంది. పట్టణ కేంద్రాల కోసం మాస్టర్ ప్లాన్ సబ్‌స్టేషన్స్ పెట్టారు. అదేవిధంగా నల్గొండకు కూడా మాస్టర్ ప్లాన్ సబ్‌స్టేషన్ ఇస్తామని రూ.4.50 కోట్ల ప్రాజెక్టు మంజూరయిందని మాతో చెప్పారు. పవర్ కార్పొరేషన్ నుంచి ఈ ప్రాజెక్టు క్లియరెన్స్ అవుతోందని అన్నారు. భూమి చూడడం జరిగింది. శాసనసభలో హామీ ఇచ్చారు. పవర్ కార్పొరేషన్ ద్వారా నల్గొండ జిల్లాకు మంజూరయిన మాస్టర్ ప్లాన్ సబ్‌స్టేషన్ తీరు చూస్తే ఆలు పటిస్టేషన్ కట్టే కార్యక్రమం దాపిడి చేసే పరిస్థితి లేదు.

ప్రక్కన మహబూబ్‌నగర్ జిల్లాలో మాస్టర్ ప్లాన్ సబ్‌స్టేషన్ ఉంది· వెనుకబడిన నల్గొండ జిల్లాలో సబ్‌స్టేషన్ ఇవ్వవద్దని ఎలక్ట్రిసిటీ బోర్డు కాని ప్రభుత్వం కాని తీర్మానించుకుందా? మాకు అర్థం కావడం లేదు· దీని విషయం ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది· ప్రభుత్వం గతంలో ప్రకటించి శాసనసభలో చెప్పిన ప్రకారం మాస్టర్ ప్లాన్ సబ్‌స్టేషన్ నల్గొండకు ఇవ్వలేదు· ఇవ్వాలి·

రిపేర్స్ – లోవర్ లెవల్ ట్రాన్స్‌ఫార్మర్స్ వాటి పరిస్థితి చూస్తే చాలా అధ్వాన్నంగా ఆగమ్యగోచరంగా ఉంది· ఇవ్వాళ రైతులు నాగళ్ళు ప్రక్కన పెట్టి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తిరుగుతున్నారు· ట్రాన్స్‌ఫార్మర్స్ మెయిన్‌టెయిన్ చేసేది విద్యుత్ సిబ్బంది కాదు· రైతాంగం గ్రామాలలో ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్ చేస్తున్నారు· ఇవ్వాళ మా జిల్లాకు వెళ్ళి చూస్తే ఏ ఒక్క సిబ్బంది టాన్స్‌ఫార్మర్ కాలిపోతే తీసే పరిస్థితి లేదు· వారే చెయిన్ బ్లాక్ కోసం ఒక పూట తిరుగుతున్నారు· మరొకపూట లైన్ మ్యాన్‌ను పట్టుకొస్తున్నారు· కాలిపోయిన తరువాత ఎ·ఇ·కి· చెప్పాలి· ఎ·ఇ· వచ్చి చెయిన్ బ్లాక్, ట్రాన్స్‌ఫార్మర్ తీసుకురండి అంటే ఆ లైన్ మ్యాన్ నెత్తిన పెట్టుకుని ట్రాక్టర్ వేసుకుని ఇవన్నీ దానిలో పెట్టుకుని ఎస్·పి·ఎమ్· షెడ్ దగ్గరకు తీసుకువెళ్ళేసరికి 5, 6 రోజులు అవుతోంది· ఇక్కడ 48 గంటలలో ట్రాన్స్‌ఫార్మర్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది· చాలా సంతోషం· కాని ఆచరణలో అది జరగడం లేదు· ట్రాన్స్‌పోర్ట్ ఉచితంగా ఇస్తామన్నారు· కాని ట్రాన్స్‌పోర్ట్ ఉచితంగా జరగడం లేదు· వాస్తవంగా సరయిన పద్ధతిలో మెయిన్‌టెయిన్ చేసి ఫ్యూజ్ వైర్స్, కటౌట్స్ సమగ్రంగా ఉన్నట్లయితే మంచిగా ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోకుండా ఉండే అవకాశాలున్నాయి· కాని సిబ్బంది దీనికి బాధ్యత వహించడం లేదు· సిబ్బందియితే ఉన్నారు· సిబ్బంది బాధ్యత వహించి సక్రమంగా మెయిన్‌టెయిన్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్ తక్కువ ఉంటుంది· ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అవుతున్నాయి· ఓవర్ లోడ్ ఎందుకు వస్తున్నది· వ్యవసాయానికి తగినంత విద్యుత్ కనెక్షన్స్ ఇస్తే థెఫ్ట్ కాని ఓవర్ లోడ్ కాని తగ్గే అవకాశం ఉంది· కనెక్షన్లు గత సంవత్సరం, ఈ సంవత్సరం చూస్తే ఈ సంవత్సరం చాలా తక్కువ ఉన్నాయి· 30 వేల కనెక్షన్లకు బడ్జెటులో ప్రతిపాదించారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు సెకండ్ స్పీకర్ ఉన్నారు· అన్నీ మీరే చెప్పాలనుకుంటే ఎలా? కంప్లీట్ చేయండి·

శ్రీ ఎన్· నరసింహారెడ్డి:– ఈ 30 వేల కనెక్షన్లు అంటే మొత్తం జిల్లాకు 1000 కనెక్షన్లు కూడా రావు 1000 కనెక్షన్లతో జిల్లాలో ఏ రకంగా వ్యవసాయం చేస్తారు? ఏ రకంగా వ్యవసాయం అభివృద్ధి జరుగుతుంది· అది ఆలోచించవలసిన అవసరం ఉంది·

ఒ·ఇ·టి· క్రింది మీరు ట్రాన్స్‌ఫార్మర్స్ ప్రవేశపెట్టారు· దీనిని మేము చాలా బాగా అభినందిస్తున్నాము· దీనివల్ల కొంత ఉపయోగం ఉంటుంది· కాని ఒ·ఇ·టి·కి ఇచ్చే ట్రాన్స్‌ఫార్మర్ తీసుకువెళ్ళి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రక్కన పెట్టారు· వీటికి మ్యాచింగ్

మెటీరియల్ లేదు. లోడ్ సెంటర్స్ మార్చే పరిస్థితి లేదు. ఇవ్వాళ మా జిల్లాలో 1000 ట్రాన్స్‌ఫార్మర్స్ ఒ.వ్వె.టి. క్రింద పెట్టడం జరిగింది. మా మంత్రిగారు ఈ ఒ.వ్వె.టి. ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చారు. కాని ఎక్కడెక్కడ ట్రాన్స్‌ఫార్మర్స్ ఉన్నాయో అక్కడ ప్రక్కన ట్రాన్స్‌ఫార్మర్ ఉంది తప్ప మెటీరియల్ లేకపోవడం వల్ల మళ్లీ అది ఓవర్ లోడ్ అయ్యే పరిస్థితి ఉంది. ఈ మ్యాచింగ్ మెటీరియల్ ఇవ్వవలసిన అవసరం ఉంది.

సి.ఐ. వెల్స్‌కు సంబంధించి ముఖ్యంగా పేద వర్గానికి, హరిజన, గిరిజనులకు విద్యుత్ ఇవ్వడంలేదు. తగినంత శ్రద్ధ బోర్డుకి లేదు. ఆచరణలో వస్తే 30 నుంచి 35 శాతం ప్రణాళికలు కాగితాల మీద ఉన్నాయి. ఆచరణలో జరగడం లేదు. దీనిని గమనించ వలసిన అవసరం ఉంది.

అదేవిధంగా ప్రైవేటు రంగాన్ని విద్యుత్‌కు ప్రోత్సహించడం జరుగుతోంది. ప్రైవేట్ రంగం బాగా అభివృద్ధి అయ్యినట్లయితే ఎలక్ట్రిసిటీ బోర్డు ముగుస్తుంది. ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించవలసిన అవసరం లేదు. ఇక్కడ బోర్డు తగినంత చొరవ చేయవలసిన అవసరం ఉంది. బోర్డుకి తగినంత శక్తి ఉంది. విజయవాడ థర్మల్ పవర్‌స్టేషన్ ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్స్ 91 శాతానికి వాడుతున్నాము. వరుసగా 5 సంవత్సరాల నుంచి నేషనల్ స్థాయి 63 ఉంటే మనకు 91 శాతం సాధించుకున్నాము. ప్రభుత్వరంగంలో విద్యుత్ తయారు చేసి ఉపయోగపడే విధంగా మనం చేయవలసిన అవసరం ఉంది. విద్యుత్తు రంగంలో సంక్షోభాలకు కారణం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు. ఆర్థిక పరిస్థితుల ప్రభావం. ఈ విధానం ఆర్థిక పరిస్థితుల మీద, ప్రాజెక్టుల మీద పడింది. ఇది గమనంలోకి తీసుకోవాలి. ఇవ్వాళ మన రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో పెట్టుబడులల్లో చాలా వెనుకబడి పోయాయి. దీనికి కారణం విద్యుత్ తగినంతగా ఉత్పత్తి చేసుకోలేని పరిస్థితి. అదేవిధంగా ఇవ్వాళ మన రాష్ట్రం 22వ ర్యాంకులో ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కన్‌క్లూడ్ చేయండి.

1.20 pm | శ్రీ ఎస్. నరసింహారెడ్డి:– అధ్యక్షా, కన్‌క్లూడ్ చేస్తాను. విద్యుత్తు సరిగా లేకపోవడం వల్ల తగు విధంగా పెట్టుబడులు రావడంలేదు. పెట్టుబడుల విషయంలో మన రాష్ట్రం 22వ స్థానంలో వుంది. దీనికి కారణం విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడమే. ఈనాడు నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానం అనేమాట వింటూ వున్నాము. మన దేశ ఆర్థిక వ్యవస్థను, పారిశ్రామిక విధానాన్ని, స్వావలంబనను దెబ్బతీసే విధంగా ఈ విధానం వుంది ఈ నూతన విధానం ఏ రకంగానూ ఉపయోగపడదు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఏ మేరకు అభివృద్ధి చేసుకుంటే ఆ మేరకు ఉపయోగం వుంటుంది. విద్యుత్తును ప్రభుత్వరంగంలోనే వుంచాలి. ప్రైవేటు రంగంలో ప్రోత్సహించడం మంచిది కాదు.

సైన్స్, శాస్త్రపరిజ్ఞానం, పర్యావరణం, అడవులు అని అంటున్నాము· ఎక్కడికి పోయాయి అడవులు? సోషల్ ఫారెస్ట్రీ డిపార్ట్‌మెంట్ ద్వారా 15 సంవత్సరాలుగా కోట్లాది రూపాయలు పర్యావరణం కోసం, చెట్లు నాటడం కోసం ఖర్చు చేశాము· ఈ చెట్లను మనం సక్రమంగా పెంచుతే ఈనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటువోయినా మొత్తం చెట్లే కనబడేవి· కోట్లాది రూపాయలు ఖర్చు చేశాము· లక్షల చెట్లు కూడా లేని పరిస్థితి వుంది· ఈ చెట్లన్నీ ఎక్కడికిపోతున్నాయో, ఏమైపోతున్నాయో ఆలోచన చేయవలసిన అంసరం వుంది· పర్యావరణానికి సంబంధించి ఓజోన్ పొర ప్రమాదకరమైన పరిస్థితిలో వుంది· మనం శాస్త్రీయబుద్ధి చేయాలని అంటున్నాము· పర్యావరణ సమతుల్యం కావాలంటున్నాము ఎక్కడికక్కడ, వ్యర్థపదార్థాలను, కాలుష్యాన్ని ప్రజల మీద పడిలేపెట్టి, అనేక రోగాలు రావడానికి ఆస్కారం కల్పిస్తున్నాము· హైదరాబాదు సిటీ కాలుష్యపూరితమైన సిటీగా తయారైంది· ఈ కాలుష్యాన్ని అరికట్టలేకపోతే యిక్కడి ప్రజల ఆయుష్షు క్షీణించిపోయే పరిస్థితి వుంది· పర్యావరణ పరిరక్షణకు ఫ్యాక్టరీల కాలుష్యాన్ని అరికట్టవలసి వుంటుంది· ఫ్యాక్టరీల కాలుష్యాన్ని పదిలిపెడితే ప్రజలు రకరకాలు అంటువ్యాధులతో, వ్యాధులతో బాధపడే అవకాశం వుంది· కాలుష్య నియంత్రణ డిపార్ట్‌మెంట్ సక్రమంగా పనిచేయడం లేదు· వారు యాజమాన్యాలతో కొల్యూడ్ అవుతున్నారు· సరియగు పద్ధతుల్లో కాలుష్య నియంత్రణ చేయవలసిన అవసరం ఎంతయినా వుంది· శాస్త్ర పరిజ్ఞానం ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా వుండాలి· జిల్లాకు ఒక సైన్స్ సెంటర్‌ను పెట్టి తాళం వేసి పెట్టారు· సైన్సును ప్రజల్లోకి తీసుకుపోవాలంటే చిత్తశుద్ధిగల స్వచ్ఛంద సంస్థలు అందుకు పూనుకొని, గ్రామీణ ప్రజల్లో శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం కలిగించాలి· సైన్స్, టెక్నాలజీ గ్రామీణులకు ఉపయోగపడే విధంగా వుండాలి·

సాంప్రదాయేతర యింధన వనరులు మన రాష్ట్రంలో విపరీతంగా వున్నాయి· కానీ వాటిని ఉపయోగకరంగా వాడుకునే చైతన్యం ప్రజలలో లేదు· అందువల్ల మనం సాంప్రదాయేతర యింధన వనరులను వాడుకోవడంలో వెనుకబడివున్నాము· సాంప్రదాయేతర యింధన వనరులను సమర్థవంతంగా వాడుకోగలుగుతే చక్కటి ప్రయోజనాలున్నాయి· ఆ విధంగా వాడుకునే విధంగా ఆలోచన చేయాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· ఈ బడ్జెట్ డిమాండ్సకు సంబంధించి మాట్లాడడానికి అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సభను సాయంత్రం 4·00 గంటలకు వాయిదా వేస్తున్నాను·

(సభ తిరిగి సాయంత్రం 4·00 గంటలకు సమావేశమగుటకు గాను మధ్యాహ్నం 1·25 నిముషములకు వాయిదా పడింది)

(సభ తిరిగి సాయంత్రం 4·00 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

1996-97 సంవత్సరమువకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం· XXXVIII - విన్నతరావో నీటిపారుదల
అభ్యర్థన నెం· XXXIX - విద్యుచ్ఛక్తి అభివృద్ధి
అభ్యర్థన నెం· XLV - శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం
అభ్యర్థన నెం· XXXVII - నీటిపారుదల

(చర్చ)

శ్రీ డి·కె· భరత్‌సింహారెడ్డి (గద్వాల):- అధ్యక్షా, ఈ రోజు నీటిపారుదల, ఇరిగేషన్ డిమాండ్స్ మీద మాట్లాడడానికి అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు·

ముఖ్యంగా ఈ రాష్ట్రానికి జీవనదియగు గోదావరి, మనకు అన్ని విధాలుగా తల్లి లాంటి గలగలా పారే కృష్ణానది ఈ రెండు నదులు రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేస్తున్నాయి· ముఖ్యంగా ఈ రెండు నదుల పరీవాహక ప్రాంతంలో వుండే భూములకు నీరు పారే విషయంలో కొంత తేడా కనబడుతోంది· బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 2 వేల సంవత్సరాల నాటికి మనం వాడుకోవలసిన నీటిని పూర్తిగా వాడుకోకుండా గతంలో వున్న ప్రభుత్వాలు, ఆ విషయంలో కాన్‌సెంట్రేట్ చేయకుండా, ఈనాడు ముఖ్యంగా ఈ తెలుగు దేశం ప్రభుత్వాన్ని నిందించడం సబబు కాదు· గత ప్రభుత్వంలో కూడా జరిగిన పొరబాట్లను గమనించి, వాటన్నింటినీ మనం ఏ విధంగా చక్కదిద్దుకోవాలనేది ఆలోచించవలసిన సమయం ఏర్పడింది· ఒకరి మీద మరొకరు నిందలు మోపుకునేకంటే అల్‌మట్టి విషయంలో కర్నాటక ప్రభుత్వం వారు ఏ రకంగా ప్యాకేజ్ డీల్ పెట్టి, ఒక ప్రోగ్రామ్ పెట్టుకొని నాలుగు సంవత్సరాల కాలంలో ఏ రకంగా నీటిని వాడుకోవాలనేది ప్లాన్ చేశారో, అదేవిధంగా యిప్పటికైనా మనం కళ్ళు తెరిచి ఏదైనా ప్లాన్ చేస్తే బాగుంటుందని ఈ వేదిక నుండి తమ ద్వారా తెలియజేస్తున్నాను· ముఖ్యంగా గోదావరి, కృష్ణా నదుల పరీవాహక ప్రాంతంలో వున్న తెలంగాణా ప్రాంతానికి గత 110 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతూనే వుంది· గత 110 సంవత్సరాలుగా కృష్ణా ప్రాంతంవారు మరియు కోస్తా ప్రాంతం వారు నీటి వనరులను వాడుకొని అన్ని విధాలుగాను అభివృద్ధి చెందడం జరిగింది· తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలు బోటిగా నెగ్లెక్ట్ చేయబడ్డాయి· ఈ పరీవాహక ప్రాంతంలో లబ్ధిపొందిన వారు ఎలాగూ లబ్ధిపొందారు· "పెట్టి తోడు ఎక్కడువ్వా ఫరవా లేదు· కానీ ఆఖరి వాడికి వడ్డించే తోడు వుంటే చాలు" అన్నట్లు వారు యింతకాలం లబ్ధిపొందారు· మిగతా ప్రాంతాల వారు కూడా మన రాష్ట్రానికి చెందిన వారే· వారికి కూడా మనం అన్ని విధాల సహకారం అందిద్దాము· ఆ ఏరియాలను కూడా అప్‌లిఫ్ట్ చేద్దాము అనే బాధ్యత మన ప్రభుత్వానికి వుండాలి· ఆ విషయాన్ని విస్మరిస్తే ఈవాడు కాకపోయినా, రాబోయే తరాలవారు అయినా మనలను క్షమించరు·

శ్రీరాంసాగర్‌కు రూ. 48 కోట్లు, నాగార్జునసాగర్‌కు రూ. 50 కోట్లు ఎలకేట్ చేశారు. నాగార్జునసాగర్ వల్ల తెలంగాణా మాత్రమే కాకుండా గుంటూరు జిల్లా కూడా లాభపడుతుంది. మంత్రివర్యులు తమ జిల్లాలో వుంది కనుక నాగార్జునసాగర్‌కు ఎక్కువ కేటాయించి వుంటారు. ఇందులో ఆయన తన గొప్పతనం చాటుకున్నట్లుగా వుంది. అదే విధంగా శ్రీశైలానికి రూ. 50 కోట్లు, సింగూరుకు రూ. 8 కోట్లు, జూరాలకు రూ. 20 కోట్లు, నిజాంసాగర్‌కు రూ. 8 కోట్లు, ఈ విధంగా మొత్తం రూ. 189 కోట్లు తెలంగాణాకు యిచ్చారు. అందులో రూ. 50 కోట్లు మరియు రూ. 48 కోట్లు ఫారిన్ ఎయిడ్ క్రింద యితర దేశాల నుండి లబ్ది పొందుతున్నాము. మొత్తం మీద రూ. 141 కోట్లు తెలంగాణా ప్రాంతానికి వస్తుంది. రాయలసీమ ప్రాంతానికి మొత్తం రూ. 159 కోట్లు యిస్తే, అందులో రూ. 45 కోట్లు ఫారిన్ ఎయిడ్ పోతుంది. మిగతా రూ. 114 కోట్లు యిస్తున్నారు. గద్వాలు అలంపూర్ తాలూకాల్ నడిగడ్డ ప్రాంతం వుంది. ఈ ప్రాంతానికి ఒక చరిత్ర వుంది. ఈ ప్రాంతం 1956కి ముందు పూర్వపు కర్నాటక స్టేట్‌లోని రాయచూరు డిస్ట్రిక్ట్‌లో వుండేది. దేశభాషలందు తెలుగులెస్స అని, భాషాభిమానంతో రీ ఆర్గనైజేషన్ ఆఫ్ స్టేట్స్ జరిగినప్పుడు ఈ రాష్ట్రంలోకి అలంపూర్, గద్వాల్ తాలూకాలు చేయడం జరిగింది. అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో గుల్బర్గాకు చెందిన కొడంగల్, రాయల సీమలోని కర్నూలు జిల్లాలో ఆలూరు కలపడం జరిగింది. వీటన్నింటినీ కలిపి కర్నూల్ క్యాపిటల్‌గా ఆంధ్రరాష్ట్రంలో చేర్చడం జరిగింది. తరువాత క్యాపిటల్‌ను హైదరాబాదుకు మార్చి విశాలాంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దాని పర్యవసానంగా గద్వాల్, అలంపూరు తాలూకాలకు కొంత అన్యాయం జరిగింది. ఆ రెండు తాలూకాలు పూర్వపు రాయచూర్ జిల్లాలో వుండి వుంటే, అప్పర్ కృష్ణా వల్ల, ఆల్మట్టి వల్ల టోటల్‌గా, మొత్తం భూమి సూదిమొన మోపినంత కూడా ఖాళీగా లేకుండా ఇరిగేటి అయి వుండేది. ఆ తాలూకాలు యిటు రావడం వల్ల లబ్ధిపడింది అలంపూర్ తాలూకాలో 12 వేల ఎకరాలు, గద్వాల్ తాలూకాలో 30 వేల ఎకరాలు మాత్రమేనని మీ ద్వారా మనవిచేస్తున్నాను. బచావత్ అవార్డులో ఏ ప్రాంతానికి ఎంతనీరు యివ్వాలనేది విపులీకరించి చెప్పడం జరిగింది. 1967లో వారు మన ప్రాంతానికి వచ్చినప్పుడు, పిటిటి చేసి ఈ రెండు ప్రాంతాలు కర్నాటకలో వుండకుండా, అప్పర్ కృష్ణా ప్రాంతం నుండి యిక్కడికి వచ్చినందుకు 17.5 టియంసి వాటర్‌ను వీరికి ఎలకేట్ చేస్తున్నాము. భీమా ప్రాజెక్టు నీలబడి పోయింది. అందువల్ల ఈ ప్రాంతం యొక్క డెవలప్‌మెంట్ కొరకు 17.5 టి.యం.సి. వాటర్ వాడాలని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత రూ. 40 కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టును కంప్లీట్ చేయడం జరిగింది. మన నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు యినాగరేట్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారి నాలెడ్జ్‌లో ఈ విషయం వుందో లేదో నాకు తెలియదు గాని అప్పుడే దీనిమీద యిరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు సవతితల్లి ప్రేమను చూపడం జరుగుతోంది. ఎందుకంటున్నానంటే కొంతమంది శాసన సభ్యులు యినాగరేషన్ కార్యక్రమాన్ని మరుసటి సంవత్సరానికి పోస్ట్‌పోన్ చేద్దామన్నారు. అటువంటి అనుమానాలకు తావు లేకుండా ముఖ్యమంత్రిగారు యినాగరేట్ చేశారు. దాని

పర్యవసానంగా ప్రతి సంవత్సరం యిస్తున్న రూ· 40 కోట్లకు బదులు, సవతితల్లి ప్రేమతో రూ· 25 కోట్లు చేశారు అనేది అర్థం అవుతోంది·

మేజర్ యిరిగేషన్, మైనర్ యిరిగేషన్ విషయంలో మేజర్ యిరిగేషన్ మంత్రిగారు ఆంధ్రప్రాంతం నుండి, మైనర్ యిరిగేషన్ మంత్రిగారు తెలంగాణా ప్రాంతంనుండి వచ్చిన వారు· అందువల్ల మేజర్ యిరిగేషన్ మంత్రిగారు తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు ఏ మేరకు న్యాయం చేకూర్చగలరనేది పునరాలోచించవలసిన అవసరం ఉంది·

4·10 సా· గద్వాల్, అలంపూర్ తాలూకాలకు రావలసిన నీటి వాటా 17·5 టియంసిని జీల్లా మొత్తానికి యివ్వడం జరిగింది· అందువల్ల ఈ రెండు తాలూకాల ప్రజల్లో అయ్యో, మేము కర్నాటకలో వుండి వుంటే ఎన్నో విధాల లబ్ధిపొంది వుండే వారము· పొలాలన్నీ యిరిగేట్ అయి వుండేవి· ఆంధ్రకు వచ్చి సాధించింది ఏమిటి అనే భావం ఏర్పడుతోంది· ముఖ్యమంత్రిగారికి ఈ విషయం తెలియజేయడం జరిగింది· ప్రజల్లో ఒక వ్యతిరేకభావం రాకముందే ఈ ప్రాంతం గురించి ఆలోచించవలసిన సమయం, ఆలోచించ వలసిన బాధ్యత మనందరిపైన వున్నదని సభలో అందరికీ తమ ద్వారా మనవి చేస్తున్నాను· ఇవన్నీ ఆలోచించుకొని మా రెండు తాలూకాలకు రావలసిన 17·5 టియంసి నీటినీ యిప్పి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను· నెట్టెంపాడు హైలెవెల్ కెనాల్ మరియు మొత్తం ప్రాజెక్టును యిమీడియేట్‌గా కంప్లీట్ చేయకపోతే ప్రజల్లో వ్యతిరేకభావం ఏర్పడి, దాని పర్యవసానం దేనికి దారితీస్తుందో తెలియని పరిస్థితి వుందని మరొకసారి తెలియజేస్తున్నాను· ఈనాడు మనమందరం ఆల్‌మట్టి గురించి చాలా తీవ్రంగా చర్చించుకుంటున్నాము· ముఖ్యంగా గత ప్రభుత్వంలో నిమ్మకు నీరెత్తినట్లుగా కాంగ్రెస్ వారు, ఆర్‌డియస్ ద్వారా 10 టియంసి నీరు తక్కువ వచ్చినా ఆడగలేదు· ఈనాడు ఆల్‌మట్టి విషయంలో రాష్ట్రానికి ఘోర అన్యాయం జరుగుతోందని అంటున్నారు· ఆర్‌డియస్ ద్వారా 10 టియంసి వచ్చేది, రాకపోయినా పట్టించుకున్న నాధుడే లేడు· ఆ విషయంలో ఈ ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? ఆర్‌డియస్‌కు రూ· 10 లక్షలు కేటాయిస్తే ప్లాట్టం సాల్వ్ అవుతుందని మేజర్ యిరిగేషన్ మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను· గత 10 సంవత్సరాలుగా రైతుల నుండి ఆయకట్టు పన్ను వసూలు చేస్తున్నారు· బోడు పెట్టినందుకు కాంపెన్‌సేషన్ ఏదయినా ప్రభుత్వం యిస్తోందా? నీరు యివ్వకుండానే పన్ను వసూలు చేయడం అనేది అనవాయితీ కావచ్చు· ఆ రకంగా పన్నులు వసూలు చేసినందుకు జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది· అదేవిధంగా వాటర్ ఎలకేషన్ విషయంలో జూరాలకు 17·84 టియంసి నీటితో లక్షా 2 వేల ఎకరాల భూమికి నీటిని అందించాలనేది ప్రోజెక్టు కాగా యాక్చువల్ యిరిగేషన్ 40 వేల ఎకరాలు మాత్రమే అని చెప్పడం జరిగింది· కానీ 28 వేల ఎకరాలు మాత్రమే ఈ సంవత్సరం ఆయకట్టులోకి రాబోతున్నది· మిగతా ఆయకట్టు డెవలప్ కాలేదు· ఇంకా లోకల్లెజేషన్ కాలేదు· లోకల్లెజేషన్ కాకుండా, ఎంత ఏరియాకు ఎంత వాటర్ వాడతామనేది తెలియదుకాబట్టి లోకల్లెజేషన్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది· అందువల్ల ప్రభుత్వం స్పందించి యిమీడియేట్‌గా లోకల్లెజేషన్ ప్రతిపాదన

చేయవలసిందిగా కోరుతున్నాను. ఇందుకు నియమించే అధికారులను వ్యవసాయం అంటే తెలియని వారిని, ఎర్రనేలలో వడ్లు పండుతాయి, నల్ల నేలలో బుడ్డలు వేయవచ్చును అని చెప్పే సాంకేతిక పరిజ్ఞానం లేని వారిని కాకుండా, వ్యవసాయ పరిజ్ఞానం వున్న వారిని వేసి యిమీడియట్‌గా లోకల్‌నెజేషన్ చేయించవలసిందిగా కోరుతున్నాను. జూరాలకు రూ.25 కోట్లు యిచ్చారు. గతంలో మాదిరిగా రూ. 40 కోట్లు కేటాయించినట్లయితే ప్రజల మనస్సులలోని అనుమానాలను కొంతవరకు నివృత్తిచేసిన వారం అవుతాము. అదేవిధంగా ముఖ్యమంత్రిగారు గద్వాలలో ప్రాజెక్టును యినాగరేట్ చేసిన సందర్భంగా నెట్టంపాడు ప్రాజెక్టును గురించి ప్రజలు తమ అభిప్రాయాలు చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారు ఒప్పు కోవడం జరిగింది. మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు కూడా అక్కడే వున్నారు. కానీ దాన్ని గురించి బడ్జెటులో ఎక్కడ ఏ రకమైన ప్రతిపాదనలు చేయలేదు. దానివల్ల చెబుతారు కానీ చేయరు అనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడే ప్రమాదం ఉంది. అందువల్ల బడ్జెటు ద్వారా ప్రతిపాదిస్తే బాగుండేది. నెట్టంపాడు ప్రాజెక్టు ఫేజ్ వన్‌కు ఖర్చయే రూ.58 కోట్లలో రూ.12 కోట్లు ఈ సంవత్సరం యిచ్చి, ప్రాజెక్టు మొత్తం 5 సంవత్సరాల్లో పూర్తి చేస్తే బాగుంటుంది. తద్వారా 27 వేల ఎకరాల భూమి సాగుఅవుతుంది. ఇందువల్ల రెండు తాలూకాల ప్రజల్లో వున్న అనుమానం కూడా నివృత్తి అవుతుంది.

జూరాలలో పవర్ ప్రాజెక్టు డిజైన్ చేయబడింది. మన ప్రభుత్వం యిప్పటివరకు రూ. 80 కోట్లు ఖర్చు చేసి, కర్నాటక ప్రభుత్వాన్ని రూ. 40 కోట్లు యివ్వవలసిందిగా కోరడం జరిగింది. ఆ రూ. 40 కోట్లు తీసుకోకుండా పవర్ ప్రాజెక్టును ఎందుకు మొదలు పెట్టినట్లు? తరువాత కంప్లీట్ చేయకుండా వదిలి పెట్టడం ఎందుకు? కర్నాటక ప్రభుత్వం వారు డబ్బు యివ్వకపోతే పవర్ ప్రాజెక్టును మనమే కట్టుకొని, మనమే విద్యుత్తును వాడుకుంటే బాగుంటుంది కదా. ప్రభుత్వ విధానంలో ఈనాడు ప్రైవేటైజేషన్ అనే మాట వింటున్నాము. ఈ విద్యుత్ ప్రాజెక్టు విషయంలో అటువంటి ప్రతిపాదనలు కూడా లేవు. దాని గురించి ఆలోచించవలసిన సమయం వచ్చింది. అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లా పరిస్థితి చెప్పాలంటే దారుణంగా వుంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరు తాలూకా అతి ఘోరంగా వెనుకబడి వుంది. అధ్యక్షా, సభ్యులందరికీ బాగా తెలుసు. పేరుకు కరువు జిల్లా అనంతపురం. కానీ అతి తక్కువ వర్షపాతం, అతి వెనుకబడిన ప్రాంతం పాలమూరు తాలూకా, దేశం మొత్తంలో ఎక్కడ డ్యాములు కట్టాలన్నా పాలమూరు లేబర్‌ను తీసుకుంటారు. పాలమూరు తాలూకాను గురించి ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. పాలమూరు వారు ఈ రాష్ట్రానికి సంబంధించిన వారే. వీరి అభివృద్ధి విషయం కూడా ఆలోచించాలి. ఇప్పటికే పాలమూరు తాలూకా ఆకలి పోరాట సమితి ఏర్పడి ప్రజల్లో స్పందన వచ్చింది. అక్కడ పోరాటం నడపబడుతోంది. అభివృద్ధి గురించి ఆలోచించకపోతే అగ్నికి ఆజ్యం పోసినట్లుగా అవుతుంది. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. జూరాల ప్రాజెక్టు క్రింద ఒక పవర్ స్టేషన్ కట్టే ప్రపోజల్ చాలా కాలంగా పెండింగ్‌లో వుంది. 1000 మెగావాట్ల జూరాల థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు విషయం కూడా పెండింగ్‌లో వుంది. ఈ సంవత్సరం నుండి గానీ, లేదా వచ్చే సంవత్సరం

నుండి గాని దీని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. డ్రాప్ చేస్తారా, లేక తీసుకుంటారా అనేదయినా ఆలోచిస్తే బాగుంటుంది.

4.20 సా. జూరాల ప్రాజెక్టు థర్మల్ పవర్ స్టేషన్ పర్యవసానమే ఈనాడు గద్వాల-రాయచూర్ రైల్వే లైన్ వచ్చింది. ఈ లైన్‌ను నిజాం వీరియడ్‌లోనే సర్వే చేయబడిన ఇప్పటికీ ఇంకా పూర్తి కాలేదు. 58 కోట్ల రూ.ల విలువ గల పని పూర్తి కావలసి వుంది. ఈ రూట్‌వల్ల కక్కినగర్‌లోని థర్మల్ పవర్ స్టేషన్‌కు బొగ్గును ట్రాన్స్‌పోర్టు చేయడానికి 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఈ రైల్వే లైన్ రూట్‌లోనే 1000 మెగావాట్ల థర్మల్ పవర్ స్టేషన్‌ను ప్రపోజ్ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు రావలసిన నీటిని జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌నుపయోగించాలని సర్వే చేయడం జరిగింది. ఆ విషయమ్మీద కూడ ప్రభుత్వం ఆలోచించాలి. ఈ బడ్జెట్‌లో గాని, వచ్చే బడ్జెట్‌లో అయినా ఎలొకేషన్స్ చేస్తే బాగుంటుంది.

రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసు. దాని గురించి తెలియని వారు ఎవరూ లేరు. అన్‌స్టాన్డ్‌గా ఇండస్ట్రీస్‌కు ఇచ్చారు. మన రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 51 శాతం విద్యుత్ ఇస్తూ ఉండగా, మిగతాది ఇండస్ట్రీస్‌కు ఇస్తున్నాం. ప్రక్క రాష్ట్రాల్లో విద్యుత్ ఛార్జీలు ఎలా ఉన్నాయో ఇతర పార్టీలకు చెందిన చాల మంది మా మిత్రులు చెప్పారు. ప్రక్క రాష్ట్రమైన కర్ణాటకలో కన్నా మన రాష్ట్రంలోనే విద్యుత్ ఛార్జీలు తక్కువగా ఉన్నాయి. కాబట్టి ఈ విషయంలో మనమందరం ఏకమై రాజకీయాలకు అతీతంగా కోఆపరేట్ చేస్తే, రాష్ట్రాభివృద్ధికి సహకరించినవారమవుతాం. గత ప్రభుత్వ హయాంలో నీటిపారుదల రంగానికి 1100 కోట్ల రూ.లు కేటాయించినప్పటికీ 750 కోట్ల రూ.లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం 750 కోట్ల రూ.లు కేటాయించారు. ఆ మొత్తం అంతా ఖర్చు పెడతారా లేక ఏ 500 కోట్ల రూపాయలే ఖర్చు చేస్తారా అనే అనుమానం కల్గుతున్నది. కాబట్టి ఆ అనుమానానికి అస్కారం లేకుండా మాడ వలసిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని మనవిచేస్తున్నాను.

ఆల్మట్టి ప్రాజెక్టు వల్ల శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు దెబ్బతింటాయని అనుకొంటున్నాం. దాని పర్యవసానమే, గోదావరి నీళ్లను తెచ్చి సాగర్‌లో కలిపేందుకు గాను ఏ రకంగా ప్లాన్ చేయాలో, పిక్కులను, ఎకనామిస్ట్‌లను కూర్చోబెట్టుకొని, ఈ రాష్ట్రాన్ని కరువుకాటకాల నుండి రక్షించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. గుజరాత్‌లో నర్మదా వ్యాలీ ప్రాజెక్టు నిర్మాణం కోసం అక్కడి ముఖ్యమంత్రి చొరవ తీసుకొని దేశ, విదేశాల నుండి ఫండ్స్ తీసుకొని రావడం జరిగింది. అట్లాగే మనం కూడ ప్రాజెక్టుల నిర్మాణానికి ఆంధ్రదేశానికి చెందిన ఎన్.ఆర్.ఐ.ల నుండి ఫండ్స్ తెచ్చి, ప్రాజెక్టుల్ని కంప్లీట్ చేస్తే ఈ రాష్ట్రానికి న్యాయం చేకూర్చినవారవుతామని చెబుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ బద్దం భాల్‌రెడ్డి:- అధ్యక్షా, 1996-97 సంవత్సరానికి గాను ఇరిగేషన్ రంగానికి రూ. 1701,54,27,000/- కేటాయించడం జరిగింది. అయితే ఈ మొత్తంలో

కేవలం 10 శాతం మాత్రమే తెలంగాణా ప్రాంతానికి కేటాయించడం జరిగింది· తెలంగాణాకు అన్యాయం జరుగుతున్నది· దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా, ప్రాజెక్టులను పూర్తి చేసుకోలేకపోతున్నాం, శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, భీమా ప్రాజెక్టు, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు మొదటి, రెండవ దశలు ఇంకా పూర్తి కాలేదు· కాని ఒకటి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత జూరాల ప్రాజెక్టులోని నీళ్ళు వదలడం జరిగింది· ఇప్పుడే మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శాసన సభ్యులు వీటి గురించి చెప్పారు· అయితే ఈ ప్రాజెక్టు వల్ల ఎన్ని లక్షల ఎకరాలు ఆయకట్టు క్రిందకు వస్తుందో చెప్పలేదు· మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనాటికి ప్రజలు ఆకలి చావులకు గురవుతున్నారు· జిల్లాలో పని దొరకక ఇతర రాష్ట్రాలకు వలస పోయే పరిస్థితి వస్తున్నది· వాళ్లను ఆపలేకపోతున్నాం· బడ్జెట్ ప్రసంగంలో కూడ ప్రాజెక్టుల గురించి చాలా విషయాలు చెప్పారు· బడ్జెట్ విషయం వస్తే, నేను రెండు విషయాలు మీ దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను·

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఈ సంవత్సరం కేవలం 25 కోట్ల రూ·లు, సింగూరు ప్రాజెక్టుకు 8 కోట్ల రూ·లు, నిజాంసాగర్ ప్రాజెక్టుకు 8 కోట్ల రూ·లు, భీమా నీటిపారుదల ప్రాజెక్టుకు 0·10 కోట్ల రూ·లు, ఎస్·ఆర్·ఎస్·పి· మొదటి దశకు 48 కోట్ల రూ·లు రెండవ దశకు 25 కోట్ల రూ·లు, శ్రీశైలం కుడి గట్టు కాలువకు 45 కోట్ల రూ·లు, ఎడమగట్టు కాలువకు 50 కోట్ల రూ·లు, ఈ విధంగా కేవలం 209 కోట్ల రూ·లు మాత్రమే కేటాయించడం జరిగింది·

నిజాంసాగర్ ప్రాజెక్టు వీక్షణానికి వస్తే, ఆ ప్రాజెక్టు కెపాసిటీ 30 టి·ఎం·సి·లు నిజాం కాలంలో ఈ ప్రాజెక్టును నిర్మించడం జరిగింది· 1932 వ సం·లోనే 30 టి·ఎం·సి·ల కెపాసిటీ గల ఈ ప్రాజెక్టును నిర్మిస్తే, ఈనాడు అందులో కేవలం 10 టి·ఎం·సి·ల నీరు మాత్రమే నిలువ ఉంటున్నది· డ్యామ్ ఎత్తు సరిపోకపోవడం వల్ల అలా జరుగుతున్నది· ఎందుకంటే, 20 టి·ఎం·సి·ల నీటి స్థానంలో ఇసుక మెట్ట పెరగడం వల్ల నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయింది· 1980లో 4·5 అడుగుల ఎత్తు పెంచి, రీ-మోడలింగ్ చేశారు· దానివల్ల 18 టి·ఎం·సి·ల అదనపు నీటిని నిలువ ఉంచుకోవచ్చు· అయితే అధ్యక్షా, గత రెండు సంవత్సరాల నుండి మూసినట్లయితే ఒకటి, రెండు టి·ఎం·సి·ల కంటే ఎక్కువ నీరు ఉండటం లేదు· తెలంగాణా ప్రాంతంలో ఈ విధంగా ప్రాజెక్టులున్నప్పటికీ, ప్రాజెక్టుల్లో నీటిని నిలుపుకోలేకపోవడం వల్ల పంటలు పండటం లేదు· దీనికి కారణం ఎవరు అని అడుగుతున్నాను·

ఆల్‌మట్టి విషయమ్మె మనం కర్నాటక ప్రభుత్వంతో పోరాడుతున్నాం· అందుల నోటిలో మట్టి కొడుతున్నారని, మన అందరికి అన్యాయం జేరుగుతోందని అంటున్నాం· ఇది కర్నాటకకు కొత్త కాదు· వాళ్లు 1975 నుండి ఈ విధంగానే చెస్తున్నారు· వారు ఉపరితలంలో ఉండటం వల్ల చిన్న, చిన్న ప్రాజెక్టులు కడుతున్నారు· మనకు అన్యాయం

జరుగుతున్నది· 1975లో మంజీరా నదిలో 103 టి·ఎం·సి·ల నీరు లభిస్తుందని అంచనా వేశారు· దాని ప్రకారం, కర్నాటకకు 16 టి·ఎం·సి·లు, మహారాష్ట్రకు 22 టి·ఎం·సి·లు ఆంధ్రప్రదేశ్‌కు 65 టి·ఎం·సి·లు రావాలి· కాని తీరా మాస్తే ఆ ఒప్పందానికి ఎవరూ కట్టుబడి లేరు· అటు కర్నాటక కాని, ఇటు మహారాష్ట్ర గాని ఆ ఒప్పందానికి కట్టుబడి లేవు· దాని వల్ల మనకు నష్టం జరుగుతోంది· కర్నాటక ఉపరితలంలో ఉండటం వల్ల కరంజా, శ్రీపూర్ వంటి చిన్న, చిన్న ప్రాజెక్టులను కట్టుకొని, ఆ రాష్ట్రానికి కేటాయించిన 16 టి·ఎం·సి·ల కంటే అదనంగా 10 టి·ఎం·సి·ల నీటిని వాడుకొంటున్నది· అదే రకంగా మహారాష్ట్రలో కూడ చిన్న, చిన్న ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు· వాళ్ళు కూడ అదనంగా 10 టి·ఎం·సి·ల నీటిని వాడుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు· అందువల్ల మంజీరా నది నుండి మనకు రావలసిన వాటా తగ్గిపోతున్నది· 1985 లో శ్రీరామశాస్త్రి అనే నిపుణుని నేతృత్వంలో ఒక కమిటీని వేయడం జరిగింది· ఆయనతో సర్వే చేయించడం జరిగింది· దాని తరువాత ఎటువంటి చర్య తీసుకోలేదు· కేంద్రంలో యున్నైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం దేవెగౌడ ప్రధానమంత్రిగా పనిచేస్తున్నది· యున్నైటెడ్ ఫ్రంట్‌లో భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీ ఇక్కడ అధికారంలో ఉంది· అయితే ఆయనతో చెప్పింది మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు అల్‌మట్టి విషయంలో నిపుణుల చేత ఒక కమిటీని కూడ వేయించక పోవడం ఎంత శోచనీయం?

4·30 సా· ఒక పక్క ముగ్గురు ముఖ్యమంత్రులను కూర్చోబెట్టి మాట్లాడేమనీ, నిపుణుల కమిటీ వేశామని చెబుతున్నారు గాని, సర్వేన ఒక కమిటీ వేసి న్యాయం జరిగేటట్లు చేశారా? 1985లో శ్రీరామశాస్త్రి నిపుణులు కమిటీని వేశారు· సర్వే చేశాక అక్కడ వచ్చిన నీళ్ళు కేవలం 67·97 టి·ఎం·సి· మీ దృష్టికి తెస్తున్నాను· 1975లో సర్వే చేసినపుడు 103 టిఎంసి ఒప్పందం ప్రకారం 65 టిఎంసి అయితే కేవలం 16 టిఎంసి మాత్రమే వచ్చేది· ఈ రోజు నాగార్జునసాగరు, శ్రీశైలంలలో ఆల్మట్టి విషయంలో సుమారు 35 లక్షల ఎకరాల భూమి ఎడారిగా మారిపోయే ప్రమాదం వుంది· 1975లో మోసపోయాం· 25 సంవత్సరాలు అవుతున్నప్పటికీ కర్నాటక, మహారాష్ట్ర సద్వినియోగం చేసుకుంటున్నారు మనకు మాత్రం అన్యాయం జరుగుతోంది· మనం తెలుసుకోవాలి· జాగ్రత్తపడాలి· ప్రధాన మంత్రిగారు దీనిపైన నిపుణుల కమిటీ వేయాలి· అన్ని రకాలుగా హక్కులు కల్పించాలను కుంటున్నప్పటికీ వాటిని సాధించుకోలేకపోతున్నాం· ఈ రోజు తెలుగుగంగపై ఖర్చు చేస్తున్నాం· తెలుగుగంగతో బాటు మిగిలిన శ్రీరాంసాగరు కుడిగట్టు కాలువ, ఎడమగట్టు కాలువ, శ్రీశైలం కుడిగట్టుకాలువ, జాతీయ జల నిర్వహణ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత యిస్తున్నామని చెబుతూ కూడా కేవలం రూ· 95 కోట్లు కేటాయించడం ఎంతవరకూ సమంజసం? ఇప్పటికే తెలుగుగంగకు రూ· 100 కోట్లు కేటాయించారు· వెయ్యి కోట్లు ఖర్చు పెట్టాలనుకుంటే యిప్పుడు కేటాయించింది రూ· 100 కోట్లు మాత్రమే· ఆ ప్రాజెక్టులు రైతు బాగుపడటానికి, ప్రజలకు ఉపాధికల్పించడానికి చేపట్టిన ప్రాజెక్టులవి· నాగార్జునసాగర్ కట్టేటప్పుడు దాని ఎస్టిమేటు కేవలం రూ· 100 కోట్లు వుండేది· ఈవేళ రూ· 1000 కోట్లు ఖర్చు చేసినప్పటికీ క్రింది ప్రాంతాల రైతులకు నీరు

అందించలేకపోతున్నాము· 30 సంవత్సరాల్నైనా పూర్తి చేసుకోలేకపోతున్నాం· కేవలం 10 లేక 20 కోట్లతో ఎన్ని సంవత్సరాలు కొనసాగిస్తాము? రేట్లు పెరుగుతున్నాయి· ఎస్టిమేట్లు కూడా పెరిగిపోతున్నాయి· జాతీయ సంపదను ఈ రకంగా వృధా చేసుకుంటున్నాము· ఇది ఆలోచించుకోవాలి· దశాబ్దకాలం నుంచి నష్టపోయింది· సంక్షేమ కార్యక్రమాల పట్ల మనం ఎంత శ్రద్ధ చూపుతున్నామో, ప్రాజెక్టుల విషయంలో కూడా అంత శ్రద్ధ చూపించడం లేదు· ఈనాడు ప్రజలలో 75 శాతం రైతులు వారు గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తున్నారు· నిజానికి కేంద్రప్రభుత్వం నుంచి గాని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి గాని వారికి 60 శాతం డబ్బు ఖర్చు పెట్టాలి· 30 నుంచి 40 శాతం కూడా ఖర్చుపెట్టలేకపోతున్నాము· కృష్ణానదీ పరివాహక మిగులు జలాలను వాడుకునే ఉద్దేశంతో మనం కొన్ని ప్రాజెక్టులను ప్రతీసారి తీసుకువస్తున్నాం· గాలేరు నగరి,సుజల స్రవంతి, హంద్రీనీవా వున్నాయి· సుజలం సుఫలం అన్నారు గానీ మనకు ఫలాలు దక్కడం లేదు· వీటికి ప్రాధాన్యత ఇవ్వలేకపోతున్నాం· ప్రియదర్శినీ – జూరాల ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకుని మహబూబ్‌నగర్ జిల్లాలో 40 వేల ఎకరాల భూమిని సాగులోకి తెచ్చినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాము· మేము దానిని విమర్శించడం లేదు· మిగతాచోట లక్షలాది ఎకరాలు బీడుపడుతోంది· పనిలేక చాలామంది వలసపోతున్నారు· భీమా ప్రాజెక్టు పట్ల శ్రద్ధ చూపించకపోవడం వల్ల మహబూబ్‌నగర్ కరువు ప్రాంతంగా అవుతోంది· రాయలసీమ, అనంతపురం ప్రాంతాలలో త్రాగునీటికి కొరత వుంది· బచావత్ అవార్డు యిచ్చిన కృష్ణా జలాలను పైదరాబాదు సిటీకి 16·5 టీఎంసి తీసుకురావాలి· ఆ పథకం గురించి, జంటనగరాల నీటి సమస్య గురించి నిన్న చర్చకు వచ్చినప్పుడు చెప్పాను· 1965లో సింగూరు ప్రాజెక్టు మంజీరా నుంచి తీసుకురావాలని ఆ రోజు పొరబాటు జరిగింది· నేను మాత్రం వ్యక్తిగతంగా చెప్పదలచుకున్నాను· తెలంగాణాకు అన్యాయం జరగుతుంది· జంటనగరాలకు నీళ్లు యివ్వడం లేదు· తెలంగాణా ప్రజలకు జిల్లా జిల్లాల వారికి కోట్లాటలు పెట్టాడానికా? నిజామాబాదులో యిబ్బంది కలుగుతోంది యిప్పుడు· ఇసుకమేట వేస్తే తీయలేకపోతున్నారు· ప్రతిదానికీ వరల్డ్ బ్యాంకు నుంచి డబ్బు కోసం ప్రయత్నిస్తున్నాము· వరల్డ్ బ్యాంకు నుండి డబ్బు తెస్తున్నప్పటికీ ఖర్చు చేస్తున్నారా? కె·సి· కెనాల్‌కు రూ· పెయ్యి కోట్ల పథకం విజయ భాస్కరరెడ్డిగారు ఖర్చు చేస్తానన్నదానినే మీరు కొనసాగిస్తున్నారా? ఎప్పుడు దానిని పూర్తి చేయగలుగుతారు? నాగార్జునసాగరు లిఫ్ట్ లేక టన్నెల్లా అనే విషయంలో జాప్యం జరిగింది ఇంతవరకు దానిని ప్రారంభించలేకపోతున్నారు· దానిని ఎందుకు కొనసాగించలేకపోతున్నారు కాలువల మరమ్మతులకు, డ్రైనేజీలకు వరల్డ్‌బ్యాంకు నుంచి తెచ్చి కేటాయిస్తున్నారు కాని తెలంగాణాకు ఒక పెయ్యికోట్ల పథకం ఈ దశాబ్దంలో లేదు· కేవలం మొక్కుబడిగా 10 లేక 20 కోట్ల రూపాయలతో ఖర్చు చేస్తున్నారు తప్ప అంతకంటే పెట్టడం లేదు· ఈ తారతమ్యం ఉండకూడదని కోరుతున్నాను·

4·40 సా· అక్కడవున్న అసమానతలు తొలగించడానికి ప్రయత్నం చేయాలి· మన రాష్ట్రంలో అంతా ఐకమత్యంగా వుండాలనీ, సమైక్యత కొనసాగాలనీ భావించుకొంటున్నాము·

అయినా వేర్పాటువాదానికి అవకాశం కలుగుతోందని ఇంతకుముందు మాట్లాడిన అధికార పార్టీ సభ్యులు మాట్లాడిన దానిని బట్టి తెలుస్తోంది· మేము ఆంధ్రరాష్ట్రంలో ఎందుకు వున్నామా అని వారు బాధపడుతున్నారు· ఇటువంటి పరిస్థితి రావద్దని కోరుతున్నాను· అటువంటి బాధ కలుగనివ్వకుండా ఉండాలని కోరుకొంటున్నాను· బడ్జెట్ కేటాయింపులలో మార్పులు చేర్పులు ఉన్నప్పటికీ, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు, శ్రీరాంసాగర్ మొదటిదశ, రెండవదశ, శ్రీశైలం ఎడమగట్టు కాలువ, కుడికాలువలకు ఖర్చుపెట్టడానికి ఇంకా ముందుకు రావాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుకొంటున్నాను·

అదేవిధంగా ఎలక్ట్రిసిటీ బోర్డువారికి బిల్లు కట్టకపోతే బిండీలు తీయించి డబ్బు వసూలు చేస్తున్నారు· మరి ఇరిగేషన్ నుండి నీరు తీసుకొంటున్నారు· ఇరిగేషన్‌కు వారు సుమారు 5 కోట్లు బాకీ వున్నారు· విజయవాడ థర్మల్ పవర్‌స్టేషన్ వారు ఈ బాకీ ఇవ్వవలసి ఉండగా, ఈ రోజు ప్రకాశం బ్యారేజీ పరిస్థితి ఎట్లా వుందంటే, 60 గేట్లు కలిగిన ఈ బ్యారేజ్‌కు సగం గేట్లు పని చేయడం లేదు· గట్టిగా వరదలు వస్తే కొట్టుకు పోయే పరిస్థితి ఉంది· ఈ విషయాన్ని నిపుణులే చెబుతున్నారు· దీనికి కనీసం మెయిన్ టెనెన్స్, లేక గేట్లు తప్పు పట్టిన పరిస్థితి వుంది· దీనిని మెయిన్‌టెయిన్ చేయాలి· ఈ రోజు ప్రకాశం బ్యారేజ్ క్రింద 2 వేల కోట్ల రూపాయలు నీటితీరువాగా వసూలు చేస్తున్నారు· రైతులు పంట పండించుకొని ఈ రెవిన్యూ కడుతున్నారు· ధాన్యం పండిస్తున్నారు· దీనికి మనం ఒక కోటి రూపాయలు కూడా మెయిన్‌టెనెన్స్ క్రింద ఖర్చుపెట్టుకోకపోవడం సిగ్గుచేటు· కానీవేళ్ల ఇచ్చిన బడ్జెట్‌లో 5 లక్షలు, 7 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టడానికి ముందుకు వచ్చారు· 15 లక్షలు కేటాయించితే 5 లక్షలు ఖర్చుపెడుతున్నాము· మిగిలింది మురుగుకాలువలకు ఖర్చుపెట్టాలని అన్నారు· అంటే బ్యారేజీ కూలిపోవాలనా మీ ఉద్దేశం? ధవళేశ్వరం బ్యారేజీ అది బ్రిటిష్ కాలంలో ఆర్థర్ కాటన్ కట్టించింది కూలిపోతే ఎంత బాధపడ్డాము? ఈ ప్రకారం బ్యారేజీని కాపాడాలి· అది మన ప్రభుత్వం యొక్క, మన యొక్క జాతీయసంపద· ప్రస్తుతం దానికి కావలసిన ఒక కోటి మెయిన్‌టెనెన్స్ ఎలక్ట్రిసిటీ బోర్డువారిని అడిగితే ఇస్తారు· కానీ మీరు ప్రజల మీద భారం మోపడానికి ప్రయత్నం చేస్తున్నారు· ఎకరానికి 300 రూపాయల నీటితీరువా అంటున్నారు· నీటి తీరువా పెంచుతున్నారు· ఎన్నికలలో వాగ్దానం చేసినా, మీరు ఆ వాగ్దానం మీద నిలబడలేదు కాబట్టి ప్రజలకు, రైతులకు మీమీద నమ్మకం ఉంటుందా? రైతులు ఇబ్బందికి గురవుతున్నారు· ఆందోళన చేస్తున్నారు· దీనిని నివారించడానికి, రైతులను ఆదుకోడానికి మనకున్న ప్రాజెక్టులను సుమారు 1892 కోట్ల రూపాయలు విడుదయితే పదు క్రింద కేటాయించామో దానిని పెంచడానికి ప్రయత్నం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను· అవసరం అయినమేర పెంచుతారని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు దన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ కె· చారేశ్వరరెడ్డి (పరిగి):– అధ్యక్షా, ఈనాడు నీటిపారుదల శాఖకు సంబంధించిన డిమాండ్స్ మీద నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను·

మంత్రిగారు ఈ డిమాండ్స్ మీద కేటాయించిన డబ్బులు చూస్తే, మనకు చాలా తక్కువ అనిపిస్తుంది· ఇదివరకు ఉన్న ప్రభుత్వాలు కూడా చాలా కేటాయించినా, చాలా తక్కువ ఖర్చు పెట్టేవారు· ఈనాడు మన ముఖ్యమంత్రిగారు రాష్ట్ర అభివృద్ధికి, ఇరిగేషన్ విషయంలో చాలా శ్రద్ధ తీసుకొని అన్ని ప్రాంతాలకు న్యాయం జరిగేటట్లుగా చూస్తున్నారు· మనయొక్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మనకు తెలియంది కాదు· ఇంతకుముందు మాట్లాడిన సభ్యులు కూడా చాలా విషయాలు చెప్పారు· నేను కూడా మంత్రిగారికి కొన్ని సూచనలు చేస్తాను· మంత్రిగారు నిష్పక్షపాతంగా కేటాయింపులు చేశారనీ, కొంత ప్రాంతీయ అసమానతలు కనిపిస్తున్నాయని ఇదివరకు కొంతమంది సభ్యులు చెబుతున్నారు· దీనికి కొంత సమానత్వం తేవలసిన బాధ్యత మంత్రిగారి మీద వుంది· కేటాయించిన డబ్బు చూస్తే ప్రాజెక్టు కంప్లీట్ అవుతుందా, మనం చూస్తామా లేదా అను అనుమానం కలుగుతోంది· ప్రతి సంవత్సరం, కొన్ని డబ్బులు ప్రతి ప్రాజెక్టుకూ కొద్దో, గొప్పో కేటాయిస్తున్నారు దానితోపాటు ప్రతి సంవత్సరం దాదాపు 15 నుండి 25 శాతం వరకు రేటు పెరుగుతోంది· మనం చేసిన కేటాయింపులు చూస్తే ఇది ఎప్పుడు పూర్తవుతుందని ప్రజలకు అనుమానం కలుగుతోంది· కొన్ని ప్రాజెక్టులు లేకున్నా మిగిలిన ప్రాజెక్టులయినా పూర్తిచేయడానికి ఎక్కువ కేటాయించాలనీ, వెనుకబడిన ప్రాంతాలయిన తెలంగాణా, రాయలసీమ అప్ ల్యాండ్స్‌కు సాగునీటిని కల్పించడానికి వనరులు తక్కువగా వున్నందున దీనిని ఎక్కువ చేయాలి· శ్రీరాంసాగర్, శ్రీశైలం ఎడమగట్టు కాలువ గానీ ఇప్పటికి కూడా ఈనాడు తెలంగాణా ప్రాంతంలో ఉన్నదానికి 45 కోట్లు ఈ సంవత్సరం ఖర్చుచేసినా, దీనిని టన్నెల్‌గా తీసుకోవాలా లేక లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తీసుకోవాలా అనేదానికి అధికారులు కరక్టుగా అవగాహనకు రాలేదు· దీనికి వందల కోట్ల రూపాయలు కావలసి ఉండగా కేవలం 30, 40 కోట్లు కేటాయిస్తే ఇది ఎప్పటికి పూర్తవుతుంది అనే అనుమానం ప్రజలకు ఉంది· ఈనాడు శ్రీరాంసాగర్ చూశారు· కృష్ణాగానీ, గోదావరి గానీ మన రాష్ట్రంలో కొన్ని వందల కిలో మీటర్లు ప్రవహిస్తోంది· కొన్ని వందల టి·ఎం·సి·లు సముద్రంలో కలసివోతోంది· దీనికి సరైన ప్రణాళిక ప్రాజెక్టుల నిర్వహణలు చేసుకోలేక ఇప్పటివరకు కూడా 2000 సంవత్సరం నాటికి వినియోగించుకొంటామో లేదో తెలియదు· ఈ అనుమానం తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది· ముఖ్యమంత్రిగారు ఎంతో శ్రద్ధతో, ఇరిగేషన్‌కు బయట నుండి అప్పులు తెచ్చయినా కంప్లీట్ చేయాలనే ఆలోచన ఉంటే మరి శ్రీరాంసాగర్ మొదటి దశ, రెండవదశకు 48, 28 కోట్లు పెట్టారు· ఇది ఎప్పుడు పూర్తి అవుతుంది? స్వతంత్రం వచ్చి 50 సంవత్సరాలు అయింది· మనకు వనరులు బాగన్నా వాటిని చాలా తక్కువ పర్సంటేజ్‌లో వినియోగించుకొన్నాము· అది అధికారుల లోపమో, గత ప్రభుత్వం లోపమో ఆలోచించాల్సిన అవసరం ఉంది· మనకు స్వతంత్రం ఇప్పించిన నాయకులు కొన్ని ప్రాజెక్టులు కట్టారు· మనకు మంచి పొలాలు ఉన్నాయి· అయినా మనం వాటిని వినియోగించుకోలేక పోతున్నాము శ్రీశైలం ఎడమగట్టు కాలువమ గురించి మంత్రిగారినే కోరుతున్నాను· వనరులు సరిగా వినియోగించుకోకపోవడం వలన తెలంగాణాలో కొన్ని ప్రాంతాలు ఎడారిగా మారే అవకాశం ఉంది· అలాగే రాయలసీమలో కొన్ని జిల్లాలు, ఉత్తరాంధ్రాలో కొన్ని జిల్లాలు వున్నాయి· ఈ అసమానతలను తొలగించాల్సిన అవసరం ఉంది· మాకు

ముఖ్యమంత్రిగారి మీద నమ్మకం కూడా వుంది. అన్ని ప్రాంతాలకు న్యాయం చేయాలి. ఇరిగేషన్ మంత్రిగారు కూడా చక్కగా చేస్తారనే నమ్మకం ఉంది. దీని ప్రకారం మాచినప్పుడు ఎలోకేషన్ ఎక్కువ పెట్టాలి. తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఎక్కువ చేయాల్సిన అవసరం ఉంది. శ్రీశైలంకు 50 కోట్లు జూరాలకు 20 కోట్లు, గాలేరు నగరికి 30 కోట్లు పాండ్రినేవాకు 20 కోట్లు, పులిచింతలకు పరిమిషన్ ఇచ్చారు. వంశధారకు 5 కోట్లు ఇచ్చారు. సాగర్ కాలువల నుండి టైల్ ఎండ్ ప్రాంతం మాచినప్పుడు లక్షల ఎకరాలకు నీరు పోవడం లేదు. నీటితీరువా వేస్తే గౌరవసభ్యులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికి ఇంకా పెంచలేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ప్రజలను భాగస్వాములను చేసి నిర్వహణ రైతులకు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. నీటితీరువా తీసుకొని కాలువల నిర్వహణకు, టైల్‌ఎండ్‌లకు ఖర్చు చేయాలి. ప్రతి ప్రాజెక్టుకు కూడా 20 నుండి 25 శాతం ఆయకట్టులో టైల్‌ఎండ్‌కు నీరు పోవడంలేదు. దీనిపై ప్రతి సంవత్సరం గవర్నమెంట్‌మీద పత్తిడి తెస్తున్నాము. తుంగభద్ర కాలువ చేశారు. దాదాపు 550 కోట్లు ఖర్చయినా ఇంకా మొడరన్‌జేషన్ కాలేదు. టెండర్స్ పరిస్థితి మాస్తే గత ప్రభుత్వ కాంగ్రెస్ నాయకులు వరల్డ్ బ్యాంక్ నుండి లోన్ తెచ్చాము, ఎ.డి.బి నుండి తెచ్చాము అని చెబుతున్నారు. దీనికి 100 నుండి 100 శాతం వరకు ఎక్సెస్ వేసి టెండర్లు తీసుకొని ప్రజలమీద భారం మోపుతున్నారు గానే 550 కోట్లు ఖర్చుపెట్టినా ఇంత వరకూ పూర్తి కాలేదు.

4.50 ప్రాజెక్టులు కంప్లీట్ కావడానికి మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలి, వారికి నేను సా. సలహా ఇస్తున్నాను. ఎందుకంటే కొన్ని ప్రాజెక్టులు ఆపి అయినా సరే మిగతా ప్రాజెక్టులను రాష్ట్రంలోని 3 ప్రాంతాలలో పూర్తి అయ్యే విధంగా మాసేందుకు ఆయన బాధ్యత తీసుకోవాలి. నేను దాదాపు 10, 12 సంవత్సరాల నుండి అసెంబ్లీలో మాస్తున్నాము. ఏదో 5, 10, 20 కోట్ల రూపాయలు కేటాయించడం తప్ప ప్రాజెక్టులు పూర్తి అయ్యేందుకు వీలుగా అవసరమైనన్ని నిధులను కేటాయించడంలేదు. స్వల్పంగా కేటాయించిన నిధులు వాటి నిర్వహణకే సరిపోతున్నాయి. ఇంకొక విషయం ఏమిటంటే, అధికారులు కూడా తప్పు చేస్తున్నారు. టెండర్లు పిలవడంలో జాప్యం జరుగుతోంది. వారు ఏ విధంగా టెండర్లు పిలుస్తున్నారు, ఏ విధంగా టెండర్లు యాక్సెప్ట్ చేస్తున్నారు. ఏ విధంగా పనులు జరుగుతున్నాయనే విషయం ఆలోచించాలి. నిధులు కేటాయించిన 6 నెలలకు కూడా టెండర్లను పిలవడంలేదు. దౌర్జన్యంగా టెండర్లను ఏ విధంగా వేస్తున్నారో ఇంతాక చెప్పారు. ఆ విధానాన్ని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రూ.50.00 కోట్ల పని ఉంటే రూ. 100.00 కోట్లకు టెండర్లు వేస్తున్నారు. ఆ విధంగా గత ప్రభుత్వంలో యాక్సెప్ట్ చేశారు. అది పునరావృతం కాకుండా, ఎటువంటి సమ్మతి వాటిల్లకుండా పకడ్బందీగా చేయించినట్లయితే కొన్ని వందల కోట్లాది రూపాయల పనులు జరుగుతాయి, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా ఉంటాయి. లేకపోతే ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతాయి.

ఈ మధ్య 19 మధ్య తరహా ప్రాజెక్టులకు నాబార్డు నుంచి రుణాలు తీసుకున్నారు, ఇది చాలా సంతోషకరమైన విషయం· ఈ రుణాన్ని 14 శాతం ఇంటరెస్టుతో తీసుకున్నారు· 14 శాతం ఇంటరెస్టుతో రుణాలు తీసుకుని ప్రాజెక్టులు కట్టదలచినప్పుడు సరియైన సమయంలో కట్టకపోతే చాలా నష్టం వస్తుంది· ఇప్పటికే రూ· 19,000 కోట్ల అప్పులలో ములిగిపోయి ఉన్నాము· ఇంటరెస్టుకు రుణాలను తీసుకొచ్చి సకాలంలో ప్రాజెక్టులను కట్టలేకపోయినప్పుడు ప్రభుత్వం మీద భారం ఎక్కువపడుతుంది· అందుచేత సరియైన సమయంలో ప్రాజెక్టులను కట్టేవిధంగా చర్యలు తీసుకోవాలి·

టెండరు సిస్టమ్‌ను ఛేంజ్ చేసి, ఒక టైమ్ షెడ్యూలు పెట్టి, అధికారులకు ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌ను నిర్ణయించి, ఈ ప్రాజెక్టు ఇన్ని రోజులలో కంప్లీట్ కావాలని ఒక బాధ్యతను నిర్ణయించకపోతే తప్ప ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కావు· కాంట్రాక్టులు తీసుకుంటున్నారు కాని, కొన్ని సంవత్సరాల వరకు వారు కట్టడం లేదు· ఎందుకు కట్టడంలేదని వారిపై యాక్షన్ తీసుకోవడంలేదు· ఇదంతా అధికారుల అలసత్వం వల్లనే జరుగుతోంది· ప్రభుత్వం నిర్దిష్టంగా చేసే కేటాయింపుల కన్నా వాటిని ఇంప్లిమెంట్ చేసి వర్క్ చేయడం ముఖ్యం· నిధులు కేటాయించినంతమాత్రాన పనులు జరగడం లేదు· నిధులు కేటాయించిన 6 నెలలకు టెండర్లను పిలుస్తున్నారు· దాని యాక్సెప్టెషను కోసం ప్రభుత్వం దగ్గరకు వెళ్లివచ్చేసరికి 1 సంవత్సరం పడుతుంది· ఈలోగా, 20 శాతం, 25 శాతం రేట్లు పెరుగుతున్నాయి· సరియైన సమయంలో సరియైన పద్ధతిలో పనులు జరగడం లేదు, నాణ్యత బాగుండడం లేదు·

శ్రీశైలం కుడిగట్టు కాలువపై ఇప్పటికి రూ· 625·00 కోట్లు ఖర్చు చేశారు· ఇంకా మరొక 300, 400 కోట్ల రూపాయలు అవసరం అవుతాయి· అనాడు ఎన్టీఆర్ వేసి రూ· 600·00 కోట్లు లోన్ తీసుకొచ్చి కట్టారు· ఇంకా అది కంప్లీట్ కాలేదు· ఇంకా ఎన్ని రోజులలో కంప్లీట్ అవుతుందో తెలియదు కాని లోన్ మీద ఇంటరెస్టు మాత్రం పెరిగిపోతోంది· ఆంధ్ర కోస్తా ప్రాంతంలో డ్రెయినేజీ వర్క్స్ కోసం రూ· 600, 700 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వారు తీసుకొచ్చారు· ఏ విధంగా టెండర్లు వేశారో అందరికీ తెలుసు· ఇప్పటికీ కూడా అవి కంప్లీట్ కాలేదు· నిధులు ఖర్చు పెట్టలేకపోతున్నారు· నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా లక్ష ఎకరాలకు నీరు అందిస్తాము, తెలంగాణా ప్రాంతానికి చాలా అన్యాయం జరుగుతోందని అప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు 20 సంవత్సరాల క్రిందట వాగ్దానం చేస్తే ఈనాడు 20,000, 30,000 ఎకరాలకు కూడా లిఫ్ట్ ద్వారా నీరు ఇవ్వలేకపోతున్నాము·

ఇంతకుముందు మాశారు· ఒక ప్రాంతం వారు సెపరేట్ తెలంగాణా కావాలని గొడవలు చేశారు· ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి అన్ని ప్రాంతాలకూ న్యాయం చేస్తారనే నమ్మకంతో ప్రజలున్నారు· కాబట్టి తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రప్రాంతాలకు, ఎటువంటి ప్రాంతీయ అసమానతలూ లేకుండా, సరియైన న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను· తెలుగుగంగకు రూ· 100·00 కోట్లు ఇచ్చారు· మద్రాసు నగరానికి మంచినీటి సరఫరాకే ఆ పథకం ఉద్దేశించబడిందని కొందరు ప్రచారం చేస్తున్నారు· కాని అది తప్పు· రాయలసీమలో కూడా కొన్ని లక్షల ఎకరాలకు నీరు అందించడానికి ప్రయత్నం జరుగుతోంది·

కరువుకు నిలయమైన రాయలసీమలో హంద్రీనీవా సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులున్నాయి· జూరాల ప్రాజెక్టు మాసినట్లయితే, ఇన్ని సంవత్సరాలుగా ఎవరూ చేయని విధంగా, మన ముఖ్యమంత్రిగారు 45,000 ఎకరాలకైనా సరే నీరు ఇచ్చారు· కాని ఈ సంవత్సరం ఎలొకేషన్ చాలా తక్కువగా ఉంది· ఆ ప్రాజెక్టును కంప్లీట్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది· గోదావరి నదికి వరదలు వస్తున్నాయి· తెలంగాణా ప్రాంతంలో కొన్ని వందల కిలోమీటర్లు దూరం ప్రవహిస్తోంది· గోదావరి నదిపై పోలవరం ప్రాజెక్టుకు రూ· 10·00 లక్షలు కేటాయించారు· ఇది అక్కడ ఉన్న అధికారుల జీతాలకే సరిపోదు· ప్రాజెక్టు నిర్మించేటప్పుడు ముంపిగిపోయే భూములకు ఇచ్చే డబ్బు ఒక ప్రాజెక్టు కట్టడానికి అయ్యే ఖర్చంత అవుతుంది· ప్రకాశం బ్యారేజ్ క్రింపులో గోదావరి నది మీద 2, 3 బ్యారేజీలు నిర్మించినట్లయితే తెలంగాణా ప్రాంతం మొత్తానికి నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది· నీటి ముంపుకు గురి అవదు, ఇంత ఖర్చు కూడా కాదు· బ్యారేజెస్ నిర్మించి, తెలంగాణా ప్రాంతంలో మధ్య మధ్యన మేజర్ ట్యాంకులను కట్టినట్లయితే ఆ ప్రాంత రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది· నిధుల సేకరణలో అవసరమైతే ఆ ప్రాంత రైతుల భూములు తాకట్టు పెట్టయినా సరే అప్పులు తీసుకురండి· ఈ సూచనను ఇంప్లిమెంట్ చేయండి· ఇది జరుగుతుంది కూడా· నేను ఎంతోమంది మేధావులతో మాట్లాడడం జరిగింది· 30 సంవత్సరాలు అయినప్పటికీ కూడా ఆంధ్రాలో ఒక్క ప్రాజెక్టు కూడా కంప్లీట్ కాలేదు·

రైతుల భూములను తాకట్టు పెట్టయినా సరే అప్పులు తీసుకురండి· రైతులు కట్టడానికి సిద్ధంగా ఉన్నారు· మీరు ప్రాజెక్టు కట్టి వాటర్ ఇవ్వాలంటే వారు అప్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు· ప్రాజెక్టు కట్టకుండా అప్పు ఇవ్వమంటే ఎవరూ ఇవ్వరు· తెలంగాణా ప్రాంతంలో భూములు ఎకరాలు మారుతున్నాయి· ఎక్కడో మెట్ట ప్రాంతాల్లో కూడా ఆ ధరియాలో ఎక్కువనమ్మకాలున్నాయి· మనం ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచే కార్యక్రమాలను ఇంప్లిమెంట్ చేస్తే మంచిదవుతుంది· పోలవరం ప్రాజెక్టు కింద కొన్ని వేలాది గ్రామాలు మునిగిపోతున్నాయి· బ్యారేజీ కట్టి, ట్యాంకుల కట్టలు పటిష్టం చేసుకున్నట్లయితే, తెలంగాణా జిల్లాలకు న్యాయం చేయడానికి ఎంతో ఉపయోగపడేటట్లు చేయవచ్చు అవకాశం ఉంది· 4 లేక 5,000 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్లయితే

కొంత పని జరుగుతుంది, తెలంగాణాకు న్యాయం జరుగుతుంది· ఇప్పుడు తెలంగాణాకు ఎంతో అన్యాయం జరుగుతోంది· రాయలసీమకు, ఆంధ్రప్రాంతంలో అప్ ల్యాండ్‌కు కూడా ఎన్నో ఇబ్బందులున్నాయి· కాబట్టి వాటికి న్యాయం చేయమని మంత్రిగారిని కోరుతున్నాను·

ఇంతవరకూ అందరమూ చాలా విషయాల గురించి మాట్లాడుతున్నాము· కాని కొన్ని ప్రాంతాలు ఎట్లా ఉన్నాయంటే, ఎన్నడూ కూడా నీరు రానటువంటి ప్రాంతాలు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి· క్యాచ్‌మెంట్ ఏరియాలలో రైతాంగానికి గ్రౌండ్ వాటర్ వచ్చేటట్లుగా ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలి· ఒక ఎకరానికి రూ· 10,000 సబ్సిడీ ఇస్తే వారు మోటర్లు వేసుకునే అవకాశం ఉంటుంది· ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు 2,000 బోర్లు మంజూరు ఇవ్వడం జరిగింది· రాష్ట్రంలో ఎక్కడైనా క్యాచ్‌మెంట్ ఏరియాలలో నీరు లేక, ఏ ప్రాజెక్టు నుండి నీరు రానటువంటి ప్రదేశాలను గుర్తించి అటువంటి వాటికి సెపరేట్‌గా ప్లాన్ తయారు చేసి, వాటికి ఇరిగేషన్ ఫెసిలిటీస్ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది·

5·00 సా· ఈనాడు కొన్ని జిల్లాలలో 60 నుంచి 70 శాతం వరకు నీటి వినియోగం ఉంది· కానీ మా రంగారెడ్డి జిల్లాలో కేవలం 9 శాతం మాత్రమే నీటి వినియోగం ప్రభుత్వ పరంగా జరుగుతోంది· కాబట్టి ఇలా ఉన్న జిల్లాలన్నింటినీ అసెస్‌చేసి ఏ జిల్లాలో అయితే పర్మనెంట్ వాటర్ సోర్సెస్ ఉన్నాయో అక్కడ ప్రభుత్వం సబ్సిడీ తగ్గించాలి· క్యాచ్‌మెంట్ ఏరియాలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనులు చేయాల్సిన అవసరం ఉంది· ఈనాడు ఇరిగేషన్ శాఖలో దాదాపు 40 శాతం ఎక్కువ ఉద్యోగులు ఉన్నారు· కొన్ని ప్రాంతాలలో అసలే లేరు· హైదరాబాద్‌లో ఎస్·ఇ· మెకానికల్ ఇంజనీరింగ్ వదిలిన అయన గత 5 సంవత్సరాల నుంచి ఉన్నారు· ఆ పీదంగా ఉంటే ఇరిగేషన్ ఏ పీదంగా అభివృద్ధి జరుగుతుందని అడుగుతున్నాను· రంగారెడ్డి జిల్లా నుంచి హైదరాబాద్‌కు పూలు, పండ్లు, కూరగాయలు తదితర వస్తువులను తెచ్చి అమ్ముతారు· కానీ రంగారెడ్డి జిల్లాలో ఉన్న రైతాంగానికి ఇరిగేషన్ ఫెసిలిటీలు లేవు· గ్రౌండ్ వాటర్ కోసుకోడానికి అవకాశం ఇవ్వాలి· ముఖ్యమంత్రిగారు 50 శాతం సబ్సిడీ ఇచ్చారు· రైతులందరికీ ఇర్రెస్పెక్టివ్‌గా ఎకరానికి 10, 15 వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చి బోర్ వెల్స్, వెల్స్ ఇవ్వాలని కోరుతున్నాను· రాష్ట్రంలో అప్ ల్యాండ్ ఏరియాలలో ఎక్కడైతే నీరు రాని పరిస్థితులు ఉన్నాయో అక్కడ ఒక ప్రణాళిక తయారుచేయాలని కోరుతున్నాను· వీన్నటి వేనరుల గురించి ఈనాడు దాదాపు 100 కోట్ల రూపాయలు కేటాయించారు· అవి పరిపోవు· చిన్న చిన్న ప్రాజెక్టులు కట్టాల్సినవి చాలా ఉన్నాయి·

కేంద్ర ప్రభుత్వం ఈనాడు నేషనల్ బీ·సీ· కార్పొరేషన్ మంచి 10 వేల బోర్లు మంజూరు చేసింది· ఆ 10 వేల బోర్లు ఎ·పి·ఐ·డి·సి· ద్వారానే ఇవ్వాలని నిబంధన ఉందని చెపుతున్నారు· వారు బోరువెల్ 50 వేల రూపాయలకు వేస్తామని ఇచ్చారు·

మా జిల్లాలో 30 వేల రూపాయలకే బోర్సు వేసుకొన్నారు· 50 వేల రూపాయలకు బోర్సు వేస్తామని చెప్పి స్వభుత్వం అంటుంటే కేవలం జీతభత్యాల క్రింద ఒక కార్పొరేషన్‌ని బ్రతికించాలని చూస్తుంటే ఇంతకంటే దురదృష్టం వేరొకటి ఉండదు· మీరేమి రైతులకు ఫ్రీగా ఇవ్వడం లేదు· అప్పుగానే ఇస్తున్నారు· మంత్రిగారు ఈ విషయాన్ని ఆలోచించి దానిని తగ్గించి 30 వేల రూపాయలకే బోర్సు వేసేట్లు చూడాలని కోరుతున్నాను· అప్ ల్యాండ్ ఏరియాలలో పోల్స్ వేసి కరెంటు ఇవ్వాలని కోరుతున్నాను· ఈ ఏరియాలలో బోర్సు వేసి కరెంటు ఇవ్వకపోవడం వల్ల వారు కరెంటు తీగలపై వైర్సు వేసి దొంగతనంగా బోర్లను నడిపిస్తున్నారు· దీనివల్ల కొన్ని కొన్ని సందర్భాలలో మోటర్సు కాలిపోతున్నాయి ఇటువంటి దొంగతనాన్ని మేము ఎంకరేజ్ చేయడం లేదు· తెఫ్ట్ ఉన్న చోట పట్టుకోండని చెపుతూ సరిగా ఎలక్ట్రిసిటీ వినియోగం చేయాలని కోరుతున్నాను· పెంచిన కరెంటు భార్జీలను సమర్థిస్తున్నాను· ఈనాడు పవర్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారైంది· ఎలక్ట్రిసిటీ బోర్డులోని క్రింది స్థాయి అధికారులు సరిగా పనిచేయడం లేదు· వారు కరెంటు బిల్లుల వసూళ్లు సరిగా చేయడం లేదు· ఈనాడు ఉన్న మీటర్లు తప్పుగా ఉన్నాయి· ఎలక్ట్రానిక్ మీటర్సు ఏర్పాటు చేస్తే బాగుంటుంది· తెఫ్ట్ ఉండదు· ఈ ఎలక్ట్రానిక్ మీటర్సు ఏర్పాటు చేసి బిల్లులు సరైన పద్ధతిలో వసూలు చేయాలి· రైతులు కూడా సహకరిస్తారు· ప్రయివేటు రంగంలో కరెంటు ఉత్పత్తి చేయడానికి ఎం·ఒ·యు·లు ఇస్తామని మీరు అంటున్నారు· ఈనాడు ప్రాజెక్టుని మీరు పెట్టుకొని అమ్ముకోండని అంటే అది ఎవరూ చేయరు· ఎలక్ట్రిసిటీ బోర్డు గ్యారెంటీ ఇచ్చి ఉత్పత్తి అయిన కరెంటును సప్లయి వేసుకోమని అంటే వారు ముందుకు రారు· ప్రయివేటు రంగంలో ఎంతమంది కరెంటు ఉత్పత్తి చేసినప్పటికీ డిపార్ట్‌మెంట్ వారు కొని వారు సప్లయిచేసి బిల్లు పే చేయాలని ····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కానీయండి· చాలా బ్రెం అయినది·

శ్రీ కె· హరీశ్వరరెడ్డి:– నేను ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారిని, మంత్రిగార్ని కోరేది ఏమంటే ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారు గ్యారెంటీ ఇచ్చి ప్రయివేటు వారు ఉత్పత్తి చేసిన కరెంటునే కొంటామని చెపితేనే వారు ముందుకు రావడానికి అవకాశం ఉంటుంది· లేకపోతే రారు· ట్రాన్స్‌ఫారంల విషయమ్మే పగం భర రైతులు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారు· ఇట్లా ట్రాన్స్‌ఫారంల విషయం షేర్ రైతులు తెఫ్ట్ చేయడానికి వీలు ఉండదు· రైతులు డబ్బు ఇందులో ఉంది కాబట్టి దొంగతనం చేయడానికి వీలులేదని రైతులే ముందుకు వస్తారు· కాబట్టి ఇటువంటిది ఎంకరేజ్ చేసి కంపల్సరీగా పెట్టండి· మా పాంతములో రైతులు ముందుకు వచ్చారు· మేము ఒక హార్స్ పవర్‌కి రెండు వేల రూపాయలు పెడుతున్నాము· ఒక షోల్ వేయడానికి 30 నుండి 40 వేల రూపాయలు ఖర్చు పెట్టి నలభై వేల రూపాయలు రైతులు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కి కట్టాలంటే కష్టమవుతుంది· అందుకే పడుతున్నారు· అలా కట్టలేని చాలామంది ఉన్నారు· అంటే ఎవరైతే వారు కట్టి వేరుకుంటే వారుకొంటున్నారు· కరెంటు పోవడానికి 15 వందల రూపాయలు రైతులు కట్టాలి·

ఎన్ని వోల్స్ వేస్తే అన్ని 15 వందల రూపాయల చొప్పున వారు కడతారు. మిగిలిన అమౌంట్‌కి ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నాను. ఇది చాలా ప్రధానమైనటు వంటిది. ఈనాడు దాదాపు అయిదు లక్షల మోటార్లు ఇల్లీగల్‌గా నడుస్తున్నాయి. దానిని రెగ్యులరైజ్ చేయాలనుకొన్నప్పుడు ఈనాడు బోర్డు వారు చెప్పే 10 వేల రూపాయలు ఎవరూ కట్టరు. కాబట్టి ఒక వోల్టేజ్‌కి 1500 రూపాయలకు వారు ఒప్పుకొంటున్నారు. రైతు కూలీ సంఘాలతో మేము మాట్లాడాము. ఎన్ని వోల్స్ పెడితే అన్ని వోల్స్‌కి కడతామంటున్నారు. మీరు ఈ రోజు కరెంటు ఛార్జీలు పెంచినందుకు వారు బాధపడడం లేదు. 150 రూపాయలు 5 హెచ్.పి.కి కట్టాలంటే కడతామంటున్నారు. మీరు తొమ్మిది గంటల సేపు కరెంటు ఇస్తామని అంటున్నారు అలాగే ట్రాన్స్‌ఫారంలు చెడిపోయినప్పుడు 48 గంటలలోనే రీ ప్లేస్ చేస్తామనీ అంటున్నారు అవి సరిగా జరగడం లేదు. కానీ ముఖ్య మంత్రిగార్కి కంప్యూటర్ ఫీల్డ్‌లో మాత్రం సరిగా చూపిస్తున్నారు. కొందరు అధికారులు తప్పు చేస్తున్నారు. ఎ.పి.ఐ.డి.సి. వారు కొన్ని ప్రాంతాలలో లిఫ్ట్ ఇరిగేషన్ కంప్లీట్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఛాండూరులో వెయ్యి ఎకరాలకు సంబంధించిన లిఫ్ట్ యిరిగేషన్ పథకాన్ని కొన్ని కోట్ల రూపాయలు పెట్టి తయారు చేశారు. దాదాపు 8 సంవత్సరాలైనది. ఇప్పటికీ ఒక్క ఎకరానికి నీరు ఇవ్వడం లేదు వారు.

5.10 సా. డిపార్టుమెంటులో శ్రద్ధలేదు. మెదక్ జిల్లాలో 45 లక్షల ఖర్చు పెట్టి 900 ఎకరాల భూమిలో వ్యవసాయానికి కరెంటు అడిగితే కనెక్షన్ యివ్వబడలేదు. ఒక పద్ధతి అంటూ లేదు, మనం ఈనాడు ఎలక్ట్రిసిటీని సేవ్ చేయాలి అంటే సోలార్ సిస్టం పవర్ ఉపయోగించుకుంటే బాగుంటుంది. మొన్న ఇజ్రాయిల్‌లో మేము చూశాము. అక్కడ ప్రతి కుటుంబానికి ఈ సోలార్ సిస్టం పవరే ఉంది. మనం కూడా ప్రతి దానికీ ఈ కరెంటు మీద ఆధారపడకుండా హైదరాబాదులో మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్‌కు ఈ సోలార్ సిస్టం పవర్ అడాప్ట్ చేస్తే బాగుంటుంది. అందుకుగాను, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు యిస్తున్నాయి.

ఇక ఇరిగేషన్ విషయంలో మాకు అవకాశం యిచ్చారు కనుక కొన్ని సూచనలు చేశాము. ప్రాంతీయ అసమానతలు లేకుండా అన్ని ప్రాంతాలకు న్యాయం జరిగేట్లు మీరు వలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. ముత్యంరెడ్డి:- నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపు తున్నాను. నాదొక చిన్న కోరిక. ఎప్పుడూ వెన్నుపోటుదారుడు, వెన్నుపోటుదారుడు అనే జనార్ధన్‌రెడ్డిగారు చెన్నారెడ్డి కాలంలో 150 మందిని చంపి, వెన్నుపోటు పొడిపిన - ఆ పార్టీ నుండి మాట్లాడే వెన్నుపోటు జనార్ధన్‌రెడ్డి వుండగా నేను మాట్లాడితే బాగుంటుంది. అయినను పిలిపించండి. ఆయన వింటే నాకు సంతోషం.

అయ్యా మేము ఎందుకు వచ్చామో తెలియడం లేదు. మేము సి.పి.ఐ., సి.పి.యం.కు వెన్నుపోటు, జనార్ధన్‌రెడ్డికి డిపాజిట్ యివ్వడమే కాదు మాకు యివ్వకపోతే మాకు కూడా

తెమ్ము యిస్తే మేము చెన్నపోట్ల గూర్చి చెపుతాము. గత ప్రభుత్వం చెప్పింది, చేసింది, మా ప్రభుత్వం చెప్పింది చేసింది అంటూ రాష్ట్రాన్ని అందరూ సర్వనాశనం చేశారు. రాష్ట్రాన్ని 5 సంవత్సరాల బడ్జెటులో సర్వతోముఖాభివృద్ధిని ఎవరు చేశారో చెప్పండి. ఎన్ని ప్రాజెక్టులు, ఎన్ని చిన్న నీటి వనరులు పూర్తి చేశారని అడుగుతున్నాను. 5 సంవత్సరాలుగా చేయనిది యిప్పుడు అవి చేశారా, యివి చేశారా అంటూ టి.వి.ల వాళ్ల దగ్గర మాట్లాడుతున్నారు. ప్రతి పోటో, ప్రతి ఒక్కరూ అవినీతి కుంభకోణాల్లో వున్నవారే, అవినీతిని ప్రోత్సహించేవారే, ఈ నాయకులకు మాట్లాడే హక్కు ఎక్కడుంది? మెనార్ ఇరిగేషన్, త్రాగునీరు అంటూ యిన్ని కబుర్లు చెప్పారు. కృష్ణా జలాలను ఒక్క నీసా కూడా త్రాగడానికి యిక్కడకు తీసుకురాలేదు. ఇరిగేషన్ గురించి పెద్దలు బాగా మాట్లాడారు. నేను మెట్ట ప్రాంతాల గూర్చి చెపుతాను. వీటికి నీరందించేందుకుగాను ప్రాజెక్టుల నిమిత్తం అంతా గుత్తాదారీ విధానం సాగిస్తున్నారు. ప్రతిదానికీ బెండర్స్ పిలుస్తారు, అందులో గుత్తదారికి 50 శాతం, వారికి, వీరికి అంటూ మొత్తం పర్సెంటేజీలు కొట్టేసి ఆ తరువాత బెండర్స్ యిస్తారు. అధికారులతో కుమ్మక్కవుతారు. ఇక వీరందరి మధ్య నలిగి పంటలకు నీరు లేక రైతులు పాడైపోతున్నారు. అధికారులకు అవినీతిని నేర్పింది మనమే. అలాంటి మనకు మాట్లాడే హక్కు ఎక్కడుంది? కనుక ఎం.ఎస్.ఏ. లుగా కాకముందు మనకున్న ఆస్తులను ప్రకటించాలి. ఆ తరువాత అధికారుల, యితరుల అవినీతిని గురించి మాట్లాడే హక్కు మనకుంటుంది. కనుక బెండర్స్ సిస్టంను మార్చాలి. రాష్ట్ర అభివృద్ధికి, అప్ ల్యాండ్స్‌లో వున్న చెరువులను, కుంటలను బాగు చేయాలి. ఇప్పటికే పడి వున్న బ్రిడ్జెస్‌ను బాగుచేయాలి. గ్రౌండు వాటర్ అంటూ కలెక్టర్ల ఆదేశాల మేరకు పనులు పూర్తి చేయాలి. మంజీరా ప్రాజెక్టు మెదక్ జిల్లాకు సంబంధించింది. దానినుండి హైదరాబాదుకు నీరు యిస్తున్నారు. రైతులకు యిచ్చే నీరు యివ్వడం లేదు. రైతులకు అన్యాయం చేస్తున్నారు.

అటు వాళ్లు నీటి తీరువ రేటు పెంచామంటూ మాట్లాడుతున్నారు. 180 రూపాయల మందు సంపి ఈనాడు 500 రూపాయలకు రైతు కొనవలసి వస్తే ఆనాడు మీరు ఏమి మాట్లాడలేదే? వారికి 500 రూపాయలు ఎక్కడ నుంచి వస్తుందండీ. డి.ఎ.పి. ఎరువు ఒక సంచీ ధరే 500 రూపాయలుగా వుంది. పన్నులు వేస్తారు. పన్నులు కట్టమంటారు. లోన్స్ యిస్తామంటారు, దానికి వడ్డీ వేస్తారు. అవన్నీ ఎవరు కడుతున్నారండీ?

భూగర్భ జలాల విషయానికి వస్తే 70 శాతం మండలాన్ని నీటిని బట్టి డార్క్ ఏరియాగా ప్రభుత్వం డిక్లేర్ చేస్తుంది. సన్నకారు, చిన్నకారు రైతులు 70 శాతం బీళ్లు కట్టవలసి వస్తుంది. మెనార్ ఇరిగేషన్ స్కీమ్స్, ఎలక్ట్రానిక్ స్కీమ్స్‌కు కూడ వసతులు యివ్వాలి. దీనిని తమరు నోట్ చేసుకుని డార్క్ ఏరియాలను ఎత్తివేయవలసిందిగా కోరుతున్నాను.

ఇక రాయలసీమ, తెలంగాణాలో శాశ్వత గురించి కొన్ని విషయాలు చెప్పాలని 15 సంవత్సరాల నుండీ ఏమీ చేయలేని వారి ప్రభుత్వం. ఈవాడు దీనిని చెప్పడం

చేయలేదని అనడం న్యాయం కాదు· ఆనాడు రోశయ్యగారు రాష్ట్రాన్ని నిండు పౌర్ణమిలా చేస్తామన్నారు, కానీ కరెంటు లేక అమావాశ్యను చేశారు· వారు యిప్పుడు అడ్రెసు లేకుండా పోయారు, ఈ శాసనసభలో 20 మంది సభ్యులు మాత్రమే మిగిలారు, 13 గంటలు, 18 గంటలు పవర్ యిస్తాం అన్న ఆ ప్రభుత్వం ఏమి చేసింది?. ఆనాడు ఉత్పత్తి చేసిన పవరంతా ఎక్కడికిపోయింది?

5·20 సా· ఇప్పుడు దాని గురించి ఏమీ చెప్పడం లేదు· మేము ఎం·ఎల్·ఏ·లం రైతులం· ముఖ్యమంత్రి రైతు· ప్రధానమంత్రి రైతు·మరి ఎలక్ట్రిసిటీ ఏమయింది· ప్రాజెక్టులు ఏమయినాయని మీ ద్వారా అడుగుతున్నాను· నిండుపున్నమి చేసిన తరువాత ఉరితాడు చేశారు· ఆయనే చేసుకొంటారో, ఇంకొకరు వేసుకొంటారో అర్థం కాలేదు· మరి ఉరి వేసుకోలేదు· తాడు తెచ్చారు· హౌస్‌లోకి కూడా ఉరితాడు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది తప్ప ఇంకొకరికి దక్కలేదు· రైతుల గురించి కొన్ని విషయాలు చెప్పారు· మన వద్ద హ్యాడల్, థర్మల్ పవర్ ఉంది· మనవద్ద కరంటుకు ఇబ్బంది వచ్చి ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేసి, వాగ్దానం చేసినమేరకు 9 గంటలు పవర్ ఇచ్చినా అసలు పవరు ఎక్కడ అన్నారు· ఏ ముఖ్యమంత్రి చేయని పని చంద్రబాబు నాయుడుగారు చేస్తే కరెంటు లేదు అన్నారు· ఇంతకుముందు నేను వ్యవసాయం చేసిన రైతునే· అటువైపు కూర్చున్నాను· అక్కడ కూర్చున్నప్పుడు అడిగాను, మాట్లాడాను· ఆనాడు కరెంటు ఎన్ని గంటలు ఇచ్చారు? హ్యాడల్ పవర్‌లో మనకు సంవత్సరానికి 9 నెలలు పవర్‌కట్ వుంటుంది వర్షాలు పడిన తరువాత హ్యాడల్ పవర్ వస్తుంది కాబట్టి ఇన్‌కం కూడా వస్తుంటుంది· అందులో ఆ వచ్చే 60 శాతం కరెంటులో సగం రైతులే తీసుకొంటున్నారు· బోర్డువారు దీనిని ఏ విధంగా నడపాలని అడుగుతున్నారు· ఇండస్ట్రీస్‌కు చూస్తే ఈ రోజు వరకు బ్యాన్ ఎత్తివేయడం జరిగిలేదు· పవర్ డిమాండ్ మనకు చాలా ఎక్కువగా ఉంది· పరిశ్రమలకు కావాలి· రైస్ మిల్స్‌కుగానీ, సా మిల్స్‌కు గానీ ఇండస్ట్రీస్‌కు గానీ మోటారు లేకుండా నడుస్తాయా? హరీశ్వర రెడ్డిగారు చెప్పినట్లు మోటారు లేవు· ఇటువంటి వాటికి విడిలెన్స్ పెట్టి రెవిన్యూ సక్రమంగా వసూలు చేయకపోతే లాభం లేదు· ఆ బోర్డును ఎవరూ రక్షించలేరు· కొన్ని విషయాలు వున్నాయి· నేరుగా ఉద్యోగులే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోమని చెబుతుంటారు· ఇటువంటి పరిస్థితి వలననే బోర్డు దివాళా తీసే పరిస్థితి ఏర్పడింది· వ్యవసాయం గురించి 3 హెచ్·పి·, 5 హెచ్·పి·, 7·5 హెచ్·పి· మీద పండించుకొనే రైతులు ఆందోళన చేస్తున్నారు అని చెబుతున్నారు· రైతుకు కావలసింది కరంటు· రేటు పెంచడం ముఖ్యం కాదు· 50 శాతం రైతులు కరెంటు తీసుకొంటున్నారు కాబట్టి పెంచవలసిన పరిస్థితి ఏర్పడింది· రాయలసీమలో రాయితీ ఇవ్వండి అభ్యంతరం లేదు· నీరు 400 ఫీట్ క్రింద వున్నప్పుడు రాయితీ ఇవ్వాలి గానీ, 3 హెచ్·పి·కి రూ· 300 దీని వలన మోటరుకు కూడా పెద్దభారంపడవలసిన అవసరం లేదు· నీడాదికి రూ· 300 మరి బోర్డు ఎట్లా నడవాలి? దీనిని రాజకీయం చేసి కాళ్ళులవరకూ తీసుకువెళ్ళారు· దీనికి నేను బాధపడుతున్నాను· మీకు తెలుసు· ఫ్లోరిడర్ మేటింగ్ పెట్టారు· పెట్టిన తరువాత కూడా రైతులను ఎంకరేజ్ చేసి – రూ· 500 ఒక బస్తా వడ్ల రేటు· ఒకరికి దానం చేసినంత లేదు· ఒక

ఎకరానికి 24 నుండి 30 క్వింటాలవరకు వడ్లు పండుతాయి· అసలు ఎలక్ట్రిసిటీ బోర్డు ఈ పరిస్థితికి రావడానికి కారణం ఎవరు? 5 సంవత్సరాలు వుండి సర్వనాశనం చేశారు· నేను ఒక్కటే చెబుతున్నాను· 3 హెచ్·పి·కి 5 హెచ్·పి కి తారతమ్యం ఉంది· వ్యవసాయానికి 5 హెచ్·పి· అవసరం లేదు· అనాధర్నెజుడు కనస్ట్రక్షన్స్‌కు రెండువేలు కట్టవలసిన అవసరం లేదు· 3 హెచ్·పి· కూడా అదేవిధంగా పనిచేస్తుంది· కావాలంటే నా కానిస్టిట్యుయెన్సీలో చూపిస్తాను· కనీసం 200 గజాల పొడవు వైపు నుండి కూడా తీసుకోవచ్చు· కాబట్టి 3· హెచ్·పి·నే రైతులు వాడుకొనేట్లు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను· మధ్యలో కంట్రాక్టర్లు, రైతులకు సరైన అవగాహన లేనందున ఇవి పెట్టడం జరుగుతోంది· మనకు కావలసిన ఉత్పత్తిని పెంచుకొంటూ డిమాండ్‌ను తగ్గించాలని నా ఉద్దేశ్యం· ఇంటి మీటర్లకు 600 చేస్తే 300 రూపాయలకు తగ్గించమని బోర్డు ఛైర్మన్‌గారికి, మంత్రిగారికి చెప్పడం జరిగింది· దీనివలన ఎక్కువ రెవిన్యూ రావడానికి అవకాశం ఉంది· వసూలు విషయంలో కూడా రెగ్యులర్‌గా ప్రతినెల వసూలు చేసుకోవలసి ఉంటుంది· దీనివలన మాత్రమే బోర్డు ఆర్థికంగా పైకి రావడానికి అవకాశం వుంది· గతంలో అనాధర్నెజుడు కనెక్షన్లు విజయ భాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా 1 లక్ష రెగ్యులరైజ్ చేశారు· అప్పుడు హెచ్·పి·కి 1300 వేశారు· అనాడు రైతులు ఎక్కడకు పోయారు? నా కానిస్టిట్యుయెన్సీలో మేము సుమారు 85 లక్షల వరకూ కడితే ఇంతవరకూ పోల్‌మెంట్ కూడా ఇవ్వలేదు· అన్ని కోట్లు తీసుకొని కరెంటు ఇవ్వని నాయకులు ఈ రోజు అసెంబ్లీలో మాట్లాడడం జరుగుతోంది·

5·30 సా· మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ముత్యంరెడ్డిగారు ప్లీజ్ ····· మాట్లాడండి·

(ఇంటరప్షన్స్)

శ్రీ సి· ముత్యంరెడ్డి:– వారికి హక్కు ఉందా, మాకు హక్కులేదా, మాట్లాడి తీరతాము· మీ చరిత్ర అంతా అసెంబ్లీలో చెపుతాము, మీ చరిత్ర చెప్పిన నాడే ఈ దేశం బాగుపడుతుంది ····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కూర్చోండి·

శ్రీ సి· ముత్యంరెడ్డి:– ముఖ్యులను చెప్పనివ్వండి· 50 వేల కనక్షన్స్ నుంచి లక్ష కనెక్షన్స్‌కి పెంచి ఒక్కటే ·····

(ఇంటరప్షన్స్)

లాక్కి పెడతారా, పెట్టినా 20 ముందే కదా ···

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):- ఇప్పటికే డిమాండ్స్‌లో బాగా టైమ్ పోగొట్టుకొని ఉన్నాము. ఇది చాలా ఇంపార్టెంట్ డిమాండ్. దయచేసి ఇంకా ఒకరికొకరు మాట్లాడుకొనే దానికంటే ప్రజల గురించి వాల్యుబుల్ సజెషన్స్ తీసుకొంటూ స్పోర్టివ్‌గా మన అసెంబ్లీని నడుపుకుందామని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ సి. ముత్యంరెడ్డి:- పెద్దలు బాపిరాజుగారు అంటున్నారు, నేను ఇంపార్టెంట్ విషయాలు, రాష్ట్రం గురించి, రైతుల గురించే మాట్లాడుతున్నాను తప్ప ....

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి):- నేను డిమాండ్స్ స్టార్ట్ చేసినప్పుడే అడిగాను సబ్జక్ట్ మీద ఉండాలంటే, అనవసరమైన మాటలు మాట్లాడి ప్రవోక్ చేసి డీవియేట్ అయింది వారే. మళ్ళీ ఇటు వైపు సభ్యులు మాట్లాడేటప్పుడు సహనం లేకుండా ఇంటర్‌ఫియర్ అవడం, మేము మాత్రం సబ్జక్ట్ మాట్లాడాలి వారు వారి ఇష్టం వచ్చిన విషయం మాట్లాడతాము అనడం కరక్ట్ కాదు. We have got every right to defend ourselves.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముత్యంరెడ్డి ప్లీజ్ కన్‌క్లూడ్ ....

శ్రీ సి. ముత్యంరెడ్డి:- నేను ముఖ్యమైన విషయాలు రాష్ట్రం గురించి, బోర్డు గురించి, భావితరాల గురించి మాట్లాడుతున్నాను కాని నేను తప్పు మాట్లాడడం లేదు. నేను మాట్లాడేది రైతు బిడ్డగా, రైతుగా, రైతుల సంగతి నాకు తెలుసు. ఇప్పుడు మాట్లాడిన వారు రైతులు కాదు కాన్వెంట్ స్కూల్‌లో చదివి రైతుల దగ్గర ఉన్నారన్న వారు రైతులు కాదు, నేను నాగలి దున్ని, పశువులు కాసి ఈ రాష్ట్రంలో ఒక రైతుగా ఇక్కడికి వచ్చాను. నేను రైతు విషయాలు మాట్లాడుతున్నాను, నేనేమీ అసభ్యంగా మాట్లాడడం లేదు. ఈ రాష్ట్రం గురించి మాట్లాడుతున్నాను. 50 వేల కనక్షన్స్ లక్షకు పెంచి ఒక్కటి ఇవ్వకుండా, ఇప్పటికి ఎలక్ట్రిసిటీ బోర్డులో రికార్డు తీయండి, ఇప్పటివరకు ఒక 5 హెచ్.పి.కి రూ. 750 రైతుల దగ్గర వసూలు చేసి ఇప్పటికీ ఒక పోల్ ఇవ్వలేదు. ఒక వైర్ ఇవ్వలేదు. ఒక్క సి.ఐ.వెల్‌కి ఇవ్వలేదు. 1993-94 లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడు, నా దగ్గర చూపిస్తాను మెదక్ జిల్లాలో. 1993-94 ది కనక్షన్ ఇప్పటికీ కూడా సి.ఇ. వెల్‌కి ఇవ్వలేదు.

(ఇంటరప్షన్స్)

ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్ అని చెప్పారు. ఒ.వె. ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ చేసి రూ. 30 వేలు తీసుకున్నారు. డిపార్టుమెంటు క్రింద ఆఫీసర్స్, కాంగ్రెస్ కంట్రాక్టర్స్ కలిసి ఒక్కొక్క దానికి రూ. 30 వేలు తీసుకున్నారు. రైతులు వస్తే ఆఫీసర్స్‌ని కొడితే సిద్ధిపేటలో కాల్పులు

జరిగాయి. రైతుల మీద కాల్పులు చేసిన నాయకులు ఈవేళ రైతుల గురించి మాట్లాడతారు వీరికి మాట్లాడే హక్కు ఎక్కడిది? సిద్ధిపేటలో రైతుల మీద కాల్పులు చేసిన నాయకులు, ప్రభుత్వాలు ఈవేళ మాక్కులు చెపుతారా, నీతులు చెపుతారా వీళ్లు. నీతులు చెప్పే అధికారం ఉందా అని నేను అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అంత అవసరం లేదు.

శ్రీ సి. ముత్యంరెడ్డి:- నేను తప్పు మాట్లాడలేదు, అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు. వసికిరాని వాటికి గంటల తరబడి ఇస్తారు, మేము పనికి వచ్చే విషయాలు మాట్లాడుతూ ఉంటే వద్దంటే ఎలాగ అధ్యక్షా. మరి ఇప్పుడు ఓ.వై. ట్రాన్స్‌ఫార్మర్స్ ఈ ముఖ్యమంత్రిగారు వచ్చాక 14 వేలు ఇచ్చారు. రైతులను కాపాడి రెండవ పంట రబీకి ఏ ప్రభుత్వాలు చేయనిది ఈసారి ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటు అధికారులు, ముఖ్యమంత్రిగారు పని చేసి రైతులను కాపాడి 14 వేల ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వడం జరిగింది. ఓ.వై. ట్రాన్స్‌ఫార్మర్స్ నా కాన్‌స్టిట్యుయెన్సీలో 400 తీసుకెళ్లడం జరిగింది. ఇవ్వడం జరిగింది. దానికోపాటు ఎన్నో సబ్‌స్టేషన్స్ కట్టారు. వారు ఇప్పుడు ప్రభుత్వాన్ని తిడతారు, రేట్లు పెంచారు అంటారు. అవతలకి పోయి ఛైర్మన్‌గారు నా పని కాలేదంటారు. సెక్రటరీగారు నా పని కాలేదంటారు. అది కాదు, వారు ఎన్ని సబ్‌స్టేషన్స్ కట్టారు. నల్లగొండలో కట్టలేదని చెప్పారు మా దగ్గర 220 కెవి సిద్ధిపేటది పెండింగులో ఉంది. అది కట్టాలని మినిస్టర్‌గారికి చెప్పడం జరుగుతోంది. దానితో పాటు 132 కెవి, 33 కెవి సబ్‌స్టేషన్స్ బాగా నిర్మాణం చేయడం జరిగింది. ఇంకా నిర్మాణంలో ఉన్నవి పూర్తి చేయాలి అని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ బోర్డులో ఛైర్మన్, సెక్రటరీ, మినిస్టర్‌గారు, పంచాయితీ వారు అంతా కలిసి బాగా రెవెన్యూ కలక్షన్ చేసి బోర్డును స్ట్రెంథెన్ చేసి ఆర్.ఇ.సి. నుంచి వచ్చే నిధులతో రైతులను కాపాడాలని, రైతులకు 24 గంటలు ఇచ్చేలా మోటార్స్‌కి కూడా తగ్గించి లోవోల్టేజి లేకుండా చేసి సింగల్ ఫేస్ ఇమ్మకుంటూ రైతులను కాపాడాలని కోరుకుంటూ వాకు ఈ సమయం ఇచ్చినందుకు మరొకసారి కృతజ్ఞతలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. లక్ష్మణరావు (నర్సన్నపేట):- అధ్యక్షా, వంశధార మొదటి దశ, రెండవ దశ నిర్మాణం కోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో పొందుపరిచిన రూ. 6.50 కోట్లు, రూ.5 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రిగారికి అలాగే ఇరిగేషన్ శాఖామంత్రిగారికి మీ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా పూర్తిగా వ్యవసాయ రంగముపై ఆధారపడిన జిల్లా. మరి ఈ జిల్లాకు జీవనాధారమైంది వంశధార ప్రాజెక్టు. ఒకపారి వరికించి మాస్టర్ ఈ ప్రాజెక్టు మొదటి దశ, బేరేజ్ నిర్మాణం పూర్తి చేసి మొదట 20 మైళ్లకు 1975వ సంవత్సరములో నీరు ఇవ్వడం జరిగింది. ఈ మొత్తం ఆయకట్టు మూడు 60 వేల హెక్టార్స్ డీసీలో నిర్ణయించబడింది. అలాగే 104 కిలోమీటర్స్ వొడ్డు శాఖా తవ్వవలసి ఉంది. అయితే 1975 సంవత్సరానికి మరి 20 మైళ్ల కాలవ పూర్తి

చేసుకున్నప్పటికి, సుదీర్ఘంగా ఈ 21 సంవత్సరాలలో కేవలం మొత్తం 59 కిలోమీటర్ల కాలువ నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. ఇంకా ఆరు కిలోమీటర్ల పొడవు కాలువ ఉంది. అట్లాగే మరి 60 వేల హెక్టార్లకు ఈ ప్రాజెక్ట్ నిర్దేశించబడింది. ఇందులో కేవలం ఇప్పటివరకు 50 వేల హెక్టార్లకు పూర్తి అయింది. ఇంకా ఆరవవంతు లిఫ్ట్ ఛానల్ క్రింద ఇరిగేట్ చేసుకోవలసిన అవసరం ఉంది. అయితే దీనిలో కొన్ని విషయాలు ఉన్నాయి. ఈ ఛానల్స్ ఏర్పాటు చేసినప్పుడు డీప్ కట్ రీచెస్‌లో కొన్ని చోట్ల లైనింగ్ కాంక్రీట్ వేయడం జరిగింది. అయితే చాలా చోట్ల లైనింగ్ కాంక్రీట్స్ లేకపోవడం వల్ల కాలువకు గండ్లు పడడం అట్లాగే డిస్ట్రిబ్యూటరీస్ అయితేనేమి బ్రాంచ్ ఛానల్స్‌లో లైనింగ్ కాంక్రీట్స్ లేనందువల్ల ఇరిగేషన్ వేయడం ఇబ్బందిగా ఉంది కనుక మంత్రివర్యులు ఇది పరిశీలన చేసి ఎక్కడయితే అవసరమో ఆ మేరకు మెయిన్ కెనాల్ అలాగే డిస్ట్రిబ్యూటరీస్‌కి లైనింగ్ కాంక్రీట్స్ ఏర్పాటు చేస్తే ఎఫెక్టివ్‌గా ఇరిగేషన్ చేయడానికి అవకాశం ఉంటుందని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే వంశధార మెయిన్ ఛానల్‌లో అనేక చోట్ల ఎమర్జెన్సీ గేట్స్ ఏర్పాటు చేశారు. అయితే ఈ గేట్స్ ఏదైనా ఫ్లడ్ టైమ్‌లో కానీ అవాంఛనీయ సంఘటనలు ఏర్పడినప్పుడు కాని మెయిన్ ఛానల్‌లో వచ్చే నీరు ఏదయితే మెయిన్ ఛానల్‌కి నష్టం జరగకుండా వెళ్లడానికి ఈ ఎమర్జెన్సీ గేట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే దురదృష్టవశాత్తు ప్రాజెక్టు నిర్మాణ దశలో ఈ ఎమర్జెన్సీ గేట్స్ మాత్రం పెట్టారు కాని ఇందులో వచ్చే ఎక్సెస్ వాటర్ వెళ్లడానికి ఎటువంటి సమపాయాలు కల్పించలేదని తమ ద్వారా మంత్రివర్యులకు మనవిచేస్తున్నాను. ముఖ్యంగా 15 మైళ్ళలో రంగసాగరి ఒకటి ఉంది. దానికి ముందు నిర్మాణం చేసిన ఈ ఎమర్జెన్సీ గేట్స్ ఎప్పుడయినా ఆపరేట్ చేస్తే దానికి నిర్దేశించబడిన ఛానల్స్ వెడెన్‌గా లేకపోవడం వల్ల వేలాది ఎకరాలు ప్రతి సంవత్సరం ముంపుకి గురవుతోంది. కనుక ఎక్కడయితే ఎమర్జెన్సీ గెట్స్ ఏర్పాటు చేశారో దానిలో వచ్చే నీరు పోవడానికి చానల్స్ సిస్టమ్‌ను డెవలప్ చేయమని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే వంశధార ప్రాజెక్ట్ ఏర్పాటు చేసినప్పుడు డ్రైయినేజ్ విషయం ఎటువంటి ప్రస్తావన చేయలేదు. ఇది మరి ఇందులో పొందుపర్చడం జరగలేదు. పంటకు నీరు అందించడం ఎంత అవసరమో మురుగునీరు ఎక్కడికక్కడ తీసివేయడం పంట రక్షణకు అంతే ముఖ్యం. అయితే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం అయిన తరువాత అనేకచోట్ల లీకేజెస్ అట్లాగే ఎక్సెస్‌గా పిడివే వాటర్ వల్ల అయితేనేమి పాత ఇరిగేషన్ టాంక్స్‌లో వచ్చే ఎక్సెస్ వాటర్ అయితేనేమి అనేక వేల హెక్టార్స్ ప్రతి సంవత్సరం ముంపుకు గురవుతోంది. గతములో ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా మేము ఈ విషయం తీసుకువచ్చాము. అయితే డ్రైయినేజ్‌కు ఎటువంటి విషయం ఇంతవరకు స్కీమ్ చేపట్టలేదు కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి డ్రైయినేజ్ డివిజన్ ఏర్పాటు చేసి ఈ మురుగునీరు పోవడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టవలసిందిగా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

5.40 సా. అట్లాగే మెయిన్ ఛానల్‌మీద గత సంవత్సరం ఆగష్టు నెలలో స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు తారకరామా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను పేరిట 12 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఫౌండేషన్ వేయడం జరిగింది. దానికి జి.వో. కూడా ఇష్యూ చేశారు. కానీ దురదృష్టవశాత్తూ

బడ్జెట్‌లో దాని గురించి ఎలాంటి ప్రస్తావనా లేదు· మెయిన్ ఛానల్‌పై తారక రామారావుగారు ఫౌండేషన్ స్టోన్ వేసిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ వల్ల 60 వేల హెక్టార్లకు మించిన భూమికి నీటి పారుదల సౌకర్యం కలుగుతుందని నిపుణులు నివేదిక ఇచ్చారు, ఆ స్కీమ్స్‌కు క్లియరెన్స్ కూడా లభించింది కనుక ఈ సంవత్సరమే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను· ఇక వంశధార రెండవదశలో వివిధ నిర్మాణపు పనులకు ఈ సంవత్సరం 5 కోట్లు కేటాయించారు· దీనివల్ల 43 వేల హెక్టార్లకు నీటి సౌకర్యం కలుగుతుంది· అయితే దీనికి అనేక అడ్డంకులు వస్తున్నాయి, కేంద్రం నుంచి క్లియరెన్స్ రాక నిర్మాణపు పనులు జరగడం లేదు· వంశధార బ్యారేజ్ దిగువ మొదటి నుంచే 8 ఓపెన్ హెడ్ ఛానల్స్ ఉన్నాయి· వీటిలో లెఫ్ట్ సైడ్ నగిరి కటకం, జుమూరు, పోరాకి అట్లాసి, లుకతాము, మధుగాం మొదలైన 5 ఛానల్స్‌కు లెఫ్ట్ మెయిన్ ఛానల్ నుంచి ఇరిగేషన్ ఫెసిలిటీ వస్తుంది· అట్లాగే రైట్‌సైడ్‌న ఎరగాం, పురుషోత్తమపురం, బహిరి ఈ మూడు ఓపెన్ హెడ్ ఛానల్స్ కూడా బ్యారేజ్ కట్టడంవల్ల పూర్తిగా దెబ్బతింటున్నాయి· బ్యారేజ్ నుంచి నీటిని లెఫ్ట్ ఛానల్‌ద్వారా మళ్లించడంవల్ల రివర్‌లో నీటి మట్టం తగ్గిపోయి ఈ ఓపెన్ హెడ్ ఛానల్స్‌కు నీరు అందక వేలాది హెక్టార్లలో పంట దెబ్బతింటున్నది అందువల్ల ఈ మూడు ఛానల్స్‌కు అంటే ఎరగాం, పురుషోత్తమపురం, బహిరి ఛానల్స్‌కు ఒక లింక్ కెనాల్‌ను ఏర్పాటు చేసినట్లయితే ఈ ఛానల్స్ క్రింద ఆయకట్టును స్థిరీకరించవచ్చు. దీనిని ప్రత్యేకంగా క్లియరెన్స్ అవసరం లేకుండానే చేయవచ్చు కాబట్టి రెండవ దశలో దీనిని పొందుపరచాలని మనవిచేస్తున్నాను· మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ప్రతి సంవత్సరం వంశధార నదికి వరదలు వస్తాయి, అయితే కొన్ని చోట్ల మాత్రం ఫ్లడ్ బ్యాంక్స్ ఏర్పాటుచేశారు· ఆంధ్రరాష్ట్రంలో ప్రవహించే నదీతీర ప్రాంతాలలో ఫ్లడ్ బ్యాంక్స్ ఏర్పాటుకు సంబంధించిన ఒక మాస్టర్ ప్లాన్ క్లియరెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వంలో పెండింగులో ఉంది అయితే ఈలోగా అనేక ప్రాంతాలలో వరదల వల్ల విపరీతమైన వష్టం సంభవిస్తోంది కనుక కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడకుండా ప్రతి సంవత్సరం కొన్ని కిలోమీటర్ల మేరకు ఫ్లడ్ బ్యాంక్స్ నిర్మాణపు పనులు చేపట్టాలని మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తూ వారు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను·

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి (మైదుకూరు):– అధ్యక్ష, నీటిపారుదల మరియు విద్యుచ్ఛక్తి – ఈ రెండు శాఖలకు సంబంధించిన డిమాండ్స్ ఎప్పుడెప్పుడు పాసౌతాయా అని కాంట్రాక్టర్లు, ఇండివీడ్యుల్స్ బయటి ఎదురుచూస్తున్నారు· మంత్రిగారు ఇచ్చిన వివరణ పత్రంలో వీటిపారుదలకు 1701 కోట్లు కేటాయిస్తే అందులో ప్రణాళికా వ్యయం క్రింద 800 కోట్లు మాత్రమే చూపించారు· ఈ 800 కోట్లలో ఎన్ని కోట్ల రూపాయల పెలువైన పనులు చేపట్టడం జరుగుతుంది? ఈ సభలో అందరికీ తెలుసు· అందువల్ల రాజకీయాలకు అతీతంగా, గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకుండా కేటాయించిన డబ్బును ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలన్నా విషయం మీదనే నేను మాట్లాడతాను·

అధ్యక్షా, గతంలో భారీ నీటి పారుదల పథకాలవల్ల వ్యయం ఎక్కువ అవుతుందని చెప్పి, మరీ ముఖ్యంగా కడప, అనంతపురం, మహబూబ్‌నగర్ వంటి కరువు పీడిత ప్రాంతాలకు చిన్నతరహా నీటివనరుల ద్వారా నీటిని ఇవ్వాలని ప్రతిపాదించడం జరిగింది. కాని దాని ఫలితం మిగతా జిల్లాలలో ఏవిధంగా వుందో తెలియదు కాని మా జిల్లాలో మాత్రం శూన్యమే. నాగేశ్వరరావుగారికి నేను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. 1970 నుంచి ఈ రోజువరకూ కడప జిల్లాలో చిన్నతరహా నీటివనరుల ద్వారా ఎంతమేర ఆయకట్టును డెవలప్ చేశారో దయచేసి మీ రిప్లయ్‌లో తెలుపవలసిందిగా కోరుతున్నాను. కడప జిల్లాలో చాలా మంది రాజకీయ నాయకులు మొదట కాంట్రాక్టర్లుగా వుండి తరువాత రాజకీయాల్లోకి వచ్చారు. రాజకీయాలలో ఉన్నవారు కొంత మంది ఇప్పుడు కాంట్రాక్టర్లు అయిపోయారు. కడప జిల్లాలో రాజకీయ నాయకులకూ, కాంట్రాక్టర్లకూ అవినాభావ సంబంధం వుండడం వల్ల అక్కడ కట్టిన చెరువులు ఏమీ లేకుండా పోయాయి. 1970 నుంచి నేటివరకు ఎన్ని చెరువులు కట్టారో, ఎన్ని తెగిపోయాయో ఒకసారి మీరు సింహావలోకనం చేసుకొంటే, రికార్డ్‌ను పరిశీలిస్తే, మీ ఛీఫ్ ఇంజనీర్‌ను అడిగితే తెలుస్తుంది. అన్ని చెరువులూ తెగిపోయాయి. అక్కడ ఎన్ని చెరువులు నిర్మించారో, ఎన్ని తెగిపోయాయో, ఏ మేరకు ఆయకట్టును అభివృద్ధి చేశారో మొత్తం వివరాలు తెలుసుకొంటే మంచిదని మనవిచేస్తున్నాను ఈ విషయాన్ని గురించి మాత్రం మంత్రిగారు జాగ్రత్తగా తమ సమాధానంలో తెలియ జేయాలని కోరుతున్నాను. దీనికి సంబంధించి గతంలో కూడా ఎన్నోసార్లు ప్రశ్నలు వేయడం జరిగింది, కనీసం ఈ శాసనసభలోనైనా, కడప జిల్లాలో ఎంతమేరకు ఆయకట్టు అభివృద్ధి చెందిందో చెపుతారని ఆశిస్తున్నాను.

ఇక భారీ నీటిపారుదల పథకాల విషయానికి వస్తే బడ్జెట్‌లో వంద కోట్ల రూపాయలు కేటాయించామని గొప్పగా చెప్పుకొంటున్నారు తప్పిస్తే ఏమీ లేదు. నేను రాజకీయ విమర్శలకు పోను కాని పాపం ముత్యంరెడ్డిగారు గతంలో ముగ్గురు ముఖ్యమంత్రులు ఉన్నారు, మీరేం చేశారని మమ్మల్ని అడిగారు. మూడవ ముఖ్యమంత్రి కావాలని ముత్యం రెడ్డిగారికి చాలా ముచ్చటగా వున్నట్లు ఉంది. ఈ శాసన సభ సమావేశాలు దాటిన తరువాత త్వరలోనే వారికి మూడవ ముఖ్యమంత్రి వస్తాడు ...

ఒక గౌరవ సభ్యుడు:– అలాంటి ఆశలేం పెట్టుకోవద్దు .....

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– రెండవ ముఖ్యమంత్రి వచ్చారు, మూడవ వాడు తప్పకుండా వస్తాడండి. తెలుగుగంగకు వంద కోట్లు కేటాయించామని ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. కేటాయింపులు వేరు, ఖర్చు పెట్టేది వేరు. ఈ విషయాన్ని జాగ్రత్తగా గమనించాలి. తెలుగుగంగ ప్రాజెక్టు గురించి ప్రజలలో ఒక అపోహ ఉంది. ఈ ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల వచ్చిందా లేక తెలుగుదేశం ప్రభుత్వం వల్ల వచ్చిందా అనేది అటుంచి దీనివల్ల రైతులకు ఒగ్గూడే మేలుకన్నా కాంట్రాక్టర్లకూ, ఇంజినీర్లకూ ఎక్కువ ఆదాయం వస్తోందని ప్రజలు అనుకొంటున్నారు. అందువల్ల ఈ వాస్తవాన్ని మీరు

గమనించాలని కోరుతున్నాను· రామారావుగారు నా నియోజకవర్గంలో శంఖుస్థాపన చేసినప్పుడు మొట్టమొదటిసారిగా ఖచ్చితంగా చెప్పడం జరిగింది, వారు చెప్పింది ఏమిటంటే వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమకు, ముఖ్యంగా కడప జిల్లాకు నీటిని ఇచ్చిన తరువాతనే తమిళనాడుకు మంచినీటి సరఫరా జరుగుతుందని చెప్పడం జరిగింది· కాని ఈనాడు దానికి విరుద్ధంగా ఇస్తున్నారు· మొదట 15వ తేదీన తమిళనాడుకు నీరు ఇస్తామన్నారు, అయితే 29వ తేదీన తమిళనాడుకు నీరు ఇస్తున్నారు· ఇది మంచి పద్ధతి కాదు· మీరు అనవచ్చు, సెప్టెంబరులో ఇటీవల వెలుగోడు రిజర్వాయరుకు నీరు వదిలామని అనవచ్చు· కాని నిజంగా నీళ్ళు ఉన్నాయా? ఆ నీటివల్ల ఏ మేరకు ఆయకట్టు అభివృద్ధి అవుతుందో పరిశీలించి గమనించాలని కోరుతున్నాను· అంతేకాకుండా తెలుగుగంగ ఒరిజనల్ ఎల్నేమెంట్‌ను కూడా ఇప్పుడు మార్చినట్లు నాకు అనిపిస్తోంది, మిత్రులు డాక్టర్ శివప్రసాదిగారిని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను, తెలుగుగంగ ప్రాజెక్టుకు కొత్తగా ప్రతిపాదించిన ఎల్నేమెంట్‌లో చిన్నముక్కపల్లి ఆఫ్‌టేక్ రెగ్యులేటర్ ఉందో లేదో దయచేసి క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది· మా ప్రాంత ప్రజలలో మీరు మార్చిన ఎల్నేమెంట్‌లో చిన్నముక్కపల్లి ఆఫ్‌టేక్ రెగ్యులేటర్ లేదన్న అపోహ ఉంది· అందువల్ల దయచేసి దీనిగురించి క్లారిఫై చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

ఇక మధ్యతరహా నీటిపారుదల విషయానికి వస్తే ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న మధ్యతరహా నీటిపారుదలకు సంబంధించిన పనులు చాలా మంచివే· అయితే పోరపాటో లేక గ్రహపాటో నాకు తెలియదు కాని ప్రభుత్వం మాత్రం వాటిని అంత శ్రద్ధ చూపలేదు· కడప జిల్లాలో చెయ్యేరు అనే ప్రాజెక్టుకు 1976లో వెంగళరావుగారు ఫౌండేషన్ స్టోన్ వేశారు· అప్పుడు 5, 6 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వుంటే ఆ ప్రాజెక్టు పూర్తిఅయ్యేది· కాని ఇప్పుడు 60 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టవలసి వస్తోంది· గతంలో మా ప్రభుత్వం గురించి నేను చెప్పడంలేదు కాని మీ ప్రభుత్వమే గతంలో రామారావుగారు వున్నప్పుడు 2 కోట్లు కేటాయిస్తే ఈ ప్రభుత్వం మాత్రం 1·2 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించింది· ఇంత తక్కువగా కేటాయించారు· ఆ 1·2 కోట్లలోనూ దాదాపుగా 80 లక్షల రూ·ల మేరకు క్షీతభత్యాలకే పోతే 1996-97 లో చెయ్యేరు ప్రాజెక్టుపై పేపు ప్రజాశీకా వ్యయం 40 లక్షల రూపాయలు మాత్రమేనని మనవిచేస్తున్నాను·

5·30 సా· ఈ మాదిరిగా ఖర్చుపెడితే మీరు ఎప్పటికి పూర్తి చేస్తారు? ఇగ్నోరంక – ఇది మంచి మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు· దాదాపు 200 ఎకరాలకు నీరు అందించే ప్రాజెక్టు· ఈ ప్రాజెక్టుకు బడ్జెటు కేటాయింపులలో రూ· 4 కోట్ల కేటాయించారు· ఇదీ కూడా పెంచవలసిన అవసరం ఎంతయినా ఉంది· ఈ మధ్య ముత్యం రెడ్డిగారు వెబుతూ చెప్పారు· నీటిపారుదల రంగంలో ఉన్న అవినీతిని గురించి చెప్పారు· నిజంగా అభ్యర్థన, ఒక్కొక్కపారి అలోచించితే దాని పర్యవసానం ఏ విధంగా ఉంటుందో ఒక చిన్న ఉదాహరణ చెబుతాను· కడప జిల్లాలో లోయర్ సర్వేల్ ప్రాజెక్టు ఉంది· దీని నుంచి రైట్ సైడ్ కెనాల్ వచ్చే మేడేరు రిజర్వాయర్‌కు నీరు అందించేందుకు 1979 నుంచి కృషి చేసే ప్రయత్నం చేస్తే 1989లో

పని మొదలుపెడితే అందులో 80 శాతం వర్క్ పూర్తి అయింది. ఇంకా 20 శాతం వర్క్ ఉంది. డాక్టర్ శివప్రసాదరావుగారితో పర్సనల్‌గా కలసి 9 నెలల క్రితం రిప్రజెంట్ చేశాను. దయచేసి ఈ కెనాల్‌కు రూ. 80 లక్షలు కేటాయించండి. దీని క్రింద దాదాపు 10 వేల ఎకరాలకు ఆయకట్ అభివృద్ధి చెందుతుందని రిక్వెస్ట్ చేశాను. కాని క్రింది అధికారుల నిర్లక్ష్యం వల్ల, అవినీతి వల్ల దానికి సంబంధించిన రివైజ్డ్ ఎస్టిమేట్స్ కాని అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కాని, టెక్నికల్ శాంక్షన్ కాని ఇంతవరకు మంత్రిగారి దగ్గరకు ఫైల్ రాలేదు. ఇది నిజంగా అధికారుల పూర్తి అసమర్థత వల్ల జరిగిందని నా అభిప్రాయం. ఇది ఏమయినా మంత్రిగారికి మీ ద్వారా విన్నవించుకుంటున్నాను. ఇంత చిన్న మొత్తం రూ. 80 లక్షలు ఖర్చుపెడితే 10 వేల ఎకరాలకు ఆయకట్టు అభివృద్ధి అవుతుంది అనుకున్నప్పుడు దయచేసి మీ దగ్గర నిధులు లేకపోతే నాబార్డ్‌కి పోస్ట్ చేయండి. దాని ద్వారా ఈ పనులు చేయించండి. మనం ఓట్ల కోసం మొక్కుబడిగా కొంత మొత్తం పెట్టి తూ తూ మంత్రంలాగా చేస్తే జరగదు. నేను చాలాసార్లు చెప్పడం జరిగింది.

పులిచింతల ప్రాజెక్టు. If you pose it to any NRI, he will take it ఎందుకంటే దానిలో ఇంటర్‌స్టేట్ డిస్‌ప్యూట్ లేదు. దానివల్ల కొన్ని లక్షల ఎకరాలకు ఆయకట్ స్థిరీకరించడమే కాకుండా అడిషనల్‌గా కూడా ఆయకట్ చేసుకోవచ్చు. దీనికి బడ్జెట్‌లో రూ. 5 కోట్లు పెట్టారు. జీతభత్యాలకే సరిపోతుంది. దాని వల్ల ఉపయోగం ఉండదు. మీ ప్రభుత్వం యొక్క జల విధానం ఏమిటి? మీరు ఏ విధంగా ఈ ప్రాజెక్టులు పూర్తి చేస్తారు? ఏదో తూ తూ మంత్రం లాగ రూ. 2, 3, 4,5 కోట్లు పెడితే ఈ ప్రాజెక్టులు పూర్తి చేయలేరు. దీనివల్ల ఉపయోగం ఉండదు. అదీ కాకుండా గాలేరు–నగరికి దాదాపు రూ. 30 కోట్లు పెట్టారు. గాలేరు – నగరి సర్‌ప్లస్ వాటర్‌తో కడుతున్నా మంచి ప్రాజెక్టు. హంద్రీనీవా ప్రాజెక్టుకు రూ. 25 కోట్లు పెట్టారు.

నేను అనుకుంటున్నాను, ఏదో మనం ఓట్ల సమయంలో ఫౌండేషన్లు వేసి పబ్లం గడుపుకునే దానికన్నా ఉన్న నీటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి, మన దగ్గర వనరులు ఏమాత్రం ఉన్నాయి? ఉన్న వనరులను ఏ విధంగా ఉపయోగించుకుంటే బాగుంటుందో ఆలోచించాలి. నేను రాజకీయంగా సూచన చేయడం లేదు. మీరు దీర్ఘంగా ఆలోచించండి. మీరు ఏ విధంగా దీనిని ఉపయోగిస్తారు? ఆలోచన చేయాలని కోరుతున్నాను. పి.బి.సి.కి రామారావుగారు రూ. 13 కోట్లు కేటాయిస్తే గత సంవత్సరం, చంద్రాబాబు నాయుడుగారు ఈ సంవత్సరం రూ. 4 కోట్లు మాత్రమే కేటాయించారు. అలాగే మొత్తం కడప జిల్లాకు అన్ని ప్రాజెక్టులకు గతంలో రూ. 38.99 లక్షలు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ. 23.20 లక్షలు కేటాయించారు. చంద్రబాబునాయుడు చెబుతున్నారు. దాదాపు రూ. 3 వేల కోట్లు టాక్సులు వేశారు. వేసిన టాక్సులను అనుగుణంగా కడప జిల్లాకు కేటాయింపులు పెంచండి. గతంలో దాదాపు రూ. 39 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ. 23 కోట్లు కేటాయించడం అన్యాయం. ఇంత విపక్షత అన్ని విషయాలలో చూపుతున్నారు కడప జిల్లాకు అన్యాయం జరుగుతోంది. చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చే దానిలో

కూడా వెస్ట్ గోదావరిలో లక్ష రూపాయలిస్తున్నారు. కర్నూలుకు లక్ష రూపాయలిస్తున్నారు కడప జిల్లాకు రూ. 50 వేలిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. దీనిని రెక్టిఫై చేయండి.

కంట్రాక్టర్స్, ఇంజనీర్స్ సక్సెస్ అన్నాము. ఇప్పటికే చాలా హెల్ దెన్. దానిని బ్రేక్ చేయండి. రియలిస్టిక్‌గా ఆలోచించండి.

An Hon'ble Member:- Politicians also.

Dr. D.L. Ravindra Reddy:- Yes, I do agree. If I am responsible, I will bow my head. నేను అనేది ఒక పాలసీ పెట్టాలి. ఇంజనీర్స్ ట్రాన్స్‌ఫర్స్ విషయంలో శాసనసభ్యులు వచ్చి మీకు స్లిప్స్ ఇచ్చి రిక్వెస్ట్ చేసేదాని కన్నా ఒక ఇంజనీర్ సర్వీస్ 30 సంవత్సరాలుంటే 10 సంవత్సరాలు ఇన్వెస్టిగేషన్‌లో, 10 సంవత్సరాలు ప్రాజెక్టులో, 10 సంవత్సరాలు రెగ్యులర్ సబ్ డివిజన్‌లో పెట్టండి. అలా కాకుండా ఎవరికి పలుకుబడి ఉంటే వారు రెగ్యులర్‌లో ఉంటారు. పనులు లేకుండా బిల్స్ వేసుకుంటూ, డబ్బులు తింటూ, రాజకీయ నాయకులను మేపుతూ ఉంటాడు. మంచి ఇంజనీర్‌కి, బాగా పని చేసేవారికి మంచి పోస్టింగ్ కాదు. ఎప్పుడూ ఇన్వెస్టిగేషన్‌లో ఉంటాడు. మీరు దీనిలో సర్వీస్ కండిషన్స్ పెట్టండి. ఒక్క ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అని కాదు, పోలీసు డిపార్ట్‌మెంటు కూడా ఉదయం విద్యాసాగరరావుగారు చెప్పారు. పనికి రాని వారు సి.బి.సి.ఐ.డి.లో ఉంటారు. పనికి రాని వారు ఇక్కడ ఇన్వెస్టిగేషన్‌లో ఉంటారు. ఇంజనీర్స్ సర్వీసెస్ స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేస్తే మీ మీద ప్రెజర్ తగ్గుతుంది. క్వాలిటీ ఆఫ్ వర్క్ బాగుంటుంది. మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పవర్ గురించి వారు ఇచ్చిన వివరణలో ఉత్పత్తికి పంపిణీకి పెద్ద వ్యత్యాసం లేదు. వారిచ్చిన పత్రం ప్రకారం 6134 మెగావాట్స్ పవర్ ఉత్పత్తి జరుగుతోంది. కన్జంప్షన్ వచ్చి 101. మిలియన్ యూనిట్స్ ఉందే అన్నప్పుడు యాక్యువల్ వ్యత్యాసం లేదు. మరి ఈ యొక్క ఉత్పత్తి అయిన విద్యుత్తు ఎక్కడికి వెడుతోంది? దీనికి నేను డెఫినిట్‌గా చెబుతాను. సిగ్గుపడను. మా జిల్లాలో చాలా పవర్ పిల్ఫరేజ్ ఉంది. అలాగే నాకు తెలిసి వరంగల్, నల్గొండ జిల్లాలో పవర్ పిల్ఫరేజ్ ఉంది. ఈ మధ్యకాలంలో ఒక పిలేశరి ఒక రాజకీయ నాయకుని అడుగుతూ హైదరాబాదులో ఎందుకండీ రైతులకు ఇక్కడ స్పందన లేదు ఈప్స్, వెస్ట్ గోదావరి, కృష్ణా జిల్లాలలో స్పందన ఉంది, రాయలసీమ, తెలంగాణాలలో స్పందన లేదు అంటే రాయలసీమ, తెలంగాణాలలో డబ్బు కడితే కదా స్పందన ఉండడానికి అని ఒ రాజకీయ నాయకుడు జవాబు ఇచ్చారు. ఏది ఏమయినా పవర్ పిల్ఫరేజ్ కంట్రోల్ చేయవలసిన అవసరం ప్రభుత్వం మీద ఉంది. ఇది తేడా లేనప్పుడు ఈ ఉత్పత్తి అయిన పవర్ ఎక్కడికి వెళుతోంది? దయచేసి వివరణ ఇవ్వాలి.

విద్యుచ్ఛక్తి బోర్డులో అసలు డబ్బు లేదని, ఇబ్బందులు ఉన్నప్పుడు రిట్నర్ అయిన అధికారులను రీ ఎంప్లాయిమెంట్ చేయడం ఎందుకు? ముఖ్యమంత్రిగారు పదే పదే వెబుతూ

వచ్చారు. పదవీ ప్రమాణ స్వీకారం చేసిన తరువాత రిట్నైర్ అయిన వారికి కాని, అడ్వయిజర్స్‌ని కాని ఎవరినీ తీసుకోను అన్నారు. దానికి విరుద్ధంగా ఈ పునర్నియామకాలు జరుగుతున్నాయి. దీనిని సమీక్షించి అడిషనల్ ఎక్స్‌పెండిచర్ తొలగిస్తే బాగుంటుంది. ఉన్న విద్యుచ్ఛక్తిని నేను గతంలో కూడా చెప్పడం జరిగింది. ఈ విధంగా సబ్ ట్రాన్స్‌మిషన్ సిస్టం ఇంప్రూవ్ చేసి రైతుకు అందించాలి. మంత్రిగారు వివరణ పత్రంలో 30 వేల కనెక్షన్లు ఇస్తామని చెప్పారు. కాని బోర్డు నుంచి - నేను ఆ సర్క్యులర్ చూశాను. ఈ సంవత్సరం ఒక్క కనెక్షన్ కూడా ఇచ్చే ప్రసక్తి లేదని అన్నారు. క్వయిట్ కాంట్రడిక్టరీ. స్టేట్‌మెంట్ ఒక విధంగా, బోర్డ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఒక విధంగా ఉన్నాయి. క్లారిఫై చేయాలని కోరుతున్నాను. అమ్మ పెట్టదు, అడుక్కు తినా నివ్వదు అని ఒక సామెత ఉంది. మీరు ట్రాన్స్ ఫార్మర్స్ ఇవ్వరు. అడిషనల్‌గా ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వకపోవడం వల్ల రైతులకు ఓవర్ లోడ్ అయిపోయి కాలిపోతున్నాయి. మీరు రిపేర్స్ చేయాలి. గతంలో ఒ.వై.టి. స్కీమ్ ఉండేది. ఆ స్కీమ్‌ను ఇప్పుడు రద్దు చేయడం చాలా తప్పు. ఒ.వై.టి.ని మళ్లీ పునరుద్ధరించండి. ఏది ఏమయినా చంద్రబాబునాయుడుగారి ఆధ్వర్యంలో - ఎందుకంటే వారు పదే పదే ఇదే హౌస్‌లో చెబుతూ వచ్చారు. మై గవర్నమెంట్ ఈజ్ ట్రాన్స్‌పరెంట్ అన్నారు. క్లియర్ కట్‌గా ఉంటుందన్నారు. ఈ టెండర్స్ సిండికేట్స్‌ని కాని, కాంట్రాక్టర్స్‌ని కాని ఒప్పుకోను షెడ్యూల్ ఆఫ్ రేట్స్ ఎక్సెస్‌గా ఒక దిన్న కంట్రాక్ట్ ఇచ్చిన ఒప్పుకోనన్నారు. కాని దానికి భిన్నంగా, విరుద్ధంగా ఈనాడు వారికి తెలియకపోవచ్చు కానీ కమీషనరేట్ ఆఫ్ టెండర్స్ రాకుండా 30, 40 శాతం ఎక్సెస్ మా రాయలసీమ జిల్లాలో ముఠా నాయకులు టెండర్స్ వేసుకుంటున్నారు. అమ్ముకుంటున్నారు. డబ్బు సంపాదించుకుంటున్నారు. ముఖ్య మంత్రిగారికి తెలుసో తెలియదో కాని కమీషనరేట్ ఆఫ్ టెండర్స్‌కి హైదరాబాదుకి వచ్చినప్పుడు 40, 50 శాతం ఎక్సెస్ ఇచ్చి పంపిస్తున్నారు. మీ పాత్ర ఉన్నదో లేదో నాకు తెలియదు. మీరు చెప్పే మాటలకు చేతలకు పొంతన లేదని ముఖ్యమంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. 4, 5 సార్లు ఈ హౌస్‌లో పదే పదే చెప్పడం జరిగింది. గతంలో రామారావుగారు తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదే పద్ధతిలో చెప్పేవారు. మీరు దయచేసి ఒక ఆఫీసర్‌ని పెట్టి మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సంవత్సరంలో షెడ్యూల్ ఆఫ్ రేట్స్ కన్నా ఎక్కువ కోట్ చేసిన టెండర్స్ ఎన్ని యాక్సెప్ట్ చేశారో వెరిఫై చేస్తే మీకే నిజానిజాలు తెలుస్తాయి. ఈ శాసనసభలో 1978 నుంచి మొత్తం మైనర్ ఇరిగేషన్ ఎంత ఆయకట్ డెవలప్ అయింది, ఏ విధంగా కంట్రోల్ చేశారని అడిగినా అది అరణ్య రోదనే అవుతోంది కాని సరయిన జవాబు రావడం లేదు. నేను అడుగుతున్నాను. you are not having clearcut policy as to whether to privatise major projects or to entrust the distribution of water to private parties. ఇది మీరు క్లియర్‌గా చెప్పండి. రైతులకు మేలు చేయండి. 1701 కోట్ల ప్రణాళిక, ప్రణాళికేతర మొత్తం వ్యయాన్ని రాజకీయ నాయకులు, ఉద్యోగస్తులు పంచుకోవడం అన్యాయం. క్లియర్‌గా మీ ప్రభుత్వ ట్రాన్స్‌పరన్సీ చాలెంజ్, తెలియజేయాలని కోరుకుంటున్నాను. ఈ అవకాశం ఇచ్చినందులకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

6·00 సా· | శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్రంలో రెండు జీవనదులు ఉన్నాయి· 1· గోదావరి 2· కృష్ణా· ఈ రెండు జీవనదులపైన మన యొక్క వ్యవసాయ రంగం అభివృద్ధి, 7 కోట్ల ప్రజల యొక్క జీవితాలు ఆధారపడి ఉన్నాయి· కాబట్టి ఈ యొక్క జీవనదులను సక్రమంగా ఉపయోగించుకోవాలని మన రాష్ట్రాభివృద్ధికి ప్రధానమైన పాత్ర వహిస్తుందని నేను ప్రత్యేకంగా మీ ద్వారా మనవిచేస్తున్నాను·

శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు తెలంగాణాలో అతి ప్రాముఖ్యత గల ప్రాజెక్టు· ఇది ఎక్కడయితే కరువు కాటకాలతో దశాబ్దాల నుంచి బాధపడుతున్నారో ఇటు కరీంనగర్ కాని, ఆదిలాబాదు కాని వరంగల్ కాని నిజామాబాదు కాని తరువాత ఖమ్మం కాని నల్గొండ కాని ఈ యొక్క జిల్లాలకు నీరు ఇచ్చే ప్రాజెక్టు కాని దురదృష్టవశాత్తు ఈ ప్రాజెక్టు పూర్తి కావడం లేదు· ఈ ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించడం లేదు· దీనిని ఒక ఉద్యమంగా ముందుకు తీసుకుపోవడం లేదు· అందుకని ఈ ప్రాజెక్టు వల్ల లాభం అవుతుందని ఆ ప్రజలు ఆశించారు· కాని ఆశ నిరాశ అవుతుంది· ఈసారి రెండవ దశకు ఈ ప్రాజెక్టుకు రూ· 25 కోట్లు మాత్రమే కేటాయించారు· మీరు గమనించవలసిన అవసరం ఉంది· కాలువలను త్రవ్వి ఇతర ప్రాంతాలకు తీసుకుపోవడం, స్థిరీకరణ చేయడం, నిర్మాణం చేయడం ఇదంతా రూ· 25 కోట్లతో అయ్యే కార్యక్రమం కాదు· దీనికి రూ· 928 కోట్లు కావాలి· ఈ కార్యక్రమానికి రూ· 25 కోట్లు మాత్రమే పెట్టారు· ఎక్కడ సరిపోతుంది? ఏ విధంగా సరిపోతుంది? కార్యక్రమానికి, పిలుపుకు ఎంత అంతరాయం కలిగిందో అర్థం చేసుకోవాలి· శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం చాలా ఆశ్చర్యకరంగా ఉంది· 8 ఎత్తిపోతల పథకాలున్నాయి· దీని ద్వారా లక్షలాది ఎకరాలు సేద్యం అవుతుంది· కాని నిజామాబాదుకు రూ· 9·50 కోట్లు మాత్రమే కేటాయించారు· అదిలాబాదుకు దాదాపు రూ·55 లక్షలు మాత్రమే కేటాయించారు· ఈ ఎత్తిపోతల పథకం ఎప్పుడు ప్రారంభమవుతాయి? ఎప్పుడు చేస్తారు? మళ్లీ శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు నుంచి నీరు అందివ్వడానికి మీరు 242 లక్షల రూపాయలు అడుగుతున్నారు· వారి దగ్గర డబ్బు లేదు· ఆ డబ్బు ఇస్తేనే ప్రారంభం చేస్తామంటున్నారు· వారి దగ్గర డబ్బు లేదు, మీకు ఏ విధంగా ఇస్తారో మంత్రిగారు అవగాహన చేసుకోవాలి· శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు వరద ప్రవాహం· 30·6·93 నాడు మాజీ ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు· ఈ శంకుస్థాపన నామమాత్రంగా ఉంది· పోయిన సారి రూ· 10 కోట్లు ఎలాట్ చేశారు· ఖర్చయిందో, లేదో తెలియదు· ఈసారి ఎన్ని కోట్లు ప్రొపోజ్ చేశారో మాకు తెలియడం లేదు· బడ్జెట్ పదివి మాస్తున్నా మాకు ఎక్కడ ఆ లభ్యం కావడం లేదు· ఫిగర్స్ కూడా తెలియడం లేదు· ఇది పూర్తి కావాలంటే రూ· 1334 కోట్లు కావాలి· ఏ విధంగా విరుపిస్తారో మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది· ఇది వరద ప్రవాహం· చెరువులు నింపుకోవచ్చు· వరదలు వచ్చినప్పుడు అన్ని చెరువులు నింపుకుని లక్షల ఎకరాలు సేద్యం చేసుకునే అవకాశం ఉంటుంది· మాకు దీని క్రింద ఎంత డబ్బు కేటాయించారో తెలియడం లేదు· కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలకు ఉపయోగపడతాయి· కాబట్టి దీని గురించి ఒక్క పైసా ఖర్చు చెయ్యమని బడ్జెటు పదివిలో తెలియడం లేదు· మంత్రిగారు వివరణ ఇవ్వాలని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను·

ఈనాడు శ్రీశైలం ఎడమ కాలువ పరిస్థితి ఏమిటి? సాగునీటి ప్రాజెక్టు అనే కొత్త ప్రాజెక్ట్ క్రింద మీరు చేస్తూ, ఈ ప్రాజెక్టు వరల్డ్ బ్యాంక్ నుంచి శ్రీశైలం కుడి గట్టు కాలువకు రూ. 45 కోట్లు కేటాయించారు. శ్రీశైలం కుడి కాలువ, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండూ ఉమ్మడి ప్రాజెక్టులు. దానిని చూస్తే ఇప్పుడు ప్రపంచ బ్యాంక్ నుంచి రూ.353 కోట్లు తీసుకున్నారు. ఖర్చు అయిందా? కానీ ఇప్పుడు డబ్బు లేదు.

6.10 కాలువ త్రవ్వడానికి వీలులేదు. ఎక్కడి నుండి డబ్బులు తెస్తారు అంటే మేము స్ప్ ప్రపంచ బ్యాంక్‌కు అప్లయ్ చేస్తున్నాము. రూ. 14 వందల 27 కోట్లు ప్రపంచ బ్యాంక్‌ను కోరుతున్నాము, వారు ఇస్తే కాలువలు త్రవ్వుతాము, ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని స్పష్టంగా బడ్జెట్‌లో చెప్పారు. అందుచేత మరి ప్రపంచ బ్యాంక్ నుంచి ఎప్పుడు డబ్బులు వస్తాయి? కాలువ ఎప్పుడు త్రవ్వుతారు? ఆ కార్యక్రమం ఎప్పుడు నిర్వహిస్తారు? శ్రీశైలం డ్యామ్ కాలువ చాలా ప్రధానమైనది. గత సంవత్సరం రూ.100 కోట్లు పెట్టారు. ఈసారి రూ. 50 కోట్లకు తగ్గించారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– రూ. 10 కోట్లే ఖర్చు పెట్టారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– రూ. 10 కోట్లే ఖర్చు చేశారని రాఘవరెడ్డిగారు చెబుతున్నారు. మరి మిగతా రూ. 90 కోట్లు ఏమి అయ్యాయో అర్థం కావడం లేదు. ఇప్పుడు రూ. 50 కోట్లు పెట్టారు. నల్గొండ జిల్లా అనావృష్టితో బాధపడుతున్న జిల్లా. అక్కడి నీటిలో ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువగా వున్నందువలన గ్రామాలకు గ్రామాలు 212 గ్రామాలలోని ప్రజలు బాధపడుతున్నారు. నల్గొండ జిల్లాకు నీరు ఇస్తాము అంటున్నారు కానీ బడ్జెట్‌లో పెట్టింది మాత్రం 50 కోట్లే. శ్రీశైలం రిజర్వాయర్ నారంగం. ద్వారా నీరు రావాలి. ఇది ఎప్పుడు పూర్తి అయి నీరు ఇస్తారు? ఎత్తిపోతల పథకం పరిస్థితి కూడా ఇలాగే వున్నది. ఇక తుంగభద్రా ప్రాజెక్టు గురించి మాస్తే ఎగువకాలువ నుంచి అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు 89-618 హెక్టార్లకు నీరు ఇస్తాము అంటున్నారు. డబ్బు మాత్రం రూ. 10 కోట్లు పెట్టారు. రూ. 10 కోట్లతో 89,618 హెక్టార్లకు ఎలా నీరు అందించగలరనేది ఒక్కసారి గమనించాలి. అనంతపురం కరువు కాటకాలతో బాధపడుతున్న జిల్లా. అక్కడ సున్నంతో కట్టిన చెరువులు వున్నాయి. అవి ఒక్కసారి నిండితే సుమారుగా మూడు సంవత్సరాల వరకు నీరు నిల్వ వుండే చెరువులు. రిపేర్ కూడా చేసే వున్నాయి. ఆ చెరువులను నింపే దానికి సమాంతర కాలువ త్రవ్వుతున్నారు. మరి అది సాధ్యం అవుతుందా? దానికి నామమాత్రంగా ఒక్క పైసా కూడా పెట్టలేదు. మరి ఏ విధంగా చేస్తారో అర్థం కావడం లేదు. కాలువ 200 కిలోమీటర్ల దూరం వున్నది. ఆ కాలువ త్రవ్విన తరువాత వరద నీటిని వదిలినట్లయితే అనంతపురం జిల్లానే గాకుండా ఇతర జిల్లాలు కూడా సశ్యశ్యామలంగా రూపొందే అవకాశం వుంటుంది. ఇది గమనించాలని కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా అత్యధికంగా అనావృష్టికి గురియ్యే జిల్లా. ఇక్కడి నుంచి వ్యవసాయ కార్మికులు, రైతులు చాలా మంది వలసపోకుండా వుంటారు. విద్యుదుత్పత్తి,

జూరాల ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించినది· దీనికి రూ· 25 కోట్లు పెట్టారు· మొన్ననే మన ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళ్లి ఆ ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేసి 17,800 హెక్టార్లకు నీరు వదిలారు· కానీ ఇంకా 24,700 హెక్టార్లకు నీరు యివ్వవలసి వున్నది· కానీ రూ· 25 కోట్లే పెట్టారు· మరి ఎక్కడి నుంచి నీరు ఇస్తారు? రెండు వేల సంవత్సరాల నాటికి ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకోవాలి· ఈ పరిస్థితులలో మరి ప్రభుత్వం ఏ విధంగా చేస్తుందనేది స్పష్టంగా చెప్పాలి· తెలుగుగంగ ప్రాజెక్టుకు రూ·100 కోట్లు పెట్టారు· అది రెండు వేల సంవత్సరాల నాటికి పూర్తి కావాలనేది అందరం ఒప్పుకొంటున్నాము· మద్రాసుకు 15 టి·ఎం·సి·ల నీరు ఇవ్వాలి· కర్నూల్ జిల్లాలోని 43,707 హెక్టార్లకు నీరు ఇవ్వాలి· కడప జిల్లాలోని 62,504 హెక్టార్లకు నీరు ఇవ్వాలి· చిత్తూరు జిల్లాలోని 18,616 హెక్టార్లకు నీరు యివ్వాలి· నెల్లూరు జిల్లాలోని 1,02,792 హెక్టార్లకు నీరు ఇవ్వాలి· ఇంత భారమైన ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారు? ఏ విధంగా నిర్వహిస్తారు? మద్రాసు గవర్నమెంట్ కూడా మనకు కొంత డబ్బు ఇస్తున్నది· ఆ డబ్బు ఖర్చు పెట్టుకోవాలి· మనం కూడా కేటాయించవలసి వుంటుంది· ఒక హోమశిల ప్రాజెక్టు ఎప్పుడో నిర్మాణం జరిగింది· ఇప్పటికి ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే వున్నది· దానిలో 78 టీఎంసిల నీటికి గేట్స్ పెంచాలని అంటున్నారు· ప్రభుత్వం కేటాయించినది మాత్రం రూ· 8 కోట్లే· ఈ ప్రాజెక్టు క్రింద 1,33,600 హెక్టార్లు సాగు కావాలి· మరి ఎలా సాధ్యం అవుతుందనేది అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది· శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు వున్నది· శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం· వంశధార ప్రాజెక్టు రెండవ దశకు రూ· 5 కోట్లు పెట్టారు· శ్రీకాకుళం జిల్లాలోని 43,414 హెక్టార్లకు నీరు ఇస్తాము అంటున్నారు· ఎప్పుడో రూ· 5 కోట్లు ఖర్చు పెడితే మరి 43,414 హెక్టార్లకు నీరు ఇవ్వగలుగుతారా? వంశధార ప్రాజెక్టు మొదటి దశకు రూ· 6 కోట్ల 50 లక్షలు కేటాయించారు· రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇప్పటికీ కలువ లేదు· బేధాభిప్రాయాలతోనే ఆ ప్రాజెక్టు పోతున్నది· పనుష్య పరిష్కారం కావడం లేదు· ఇప్పటికీ కేంద్ర జల సంఘం అనుమతి లభించడం లేదు· ఆ ప్రాజెక్టు పరిస్థితి ఈ విధంగా వున్నది· ఇక గాలేరు నుజల స్రవంతి ప్రాజెక్టుకు రూ·30 కోట్లు కేటాయించారు· ఈ ప్రాజెక్టు అంచనా రూ· 14 వందల 25 కోట్లు· ప్రభుత్వం వీమో రూ· 30 కోట్లే కేటాయించారు· ఇది జీతాలకే ఇస్తారా, లేక వాస్తవాత్మంగా అంచనాలు తయారు చేయడానికేనా? దీనికి కేంద్ర జల సంఘం అనుమతి లభించలేదు· ఇది రాయలసీమకు ప్రధానమైన ప్రాజెక్టు· కడప, చిత్తూరు, నెల్లూరు కరువు ప్రాంతాలకు నీరు ఇచ్చే ప్రాజెక్టు· ఈ ప్రాజెక్టు గురించి ఎందుకు ఇంత పీన్న మాష మాస్తున్నారో అర్థం కావడం లేదు· ఇక పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు· దీనికి 10 లక్షలు కేటాయించారు· ఈ రూ· 10 లక్షలు ఎందుకు కేటాయించవలసి వచ్చింది? ఇన్వెస్టిగేషన్‌కా, లేకపోతే ఇంజనీర్లను కూర్చోబెట్టి కీతం ఇవ్వడానికా? ఈ ప్రాజెక్టు అంచనా ఎప్పుడో 1989-90వ సంవత్సరంలోనే రూ· 3 వేల 30 కోట్లు· ఇప్పుడు ఇంకొక రూ· 4 వేల కోట్లకు అంచనా వెడుతుంది· ఇది మధ్యప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాలతో సంప్రదింపులు జరగాలి· అందరు ముఖ్యమంత్రులు కలుస్తున్నారు కానీ పరిష్కారం

500 మె.వా. విద్యుచ్ఛక్తి చౌర్యం అవుతున్నది. దీన్ని మీరు ఎట్లా ఆపగలుగుతారో అర్థం కావడం లేదు. సిన్న రాజేశ్వరరావుగారు పారిశ్రామిక వేత్తలు 20 కోట్ల విద్యుచ్ఛక్తిని చౌర్యం చేస్తున్నారని చెప్పారు. దాని గురించి ఏమి చర్య తీసుకుంటున్నారు? గ్రామీణ ప్రాంతాలలో యీ చౌర్యం ఎంత చేస్తున్నారు. దీన్ని అరికట్టవలసి వున్నది. ఈ మధ్యలో హెచ్‌పికి రెండు వేల రూపాయలు కడితేనే కనెక్షన్ ఇస్తామంటున్నారు. పేదవారు మూడు హెచ్‌పిలు పెట్టుకునేవారు రూ. 6000 కడితేనే కనెక్షన్ ఇస్తామంటున్నారు. సాధ్యమవుతుందా? మీరు కనెక్షన్ ఇవ్వమని స్పష్టంగా చెప్పండి? ప్రజలకు చెప్పండి? పారిశ్రామికవేత్తలకు చెప్పండి? పేదవారు ఆరు వేలు కట్టగలుగుతారా? యీ విధంగా కార్యక్రమం వుంది. 10 – 15 హెచ్‌పిలు పెట్టుకునే ధనవంతులుంటారు. వారిపై అదనంగా వేయండి? మాకు సమస్య లేదు. 3 – 5 హెచ్‌పి పెట్టుకునే వారికి రూ. 500 పెట్టండి పేదవారు బ్రతుకగలుగుతారు. అలాగాకుండా మీరు అందరికీ సమానం చేశారు. ఇది చాలా విచిత్రంగా వున్నది. ఈ విధానాన్ని మార్పు చేయవలసిన అవసరం వున్నది. పేదవారికి కాస్త తగ్గించండి? కంప్లీటెడ్ అండ్ అన్ గోయింగు స్కీమ్స్‌కు 448 లక్షలు మాత్రం పెట్టారు. విద్యుచ్ఛక్తి స్కీమ్స్‌కు రూ. 372 లక్షలు పెట్టారు. జనరేషన్ స్కీమ్స్‌కు, రెనోవేషన్‌కు, మాడర్నయిజేషన్‌కు ఒక కోటి మాత్రం పెట్టారు. ట్రాన్స్‌మీషన్‌కు రూ. 450 లక్షలు పెట్టారు. డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌కు రూ. 7 వేల 500 లక్షలు మాత్రం పెట్టారు. రూరల్ ఎలక్ట్రిఫికేషన్‌కు వెయ్యి లక్షలు పెట్టారు. సర్వే అండ్ ఇన్వెస్టిగేషన్‌కు రూ. 116 లక్షలు పెట్టారు. యీ కార్యక్రమం ఎట్లా జరుగుతుంది? ఏ విధంగా వ్యవసాయరంగం, పారిశ్రామిక రంగం అభివృద్ధి అవుతుంది? తమరు గమనించే బాధ్యత వున్నది. దీనికి అదనంగా కేటాయించవలసి వున్నది. మీరు ప్రైవేటైజేషన్ తప్ప ఇంకో మార్గం లేదంటున్నారు. మేము భరించే పరిస్థితుల్లో లేమని నామమాత్రంగా యీ విధంగా పెట్టడం జరిగింది. కాబట్టి ప్రత్యేకంగా మీరు ఆలోచించవలసిన అవసరం వున్నది. బృహత్తరమైన మార్పులు తీసుకురావలసి వుంది. డబ్బులు లేవు. డబ్బులు లేవు అంటున్నారు. తప్పక చేయాలని చిత్తశుద్ధి వున్నట్టయితే మీకు కొన్ని విషయాలు చెపుతాను. ఈనాడు కార్పొరేషన్లు దివాళా తీస్తున్నాయి. కోట్లాది రూపాయలు నష్టపోతున్నాము. ఇంకా ఎందుకు నడిపిస్తున్నారు? తీసివేయాలని మనవి చేస్తున్నాను. దాని ద్వారా మనకు కోట్లాది రూపాయలు మిగిలే అవకాశం వుంది. అవసరం వుంటే, అందరం కలిసి ఎలాంటి విభేదాలు లేకుండా ప్రపంచ యాత్ర చేద్దాము. లక్షలాది, కోట్లాది రూపాయలు సంపాయించుకునే అవకాశం వున్నది. యాత్రలో అక్కడ వున్న ప్రభుత్వాలతో మాట్లాడి కోట్లాది రూపాయలు మనం తీసుకొచ్చి అభివృద్ధి చేసుకునే అవకాశం వున్నది. యీ అవకాశం వాళ్ళు యిచ్చి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య (ఆలూరు):– అధ్యక్షా, ఇరిగేషన్ సమస్య మీద క్లుప్తంగా మా జిల్లాలో ఏ రకంగా పనిచేస్తున్నది ప్రధానంగా నేను చెప్పదలచుకున్నాను. పెన్నా డెల్టా క్రింద మూడు లక్షల ఎకరాలు సాగు అవుతున్నది. సంఘం ఆనకట్ట, పెండ్లిరు ఆనకట్ట, కమిగిరి రిజర్వాయరు, కావలి కాలువ, కనిహూర్ కాలువ వీటిని కలుపుతూ నోమశిం ప్రాజెక్టు కట్టారు. దాని తరువాత తెలుగుగంగ ప్రాజెక్టులో కలిపారు. నోమశిల ప్రాజెక్టు క్రింద

నార్త్ ఫీడర్, సౌత్ ఫీడర్ కాలువలు త్రవ్వారు· యీ సోమశిల ప్రాజెక్టు వచ్చిన తరువాత పెన్నా డెల్టా క్రింద వుండే సంఘం ఆనకట్ట తరువాత కనిగిరి రిజర్వాయరు, నెల్లూరు ఆనకట్ట వల్ల 3 లక్షలు ఎకరాలకు నీరు వదిలిపెడతారు· ఏ రకంగా రావాలి? పంటలు ఏ రకంగా పండించుకోవాలి? అనేదానికి కూడా ఒక పద్ధతి లేకుండా పోయింది· వున్న హక్కులు పోయాయని మనవిచేస్తున్నాను· నెల్లూరు జిల్లాలో అన్ని కాలువలకు జూలై 5వ తేదీన నీరు వదిలిపెడతారు· మేము నార్లు పోసుకుని, ఆగష్టు 15 నుంచి సెప్టెంబరు 15 లోపల నాట్లు వేసుకునేవారము· కానీ యీ సంవత్సరం సోమశిలలో 30 టిఎంసిలు నీరు వున్నది· పెన్నా డెల్టాకు మాత్రం సెప్టెంబరు 1వ తేదీ వరకు నీరు వదలాలని అధికారుల చుట్టూ తిరిగాము; కలెక్టరు చుట్టూ తిరిగాము· ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము· కాని నీరు వదిలే పరిస్థితి లేదు· సీజన్ వెనుకబడి పోయింది· అది ఏమిటంటే, సోమశిల కంటె కండలేరులో 15 టిఎంసిలు నింపాలని చెప్పారు· 15 టిఎంసిల నీరు నదిలో వున్నది· అంతకంటే నీలువ చేసే అవకాశం లేదు· వచ్చిన వెంటనే నేరుగా సముద్రానికి వదిలి పెడుతున్నారు· సోమశిల నుంచి కండలేరుకు పోయే కాలువకు 3500 క్యూసెక్కుల నీరు వచ్చేది· 15 కే·మీ· వుండె, కాలువలో వెయ్యి కుంటల క్యూసెక్కులు నీరు కండలేరుకు చేరడంలేదు· మధ్యలో సీపేజ్ అవుతా వున్నది· చాలా సబ్‌స్టాండర్డు వర్కును చేశారు· 15 టిఎంసిల నీరు సోమశిల నుంచి కండలేరుకు తీసుకుపోవాలంటే, కనీసం నెల రోజులు పడుతుంది· మా పెన్నా డెల్టాకు మాత్రం యీ సంవత్సరం డిపార్టుమెంటు వారు చాలా నష్టం కల్పించారు· నేను కోరేది ఏమిటంటే, 1985 నుంచి మేము అందోళన చేస్తున్నాము; పెన్నా డెల్టా కోసం సోమశిలను కట్టారు· యీ సోమశిల కట్టిన దృష్ట్యా పెన్నా డెల్టాలో వున్న నీటిని కొత్త జీవోను యిస్యూ చేసి నీటిని ఏ విధంగా పంపకం చేయాలనే దానికి స్పష్టమైన పంటల పద్ధతి కండిషన్‌లతో, ఖచ్చితంగా రైతులకు నీరు విడుదల చేయవలసిన అవసరం వున్నది· అధికారులు, కలక్టరు, ఇంజనీరింగు అధికారులు చుట్టూ ఎందుకు ప్రతి సంవత్సరం తిరగాలి? ఆ విధంగా కాకుండా ఒక జీవో ఇస్యూ చేసి దాని ప్రకారం నీరు విడుదల చేసే పరిస్థితి వున్నది· దీనిని మంత్రిగారు, ప్రభుత్వం పరిశీలించాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను· రెండవ విషయం – పెన్నా డెల్టాలో కాలువల్లో నీరు పారడం లేదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను· మంత్రిగారికి గత సంవత్సరం నుంచి ఒత్తిడి వస్తున్నది·; పెన్నా డెల్టాలో నీరు ఎంత వున్నది; సోమశిలలో నీరు వున్నది; మాకు నీరు యిచ్చారు కాని,, కనిగిరి రిజర్వాయరులో వుండే జగదత్త ఛానెల్ కాని, సప్పయి చానెల్ గాని ఇతర కాలువలలో సరిగానీరు పారడం లేనందున సుమారు 10 వేల ఎకరాలు ఎండిపోయింది· బొంగు పోయింది· యీ కాలువ పూడిక తీయాలని కోరుమన్నాను· నా సియోజకవర్గంలో 5 వేల ఎకరాలు గత సంవత్సరంలో బొంగు పోయింది· ఆ కాలువలు త్రవ్వడానికి నేను అనేకసార్లు విజ్ఞప్తి చేశాను· ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు వచ్చినప్పుడు అర్జీలు ఇచ్చారు· అట్లాగే ఇరిగేషన్ శాఖమంత్రికి అర్జీలు ఇచ్చాము; ఇరిగేషన్ డిపార్టుమెంటుకు యిచ్చాము· కాని, ఇంతవరకు వాటిని సరిచేసేదానికి తగిన చర్యలు తీసుకోలేదు· శాంక్షన్ చేయలేదు; నిధులు

6·30 సా·

కేటాయించలేదు· అధ్యక్షా, ఎంతో బాధాకరమైన పరిస్థితి అంటే, మూడు సంవత్సరాలు, నాలుగు సంవత్సరాలు నుంచి ఇంతవరకు కాలువల ద్వారా చెరువులు, కుంటలు నెల్లూరు జిల్లాలో నిండలేదని నేను మీ దృష్టికి తెస్తున్నాను· దాదాపు 300 చెరువులకు కుంటలకు గండ్లు పడ్డాయి· రైతులు కుంటల మీద ఆధారపడి వ్యవసాయం చేసుకునే పరిస్థితి వున్నది· చేసిన పనులకు మూడు సంవత్సరాల నుంచి బిల్లులు పే చేయడం లేదు· మనం చేసిన పనులకు బిల్లులు రావనే ఉద్దేశ్యంతో పనులు చేయడానికి ముందుకు రావడం లేదు· యిది మా జిల్లాలో వున్న పరిస్థితి· ఇంకో విషయం నేను విజ్ఞప్తి చేస్తున్నాను· కావలి కాలువ మూడు అడుగుల లోతు పూడిపోయింది· సాగు నీరు లేక సగం పంటలు ఎండిపోయాయి· 600 క్యూసెక్కుల నీరు పారవలసిన చోట కనీసం 300 క్యూసెక్కుల నీరు కూడా పారలేదు· పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను· నీరు పారించాలని కోరాము· మూడు అడుగులకు ఒక అడుగు పెంచి యిచ్చారు· పర్మిషన్ ఇచ్చారు· ఆ పర్మిషన్ కూడా జూలై ఆఖరులో యిచ్చారు· వర్షాలు వచ్చాయి· యీ సంవత్సరం కూడా పని సరిగా జరగలేదు· మంచి ఎండాకాలంలో నీరు పారనప్పుడు, సకాలంలో చేయనందున, జాప్యం చేయడం వల్ల యిబ్బంది తీర్చలేని పరిస్థితి ఏర్పడింది అని చెపుతున్నాను· అలాగే ఒక ఉదాహరణ: జగదత్త వెలివెల్ ఛానెల్ గురించి సుమారు 13 వేల ఎకరాలు పారుదలలో వున్నది· గత సంవత్సరం 95లో వచ్చిన వరదలకు 16 కుంటలు పాడయ్యాయి· 16 కుంటలు రెన్ బ్యాంచి మీద వున్నాయి· వాటిని పూర్తిగా పూడ్చాలి; న్యాయం చేయాలి· రిపేరు చేయాలి· నేను పదే పదే అధికారుల దృష్టికి తేసుకురావడం జరిగినప్పటికీ ఈనాటి వరకు కూడా ఆ కాలువ బాగుపడ లేదు· ఆ కాలువ నిండనందున గత సంవత్సరం సుమారు 1500 ఎకరాలు బొంగుపోయింది అన్నీ ఎండిపోయాయని కూడా మీ దృష్టికి తెస్తున్నాను· నేను మీకు విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, నెల్లూరు జిల్లాలో పెన్నా డెల్టా క్రింద వుండె అస్తవ్యస్త పరిస్థితిని తొలగించడానికి భారీ, మధ్యతరహా, మైనర్ ఇరిగేషన్ శాఖామాత్యులు ఒకసారి ప్రత్యేక దృష్టిని సారించవలసిందిగా విజప్తి చేస్తున్నాను· మైనర్ ఇరిగేషన్ చెరువుల సంఖ్య పిడబ్ల్యుడికి చెందినవి, ఇరిగేషన్ డిపార్టుమెంటుకు చెందినవి 600 వున్నాయి· పంచాయతీరాజ్ క్రింద 600 వున్నాయి· యీ 1200 చెరువుల క్రింద 4 లక్షల ఎకరాలు వర్షాధారంతో పారాలి· కాని, పంచాయతీరాజ్ చెరువులకు, ఇరిగేషన్ శాఖ చెరువులకు మధ్య సమన్వయం లేదు· ఒక్కొక్కసారి పంచాయతీరాజ్ చెరువులు తెగి, పిడబ్ల్యుడి చెరువుల మీద పడితే అవి తెగి, దాని క్రింద వున్న చెరువుల మీద పడి తెగిపోయి ఒకేసారి వరదలాగా వచ్చి 300, 400 చెరువులు తెగిపోతున్నాయి· పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాము· చెరువులన్నింటిని ఒకేసారి తేసుకుని రావాలని, ఒక పథకం ప్రకారం చెరువులు తెగకుండా చేయండి? మా జిల్లాలో 40 కుంటలు గొలుసుకట్టుగా వున్నాయి· వాటిని కూడా మీరు దృష్టిని సారించి తెగనీయకుండా చేయాలని చెప్పడం జరిగింది· 13 మాసాల నుండి మెమోరాండం ఇచ్చాము· అది ఇంతవరకు అమలు జరగలేదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను· మా జిల్లాలోని మైనర్ ఇరిగేషన్ చెరువుల మీద ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నాను· మేజర్ ప్రాజెక్టు విషయంలో వుండే డిఫికల్టీస్‌ను తొలగించాలి· కాలువలు పూడుకుపోయాయి· నీరు తొందరగా పారిపోకుండే పరిస్థితుల్లో యివి సకాలంలో చేపట్టాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను·

6.40 సా. అదే విధంగా అధ్యక్షా, మా జిల్లాలో ఉదయగిరి తాలూకా రేయిన్ షాడో ఏరియా. నెరుతి ఋతుపవనాల వర్షాలు వెలిగొండ ప్రాంతంలో కురవవు. ఈశాన్య ఋతు పవనాలు దూరం అయినందువల్ల అక్కడ వర్షాలు కురవవు. అందుకని ఉదయగిరి తాలుకా, ప్రకాశం జిల్లాలోని కనిగిరి, పొదిలి, దర్శి తాలుకాలు, కరువు ప్రాంతంగా మిగిలి పోతున్నవి. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు వెలిగొండ రిజర్వాయర్‌కు పునాది రాయి వేశారు. 1990లో వెలిగొండ రిజర్వాయర్ నుండి వెస్ట్రన్ కెనాల్ తీసి, ఉదయగిరి ప్రాంతంలో అత్యధిక భాగంలో నీరు పారేటట్లు ఒక పథకం చేపట్టేందుకు సర్వే చేశారు. కాని ఇటీవల దానిని మినహాయించారు. దీని విషయంలో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి, అదేవిధంగా నీటిపారుదల శాఖామాత్యులకు మేము మెమోరాండమ్స్ ఇచ్చాం. కాబట్టి వెలిగొండ రిజర్వాయర్ స్కీమ్‌లో వెస్ట్రన్ కెనాల్‌ను కూడ చేరుస్తూ జి.వో. ఇవ్వవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు కనుక వెస్ట్రన్ కెనాల్‌ను మినహాయించినట్లయితే ఉదయగిరిలో నాలుగింట మూడు వంతుల భాగం ఎల్లప్పుడూ నీరు లేకుండా, అదంతా కరువు కాటకాలతో ఉండిపోయేటటువంటి ప్రమాదం ఉంది. దాని నుండి రక్షించడానికి మీరు పెద్ద మనస్సుతో వెస్ట్రన్ కెనాల్‌ను కూడ ఈ స్కీమ్‌లో చేర్చవలసిందిగా కోరుతున్నాను.

కొన్న ముఖ్యమైన సూచనలు చేస్తాను. ఎస్.ఆర్.ఎస్.పి. రెండవ దశకు మీరు మార్చిలో పునాది వేశారు. దానికి ఈ సంవత్సరం 25 కోట్ల రూ.లు కేటాయించారు. ఇంతవరకు పని అసలు మొదలు కాలేదు. ఎప్పుడు మొదలుపెడతారు? ఈ కేటాయించిన డబ్బుని దేనికి ఖర్చు పెడతారు? ఒకటి అధ్యక్షా, కొద్ది కొద్దిగా డబ్బులు కేటాయింపు తున్నందువల్ల, కేటాయింపులో అత్యధిక భాగం అడ్మినిస్ట్రేషన్‌కే ఖర్చు అయిపోయి, ప్రాజెక్టులు పూర్తి కాక, అభివృద్ధి కావడం లేదు. దానిని దృష్టిలో ఉంచుకొని, మానిటరింగ్ చేస్తూ, ఒక ప్రాజెక్టు అయిదేళ్లలో అయిపోవాలి; నీరు పారాలి; దాని నుండి ఫలసాయం రావాలి, గవర్నమెంట్‌కు రిటర్న్స్ రావాలి అని ఆ రకంగా ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని చేపట్టాలి. ఇరిగేషన్ ప్రాజెక్టుల పట్ల రాష్ట్రప్రభుత్వం సంపూర్ణ చర్చలు జరపాలి, అలాగే ప్రతిపక్ష నాయకుల్ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని మీరు మానిటరింగ్ చేసి, ప్రాజెక్టుల్ని పూర్తి చేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక ఆఖరున విద్యుచ్ఛక్తి విషయం. విద్యుచ్ఛక్తి బోర్డు ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని మీరు ఇప్పుడు ధరలు పెంచడం తప్ప మరో మార్గం లేదని చెబుతున్నారు. మేము ప్రతిపక్షంగా చాలా సూచనలు చేశాం. వాటిని ఖాతరు చేయలేదు. వాటి జోలికి నేను పోకుండా, ఒకే ఒక విషయం మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. — మన ఆంధ్ర రాష్ట్రంలో ఇప్పటి వరకు 80 లక్షల డొమెస్టిక్ కనెక్షన్స్ ఉన్నాయి. ఇంకా 75 లక్షల ఇళ్లకు కనెక్షన్స్ ఇవ్వవలసి ఉంది. ఈ 75 లక్షల్లో హరిజనులు, గిరిజనులు, బి.సి.లు ఉన్నారు. వారు ఇంకా విద్యుచ్ఛక్తికి నోచుకోలేదు. మీరు డొమెస్టిక్ కనెక్షన్స్‌కు ఒక్కొక్కరి దగ్గర నుండి 1000 రూ.లు డిపాజిట్ వసూలు చేస్తున్నారు. అంటే ఒక పేదవాడు, వ్యవసాయ కార్మికుడు కనెక్షన్ తీసుకోవాలంటే 1000 రూ.లు కట్టాలి. అంత

మమ్మి వాళ్లు ఏ విధంగా మీకు చెప్పించగలుగుతారు? ఒక రకంగా చెప్పాలంటే, ఆంధ్రా రాష్ట్రంలో భవిష్యత్‌లో వ్యవసాయ కార్మికులు, కష్టజీవులకు విద్యుచ్ఛక్తి అందనీయకుండా వెలుతురు లేకుండా, అగాధంలో ఉండేదానికి ఈ రకమైన నిర్ణయం చేశారు. దీనిని విద్యుచ్ఛక్తి బోర్డు పునరాలోచించాలి. గతంలో 160 రూ.లు ఉంటే; దానిని తరువాత 260 రూ.లు చేశారు, ఇప్పుడు 1000 రూ.లకు పెంచారు. 260 రూపాయలే భారం అనుకుంటే, దానిని 1000 రూ.లు చేసారు. పేదవాళ్ల ఇంటికి విద్యుత్ ఇవ్వకుండా, చీకట్లోనే ఉంచి వేయాలనుకొంటే, ఆ 1000 రూ.లను అట్లాగే ఉంచండి. లేదూ పేద వాళ్లకు వెలుతురు ఇవ్వదలచుకుంటే, ఖచ్చితంగా దానిని తగ్గించి, పేద వాళ్లకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతకు ముందు "ఇంటింటికి వెలుతురు పథకం" ప్రకటించారు. అది వాలికిపోయింది. కాని ఈ రోజు అసలు ఇంటికి కరెంట్ రావడమే అపురూపమైన పరిస్థితిని కనం కల్పించవద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇకపోతే పొల్యూషన్. అసలు పొల్యూషన్ యాక్ట్‌లోనే ఒక డెఫెక్ట్ ఉంది. అది మీరుంటే, ఎక్కడైనా ఒక పర్య వేపట్టడం ద్వారా మంచి నీళ్లు చెడిపోయే ప్రమాదం ంది అంటే దానిని ఆపవచ్చు. మంచినీళ్లు చెడిపోతే కలిగే ప్రమాదం గురించి యాక్ట్‌లో కొనుకోవలసిన చర్యల గురించి గైడ్‌లైన్స్ లేవు. ఫ్యాక్టరీల వల్ల మంచినీళ్లకు ప్రమాదం స్తుంది. వేపల చెరువుల వల్ల ప్రమాదం వస్తుంది. దాని గురించి తీసుకోవలసిన చర్యల రించి నిర్దిష్టంగా చెప్పనందువల్ల అనేక చోట్ల మంచి నీరు పొల్యూట్ అవుతున్నది. దానిని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సరిగా కంట్రోల్ చేయలేకుండా ఉంది. నా నియోజక వర్గంలో అయిదు గ్రామాల్లోని మంచినీరు రొయ్యల చెరువుల వల్ల ఉప్పు నీరుగా మారిపోయింది. అనేక విజ్ఞప్తులు చేశాను. మంచినీటి పథకాలను శాంక్షన్ చేయమంటే, వీటిగా చేయడానికి అవకాశం లేదంటున్నారు. రొయ్యల సాగునుండి వచ్చే కాలుష్యాన్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు కంట్రోల్ చేయకపోవడం వల్ల అమెరికా వాళ్లు రొయ్యలు తింటున్నారు, మధ్య దళారీలు లాభాలు సంపాదిస్తున్నారు. వాస్తవానికి అక్కడ వారికి మాత్రం ఉప్పు నీరు త్రాగే పరిస్థితి వచ్చింది. దీనిని ఖచ్చితంగా కంట్రోల్ చేయవలసిన అవసరం ఉంది. అవసరమయితే చట్టంలోమార్పులు తెచ్చి, మన ఆంధ్రరాష్ట్ర వాతావరణాన్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

నేను చేసిన ఈ విజ్ఞప్తులను ప్రభుత్వం , మంత్రివర్యులు ఆలోచించి, నిర్దిష్టమైన చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఇరిగేషన్ పద్దుపై మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ప్రప్రథమంగా మీకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.

వ్యవసాయరంగానికి ప్రధానమైన ఇరిగేషన్‌కు చాల ప్రాముఖ్యత ఉంది. ంధ్రప్రదేశ్‌ను "అన్నపూర్ణ" దేశంగా పిలుచుకొనే ఈ రాష్ట్రంలో రైతుల పెన్నిధుక

పిరగగొట్టకుండా సాగునీటి రంగానికి ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉందని సవినయంగా మనవిచేసుకొంటున్నాను.

ఈ రాష్ట్రంలో మొత్తం 67 శాతం మాత్రమే సాగునీటి సామర్థ్యం ఉంది. మిగిలిన ప్రాంతానికి కూడ సాగునీరు అందించాలంటే, ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని పోవాలంటే, ఎక్కువ నిధులు సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఎందుకంటే 8వ పంచవర్ష ప్రణాళికలో దాదాపు 2500 కోట్ల రూ.లు కేటాయించినప్పటికీ, ఇప్పటి వరకు కేవలం 800 కోట్ల రూ.లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. ఇది చాల తక్కువ.

అట్లాగే, రాష్ట్రంలో తెలంగాణా, రాయలసీమ, కోస్తా జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల్ని వ్యవసాయకంగా అభివృద్ధి చేయాలంటే, ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క పెద్ద ప్రాజెక్టును తీసుకొని, ఒక్కొక్క దానికి 500, 1000 కోట్ల రూపాయలు కేటాయించి, ఆ ప్రాజెక్టుల్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. అంతేగాని, ఒక్కొక్క ప్రాజెక్టుకు కేవలం 10, 15, 25 కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాక, వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందని ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడతాయి. అవసరమయితే వరల్డ్ బ్యాంక్ నుండి, నాబార్డు అయినా సరే నిధులు తెమ్మకొని, వాలంటరీ ఆర్గనైజేషన్స్‌తో పనులు పూర్తి చేయించాలని కోరుతున్నాను.

ఇప్పటివరకు మనం ఆల్‌మట్టి ప్రాజెక్టు గురించి చర్చలు చేశాం. కృష్ణాజలాలు రాకపోతే ఆంధ్రప్రదేశ్ అంధకారం అయిపోతుంది. అందువల్ల ఆల్‌మట్టి ప్రాజెక్టు ఎత్తు తగ్గించేందుకు కృషి చేయవలసిందిగా కోరుతున్నాను. మీరు ఈ సంవత్సరం ఎస్.ఎల్.బి.సి, శ్రీశైలం, ఏలేరు, వంశధార ప్రాజెక్టులకు కేటాయించిన డబ్బులు చాల తక్కువ. వాటన్నింటిని పూర్తి చేయాలంటే యుద్ధ ప్రాతిపదిక మీద నిధులు కేటాయించి పూర్తి చేయవలసి ఉంటుంది.

ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు వరప్రసాదిని అయిన వెలిగొండ రిజర్వాయరు ప్రాజెక్టుకు గత మార్చి 5వ తేదీన మన ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారు. దానికి కేవలం 25 కోట్ల రూ.లు మాత్రమే కేటాయించారు. 970 కోట్ల రూ.ల వ్యయం అయ్యే ప్రాజెక్టుకు కేవలం 25 కోట్ల రూ.లు కేటాయిస్తే, ఏ విధంగా ప్రాజెక్టు పూర్తవుతుంది కాబట్టి ఈ ప్రాజెక్టుకు 500 కోట్ల రూ.లు అయినాసరే కేటాయించి, యుద్ధప్రాతిపదికన చేపట్టి రెండు షేల సంవత్సరం నాటికి అయినా పూర్తి చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. ఎందుకంటే, ఈనాడు ఇంకా రాష్ట్రంలో 55 లక్షల ఎకరాల భూమి సాగులోకి రావలసి ఉంది. కాబట్టి వ్యవసాయరంగం దెబ్బతినకుండా, ప్రభుత్వం ముందు మాపుతో నీటిపారుదల శాఖ మంత్రి, ముఖ్యమంత్రిగారు ఎక్కువ నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

6·50 సా· అలాగే 'నాబార్డు' వడ్డీలతో డబ్బు యిస్తోంది· ఇంకా ఎక్కువ మొత్తంలో తీసుకుని వ్యవసాయరంగానికి ఎక్కువ కేటాయించి రైతాంగాన్ని ఆదుకోవాలి· ప్రాజెక్టుల విషయానికొస్తే, భారీ, మధ్యతరహా ప్రాజెక్టులు, కొత్త ప్రాజెక్టులను ఆధునికీకరణ చేయడానికి రూ· 70 కోట్ల నుంచి రూ· 100 కోట్ల వరకూ నిధులు వెచ్చించారు· వాటిని పూర్తి చేయడానికి యింకా ఎక్కువ నిధులు వెచ్చించాలని కోరుతున్నాను· పవర్ విషయానికొస్తే మనం వెనకబడి వున్నాం· ప్రైవేటు రంగానికి యిచ్చి, విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి మనం ముందుకు రావాలి· డాక్టర్ కె·ఎల్·రావుగారు ప్రతిపాదించిన ప్రాజెక్టులను కొనసాగించాలి· ఆ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, యునైటెడ్ ఫ్రంటు గవర్నమెంటులో మన ప్రభుత్వం కూడా భాగస్వామి కనుక, కన్వీనరుగా శ్రీ చంద్రబాబునాయుడుగారు చొరవ తీసుకుని, యింకా కొత్త ప్రాజెక్టులు తీసుకురావడానికి కృషి చేస్తే రాష్ట్రం సస్యశ్యామలం కావడానికి అవకాశం వుంటుంది· రైతాంగాన్ని ముందుకు తీసుకుపోడానికి కృషిచేసి, వారిని కాపాడవలసిన అవసరం వుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎ· బ్రాహ్మణయ్య (బందరు):- అధ్యక్షా, నీటిపారుదల శాఖ ప్రవేశపెట్టిన పద్దుల గురించి 3 ముఖ్యమైన విషయాలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచాను· పులిచింతల రిజర్వాయరు 1988లో స్వర్గీయ ఎన్·టి· రామారావుగారు శంకుస్థాపన చేయడం జరిగింది· దరిమిలా వచ్చిన ప్రభుత్వం దానిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, అంతకుముందు చేసిన కేటాయింపులు కూడా తొలగించి, యంత్రాంగాన్ని బదిలీ చేయడం జరిగింది· తర్వాత పులిచింతల రిజర్వాయరుకు రూ· 20 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే· కర్నాటక రాష్ట్రం అల్మట్టి డ్యాం నిర్మాణం జరిపే సందర్భంలో, కృష్ణా డెల్టాను రక్షించుకోడానికి 13 లక్షలకు పైగా వున్న ఆయకట్టును స్థిరీకరించుకోడానికి ఈ పులిచింతల బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది· అల్మట్టి డ్యాం నిర్మాణం వల్ల శ్రీశైలం, నాగార్జునసాగరు డ్యాం నుంచి వచ్చే నీరు తగ్గిపోవడం వల్ల ఆయకట్టు దెబ్బ తింటోంది· అయితే ఈ 1996-97 బడ్జెటులో రూ· 5 కోట్లు మాత్రమే ప్రభుత్వం కేటాయించింది· ఇది చాలా ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టు· 13 లక్షలకు పైగా ఉన్న మాగాణిని పరిరక్షించడానికి తీసుకున్న నిర్ణయం· ఇటీవల భారీనీటిపారుదల శాఖమంత్రి కోడెల శివప్రసాదరావుగారు మాట్లాడుతూ ప్రైవేటు సంస్థకు నిర్మాణం పనులు అప్పగించాలని అన్నారు· డెల్టా ప్రాంతంలోని రైతాంగం ఎకరానికి ఒక బస్తా చొప్పున యిచ్చి, ప్రాజెక్టులో భాగస్వామ్యం అవుదామంటున్నారు· ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టు· ఈ పులిచింతల బాలన్సింగ్ రిజర్వాయరు విషయంలో ప్రైవేటు సంస్థకు అప్పగించడమో, లేక రైతుల నుంచి బస్తా ధాన్యం తీసుకుని భాగస్వామ్యం కల్పించి నిర్మాణం చేపట్టడమో ఏదో ఒక నిర్ణయం ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో తీసుకోవాలని కోరుతున్నాము·

రెండవ విషయం – ప్రకాశం బ్యారేజీ. 4 దశాబ్దాల క్రితం ప్రకాశం పంతులుగారు ఆ రోజు కేంద్రప్రభుత్వం నిధులు యివ్వకపోయినా, పట్టుదలతో దీని నిర్మాణం చేపట్టారు. కాని ఈనాడు దాని పరిస్థితి చూస్తే, అక్కడున్న 70 గేట్లలో సుమారు సగం పైగా తుప్పు పట్టి పని చేయడంలేదు. అంతేకాకుండా, 13 ఎండ్ స్లూయిస్, యిరుప్రక్కలా వున్న స్కవర్‌వాల్సు తుప్పుపట్టి పనిచేయడం లేదు. వరద నీరు వచ్చినప్పుడు వోకవోవడం, యిరువైపులా మట్టి మేట వేసి, దిబ్బలు వేసి నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయింది. 1979లో వి.టి.పి.ఎస్. నిర్మాణం జరిగేక ప్రకాశం బ్యారేజీలో 11.5 అడుగుల నీరు నిల్వ చేయాల్సిన పరిస్థితి వుండటం వల్ల గేట్లు, వాల్సు మరమ్మత్తులు చేసే అవకాశం లేనందు వల్ల అవి దెబ్బతిన్నాయి. 1983లో ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ. ఎం.ఎస్.నెం.143 ప్రకారం నియమించిన నిపుణులు యిచ్చిన నివేదిక బ్యారేజీ దెబ్బతిన్నదని వెల్లడించింది. 1987లో మళ్లీ 6 గురు నిపుణుల కమిటీ కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. వాటి మరమ్మత్తుల కోసం సుమారు ఒక కోటి రూపాయలు వెచ్చించాల్సిన అవసరం ఉంది. కాని గత సంవత్సరం కేవలం 25 నుంచి 45 లక్షలు మాత్రమే కేటాయించడం వల్ల, దానిలో ఎక్కువ భాగం అధికారుల జీతభత్యాలకు పోయి, మరమ్మత్తు పనులకు నిధులు అందడం లేదు. 1976లో ప్రభుత్వ జి.ఓ.ఎం.ఎస్. 1276 ప్రకారం వి.టి.పి.ఎస్. కూలింగ్ ప్లాంటుకు 6 టి.ఎం.సి.ల నీరు రాయల్టీ చెల్లించే పద్ధతి మీద సప్లయి చేయడానికి ఒప్పందం కుదిరింది. ఇప్పటికి ఎలక్ట్రిసిటీ బోర్డు రూ. 6 కోట్ల బకాయి పెట్టింది. మరమ్మత్తుల చేయడానికి నిధులు లేనందువల్ల ఎలక్ట్రిసిటీ బోర్డు బకాయిలు చెల్లించనందు వల్ల బ్యారేజ్ మరమ్మత్తులులేక యిబ్బందికరమైన పరిస్థితి ఏర్పడింది. మొదటిపంటకు రూ.890 కోట్లు, రెండవపంటకు రూ. 360 కోట్లు, మొత్తం సుమారు రూ. 1250 కోట్లు కృష్ణా డెల్టాలో ఈ బ్యారేజ్ వల్ల 13 లక్షల ఎకరాల మాగాణి భూముల నుంచి ప్రభుత్వానికి ఆదాయం లభిస్తోంది. అంత ప్రాముఖ్యత కలిగినప్పటికీ నిధులు కేటాయింపు మాత్రం జరగడం లేదు. సంవత్సరం పొడుగునా 11.5 అడుగుల ఎత్తులో నీరు నిల్వ చేస్తేనే వి.టి.పి.ఎస్. కూలింగు కెనాల్‌కు నీరు వెడుతుంది. ఇది చాలా యిబ్బందికరమైన పరిస్థితి. డెల్టాలో వున్న మాగాణి భూములను రక్షించాలి. కూలింగు కెనాల్‌కు నీరు సప్లయి చేయాలి. కాబట్టి దీనిని చేస్తే సూచన ఏమిటంటే, సెపరేట్‌గా లిఫ్ట్ స్కీమ్‌ను ఏర్పాటు చేసి, కూలింగు కెనాల్‌కు నీరు సప్లయి చేస్తేనే సమస్య పరిష్కారం అవుతుంది. రూ. 50 లక్షలు దీనికి ఖర్చు అవుతుందని నిపుణులు సూచన చేసినప్పటికీ చర్య తీసుకోవడం జరగలేదు. ఇంత ప్రాముఖ్యత కలిగిన బ్యారేజికి ఈ సంవత్సరం చాలా తక్కువ నిధులు కేటాయించారు. దీని ద్వారా డెల్టాలో వున్న మాగాణి భూములను స్థిరీకరించడానికి మరియు పొంచివున్న ప్రమాదాన్ని గమనించి, తగిన నిధులు కేటాయించి, బ్యారేజీ రక్షణకు, మరమ్మత్తులు చేసి రైతాంగాన్ని కాపాడాలని కోరుతున్నాను.

ఇక కృష్ణా డెల్టా ఆధునికీకరణ. ఇది చాలా ప్రాముఖ్యత కలిగినదువంటిది. కృష్ణా డెల్టాలో వున్న వందలాది, వేలాది ఎకరాల భూములున్న చోట బ్రాంచి కెనాల్సుకు మరమ్మత్తులు లేవు.

7.00 ప్రా. సరైనటువంటి నిధులు లేకపోవడం వల్ల మరమ్మత్తులు జరగడంలేదు. టేలెండు భూములకు నీరు అందడంలేదు. ఈ సంవత్సరం వచ్చినటువంటి డ్రాట్ సిట్యుయేషన్ వల్ల టేలెండు భూములకు నీరు అందక సాగు కాలేదు. వేసినటువంటి నాట్లు మాడిపోవడం, చనిపోవడం జరిగింది. ఈ టేలెండు ఆధునీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కాని ఈ సంవత్సరం ఒక కోటి రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది. నేను ఒక ఉదాహరణ చెబుతున్నాను. కృష్ణా జిల్లాలో బందరు కెనాల్‌కు మరమ్మత్తులు చేయడానికి ఒక కోటి రూపాయలకు పైగా అవసరం ఉంది. మొత్తం కేటాయింపులో ఇప్పటివరకు ఒక కోటి రూపాయలు మాత్రమే కేటాయించారు. 2 వేల సంవత్సరం నాటికి పూర్తి అవుతుందని మాకు ఇచ్చినటువంటి నివేదికలో తెలియజేసారు. శ్రీ కోడెల శివప్రసాదరావుగారు భారీ నీటిపారుదల శాఖను చేపట్టిన తరువాత ఆయన అత్యంత ఉత్సాహంగా నూతనమైనటువంటి పద్ధతులు అవలంభించి ఈ రాష్ట్రంలో కాలువల ఆధునీకీకరణ చేపట్టారని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకొని ఆయన చేస్తున్నటువంటి కృషికి అభినందనలు తెలియచేస్తున్నాను. డెల్టా ప్రాంతములో ఉన్నటువంటి కెనాల్సుకు ఆధునీకీకరణ బ్రాంచి కెనాల్సుకు టేలెండ్ ప్రాంతానికి నీరు పోయి అక్కడ ఉన్నటువంటి పొలాల్లో పంటలు పండించే దానికి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకొని నిధులు కేటాయింపు చేయాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి.ఎస్.ఎస్. శివాజీ:- అధ్యక్షా, ప్రభుత్వం ప్రతిపాదించినటువంటి నీటిపారుదల, పిన్ననీటిపారుదల, విద్యుచ్ఛక్తి సెక్టార్ బెక్వాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్‌కు సంబంధించిన డిమాండ్సును సమర్థిస్తున్నాను. ఇంతకుముందు సభ్యులు చేసిన సూచనలలో ఆమోదయోగ్యమైన వాటిని పరిగణనలోకి తీసుకొని తమ జవాబులో ప్రకటన చేస్తే మేము చేసే ప్రసంగాలకు కొంత ఫలితం ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో నివసించేటటువంటి పేద రైతాంగం యొక్క కొనుగోలు శక్తిని పెంచేందుకు పరోక్షంగా ఈ ప్రతిపాదనలు ఎంతైనా ఉపకరిస్తాయి. భారీ నీటిపారుదల శాఖకు సంబంధించి, మా జిల్లాలో నేను పుట్టినప్పటి నుంచి వింటున్న వంశధార ప్రాజెక్టు విషయాన్ని ప్రస్తావించవలచాను. వంశధార ప్రాజెక్టు యొక్క ప్రస్తుత వాస్తవ పరిస్థితి ఏమిటి అన్నది మంత్రిగారు తమ జవాబులో స్పష్టం చేయవలసిన అవసరం ఉన్నది. లేటెస్టుగా 10-3-95 నాడు కేంద్ర జలసంఘం కొత్త ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమావేశం మినిట్సు చూస్తే ఒరిస్సాలోని ముంపుకు గురి అయ్యే భూములను తగ్గించేందుకుగాను ప్రాజెక్టు యొక్క స్వరూపాన్నే మార్చినట్టు అర్థం అవుతుంది. దానివల్ల కొత్త డిజైన్సును ప్లానింగ్‌లో సాంకేతిక కమిటీ ఇంకా అంగీకరించవలసియున్నది. ఈ ఒప్పందం, నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు అందిన మీదటనే పరిశీలించడం అవుతుందని ఒక పదం రాశారు. కాబట్టి వంశధారకు సంబంధించి ప్రస్తుత పరిస్థితి వెల్లడించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే మా జిల్లా అత్యంత ప్రాధాన్యత ఉన్నది అనే విషయం ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు. దాని డిజైన్ మారివచ్చియితే అక్కడ రైతాంగంలోనే ఒక తిరస్కార భావం, అసంతృప్తి వచ్చే ప్రమాదం

ఉన్నది. స్వరూపస్వభావాలను మార్చినట్లయితే కేంద్ర ప్రభుత్వం ఆమోదం గురించి మనం ఆగవలసిన అవసరం లేదు. 33వ కిలోమీటరు కుడి వైపున వరద కాలువ నిర్మాణం చేసినట్లయితే మనం ప్రస్తుతం కొంత కార్యక్రమాన్ని జరిపించుకొనే అవకాశం ఉంటుంది. దీని విషయం చెప్పవలసిందిగా కోరుతున్నాను. మధ్యతరహా నీటిపారుదలకు సంబంధించి మా జిల్లాలో రెండు ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. వంశధార ప్రాజెక్టుకు వారసత్వంగా మద్దివలస ఉన్నది. అది కూడా ఎప్పటికి పూర్తి అవుతుంది అనేది మాకు అర్థం కాని విషయం. ఈ రోజు ఉదయం వైడిగాం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రశ్న రావడం జరిగింది. మంత్రిగారు సమాధానం చెబుతూ దీనికి కొన్ని కేటాయింపులు, ప్రతిపాదనలు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా నేను ఉపప్రశ్న అడగడం జరిగింది. దీనికి రైపేరియన్ రైట్సుకు సంబంధించి లీగల్‌గా మనం వెళ్లడానికి అవకాశాలు పరిశీలించవలసిందిగా కోరితే లేవని చెప్పారు. ఈ విషయం పునరాలోచన చేయవలసిందిగా మీ ద్వారా మంత్రివర్యులను వేడుకొంటున్నాను. నేను మొదటిసారిగా ఎన్నికై ఈ శాసనసభకు వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు దీని విషయమై సుప్రీంకోర్టులో కేసు వేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. అప్పటి సెక్రటరీ శ్రీ టి.ఆర్. ప్రసాద్‌గారు నన్ను పిలిచి దీనికి సంబంధించి ఒరిస్సా ప్రభుత్వం మీద కేసు వేసినట్లయితే, వంశధార ప్రాజెక్టుకు సంబంధించి వారితో సంప్రదింపులు జరుపుతున్నాము. కనుక దాని విషయంలో కొన్ని ప్రతిబంధకాలు వస్తాయి కాబట్టి నీవు గట్టిగా పట్టుపట్టవద్దని చెప్పారు. నాకు ముఖ్యమంత్రిగారు చెప్పినందువల్ల అప్పుడు జగడం జరిగింది. దీని మీద పూర్తి అవకాశాలు ఉన్నాయని మా తాలూకు ఖోగట్టా. దీని గురించి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. వైడిగాం ప్రాజెక్టు క్రింద 5 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నది. దీనికి టెలెండ్ ప్రాబ్లమ్ ఉన్నది. ఎప్పటిలోగా ఈ సమస్యను తీరుస్తారనే దానికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. మా శ్రీకాకుళం జిల్లాలో మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించినవి, 100 సంవత్సరాల క్రితం అప్పటి జమీందారీ విధానంలో ఏర్పాటు చేసినవి మనం పూర్తి స్థాయిలో మెయిన్‌టెయిన్ చేయలేక పోతున్నాము. కాబట్టి దీనిపైన ప్రత్యేక దృష్టి సారించి అత్యధికమైన కేటాయింపులు చేయాలని కోరుతున్నాను. చిన్ననీటి పారుదలకు సంబంధించిన కేటాయింపులు పూర్తిగా సంతృప్తికరంగా లేవు. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు సకాలంలో పూర్తి కానందువల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భారీ నీటిపారుదల ప్రాజెక్టులు చూసుకుంటే దానికి భారీగా నిధులు కావాలి, భారీగా సిబ్బంది కావాలి. అలస్యం జరుగుతున్నది. 1987లో అనాటి మంత్రివర్యులు టి. నాగేశ్వరరావుగారు నోంపేటి నియోజకవర్గంలో రబాసింగ్ ప్రాజెక్టుకు పునాదిరాయి వేశారు. అది పూర్తి చేయడానికి రెండు సంవత్సరాలు టైము పెట్టారు.

7.10 ర్రా. 2 సంవత్సరాలలో పూర్తి కాలేదు సరి కదా, ఇప్పటికి పూర్తి కాని పరిస్థితి ఉంది. దీనికి కారణం ఏమిటి? మనం పూర్తి స్థాయిలో నిధులు కేటాయించకపోవడమే అనేది నా ప్రగాఢ విశ్వాసం. చిన్న నీటి వనరులకు సకాలంలో మనం నిధులు కేటాయించి, పూర్తి చేసి, ఆయకట్టు ప్రాంతాలలోని రైతాంగానికి నీరు అందిస్తే సత్ఫలితాలు ఎక్కువగా ఉంటాయి. భారీ నీటి పారుదలకు ఏ రకంగా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నదో చిన్న నీటి

పారుదల విషయంలోనూ, ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల విషయంలోనూ, వాటిని పూర్తి చేయడానికి ఇంటరెస్టు చూపించాలని కోరుతున్నాను· ఈనాడు మన ముందు బడ్జెట్ పెట్టారు· ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్నారు· దయచేసి ఇరిగేషను పద్దు గత 4 సంవత్సరాలది తీసి చూడండి· చిన్న నీటివనరులకు సంబంధించి శ్రీకాకుళం జిల్లాలో, నా నియోజకవర్గంలో రెండింటికి ప్రతి సంవత్సరం కేటాయింపు ఇస్తున్నారు· 524 వ పేజీ చూస్తే గొప్పిలిగడ్డ వరహాల రిజర్వాయర్ – ఇది ఏనాడో ప్రారంభం కాబడి లీగల్ కాంప్లికేషన్స్ వచ్చినందువల్ల ఆపివేయబడి, తరువాత క్లియర్ కాబట్టి, క్లియర్ అయిన తరువాత రీ ఎస్టిమేషన్ అయిన తరువాత కూడా దానికి సంబంధించిన పనులు టెండర్ కూడా పూర్తయి, తిరిగి ప్రభుత్వ ఆమోదానికి వచ్చింది· దీనికి సంబంధించిన కేటాయింపులు ప్రతి సంవత్సరం వస్తున్నాయి· దామోదర సాగరం ప్రాజెక్టు – దీనికి కూడా ప్రతి సంవత్సరం కేటాయింపులు వస్తున్నాయి· ఈ సంవత్సరం కూడా రూ· 15·00 లక్షల కేటాయింపులు చేయడం జరిగింది· 3, 4 సంవత్సరాల నుండి వరుసగా వస్తున్న కేటాయింపుల విషయంలో కూడా ఎందుకు తాత్సారం జరుగుతోంది అనే విషయంపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే వాటిని ప్రారంభించవలసిన ఆవశ్యకత ఉందని మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను· ఈ పనులు చేపట్టబడినప్పుడు అవసరమైన పనుల కన్నా, అవసరం లేని పనులే సిబ్బంది ఎక్కువగా చేపడుతున్నారు అనే విమర్శ ప్రతి జనరల్ బాడీ మీటింగులో – జిల్లా పరిషత్తులో కాని, మండల పరిషత్తులో కాని మేము ఎదుర్కొంటున్నాము· దీనికి నా ప్రతిపాదన, మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఆమోదించబడిన పనులనే సిబ్బంది ఆ సంవత్సరం చేపట్టవలసిందిగా తగిన ఆదేశాలు క్రింది స్థాయి అధికారులకు ఇవ్వాలని నేను కోరుతున్నాను·

ఎకరానికి సుమారు రూ· 40/– చొప్పున చిన్న నీటి వనరులకు కేటాయిస్తున్నాము· ఇది ఎంత వరకు సరిపోతుందో ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను· నాకు తెలిసిన విషయం మన ప్రక్కన ఉన్న పొరుగు రాష్ట్రమైన ఒరిస్సాలో ఎకరానికి రూ· 129/– కేటాయిస్తున్నారు· మనం రూ· 40/– కేటాయిస్తున్నాము· అందులో సిబ్బందికి 50 శాతం వరకూ ఇస్తున్నాము· పనుల విషయం వచ్చేసరికి 40 శాతం కూడా చేపట్టలేకపోతున్నామనేది నా భావన· మినిస్టర్ గారు మైనర్ ఇరిగేషను ప్రాజెక్టుల గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను·

ఎలక్ట్రిసిటీ విషయానికి వస్తే మా శ్రీకాకుళం జిల్లా టెయిల్ ఎండ్ జిల్లా· అందులో మరింత టెయిల్ ఎండ్ సోంపేట· ఈ పవర్‌కట్ విషయంలో వివక్షత జరుగుతోంది· అనార్థరైజ్డ్ రిలీఫ్‌లను ఇస్తున్నారు· గరివిడి దృష్టిలో పెట్టుకొని చూస్తే మాకు చాలా అన్యాయం జరుగుతోంది· పలాస, సోంపేట, ఇచ్ఛాపురం ప్రాంతాలను కండీషన్ చేసుకుంటే, రికార్డులను వెరిఫై చేసుకుంటే తెలుస్తుంది, మాకు చాలా అన్యాయం జరుగుతోంది· దీనిని పరిచేయవలసిందిగా కోరుతున్నాను· తింతేకాకుండా శ్రీకాకుళంలో ఎక్కువ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ వాడిన షోర్ట్ పనిచేయక పోవడంవల్ల ఇబ్బంది ఎదురవుతోంది· ముఖ్యమంత్రిగారు

ప్రకటిస్తున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే 24 గంటలు, 48 గంటలలో రిప్లేస్ చేస్తామని. అది మా ప్రాంతాలలో అమలు కావడం లేదు. సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే రిప్లేస్ చేయడానికి అవకాశం ఉండడంలేదు. ఎవ్వెలబిలిటీ లేదంటున్నారు. దీని విషయంలో కూడా సరియైన సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

కాలుష్యానికి సంబంధించి ఎన్నో దఫాలుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చాను. ఇది సర్వ వ్యాప్తమై ఉంది. కాలుష్యం అన్నది పలాసలో ఉన్న జీడిపప్పుల ఫ్యాక్టరీ నుంచి ఎక్కువగా వస్తున్నది. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకువచ్చాను. ఈ మధ్యనే వచ్చిన మా కేంద్ర మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. ఈ విషయం మీద శ్రద్ధ వహించి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ, నాకు ఈ అవకాశాన్నిచ్చినందుకు ప్రత్యేక మైన ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. బాబురావు (ఉయ్యూరు):- అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం, అట్లాగే ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల కోసం ఇచ్చిన కేటాయింపులకు చాలా సంతోషం. వీటితోపాటుగా ఎగ్జిస్టింగ్ ఆయకట్టు యొక్క ఇబ్బందులను గమనించి వాటిని కూడా మనం సంరక్షించుకోవలసిన బాధ్యత, అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా కృష్ణా డెల్టా ఆయకట్టులో దాదాపు కృష్ణా బ్యారేజ్ క్రింద 13.5 లక్షల ఎకరాలలో వ్యవసాయం సాగుతోంది. అందులో 4 లక్షల ఎకరాలకు 2వ పంటకు కూడా నీరు ఇస్తున్నాము. కృష్ణా, గుంటూరు, గోదావరి, ప్రకాశం జిల్లాల రైతులు దీని క్రింద సాగు చెస్తున్నారు. ఈమధ్య కాలంలో బ్యారేజ్‌కు చాలా ప్రమాదకరమైన పరిస్థితులు కట్టడంలో కాని, బ్యారేజ్ క్రింద ఆయకట్టకు నీరు అందించడంలో కాని మార్పులు చోటు చేసుకున్నాయి. దానిని సవరించకుంటే ముందు ముందు ఆ ఆయకట్టు అంతా డ్రై అయిపోయే ప్రమాదముందని ఆ ప్రాంతం రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఈ పరిస్థితులలో, ప్రకాశం బ్యారేజ్ 1954-56 సంవత్సరాలలో కట్టినప్పటి నుంచి, ఈ 40 సంవత్సరాలలో దాని మరమ్మత్తులకు ఎటువంటి కృషి జరగలేదు. ఈ మధ్య 1979 వ సంవత్సరంలో వి.టి.పి.ఎస్. వచ్చిన దగ్గర నుంచి బ్యారేజ్ పై నుంచి వచ్చే నీరు గ్రావిటేషన్ ఫ్లో లో వి.టి.పి.ఎస్.కు నీరు అందించవలసిన పరిస్థితులలో 11 1/2 అడుగుల నీటి మట్టానికి తక్కువ కాకుండా మెయిన్‌టెయిన్ చేయవలసిన పరిస్థితి ఉంది. కృష్ణా బ్యారేజ్ మాగ్జిమమ్ లెవెల్ 12 అడుగులు అవడం, ఇందులో కూడా వి.టి.పి.ఎస్.కు వెళ్లే ఫీడింగ్ ఛానల్స్ క్రింద పూడిక ఏర్పడి, 3, 4 అంగుళాల తేడాతో ఈ బ్యారేజ్ మీద నీటి మట్టం మెయిన్‌టెయిన్ చేస్తూ కాలువల ద్వారా నీరు అందించడంలో ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతోంది.

నేను ముఖ్యంగా మనవిచేసేది నీటిని నిలువ చేసే రిజర్వాయర్ లేదు. నాగార్జున సాగర్ నుంచి వచ్చే నీటిని ఇక్కడ మేనేజ్ చేసుకుంటూ కాలువలకు నీరు అందిస్తూ

వి·టి·పి·ఎస్·కు అవసరమైన లెవెల్ పెట్టాలంటే కష్టమవుతోంది· రాను, రాను మనకు విద్యుత్ జనరేషన్ కూడా ముఖ్యం అవడంతో, వి·టి·పి·ఎస్· ఆగిపోకుండా ఉండాలంటే, ఎప్పుడూ నీటి మట్టం తగ్గకుండా ఉండాలంటే, అవసరమైన కాలువలు కట్టియ్యడం, రైతులకు నీరు అందించకపోవడం జరుగుతోంది· ఒక్కమాటలో చెప్పాలంటే, కృష్ణా బ్యారేజీ మీద ఉన్న వి·టి·పి·ఎస్·కు ప్రాధాన్యత ఇస్తున్నారే కాని, బ్యారేజీకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు· వి·టి·పి·ఎస్· ఇంజనీర్లు ఎప్పుడు కాల్వలు ముయ్యమంటే అప్పుడు కాలవలను మూసి వేయవలసిన పరిస్థితులున్నాయి·

ఇంకొక ముఖ్యమైన విషయం – కృష్ణా డెల్టా కాలువలు అన్నీ డిజైన్ చేసినప్పుడు కేవలం 60 శాతం నీటిని కాలువల ద్వారా, 40 శాతం వర్షాధారంగా ఇవ్వవలసిన పరిస్థితులున్నాయి· ఆ పరిస్థితులలో ఈ కాలువలు ఎప్పుడంటే అప్పుడు మూసివేయడం వల్ల రైతు చేను తడుపుకుని, నాట్లు వేసుకునేందుకు కూలీలను పిలిస్తే మరుసటి రోజు కాలువలలో నీరు లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి· ఈ రకమైన ఇబ్బందులను రైతులందరూ ఫేస్ చేస్తున్నారు· అందుచేత వి·టి·పి·ఎస్· కోసం తప్పనిసరిగా లిఫ్ట్ ఇరిగేషన్‌ను టేకప్ చేయాలి· ఆ ప్రాజెక్టు ఖరీదు రూ· 50·00 కోట్లు అవుతుందని అంచనా వేస్తున్నారు· వి·టి·పి·ఎస్· మీద పెట్టిన పెట్టుబడితో పోల్చినప్పుడు దాని ఖరీదు 1 శాతం అవుతుంది· వి·టి·పి·ఎస్· కోసం రూ· 50·00 కోట్లు పెట్టుబడి పెట్టడం లెక్కలోది కాదు· దాని కోసం 13 1/2 లక్షల ఎకరాల ఆయకట్టు దెబ్బతినడం భావ్యం కాదు· దాని గురించి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేయాలని కోరుతున్నాను·

మరొక ప్రమాదం – వి·టి·పి·ఎస్· ఎప్పుడూ కూడా వ్యవసాయదారులకు తప్పనిసరిగా పనిచేయాలి· పనిచేసే కాలంలో లెవెల్ మెయిన్‌టెయిన్ చేయడం వల్ల బ్యారేజీ పునాదులు ఎట్లా ఉన్నాయి· హెడ్ రెగ్యులేటర్ పునాదులు ఎట్లా ఉన్నాయి, గేట్లు ఎట్లా ఉన్నాయని అబ్జర్వ్ చేయడం లేదు· ఈ మధ్య సెంట్రల్ వాటర్ కమీషన్ ఇంజనీర్లు వచ్చి, ఇది ప్రమాదంలో పడింది, రిపేర్లు చేయాలి, ఒక పీజును క్లోజ్ చేసి రిపేర్లు చేయాలని రికమెండ్ చేయడం జరిగింది· దానికి అనుగుణంగా ఈ సంవత్సరం బ్యారేజీపైన బాగా హెవీ వెహికిల్స్ వెళుతుంటే, వెబ్రేషన్స్ వస్తాయని హెవీ వెహికులర్ ట్రాఫిక్‌ను ప్రభుత్వం బ్యాన్ చేయడం జరిగింది· దాని అర్థం – ప్రభుత్వం దాని యొక్క పరిస్థితిని గమనించింది కాని దాని గురించి బడ్జెట్‌లో ప్రత్యేకమైన శ్రద్ధ చూపించినట్లు కనిపించడం లేదు· అందుకని ఈ కృష్ణా ఆయకట్టు పరిరక్షణ కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను· ఇది ఎక్కువ ఖర్చుతో కూడుకున్న పని కాదు·

7·20 కాపే ప్రజలలో ఉన్న భయాందోళనను తొలగించాలంటే ఆ బ్యారేజీని త్వరగా రా· ఎగ్జామిన్ చేయించి పరిస్థితులను అంచనా చేయించి బ్యారేజీ రిపేర్ల కోసం ప్రయత్నం చేయాలి· బ్యారేజీ ఫ్లడ్ గేట్లు ఇప్పటి వరకు ఓపెన్ చేయలేదు· అవి పనిచేసే పరిస్థితిలో లేవు· తుప్పు పట్టి ఉన్నాయి· 1952 లో అంతకుముందు ఉన్న ఆనకట్ట పగిలిపోయి ప్రమాదం జరిగింది· కొత్తగా పూర్తి ఈ ఆనకట్ట పగిలినప్పుడు బ్యారేజీని నిర్మించారు· తిరిగి ఇదే పరిస్థితి ఈ బ్యారేజీకి కూడా వస్తుందేమో అన్న ఆందోళనతో రైతాంగం

భయాందోళనలతో ఉన్నారు· ఈ ఆందోళనకు సరైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను· ఇంతకు ముందు బ్రాహ్మణయ్యగారు పులివింతల రిజర్వాయర్ గురించి చెప్పారు· సెంట్రల్ గవర్నమెంటు నుంచి పర్మిషన్స్ వచ్చాయి· ఈ రిజర్వాయర్‌ని అత్యవసరంగా చేయాల్సిన అవసరం ఉంది· గత సంవత్సరం ఈ రిజర్వాయర్ గురించి 25 కోట్ల రూపాయలు కేటాయించగా ఈనాడు కేవలం 5 కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెటులో కేటాయించారు· ఇది చాలా తక్కువ· ప్రభుత్వం దగ్గర ఉన్న ప్లాన్ ఏమిటో ఫైపిలే రైతాంగం కూడా వారి శక్తి మేరకు భరించడానికి సిద్ధంగా వున్నారు· పులివింతల రిజర్వాయర్‌ని కూడా పరిశీలించి వెంటనే చేయాలని కోరుతున్నాను· కృష్ణా కాలువలన్నీ పూడుకుపోతున్నాయి· ఈ కాలువల నిర్వహణ గురించి రైతు కమిటీ వేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది· ఇది మంచి ఆలోచన· రెండు లక్షల రూపాయల విలువగల పనులను రైతులకు అప్పగించి పని చేయిస్తే మంచిగా జరుగుతాయని తెలియజేస్తున్నాను కేవలం రైతు కమిటీలు వేస్తే చాలదు· స్టాయిస్, ప్లెపులు, ఆయకట్టు అన్నీ రైతు కమిటీలు నీర్ధారించే విధంగా స్టాట్యుటరీ పవర్స్‌తో ఈ రైతు కమిటీలను వేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని· తెలియజేస్తున్నాను· ఎలక్ట్రిసిటీ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న వర్యల వల్ల గడ్డు కాలం గడచిపోయింది· ఇప్పుడు ఉన్న పరిస్థితులలో మ్యాగ్జిమం ఎలక్ట్రిసిటీని జనరేట్ చేయడమే కాకుండా, వాగ్దానం చేసిన మేరకు 9 గంటలు కరెంటు సప్లయి అందజేసిన గౌరవ ముఖ్యమంత్రిగారి కృషిని, పట్టుదలను అభినందిస్తున్నాను· వ్యవసాయం దెబ్బతినకుండా, సంతృప్తికరంగా పవర్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· పవర్ జనరేషన్‌లో మన థర్మల్ స్టేషన్స్ అన్నీ 78 శాతం లోడ్ ఫ్యాక్టర్‌తో పనిచేయడం జరిగింది· అవసరానికి తగిన విధంగా వి·టి·పి·ఎస్· ఇంజనీర్లు దేశంలోనే వరుసగా మూడు పర్యాయాలు మ్యాగ్జిమం ప్రొడక్షన్ అవార్డులు పొందినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను· పెంచిన విద్యుత్ ఛార్జుల విషయమై చాలా మంది సభ్యులు ఆందోళన తెలియజేశారు· నేనూ ఒక రైతుగా, ముఖ్యమంత్రిగారు నిర్ణయం చేసినట్లు కాకుండా, 10 హెచ్·పి· పైన వారికి కూడా మీటర్‌లను తీసివేసి స్లాబ్ రేటు పెంచడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది· ఒక ఎకరానికి రైతు భరించాల్సిన వచ్చేది సాలుకి సరాసరి 200 రూపాయల నుంచి నాలుగువందల వరకే అయ్యే పరిస్థితి ఉంటుంది· వ్యవసాయోత్పత్తుల ధరలతో పోలిస్తే ఈ రేటు చాలా రీజనబుల్‌గా ఉంటుంది· మనం ప్రచారం చేసినట్టయితే అగ్రికల్చర్ పంపు సెట్ల ద్వారా డ్రై క్రాప్స్, డ్రై ఇరిగేషన్, కమర్షియల్ క్రాప్స్ వెల్లకుండా ప్యాడీ క్రాప్స్‌కి వెళ్లే అవకాశం ఉంటుంది· రైతులకు ప్రచారం చేసి ఇటువంటివి మనం అలవాటు చేయాల్సిన అవసరం కూడా ఉందని మనవిచేస్తున్నాము· ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ లైన్స్ ఇన్సులేషన్ పెంచుకోవాల్సిన అవసరం· ఉంది· కృష్ణా డీల్టాలో కనుమోలులో ఎ·పి· స్విచ్ ఉంది· మీరు పెట్టిన 9 గంటల కరెంటు సప్లయిలో కూడా ఆ కనుమోలు ఎ·పి·స్విచ్‌ని ఎప్పుడుపడితే అప్పుడు ఆపరేట్ చేయడం వల్ల షెడ్యూల్ ప్రకారం కరెంటు రాకుండా ఉండడానికి కారణాలు ఔతున్నాయి· ఇటువంటి పరిస్థితులు రాకుండా చూడాలని విన్నవిస్తున్నాను· గంగోలులో 130 కె·వి· సబ్‌స్టేషన్ శాంక్షన్ అయింది· దానిని వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను· అలాగే పమిడిముక్కలో 33 కె·వి· సబ్ స్టేషన్ సాంక్షన్ అయ్యింది దానిని కూడా తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము· ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను·

శ్రీ టి· భవ్యయ్య (పాలకొండ):– అధ్యక్షా, ఈ సభలో మాట్లాడిన సభ్యులందరి ప్రసంగాలు ఒకే తీరుగా ఉన్నాయని అనిపిస్తోంది· మేము బ్రేజిం బెంచీలలో ఉంటే ఈ పద్దతులను మేము సపోర్ట్ చేస్తున్నాము· కానీ ఆ పని అక్కడ ఉన్న వారు చేయడం లేదు· రాష్ట్రంలో ఉన్న మేజర్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్‌కి కేటాయించిన నిధులు ప్రపోర్షనేట్‌గా కేటాయించారు· పెద్ద ప్రాజెక్టుల నుంచి చిన్న ప్రాజెక్టుల వరకు మనకు కేటాయిస్తున్న నిధులు సఫిషియంట్‌గా లేవు· ప్రాజెక్టులు ప్రారంభించాము కాబట్టి నిధులు ఇవ్వక తప్పదన్న ఉద్దేశ్యంతో కేటాయిస్తున్నారు· ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయాలని నిర్ణయించుకొన్నప్పటికి ఆ సమయంలో పూర్తి కావడం లేదు· ఉదాహరణకు శ్రీకాకుళం జిల్లాలో వంశధార ఉంది· మద్దివలస ఉంది· మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించినంతవరకు నా నియోజకవర్గంలో జంపరకోట ప్రాజెక్టు 1977-78లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు శంకుస్థాపన చేశారు· అప్పుడు ఆ ప్రాజెక్టు అంచనా విలువ 19 కోట్ల రూపాయలు· నేటికి ఆ ప్రాజెక్టుపై 20 కోట్ల రూపాయల వరకు వెచ్చించడం జరిగింది· ఇంకా నిర్మాణం పూర్తి కాలేదు· ఇంకా 60 కోట్ల రూపాయలు కావాల్సి ఉంది· కానీ ఈ రోజు బడ్జెట్‌లో కేవలం ఒక కోటి అరవై లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారు· అంటే అప్పుచేస్తే వడ్డీ చెల్లించడమే తప్ప అసలు చెల్లించలేని పరిస్థితి లాగా ఉంది·

7·30 రా· ఈ విధంగా కాకుండా ప్రభుత్వం ఒక ప్లాన్ ప్రకారం 100, 60, 50, 20 కోట్ల రూపాయలను మైనర్, మధ్యతరహా, ప్రాజెక్టులను పూర్తిచేస్తే బాగుంటుందని, త్వరలో వాటిని పూర్తిచేయాలని మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి తమ ద్వారా మనవి చేస్తున్నాను· నా నియోజకవర్గంలో రైతులు ఈ ప్రాజెక్టులపై ఆధారపడి వున్నారు· ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు పడ్డాయనడం నిజం కాదు· నా నియోజకవర్గం పాలకొండ మండలం, ఇతర ప్రాంతాలలో వ్యవసాయానికి అవసరం అయిన సమయంలో వర్షాలు పడలేదు· 5, 7 తేదీలలో ముఖ్యమంత్రిగారు చెట్లను నాటే కార్యక్రమం మొదలు పెట్టిన నాటికి నేను అక్కడ పర్యటించాను· అప్పటికి కనీసం 75 శాతం వ్యవసాయం పనులు కూడా జరగలేదు· 10, 15 గ్రామాలలో తప్ప మిగతా గ్రామాలలోని రైతులు అందరూ పనిలేక, రైతు కూలీలుగా వలస వెళ్లిపోవడం జరుగుతోంది· అక్కడ సాగు నీటికి, త్రాగునీటికి అసలు అవకాశమే లేదు· ఈ విషయం గూర్చి 1985 లో నేను ఎం·ఎల్·ఏ·గా వచ్చినప్పటి నుంచి ఈ సమస్య మీద మాట్లాడడం జరుగుతోంది· రిప్రజెంటేషన్స్ కూడా యిచ్చాను· మా జిల్లా వెనుకబడిన ప్రాంతం, అక్కడి వారంతా వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు· కనుక ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరుతున్నాను· నాబార్డ్ నుంచి లోన్ తీసుకుని దీనిని పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను· రిప్రజెంటేషన్స్ కూడా యిచ్చాము· ప్రభుత్వం యిక్కడున్న సీనియారిటీని గుర్తించాలి· ప్రాజెక్టులు వున్నాయి· కానీ వాటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వం వద్ద నిధులు శూన్యం· మా నియోజకవర్గంలోని ఈ చిన్నకారు ప్రాజెక్టులను, తక్కువ డబ్బుతో అయ్యేవాటిని పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను: మా ప్రజలంతా కూడా హృదయపూర్వకంగా ఆశిస్తున్నారు· మా పాలకొండ నియోజకవర్గంలో మద్దివలస

ప్రాజెక్టును పూర్తి చేయవలసిందిగా మేము అడిగాము. 1987-88 ఆర్థిక సంవత్సరం, పాలకొండ నియోజకవర్గంలోని జంపరకోట ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగింది. అయితే యిప్పుడు యిచ్చిన ఆలకేషన్‌లో అందుకోసం ఒక్కపైసా కూడా కేటాయించబడ లేదు. దాని ప్రస్తావనే లేదు. ఈ మధ్యవలస ప్రాజెక్టు క్రింది ఒణుకూరు, పాలకొండ, ఎచ్చర్ల, చీపురుపల్లి నియోజకవర్గాల ప్రజలంతా ఆధారపడి వున్నారు. రేగడి మండలంలో 6వ తేదీన, 7వ తేదీన సంతగడ్డ మండలంలో చెట్టు నాటే కార్యక్రమానికి నేను స్వయంగా వెళ్లడం జరిగింది. అప్పుడు అక్కడ నేను గమనించింది 75 శాతం కూడా వ్యవసాయం పనులు జరగక పోవడం. నాగావళి ఛానల్‌కు అనుకుని వున్న 10, 15 గ్రామాలు తప్ప మిగిలిన గ్రామాల్లో ఎక్కడా నాట్లు కూడా సరిగా పడలేదు. ఎక్కడా నాగటి చాళ్లే లేవు. ఈ జంపర కోట మెయినర్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఎస్టిమేషన్ 6 కోట్ల రూపాయలు. టి.డి.పి. 3 సంవత్సరాల క్రితం అందుకోసం 2, 3 కోట్ల రూపాయలు బడ్జెటులో కేటాయించారు. పని ప్రారంభించారు. అయితే 1989 నుంచి 1994 వరకు కాంగ్రెసు పార్టీ వచ్చిన తరువాత దీని మీద ఏ మాత్రం కేటాయింపు యివ్వలేదు. మళ్లీ ప్రాజెక్టుకు పనులు పూర్తి చేయాలంటే ఈ రోజు 5 కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. ఈ రోజు బడ్జెటులో ఈ జంపరకోట గూర్చి ఏమీ లేదు. 5 కోట్లు అవసరమైన దీనికి 2, 3 కోట్లు యివ్వడం కూడా చేయలేదు. కనుక దీనికి 5 కోట్ల రూపాయలిచ్చి పూర్తి చేయాలని చిన్న చిన్న ప్రాజెక్టుల పని పూర్తి చేసి ప్రజలకు సహాయం చేయాలనీ, తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మనం మన పొలిటికల్‌గా వచ్చేందుకుగాను చిన్న చిన్న ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నాము. వాటిని పూర్తి చేయడంలేదు. ప్రారంభించిన వాటిని పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలలో వ్యతిరేకత వస్తున్నది.

ఇచ్ఛాపురం భావదా నదిపై అరకభద్ర ప్రాజెక్టు ఎస్టిమేషను కాస్టు 19 కోట్ల రూపాయలు. ఈ విషయంలో ఒరిస్సాకు మనకు డిస్‌ప్యూట్ వచ్చింది. చర్చల అనంతరం ముంపుకు గురి అయ్యే ప్రాంతాలకు వారు పరిహారను యిస్తాము అన్నారు. మనకు అనుకూలంగా పరిహారను యిచ్చారు. కానీ దానిని చేయడానికి యిప్పుడు మన వద్ద కనీసం నిధులు కూడా లేవు. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నాటి ఒరిస్సా ముఖ్యమంత్రి పట్నాయక్ మనకు అవకాశం యిచ్చినప్పటికీ యిప్పటికీ మనం దానిని పూర్తి చేసుకోలేకపోయాము. కనుక ఈ సమస్యను పరిష్కరించుకుని సత్వరం ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలని కోరుతూ, నాకీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. శోభనాద్రి చౌదరి (గుడివాడ):- అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినప్పటికీ కరెంటు, నీళ్లు లేని స్థితిలో వున్నాము. అంధ్రా అంటే ముదనష్టంగా తయారు అయింది. ఇందుకు కారకులు ఎవరని నేను ఎవరినీ నిందించను. 50 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా దిగజారిన స్థితిలోనే వున్నాము. వేరే రాష్ట్రాలన్నీ మరీ యింత హీనస్థితిలో లేవు. మన రాష్ట్రమే చాలా దిగజారిపోయింది. దీనికి

ఒకపార్టీ కారణం అని నేను చెప్పను- నేను రైతుబిడ్డను- ఈ కరెంటు, నీటి కొరతకు కారకులెవరని ప్రశ్నిస్తున్నాను- ఎక్కడా లేని అరాచకం మన రాష్ట్రంలోనే వుంది- మన రైతులు బాధలు పడుతున్నారు- కనుక ఈ విషయంలో మనకు ఒకసారి వెనుకకు వెళ్ళి చూసుకుంటే మనకు తెలుస్తుంది- మన రాష్ట్రానికి వున్న వనరులు, సహజ సంపద యింకే రాష్ట్రంలోనూ లేదు- అయినా వాటిని మనం సద్వినియోగం చేసుకోవడం లేదు- మనం ఈ స్థితికి దిగజారడానికి కారణం రామెటీరియల్స్‌ను దొంగలపాలు చేయడమే- అందువల్లనే మనకే పరిస్థితి వచ్చింది- గతంలో పరిపాలించిన వ్యక్తులే ఈ నిధుల దుర్వినియోగానికి కారకులు- కరెంటు విషయంలో సమర్థవంతంగా అవకతవకలు లేకుండా పనులు జరపాలంటే నిధులు లేవు- నిధులున్నా పనులు చేసేందుకు యంత్రాలు లేవు- ట్రాన్స్‌ఫార్మర్స్, కండక్టర్స్, సబ్‌స్టేషన్స్ అన్నీ ఎక్కడికక్కడ సరైన స్థితిలో లేవు- వాటికొరకు ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తోంది- ఒకవేళ కొత్తవాటిని కొన్నా వాటిని నడిపే పరిస్థితులు యిప్పుడు మనకు లేవు- కనుక ఈ విషయాలలో మనం వాదోపవాదులు పడకుండా పార్టీలకతీతంగా కూర్చుని చర్చించి రాష్ట్ర ప్రజల బాగును, రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తప్పనిసరిగా పరిష్కార మార్గాలను ఆలోచించి, సమస్యలను పరిష్కరించాల్సి వుంది- 'కృషితోనాస్తి దుర్భిక్షం'- అని మనం చేయలేనిది ఏమీ లేదు-

ఉదాహరణకు కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో మైనర్ ఇరిగేషన్ కొరకు నేను రైతులను యిన్వాల్వ్ చేసి ఒక స్కీములో 5 కాల్వలలోని పూడికను తీయించడం జరిగింది- తరువాత దానిని చూసిన వారంతా 15 ఏళ్ళవరకూ యిక కాల్వలను త్రవ్వే అవసరం లేదన్నారు- కనుక నేను చెప్పేదేమంటే ఈ విధంగా చేయడం ద్వారా రైతుల పరిస్థితులు బాగుపడతాయి; కనుక మైనర్ ఇరిగేషన్ పథకాలలో ప్రజలను, రైతులను యిన్వాల్వ్ చేయవలసిందిగా, పథకాలను పూర్తి చేయించి రాష్ట్రాన్ని అభివృద్ధి పంథాలో నడిపించ వలసిందిగానూ కోరుతున్నాను- ఈ విధానం వల్ల సత్వర ఫలితాలను పొందడానికి అవకాశం వుందని కూడా తమ ద్వారా మంత్రిగారికి మనవిచేసుకుంటున్నాను-

(శ్రీమతి వై- సీతాదేవి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

7-40 రా- నేను రెండు, మూడు కాలువలు తవ్వితే అన్నీ కాలువలు ప్రాక్టికల్‌గా త్రవ్వించి మాశాను- మీరు కూడా ప్రాక్టికల్‌గా మాడండి- వీధుల్లోకి కూడా దుబారా జరుగుతున్నది- ఇప్పుడు మీరు ఎన్ని ప్రాజెక్టులు తీసుకొన్నారు? ఎన్ని ప్రాజెక్టులు ప్రయోజనకారికి ఇచ్చారు? ఎప్పుడు పూర్తి చేస్తారు? ఎంత డబ్బు ఖర్చు అవుతుంది? మీ ప్లాన్ ఏమిటి అవేవీ మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను- పెద్ద వారు అనుభవం ఉన్నవారు ఎందరో ఉన్నారు- వారు అందరు చెప్పింది వింటే నాకు ఆనందంగా వున్నది- ప్రతీ సబ్జెక్టు మీద ఏదో చెప్పారు అనేది కాకుండా మంచి చెడితే పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నాను- రామిరెడ్డి ఆవరణలో పెట్టాలని నేను మనవిచేస్తున్నాను- అల్‌మట్టి డ్యాం కట్టడంవలన మన రాష్ట్రానికి నష్టం జరుగుతున్నది- ఎవరు ఇచ్చారు అవకాశం? గతంలో

ఎవరు పరిపాలించారు? ఒకరిని ఒకరు తిట్టుకొంటున్నాము, దీనివల్ల ప్రయోజనం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. పార్టీలకు అతీతంగా సమయస్ఫూర్తిగా ఆలోచించండి. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అనే ఉద్యమాన్ని నడిపి దానిని సాధించాము. స్వాతంత్ర్యం సాధించడానికి శ్రీ పట్టాభి సీతారామయ్య దగ్గర నుంచి, మనం అందరం ముందు ఉన్నాము దాంట్లో మేము అందరం బాధ్యులం. మీరు పార్టీలకు అతీతంగా చేయండి. ఊరికే గంటలు తరబడి పోట్లాడుకుంటే ప్రయోజనం ఉండదు. ఇది చేశాము, అది చేయండి అని మేము అంతా కలసికట్టుగా ఉంటామనేది తీసుకురావాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. నేను కొంచెము ఎక్కువగా మాట్లాడుతున్నాను. నాకు ఉన్న అభిప్రాయాన్ని మీ ముందు పెట్టాను. ఎవరినో అనాలని కాదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. విద్యుచ్ఛక్తి విషయం పూర్తిగా సక్సెస్ కావాలంటే – 40 శాతం విద్యుత్ దుర్వినియోగం అవుతున్నది. అవినీతిని అరికట్టాలి. సబ్‌స్టాండర్డ్ ట్రాన్స్‌ఫార్మర్సును, కండక్టర్సును కొంటున్నారు. ప్రతి దానిని కూడా పరిశీలన చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. కాశిరెడ్డి:– అధ్యక్షా, నీటిపారుదల, చిన్ననీటిపారుదల, విద్యుచ్ఛక్తి, ఎన్విరాన్‌మెంటు పద్దులకు నా మద్దతు తెలియచేస్తూ మరి కొన్నిసూచనలు తమ ద్వారా తెలియజేస్తున్నాను. కృష్ణా మిగులు జలాలను రెండు వేల సంవత్సరం వరకు వాడుకోనేటటువంటి హక్కు మనకు ఉంది. ఇంకా 4 సంవత్సరాలు మాత్రమే మనకు టైము ఉంది. ఈలోగా మిగులు జలాలను వాడుకోవాలంటే దాదాపు 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసియున్నది. ఆ రకమైన ప్రాజెక్టులు మనకు కొన్ని ఉన్నాయి. 1976లో మద్రాసు నగరానికి 15 టి.ఎం.సి.ల మంచినీరు ఇవ్వాలని ఆనాటి ముఖ్యమంత్రుల సమావేశంలో ఒప్పందం కుదిరింది. అది రూపాంతరం చెందిన తరువాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్.టి. రామారావుగారు దానికి తెలుగుగంగ అని నామకరణం చేశారు. మద్రాసుకు త్రాగునీరు, రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించేటటువంటి బృహత్తర మైనటువంటి దానికి కార్యరూపం దాల్చిన సంగతి, ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది రాయలసీమకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పెద్దలు చెప్పారు. పత్రికల వాళ్లు కూడా ఇస్తున్నారు. అప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు మద్రాసుకు నీరు ఇవ్వాలని రాయలసీమకు సాగునీరు ఇవ్వాలనే విషయం ప్రస్తావించకుండా, రాయలసీమకు న్యాయం చేకూర్చకుండా ఆనాడు, అధికారంలో ఉన్న పార్టీవారు ఒకసారి ఆలోచించుకోవాలని మనవి చేస్తున్నాను. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం రాయలసీమకు అన్యాయం జరిగిందని గొంతెత్తి అరిచినంత మాత్రాన ఉపయోగం లేదు. వాస్తవ పరిస్థితులు గమనించాలని మనవి చేస్తున్నాను. ఈ రోజు రాయలసీమకు నీరు అందించడమే కాకుండ నెల్లూరు జిల్లాలో కూడా కొంత మేర నీరు అందించడం జరిగింది. రెండు వేల సంవత్సరం నాటికి మనం ఈ ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేసుకోవాలి. లేకపోతే భావితరాల వారు మనలను క్షమించరు. రాజకీయంగా విమర్శలు చేసుకోవడం ద్వారా మనకు కార్యరూపం సిద్ధించదు. మనం కర్నాటక ప్రజలను ఆదర్శంగా తీసుకోవాలి. ప్రభుత్వ బాండ్లను రెఫరెండమే కాని ఆర్థిమట్టి డ్యాంను నిర్మించుకొంటున్నారు. ఈ రోజు నీటితీరువాను పెంచాలని ప్రతిపాదనలు

చేస్తే అందోళన చేస్తున్నారు- 1950లో నీటితీరువా ఎకరానికి 60/- రూపాయలు ఉండేది- అప్పుడు ధాన్యపు బస్తా ఖరీదు 20/- రూపాయలు, అంతకులోపే ఉండేది- ఈ రోజు వరిచేలోకి నీరు సక్రమంగా అందించాలనే ఉద్దేశ్యంతో ఒక బస్తా ధాన్యం నీటితీరువా అంటే అందోళన చేస్తున్నారు- కాలువల మరమ్మత్తు చేపట్టడానికి నీటితీరువా వల్ల వచ్చే నిధులలో 50 శాతం వరకు ఖర్చు అయిపోతాయి- కాగా మిగిలిన 50 శాతం నిదులు మేజర్ కెనాల్సు రిపేరు చేయడానికి- వరదరాజస్వామి గుడి ప్రాజెక్టు – ఇట్లాంటి స్కీములు చాలా ఉన్నాయి- శ్రీ శివభాష్యం అంజనేయులు అనే ఆయన వరదరాజస్వామి గుడి ప్రాజెక్టు పూర్తి అయ్యే వరకు గడ్డంతీయను అని అన్నాడు- మరి ఇప్పుడు ఆయన ఉన్నాడో లేదో తెలియదు- రాయలసీమకు అన్యాయం జరిగింది- తెలంగాణాకు అన్యాయం జరిగింది లేకపోతే కోస్తాకు అన్యాయం జరిగింది అని అనుకొంటూ రాజకీయ ఒత్తిడివలన లేకపోతే ప్రాతేయతత్వం వలన ప్రాజెక్టుకు ఇంత కేటాయింపుకొంటాము- కాని ప్రాజెక్టులు పూర్తి కావడం లేదు- ఎస్టిమేటెడ్ కాస్టు 10 రెట్లు పెరిగిపోతావున్నది- తిరుపతికిపోతే అక్కడ ఉన్న మంగలి ఒక బొరిక పెడతాడు, ఎందుకంటే అందరికీ ఒకేసారి చేయలేడు, అక్కడక్కడ పెట్టుకొంటూ పోతాడు- అట్లాగ ఉన్నది మన బడ్జెటు- ప్రాంతాల వారిగా ఏ ఏ ప్రాజెక్టుకు ఎంత తక్కువ వ్యవధి ఎంత తక్కువ ఖర్చు అవుతుందో దానిని సెలక్టు చేసుకోవాలి- అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ఎంఎల్ఏలతో చర్చించి స్కీమ్స్ సెలక్టు చేసుకుంటే మనయొక్క ప్లాన్ కాస్టు పెరగకుండా అనుకొన్న వ్యవధిలో మనం పూర్తి చేసుకోడానికి అవకాశం ఉంటుంది- మూడు వెనుకబడిన జిల్లాలోని ప్రాంతాలను తీసుకొని ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేశారు- నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి, కడప జిల్లాలోని బద్వేల్, ప్రకాశం జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు వరప్రసాదమైన వెలుగొండ ప్రాజెక్టునూ పూర్తి చేసుకోడానికి ప్రపంచ బ్యాంకు ద్వారా కాని లేకపోతే ప్రయివేటు ఇన్స్టిట్యూషన్సు ద్వారా నిధులు సమకూర్చుకొని పూర్తి చేయకపోతే భావితరాలవారు క్షమించరని మీ ద్వారా మనవిచేస్తున్నాను-

7-50 రా- అదే విధంగా ఈ మేజర్ ఇరిగేషన్‌లో మాత్రం కెనాల్స్ రిపేర్స్ పేరిట, పూడిక తీత పేరిట కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతోంది- మేన్యుయల్ వర్క్, మనుష్యులు పని చేసి కెనాల్‌కు నీళ్లు వదలకముందు పని మొదలుపెడతారు- తరువాత నీళ్లు వదలిన తరువాత బిల్లులు చేసుకొని తినడం అది మామూలు, ఆ మేజర్ కెనాల్స్‌కు కూడా సక్రమంగా పనికావడం లేదు నిధులు దుర్వినియోగం జరుగుతోంది కాబట్టి నేను మీ ద్వారా మంత్రిగారికి మనవిచేసేది యంత్రాల ద్వారా వొక్కెనన్స్ పెట్టి పనిచేస్తే మాత్రం మనకు శుద్ధంగా, లెవెల్‌గా పని జరుగుతుంది, ఏ విధంగా కూడా అవినీతి జరగదని మనవిచేస్తున్నాను- ఆ జి-వో-ని అమెండ్ చేసి మెషనరీ ద్వారానే కాలవల పనిచేయాలని జి-వో ఇవ్వాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను- అదేవిధంగా డ్రెయినేజ్ నిస్సమ్, రూ-12 కోట్లు ఎలాకేట్ చేశారు- కాంగ్రెస్ సభ్యులు అసలు వినడం లేదు- విమర్శలు చేయడమే కాని వినే ధోరణిలో లేరు- రూ- 12 కోట్లు మాత్రం ఎలాకేట్ చేస్తే రూ- 8 కోట్లు యంత్రాంగం ఖర్చుకే పోతుంది మెయిన్‌టినెన్స్‌కే- మరి రూ- 4 కోట్లు ఉంటే ఏ మేరకు పనిచేస్తారో

ఒకసారి గమనించాలి మీ ద్వారా మనవిచేస్తున్నాను. పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి, ప్రకాశం, కృష్ణా జిల్లాలు – ప్రకాశం జిల్లాలో చీరాల మొదల్నెన ప్రాంతాలు అన్నీ కూడా డ్రెయినేజ్ వల్ల ఈ మురుగు కాలువలు పనిచేయక– గత ప్రభుత్వాలు ఎక్కడో అప్పర్ రీచెస్‌లో మాత్రం పనులు చేసేవారు లోయర్ రీచెస్‌లో పనిచేయనందువల్ల ఫ్లడ్స్ వచ్చి రెతాంగము కోట్ల రూపాయల పంట నష్టపడినటువంటి సంగతి మీకు మనవిచేస్తున్నాను. దీనిని సక్రమంగా రెక్టిఫై చేయవలసిన అవశ్యకత ఉంది. ఇన్‌కంప్లీట్‌గా ఉన్న పనులు అన్నీ ప్రభుత్వం చేపట్టాలి. ముగ్గురు ఛీఫ్ ఇంజనీర్స్ సి.ఇ.ఆర్.పి. నిధుల మీద ఒక సమగ్ర నివేదిక ఇచ్చినారు. ఎక్కడ ఏ వర్క్స్ ఎలా యథాతథంగా ఉన్నాయో అదే విధంగా క్లోజ్ చేయాలని చెప్పినారు. లోయర్ రీచెస్‌లో కంప్లీట్ కానందువల్ల ఈ మురుగు కాలవలు ఫ్లడ్ వచ్చి ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉంది. దీనిని ప్రభుత్వం రూ. 12 కోట్లలో రూ. 8 కోట్లు జీతభత్యాలకు, యంత్రాంగానికి సరిపోతే రూ. 4 కోట్లతో ఏ విధంగా ఖర్చు పెడతారో వివరించవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను. ఈనాడు పులిచింతల రిజర్వాయర్ క్లియరెన్స్ వచ్చింది. అది సత్వరం చేపట్టాలి. పోలవరం బాదేష్ – దీనిని బ్రేకప్ చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేసి క్లియరెన్స్ రాకపోతే – మనకు గోదావరి నదిలో 1500 టిఎమ్‌సి వాటర్ వృధాగా పోతూ ఉంది. అల్‌మట్టి డామ్ కనస్ట్రక్ట్ చేస్తే, అది చేయడం అంటూ జరిగితే మాత్రం మనకు నాగార్జునసాగర్, శ్రీశైలం డామ్‌లు కేవలం క్రీడాప్రాంగణాలుగా మిగిలిపోయేటటువంటి ప్రమాదం ఉంది కాబట్టి వెంటనే ఈ ఇష్యూ మీద ఆల్‌మట్టి డ్యామ్ విషయములో అన్ని పక్షాలు చిత్తశుద్ధితో కృషిచేయాలి. కేవలం రాయకీయ లబ్ధికోసం ప్రచారం చేయకూడదని కోరుతూ మరి ఆనాడు 1992లో అప్పుడు ముఖ్యమంత్రులు సమావేశములో కూడా 2000 సంవత్సరం నాటికి మనకు ఉన్నటువంటి జలాలను ఇప్పుడే పంచుకుందాము అనే సూచన చేయబట్టే కర్నాటక వారికి ఒక అవకాశం కలిగింది. మరి ఈ విషయాన్ని మనము వెనుకటి ఈ రాజకీయాల స్థాలికి పోకుండా ఆల్‌మట్టి డామ్ నిర్మాణం అనే విధానంలో మరి ముఖ్యమంత్రిగారు కానివ్వండి, ప్రతిపక్షాలు కానివ్వండి కేంద్రప్రభుత్వం మీద, అధికారములో ఉన్నటువంటి ప్రధానమంత్రి మీద ఒత్తిడి తీసుకువచ్చి దీనిని ఆవే విధానానికి ప్రయత్నం చేయాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఈ మేజర్ ఇరిగేషన్‌లో రూ. 400 కోట్లు, రూ. 500 కోట్లు విలువైనటువంటి మెషినరీ వృధాగా ఉంది. వాటిని అన్నిటిని డిస్పోజ్ చేయండి, లేదా ఇతర ప్రాజక్ట్‌లకు డైవర్ట్ చేసుకోండి. వర్క్ ఛార్జెడ్ ఎంప్లాయీస్‌ని నిర్మాణం చేసుకొనేటప్పుడు రిక్రూట్ చేసుకొని, ఈ ప్రాజెక్టు కంప్లీట్ అయినా కూడా ఆ ఎంప్లాయీస్ అదే ప్రాజెక్ట్ క్రింద పనిపాట లేకుండా ఉన్నారు. కోట్లాది రూపాయలు వారికి జీతభత్యాలు పనిలేకుండా చెల్లిస్తున్నాము. ఎందువల్లనంటే సిక్స్ పాయింట్ ఫార్ములా అడ్డం వచ్చినందువల్ల వేరే ప్రాజెక్టులకు డైవర్ట్ చేసుకోలేక ఈ విధంగా ఉంది. దీనిని కూడా రెక్టిఫై చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఎల్.బి. స్కీమ్స్‌లో హెడ్.బి. కనక్వన్స్ కాకుండా ఎల్‌బి కనక్వన్స్ రెతులకు ఇస్తే రెతాంగానికి మేలు చేకూరుతుందని కూడా మనవి చేస్తున్నాను. మైనర్ ఇరిగేషన్‌లో దాదాపు కొన్ని రిజర్వాయర్స్ మా ప్రకాశం జిల్లాలో

తీసుకుందాము· ఈ యొక్క చేపల సంఘాలు ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీల పేరుతో కేవలం కొంతమంది మిడిల్‌మెన్ మాత్రమే బెనిఫిట్ అవుతున్నారు· రూ· 100 కోట్లు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఆక్షన్స్ ద్వారా ఆదాయం వస్తుందని వెయ్యి కోట్ల వరకు బిజినెస్ జరగుతుంన్నా ఫిషరీస్ డిపార్ట్‌మెంటుకు ఒక కోటి రూపాయలు కూడా లాభం రావడం లేదు· పబ్లిక్ ఆక్షన్ చేసినందువల్ల రూ· 100 కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం స్తుంది, మీరు ఆలోచించండి· మంత్రిగారు వింటున్నారో, లేదో ఈ ఆక్షన్ చేసినందువల్ల 50 శాతం రిజర్వాయర్స్ మెయింటినెన్స్‌కి ర్నెతాంగానికి ఇవ్వండి, 25 శాతం అక్కడ ఉన్నటువంటి ఫిషర్‌మెన్ వెల్‌ఫేర్ కోసం ఆ యొక్క చేపలు పట్టేటటువంటి వృత్తి మీద ఆధారపడిన ఫిషర్‌మేన్‌కి కేటాయించండి· ఈ రోజు ఫిషర్‌మెన్‌కు కూడా ఈ సహకార సంఘాల వల్ల ఒక్క రూపాయి కూడా చెందడం లేదు· మిడిల్‌మెన్ కొన్ని వోట్ల బాంబులు వేసుకుంటున్నారు, తగాదాలు, ఘర్షణలు పడుతున్నారు చేపల చెరువుల కోసం· దీని మీద మంత్రిగారు పబ్లిక్ ఆక్షన్ పెడితే ప్రభుత్వానికి ఆదాయం ఉంది, రిజర్వాయర్స్ మెయిన్‌టెయిన్ చేసుకుంటారు· రెండోది, రిజర్వాయర్స్ కలుషితమ్మైపోతున్నాయి· కన్‌టామినేషన్ ఆఫ్ వాటర్, ఇకలాజికల్ బ్యాలెన్స్ మెయిన్‌టెయిన్ చేసుకోవమ్మ దానిలో ఈ యొక్క ఫీడింగ్ ఇస్తున్నందువల్ల ఆ రిజర్వాయర్స్‌లో వాటర్ కలుషితమ్మై ఎన్నో అంటురోగాలు వస్తున్నాయి· వీటిపైన దర్య తీసుకోవాలి అని మీ ద్వారా మంత్రిగారికి నేను మనవిచేస్తున్నాను· అట్లాగే డ్రై ఏరియాస్, మెట్ట ప్రాంతాల్లో ముప్పయి ఫీట్ తరువాత షేట్‌రాక్ ఫారమ్ అయి ఉంటుంది· బోర్‌వెల్స్ వేస్తే నీళ్ళుపడవు· కాబట్టి చెక్‌డామ్స్ అవశ్యకత చాలా ఉంది· మేము 1983 నుంచి చెక్ డామ్స్ అవసరమని చెపుతున్నాము· మెట్ట ప్రాంతాలలో సాటిల్మెట్ చిత్రం ద్వారా మనకు రివోర్సు ఉంది· అటువంటి ఏరియాస్‌ను ఐడెంటిఫై చేసుకొని ఆ ఏరియాస్ డెవలప్ చేసుకోక పోతే అక్కడ ఉన్నటువంటి బేక్‌వర్డ్ ఏరియాస్ డ్రాట్ ప్రోన్ ఏరియాస్ నుంచి హ్యాదరాబాదు సిటీకి వచ్చేస్తే కృష్ణా నది జలాలు మొత్తం మంచినీళ్ళుగా ఇచ్చినా కాని ఈ సిటీ పీపుల్‌కి చాలవు· అటువంటి ప్రమాదకరమ్మైన పరిస్థితి రాకుండా చూడాలి· బేక్‌వర్డ్ ఏరియాస్‌కి ఏమీ చేయకూడదని నిర్బంధం వహిస్తే మాత్రం ప్రమాదకరమ్మైన పరిస్థితి వస్తూ ఉంది· కొన్ని వోట్ల అవసరమ్మైన డీప్ రిగ్స్ డ్రిల్ చేయండి· అరువందల ఫీట్ బోర్స్ అనంతపురం జిల్లాలో సక్సస్ అయినట్లు ప్రకాశం జిల్లాలో మెట్ట ప్రాంతాలలో డ్రిల్ చేయండి· తద్వారా ఇరిగేషన్ వేసుకోవడానికి అవకాశం ఉంటుందని మీకు మనవిచేస్తున్నాను· అట్లాగే తుంగభద్ర డామ్ – దీనికి మన రాష్ట్రం నుంచి ఒక ఎస్·ఇ· ఉంటారు, కర్నాటక నుంచి ఒక ఎస్·ఇ· ఉంటారు, పెంట్రల్ గవర్నమెంటు నుంచి ఒక సెక్రటరీ ఉంటారు· కాని మెయింటెయిన్ చేసేది ఒక ఆఫీసు కాని ఇవన్నీ మానిటరింగ్ చేసేది కర్నాటక నుంచే· దీనివల్ల మనకు ఏమీ ఫలితం లేదు· తుంగభద్ర లోయర్ లెవల్‌లో లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకొని కర్నాటక వారు చాలా వాటర్ పిల్‌ఫరేజ్ చేస్తున్నారు·

8·00 రా· దానిమీద ఏ విధమ్మైన దర్య తీసుకోగలుగు· కాబట్టి దానిని శాశ్వతంగా మార్చేటట్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలి· అది కర్నాటక ప్రభుత్వం కంట్రోల్‌లో వుండ్లే అక్కడి

షోలేసు యంత్రాంగం సహకారం కావాలంటే కూడా మనకు ఉండదు. మన ఇంజనీరింగ్ సిబ్బందిని, మన రైతులనూ అక్కడ హరాస్ చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. కాబట్టి దీనిమీద కూడా ప్రభుత్వం స్పందించాలని మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, చెప్పాలంటే చాలా ఉన్నాయి. చాలా సందర్భాలలో ఇరిగేషన్ గురించి చెప్పడం జరుగుతోంది తప్ప నాక్కైతే ఫలితం కనిపించడం లేదు. చెప్పడం ధర్మం కాబట్టి హౌస్‌లో చెప్పకతప్పదు .....

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి:- ఇప్పటికైనా నిజం చెప్పారు ....

శ్రీ ఎం. కాశిరెడ్డి:- ఇక ఎలక్ట్రిసిటీ విషయానికివస్తే ఛార్జీలు పెంచక తప్పని పరిస్థితి, దీనిని మేము సమర్థిస్తున్నాం. అయితే మెట్ట ప్రాంతాలలోనే రైతులు కోదేది ఏమిటంటే మాకు కంటిన్యూస్‌గా 9 గంటలపాటైనా కరెంట్ ఇవ్వండి. లేకుంటే నీరు పెట్టుకోవాలంటే 20 సార్లయినా కరెంట్‌తో తొందని అంటున్నారు. ఇక పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంలో ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్‌గారికి అనేకసార్లు రిప్రజెంట్ చేసాము. మాకు పేద ఈర్నపాడు అనే చోట సబ్-స్టేషన్ కంప్లీట్ అయి ఒక సంవత్సరం అయింది. కానీ అక్కడ పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఇంతవరకూ సప్లయి కాలేదు. 106 ఎం.వి.ఎ. కెపాసిటీ కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ కొన్ని చోట్ల వున్నాయి. మనం పర్మన కెపాసిటీ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను కూడా సప్లయి చేయలేని స్థితిలో ఉన్నాం. అందువల్ల కావలసిన కెపాసిటీ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను సప్లయి చేసేందుకు చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను. మేరు ఈ పనిచేస్తే విద్యుత్ ఛార్జీలు పెంచినందుకుగాను రైతులేమీ బాధపడడంలేదు. వెస్ట్ గోదావరి వంటి ప్రాంతంలో రైతులు ఆందోళన చేసి ఉండవచ్చు. మోటార్లు లేని ప్రాంతాలలో కూడా ఆందోళనలు జరిగాయి. కాబట్టి ఇది రాజకీయం కావచ్చు. ఇంకేమైనా కావచ్చు. అది అటుంచి నేను మనవిచేసేది మీరు మెట్ట ప్రాంతాలలోని రైతాంగానికి కంటిన్యూస్‌గా 9 గంటల పాటైనా పవర్ సప్లయివ వుండే విధంగా పవర్ ట్రాన్స్‌ఫార్మ్స్‌ను సప్లయి చేయండి. ఫ్యూజ్ లింక్స్ లేక ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. మీరు 14 వేల ట్రాన్స్‌ఫార్మ్స్‌ను సప్లయిచేశారు కాని అవసరమైన ఫ్యూజ్ లింక్స్, ఫ్యూజ్‌వైర్స్ వంటి వాటిని సప్లయిచేస్తే వీం పోయింది? ఇలాంటి చిన్నచిన్న వాటికి ఎక్కువ డబ్బు కూడా ఖర్చుకాదు. ఇలాంటి చిన్న ఐటమ్స్‌కు డబ్బు ఖర్చుపెట్టకపోతే దానివల్ల ట్రాన్స్‌ఫార్మర్స్ పాడైపోతే రైతులు వారం, పది రోజుల ట్రాన్స్‌ఫారమ్స్ రిపేర్స్‌కే తిరిగే పరిస్థితి ఏర్పడుతోంది. కనీసం 20, 25 కిలో మీటర్ల రేడియస్‌లో ట్రాన్స్‌ఫార్మర్స్ వైండింగ్ షేప్ సెంటర్స్‌ను ఏర్పాటుచేయండి. దీనివల్ల వెంటవెంటనే రైతులు రిపేర్స్ చేయించుకొనే అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. ఇకపోతే పిల్ఫరేజ్ గురించి అందరూ చెప్పడం జరిగింది. దీనిని అరికట్టవలసిన అవసరం ఉంది. ఎన్నో ప్రాంతాలలో ఇండస్ట్రియలిస్ట్స్ అలాగే సినిమా హాల్స్‌వారు డైరెక్ట్ కనక్షన్స్ పెట్టుకొని పిల్ఫరేజీకు పాల్పడుతున్నారు. సినిమా హాల్స్‌లో ఫ్యాక్టర్‌కు మాత్రం మీటర్

కనక్షన్ పెట్టుకొని ఫ్లాట్స్‌కు, ఫ్యాన్స్‌కు డైరెక్ట్ కనక్షన్ పెట్టుకోవడం జరుగుతోంది. ఇవన్నీ డిపార్ట్‌మెంట్‌వారికి తెలిసే జరుగుతుంటాయి. కాబట్టి దీనిని అరికట్టాలి. అందుకు స్పెషల్ స్క్వాడ్‌ను ఏర్పాటుచేయాలి. కావాలంటే యువకుల్ని రిక్రూట్ చేసుకొని విజిలెన్స్ విభాగాన్ని పటిష్టం చేసి ఇన్‌కంను జనరేట్ చేసుకోవాలి. మనకున్న జనరేషన్ డిమాండ్‌కు తగ్గట్టుగా లేదు. పరిస్థితి ఇలాగే వుంటే రెండు వేల సంవత్సరం నాటికి కూడా మనకు విద్యుత్ కొరత తీరదు. ప్రస్తుత పరిస్థితులలో మనం రేట్లను పెంచక తప్పదు. దానిని అన్నీ పక్షాలవారూ సమర్థించాలి. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు మన దగ్గర లోయస్ట్ రేట్స్ ఉన్నాయని చెప్పకతప్పదు. ఏమైనప్పటికీ రైతుల ఇబ్బందుల్ని తొలగించడానికి తగిన కెపాసిటీ వున్న ట్రాన్స్‌ఫార్మర్స్‌ను సప్లయి చేయాలని కోరుతూ ఈ సందర్భంలో ఒక విషయం మనవిచేయదలచుకొన్నాను. పొల్యూషన్ విషయం తీసుకొంటే మేము చేమకుర్తికి వస్తుంటే అక్కడ పెద్ద పెద్ద ఇండస్ట్రీస్‌వారు గ్యాస్‌ను తోడివేస్తుంటే పెద్ద పెద్ద బావులలాగా ఏర్పడుతున్నాయి. వారు వేసిన కుప్పలు పేరుకుపోయి ఎంత భయంకరంగా తయారవుతున్నాయంటే అక్కడ వాటర్ మొత్తం కంటామినేషన్ అయి దోమలు విపరీతంగా పెరిగిపోయి మలేరియా వస్తోంది. దీనివల్ల అనేకమంది ప్రజలు చనిపోయారు. అయినప్పటికీ వారిపై ఎలాంటి చర్యా లేదు. అట్లాగే రోడ్డును ఆనుకొనే స్టోన్ క్రషర్స్ ఏర్పాటుకు అనుమతిచ్చారు. దీనివల్ల రాత్రిగానీ, పగలుగానీ రోడ్డుపై పూర్తిగా డస్ట్ చేరి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాబట్టి ఇలాంటివాటిన్నింటినీ మీరు రెక్టిఫై చేయవలసిన అవసరం ఉంది. సిటీలో చూస్తున్నాం, వాహనాలు వదలే పొగవల్ల వాతావరణం ఏ విధంగా కాలుష్యమవుతోందో చూస్తున్నాం. ముఖ్యమంత్రిగారు మొక్కలు నాటించే బ్రహ్మాండమైన ప్రోగ్రామ్‌ను చేపట్టారు. ఈ కార్యక్రమానికి మరింత ప్రచారం ఇవ్వవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

ఇకపోతే మనకు బచావత్ ఎవార్డ్ ప్రకారం కేటాయించిన నీటిని వాడుకోనేందుకు అన్ని చర్యలూ తీసుకొని రెండు వేల సంవత్సరం లోగా నీటిని వాడుకోవాలని, మనం వేసిన ప్రాజెక్టులు, కెనాల్స్‌ను పూర్తి వేసుకొనడానికి ఏవైనా ఫైనాన్సియల్ ఇనిస్టిట్యూషన్స్ ముందుకు వచ్చినట్లయితే బుణం తసుకోవాలి, అలాగే ప్రపంచ బ్యాంకునుంచి నాబార్డు నుంచి – ఇలా రకరకాలుగా ప్రయత్నం చేసి మనకు కావలసిన వనరులను వేకరించుకొని, అవసరమైతే 20 వేల కోట్ల దాకా వనరులు సమకూర్చుకొని మనం అనుకొన్న పనులకు కార్యరూపం ఇవ్వకపోతే ప్రమాదకరమైన పరిస్థితిలో పడిపోతామని మీ ద్వారా తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):– అధ్యక్షా, ఈ డిమాండ్‌పై మాట్లాడే అవకాశాన్ని కల్పించినందుకు మొదటగా మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. భారీ నీటి పారుదల శాఖామాత్యులు కోడెల శివప్రసాదరావుగారు రూ. 1701.54.27.000/- ల డిమాండ్‌ను ప్రతిపాదిస్తూ మమ్మల్ని అభినందించినందుకు. ఇందులో ఇరిగేషన్ కార్యక్రమాలకు 800 కోట్ల రూపాయలు మాత్రమే ప్రతిపాదించారు. అలాంటప్పుడు ఈ ప్రతిపాదన ఏ

విధంగా ఆమోదించాలి? దీనిని ఆమోదించాలంటే మనసు రావడంలేదని మనవిచేస్తున్నాను. దీనిని ఆమోదించాలంటే చాలా వివారకరంగా, బాధగా ఉంది. పనులకు ప్రతిపాదించింది 800 కోట్లు. అందులోనూ వరంగల్, ఖమ్మం, నల్లగొండ, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాలకు సంబంధించినటువంటి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు, భారీ నీటిపారుదల ప్రాజెక్టు, పది లక్షల ఎకరాలు సాగయ్యి, ఇంకో మూడు, నాలుగు లక్షల ఎకరాల భూములిన్ని సస్య శ్యామలం చేయడానికి ఉద్దేశింపబడిన ప్రాజెక్టుకు బడ్జెట్‌లో 48 లక్షల రూపాయలు మాత్రమే ప్రతిపాదించారు. దీనిని బట్టి మాస్తే తెలంగాణాకు సంబంధించిన అతి ముఖ్యమైన ప్రాజెక్టుల పట్ల మీకు శీతకన్ను ఉందే తప్ప ప్రేమ లేదనేది అర్థమవుతోంది. అందువల్లనే దీనిని ఆమోదించాలంటే నాకు బాధగా ఉంది. ఈ 48 కోట్ల రూపాయలలో 40 కోట్ల రూపాయలు నిర్వహణ ఖర్చులకే పోతే మిగిలే 8 కోట్ల రూపాయలతో ఏం కార్యక్రమాలు చేస్తారో మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. మొదటి దశలో కొన్ని మిగిలిపోయిన పనులకు, అంటే 3, 4 లక్షల ఎకరాలు సాగులోకి రావడానికి చేయవలసిన పనులను చేపట్టడం జరుగుతుందని, అందుకు 795 కోట్ల రూ.లు అవుతుందని, ప్రపంచ బ్యాంకుకు ఈ పథకాన్ని పంపడం జరిగిందని, డిసెంబరుకల్లా ఋణాలు అందవచ్చునని మీరు చెప్పడం జరిగింది. ప్రపంచ బ్యాంకు ఋణ సహాయం చేస్తే చేయవచ్చుకాని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వ వలసిన గ్రాంట్ ఎంత ఇస్తోంది? మీరు ఎంత ఇస్తున్నారు, ప్రపంచ బ్యాంకు ఎంత ఇస్తుంది, ఈ సంవత్సరం మీరు ఎంత ఖర్చు పెట్టబోతున్నారు మొదల్నైన వివరాలు తెలియ జేయకపోవడం చూస్తే మొదటి దశను పూర్తిచేయాలన్న ఆలోచన మీకు వున్నట్టుగా కనిపించడంలేదు. మీరు ఇచ్చిన డిమాండ్ వివరణలో చెప్పారు, జూల్నై 1995 లో జి.ఓ. ఎం.ఎస్.నెం. 103ను జారీచేయడం జరిగిందని చెపుతూ రూ. 35 కోట్లు ఖర్చుపెట్టడానికి అనుమతించడం జరిగిందన్నారు. అందుకు టెండర్ల ప్రక్రియను చేపట్టేందుకు చీఫ్ ఇంజనీర్‌ను అనుమతించడం జరిగిందన్నారు.

8.10 రా. ఈ మాట లోనే అర్థం అవుతోంది. నిజంగా మీకు ఈ యొక్క శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మీద, తెలంగాణా మీద మంచి ఉద్దేశ్యం లేదు. చేయాలనే తపన లేదు. ఆలోచన లేదు దీనిని బట్టి అర్థం అవుతోంది. 15 నెలలు కావస్తున్నప్పటికీ డబ్బు కేటాయించే అనుమతించినప్పటికీ ఈ రోజు వరకు టెండర్స్ పెట్టకుండా రూపాయి ఖర్చు పెట్టకుండా మమ్మలను మభ్యపెట్టాలని, ఆ ప్రాంత ప్రజలను సంతోషపెట్టాలని బడ్జెటులో రూ. 35 కోట్లు ఇచ్చామని చెప్పడానికి మాత్రమే ఉంది కాని 15 నెలల లోపల ఎందుకు టెండర్స్ కాలేదు. ఎందుకు ఖర్చు కాలేదు. గత సంవత్సరం డబ్బు కేటాయించి ఎందుకు కార్యక్రమం కొనసాగలేదన్నది మీరెప్పుడయినా ఆలోచించారా? దానికి కారణం ఏమిటి? గౌరవమంత్రిగారు వారి జవాబులో చెప్పవలసిన అవసరం ఉంది. మొదటి దశలో ముఖ్యంగా వరంగల్ జిల్లాలో వరదన్న పేట, నర్సంపేట, మహబూబాబాద్ డొర్నకల్ సియోజకవర్గాలలో ఈ ప్రాంతం అంతా హరిజన, గిరిజన జనాభా ఎక్కువ ఉన్న ప్రాంతం, మెట్ట ప్రాంతం, వెనుకబడిన ప్రాంతం – ఈ ప్రాంతం అంతా సస్యశ్యామలం కావలసి ఉంది. మా ప్రాంతానికి ముఖ్యంగా ఈ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రిగారు మా ప్రాంతానికి

వచ్చినప్పుడు వేలాది మంది సభలో పాల్గొన్న సమయంలో ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రిగారు చెప్పారు· కాకతీయ కాలువకు ఉపకాలువ వెన్నవరం కాలువ ఉంది· 234 కి·మీ· నుంచి 285 కి·మీ· వరకు పోతుంది· ఖమ్మం ప్రాంతానికి, సుజాతానగర్ ప్రాంతానికి పోయే అవకాశం ఉన్నా ఈ కాలువ కొరకు రూ· 50 కోట్లు ఇచ్చి వెంటనే ఈ కాలువ నిర్మాణం జరిగేట్లు చేస్తామని ఆ సభలో హామీ ఇచ్చారు· కాని మాట మాత్రమ్మైనా కనీసం బడ్జెటులో కాని, డిమాండ్‌లో కాని వెన్నవరం కాలువ గురించి చెప్పడం జరగలేదు· ఎంత ఇస్తున్నది చెప్పడం లేదు· ముఖ్యమంత్రి మాట్లాడి వారే స్వయంగా వాగ్దానం ఇచ్చి ఒక్క రూపాయి కేటాయించకపోవడం అన్యాయం· దీనికి కూడా మంత్రిగారు జవాబు చెప్పలేదు· అదేవిధంగా పి·వి· నరసింహారావుగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర జల సంఘం దీనిని ఆమోదించింది· సెకండ్ ఫేజ్ నిర్మాణం కొరకు రూ· 928 కోట్లు దీనికి కావలసిన అవసరం ఉంది· 1995-96 అంచనాల ప్రకారం కావలసి ఉంది· దీని కొరకు మీరు రూ· 25 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది· ఈ సెకండ్ ఫేజ్ ద్వారా వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు ఆ ప్రాంతంలో ఉన్న మెట్ట ప్రాంతాలకు సాగులోకి తీసుకురావలసిన అవసరం ఉంది· రూ· 25 కోట్లు దర్యాప్తు చేస్తే ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేస్తారు? ఎప్పుడు ఈ కార్యక్రమాలు మొదలు కావాలి? ఈ కార్యక్రమం అవుతుందా, లేదా? మంత్రిగారు జవాబులో చెప్పాలి·

వరంగల్ ఎత్తయిన మెట్టప్రాంతం· జనగామ, చేర్యాల లాంటి ప్రాంతాలకు పనికి వచ్చే ఫ్లడ్ ఫ్లో కెనాల్· నాకు తెలిసిన దాని ప్రకారం దానికి రూ· 2000 కోట్లు కావాలి· ఆ నీటిని వరంగల్ ప్రాంతంలో తీసుకు వచ్చి ఎత్తిపోతల ద్వారా జనగాం, చేర్యాల ప్రాంతానికి తీసుకురావలసిన అవసం ఉంది· దీనికి బడ్జెటులో రూ· 10 కోట్లు మాత్రం కేటాయించారు· కాబట్టి ప్రభుత్వాన్ని, భారీ నీటి పారుదల శాఖామాత్యులను అడుగుతున్నాను ఈ కార్యక్రమం పూర్తి చేయడానికి రూ· 10 కోట్లు ఇస్తే ఎన్నిసంవత్సరాలు పడుతుంది? చేయాలనే ఆలోచన ఉన్నదా, లేదా? ఇప్పటికే కూడా భారీ వర్షాలు ఎంత కురిసినా ఆ ప్రాంతంలో కరువు ఉంది· దీనికి ఇతోధికంగా నిధులు ఇవ్వవలసిన అవసరం ఉంది· ముఖ్యంగా మిన్నవేటి పారుదల శాఖకు దీనికి రూ· 175 కోట్లు కేటాయించారు· అందులో రూ· 113 కోట్లు వివిధ రంగాలకు ఇస్తామన్నారు· ఒక్కటే అడుగుతున్నాను· ఈ శోభ ఐఫ్ గోయింగ్ వర్క్స్ 1987 స్కీమ్స్ ఉన్నాయి· వీటి ద్వారా 3 లక్షల 11 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది· తక్కువ డబ్బులో ఎక్కువ సాగుమే అవకాశం ఉంది· త్వరిత గతిని పూర్తి చేసి ప్రాజెక్టుకు నీరు ఇచ్చే అవకాశం ఉంది· ప్రతిఫలం తిరిగి వచ్చే అవకాశం ఉన్న స్కీములకు వెంటనే కావలసిన డబ్బు ఇవ్వకుండా ఇప్పుడు రూ· 55 కోట్లు ఈ డిమాండ్‌లో ప్రతిపాదించారు· దీనికి కనీసం రూ· 150 కోట్లు అయితేనే పూర్తయ్యే అవకాశం ఉంది· కనీసం రూ· 100 కోట్లయినా పెట్టినట్లైతే బాగుంటుంది· నేను మంత్రిగారిని పెంచవలసిందిగా కోరుతున్నాను· అదేవిధంగా మన రాష్ట్రంలో 31 లక్షల 11 వేల ఎకరాలకు వివిధ చెరువుల క్రింద, కుంటల క్రింద చిన్ననీటి పారుదల అనకట్ట క్రింద సౌకర్యాలు కలిగి వున్నాయి· నేను ఒక్కటే మనవిచేస్తున్నాను· మా జిల్లా పరిస్థితి చెబుతాను· ఒక పెద్ద చెరువు క్రింద

500 ఎకరాలు, 200 ఎకరాలు ఆయకట్టు ఉన్న చెరువు గత 10 సంవత్సరాల నుంచి రిపేర్ చేయకుండా ఉంది. 20 సంవత్సరాలయినా రిపేర్ చేయని చెరువులున్నాయి.

నా నియోజకవర్గంలో ఒక ఉదాహరణ చెబుతాను. అమ్మపాలెం ఆనకట్ట ఉంది. దీని క్రింద షెడ్యూల్ ఆయకట్ 700 ఎకరాలుంది. దీనికి కాలువలు మరమత్తు చేసి లైనింగ్ చేస్తే ఇంకా అదనంగా 1000, 1200 ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా రెడ్యాల ఆనకట్ట ఉంది. దీనిక్రింద 500, 600 ఎకరాలకు షెడ్యూల్ ఆఫ్ ఆయకట్ వుంది. కాలువలు మరమత్తు చేస్తే 1500 ఎకరాలు సాగు అయ్యే అవకాశం ఉంది. ఇటువంటివి ఇంకా ఎన్నో స్కీములున్నాయి. మరమత్తు చేయడానికి కావలసిన నిధులు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎకరాకు రూ. 45 లు ఇస్తుంటే దానిలో రూ. 25 లు జీతభత్యాలకే సరిపోవడం లేదు. రూ. 15 లతో ఎలా నిర్వహిస్తారు? ఏ మాత్రం సరిపోవడం లేదు. వెంటనే దీనిని దృష్టిలో పెట్టుకుని అదనంగా డబ్బు కేటాయించి కాలువలు చెరువులు మరమ్మత్తు వెంటనే చేపట్టాలి.

రైతులు కాని, కంట్రాక్టర్లు కాని పనులు చేసి దాదాపు 2, 3 సంవత్సరాలయినా పేమెంట్స్ చేయలేదు. లయబిలిటీస్ ఉన్నాయి. ఇవి ప్లాన్‌లో రూ. 17 కోట్లు పే చేయవలసి ఉంది. నాన్‌ప్లాన్‌లో రూ. 8 కోట్లు అన్నారు. ఆఫీసుల మట్టూ ఇప్పటికీ తిరుగుతున్నారు. ఎప్పుడు బిల్స్ వస్తాయో తెలియదు. మా వరంగల్ జిల్లాలో ఇంకేదయినా చేసే పరిస్థితి లేదు. కేవలం మా జిల్లాలోనే రూ. 1 కోటి పేమెంట్ చేయవలసి ఉంది. వారందరూ మా దగ్గరకు వస్తున్నా మేము ఏమీ చెప్పలేని పరిస్థితిలో ఉన్నాము. దయచేసి ప్రభుత్వం దానికి రూ. 25 కోట్లు వెంటనే రిలీజ్ చేసి వారందరికీ పేమెంట్ చేయవలసిన అవసరం ఉంది. ఇంక ఎన్ని పనులు ఇచ్చినా చేసి ఇంకో సంవత్సరం తరువాత పే చేసినా పనులు చేస్తారు?

చిన్న నీటిపారుదల మీద ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉన్నదో అర్థం అవుతోంది. 1992-93లో రూ. 43 కోట్లు ఎలకేషన్ ఉంటే రూ. 48 లక్షలు ఖర్చు పెట్టారు. 1993-94 లో రూ. 74 కోట్లు ఎలకేషన్ ఉంటే రూ. 79 లక్షలు ఖర్చు పెట్టారు. 1994-95 లో రూ. 4 కోట్లు ఎలకేషన్ ఇచ్చి రూ. 69 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టారు. అదేవిధంగా 1995-96లో రూ. 123 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం ఖర్చు పెట్టింది రూ. 67 లక్షలు మాత్రమే. ఈ సంవత్సరం రూ. 100 కోట్లన్నారు. దీనినీ కూడా రూ. 60, 70 కోట్లకు కుదించవచ్చు. అందుకోసం ప్రభుత్వం ఎంతయితే ఎలకేషన్ ఇస్తారో తప్పనిసరిగా అంతా ఖర్చు పెడితే ఏదయినా కొంత న్యాయం జరుగుతుంది. ఇంకా అదనంగా ఇవ్వవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

ఎత్తిపోతల పథకం మీకు తెలిసి ఉండవచ్చు. గౌరవసభ్యులకు తెలుసు. రాష్ట్రంలో 200 స్కీమ్స్ ఉన్నాయి. అందులో ఆ స్కీమ్స్ ఉద్దేశించినప్పుడు ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా, ఐ-బి-డి-ఎ ద్వారా ఐ-డి-పి ద్వారా ప్రభుత్వ డబ్బుతో పూర్తి చేశారు. అప్పటి పద్ధతి మీద వీటి నిర్వహణ కొరకు ప్రభుత్వం ఎకరాకు రూ. 425 లు సబ్సిడీ ఇచ్చేది.

రూ- 75 లు మాత్రమే రైతు దగ్గర నుంచి ట్రాన్స్‌ఫార్మర్స్ కాని, ఎలక్ట్రికల్ ఛార్జెస్ కాని కాలువల మరమత్తు కాని చేయడానికి ఈ కార్యక్రమం ఉండేది- ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులే దీనిని నిర్వహించుకోవాలి- పూర్తిగా బాధ్యత అంతా వారిదే- ఇది మీ భాగస్వామ్యం అని చెప్పి మంచి పథకం అని చెప్పి ఈ రోజు మొత్తం భారం రైతుల మీద వేయడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్స్ బాగుచేయించుకోలేకపోతున్నారు- కాలువలు బాగు చేయించుకోలేకపోతున్నారు-

8-20 రూ- మోటార్స్, స్టార్టర్స్ కాలిపోతుంటే రిపేర్ చేయించుకోలేకపోతున్నారు- చాలా అన్యాయం- ప్రభుత్వమే దీనిని నిర్వహించాలి- కాకపోతే నీటితీరువా కొంత పెంచయినా సరే ప్రభుత్వమే చేపడితే బాగుంటుంది- ఇంతకుముందు కాశిరెడ్డిగారు చెప్పారు- ఈ యొక్క లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిగా చిన్నకారు, సన్నకారు రైతులే- వీరికి హెచ్-టి- లైన్ కనెక్షన్ ఉండడం వల్ల 400 ఎకరాలున్న స్కీమ్‌కు నెలకు రూ- 40, 50 వేలు బిల్ వస్తున్నది- ప్రతి నెలా రైతు ఇంత కడుతుంటే సంవత్సరానికి రూ- 5, 6 లక్షలు కట్టుకోవాలి- కట్టలేని పరిస్థితి ఉంది- అందుకని ఎల్-టి- కనెక్షన్ల క్రింద కన్వర్ట్ చేసి ఇస్తే కొంతవరకూ మేలు జరుగుతుంది- నాకు తెలిసినంతవరకూ నా నియోజకవర్గంలో 6 స్కీములున్నాయి- మూడు స్కీములు మూలపడి ఉన్నాయి- పూర్తి నాట్లు వేయలేదు- ఈ సంవత్సరం రూ- 4, 5 లక్షలయితే ఆ కార్యక్రమం స్టార్ట్ అవుతుంది- మీరు మాట్లాడే ఈ సమయంలో ఖచ్చితంగా స్పందించవలసిన అవసరం ఉంది- దాదాపు 50 వేల ఎకరాల సాగు భూమి బీడు భూమిగా ఉంది- దీనిని దృష్టిలో పెట్టుకుని కార్యక్రమం చేయాలి- దీనిని దృష్టిలో పెట్టుకుని మంత్రిగారి జవాబులో చెప్పాలి-

ఎలక్ట్రిసిటీ – ఈ రోజు బడ్జెట్‌లో ఈ యొక్క కొత్త కనక్షన్ల కొరకు 30 వేలు పెట్టారు- ప్రతిపాదించడం జరిగింది- మీకు మనవి చేస్తున్నాను- మన రాష్ట్రంలో సి ఫారమ్ దరఖాస్తు చేసుకుని 10, 12 సంవత్సరాల నుంచి ఉన్నారు- ఉదాహరణకు నా నియోజకవర్గంలో 1982 నుంచి 1983లో పెట్టుకున్నవి సి ఫారమ్స్ ఈ రోజు వరకూ ఎనర్జైజేషన్ జరగలేదు- కనక్షన్ ఇవ్వలేదు- రాష్ట్రంలో దాదాపు 4 లక్షల పి ఫారమ్స్ పెండింగ్‌లో ఉన్నాయి- మీరు 30 వేల కాపును ఇస్తే ఎన్ని సంవత్సరాలు పడుతుంది? ఆలోచించాలి- వీటికి అత్యధికమైన ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది- టార్గెట్ 30 వేలు పెట్టారు కాని నాకు ఒక అనుమానం ఉంది మంత్రిగారు జవాబు చెప్పాలి- నాకు తెలిసినంత వరకు గతంలో వోల్స్ ఇచ్చిన కేసులు 30 వేల దాకా ఉన్నాయి- ఈ 30 వేల టార్గెట్ ఆ శ్లాబ్‌లోకి పెడతారా? నాకు తెలిసిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ఈ విధంగా అయితే అన్యాయం- వీటికి ఇస్తే అదనంగా ఇవ్వండి- 30 వేలు ఉన్నా కొంతలో కొంత న్యాయం జరుగుతుంది-

ఇదీ కూడా చాలా ముఖ్యమైన విషయం- ఇప్పుడు హెచ్-పి రెండు వేల రూపాయల స్కీమ్ పెట్టి అవార్డెడ్‌గా ఉన్నటువంటి వెల్స్‌కు కనక్షన్లు ఇస్తామన్నారు- అందులో అన్యాయం ఉంది- 6 వేల రూపాయలయినా కట్టడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు-

3 హెచ్.పి.కి కాని నో పోల్‌కు రూ. 6 వేలు, వన్ పోల్‌కు రూ. 6 వేలు, టూ పోల్ వారికి రూ. 6 వేలు కట్టమంటే నో పోల్ వారు, వన్ పోల్ వారు ఇబ్బందిపడుతున్నారు. నో పోల్ వారికి ఓన్లీ సర్వీస్ లైన్. రైతు పెట్టుకుంటాడు. ఏమీ ఖర్చు లేదు. డిపార్టుమెంటుకి, బోర్డుకి ఖర్చులేదు. ట్రాన్స్‌ఫార్మర్ మీద లోడ్ పడుతుంది. నో పోల్‌కి రూ. 1500 లు వన్ పోల్‌కి రూ. 3000 లు, పోల్ వారికి రూ. 6000 లు చేస్తే న్యాయంగా ఉంటుంది. వారందరూ కూడా కట్టుకుంటారు, మంత్రిగారు తప్పనిసరిగా నోట్ చేసుకుని జవాబు చెప్పాలి. అనాధరైజ్డ్ కనక్షన్లు ఎలా చేయడం వల్ల ఎన్నో ట్రాన్స్‌ఫార్మర్లు ఓవర్‌లోడ్ అవుతాయి. అప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. రిపేర్స్ వస్తాయి. మోటార్లు కాలిపోయే అవకాశం ఉంది. కాబట్టి ఏదయితే డబ్బు వస్తుందో రూ. 6000 లు వసూలు చేయడం వల్ల వచ్చే డబ్బు మొత్తం ఆ జిల్లాలో ఉంచి ట్రాన్స్‌ఫార్మర్స్ కొని రైతుకు ఇస్తే మోటార్లు చక్కగా నడుస్తాయి. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోవు. రైతులు సంతోషంగా ఉండే అవకాశం ఉంది. దీనిని కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది.

అదేవిధంగా గతంలో ఎం.ఎల్.ఏ.కు సంవత్సరానికి ఎస్.ఆర్.ఇ. విలేజెస్ అని రెండు గ్రామాలకు ఎలక్ట్రిఫికేషన్ ఇచ్చారు. ఈ సంవత్సరం అది కూడా లేకుండా చేశారు. మేము గ్రామాలకు వెళ్లినప్పుడు వారు అడుగుతుంటే మేము ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నాము. అందుకోసం ఎలక్ట్రిఫికేషన్ కార్యక్రమం పునరుద్ధరించాలని కోరుతున్నాము. కనీసం ఎం.ఎల్.ఎ.కు రెండు హామ్‌లెట్ విలేజెస్‌కు ఎలక్ట్రిఫికేషన్‌కు ఇవ్వకపోతే ఏమి న్యాయం. దీనిమీద జవాబు చెప్పవలసిన అవసరం ఉంది.

వీకర్ సెక్షన్ కాలనీస్ కడుతున్నాము. దళితులకు మీరు ఇచ్చే మొత్తం 1000 టార్గెట్ కావడం లేదు. కనీసం రెండు వేలకు పెంచవలసిన అవసరం ఉంది.

ఇకపోతే ఎలక్ట్రిసిటీ ఛార్జీలు రాష్ట్రంలో డొమెస్టిక్ కన్‌స్యూమర్స్ దాదాపు 80 లక్షల మంది ఉన్నారు. ఇంతకుముందు వెంకయ్యగారు చెప్పారు. 80 లక్షల మంది కన్‌స్యూమర్స్ ఎప్పుడో కనక్షన్స్ తీసుకుని కరెంటు వాడుతున్నారు. అందులో మనం ఒక కన్‌స్యూమర్. ఇటువంటి వారి మీద కనెక్టెడ్ లోడ్, కంటాక్టెడ్ లోడ్ అనే పద్ధతి పెట్టి ఒక్కక్కరికి రూ. 1000 లు సెక్యూరిటీ డిపాజిట్ అదనంగా కట్టాలని ప్రభుత్వం వారు ఎలక్ట్రిసిటీ బోర్డు వారు ఆదేశాలు ఇచ్చారు. తప్పనిసరిగా దానిని ఉపసంహరించుకోవాలి. అది చాలా అన్యాయం. రాష్ట్రంలో ఉన్న 50 శాతం ప్రజానీకం మీద ఒక్కసారిగా మీరు బోర్డు నష్టాలలో ఉందని ఎప్పుడో కరెంటు తీసుకుని వాడుతున్న కన్‌స్యూమర్‌కు మీరు సెక్యూరిటీ డిపాజిట్ ప్రతిపాదించారు. అది మంచి పద్ధతి కాదు. చాలా అన్యాయం. వెంటనే ఉపసంహరించుకోవలసిన అవసరం ఉంది. లేకపోతే టీడ్స్ కూడా కట్టని పరిస్థితి ఉంది. ఇంతకుముందు కొంతమంది సభ్యులు చెప్పారు. ఇవ్వాళ హరిజనులు, గిరిజనులు గ్రామాలలో ఉన్నారు. ఒక బల్బ్, రెండు బల్బులు పెట్టుకుని కనెక్షన్ తీసుకుంటారు. వాస్తవంగా చెప్పాలంటే తగిలించుకుంటారు. ఇంటికి ఒక కనెక్షన్ కావాలంటే రూ. 1000 లు

అంటే ఎవరు కడతారు? ఎవరూ కూడా ముందుకు రారు. అదేవిధంగా తగిలించుకుంటారు. రెండు వేలంటే ఎవరు తీసుకుంటారు? గతంలో మాదిరిగా రూ. 135లు పెడుతూ కండిషన్‌గా పెట్టండి. అంతా కూడా కనక్షన్ తీసుకుంటారు. బోర్డుకు ఆ విధంగా లాభం అవుతుంది. దుర్వినియోగం జరగదు. ముందుకు వస్తారు. రు. 1000లు పెడితే ఎవరూ కనెక్షన్ తీసుకోరు. దొంగతనంగా వాడుకుంటారు. దీని మీద కూడా మంత్రిగారు స్పందించవలసిన అవసరం ఉంది. మేము చెప్పిన పాయింట్స్ మంత్రిగారు శ్రద్ధగా వ్రాసుకోవాలి. సెక్యూరిటీ డిపాజిట్ రూ. 1000 లు తీసి వేయండి. ఇది చాలా ముఖ్యమైనది. 80 లక్షల మంది డొమెస్టిక్ వినియోగదారులున్నారు. కనుక మీరు పునరాలోచన చేయండి.

ఎస్.సి., ఎస్.టి. జీవనధార బావులు ఉన్నాయి. ఒక్కో బావికి రూ. 27,200 లు ఖర్చు పెట్టి వేలాది బావులు తవ్విస్తున్నారు. ఇచ్చిన తరువాత ఎలక్ట్రిఫికేషన్ చేయడం లేదు. బావులు త్రవ్వించి పంప్‌సెట్స్‌కు కరెంట్ ఇవ్వకపోతే అర్థం ఏముంది? ఎస్.సి. ఎస్.టి. వారికి కమ్యూనిటీ ఇరిగేషన్ వెల్స్‌కు ఎటువంటి కండిషన్స్ పెట్టకుండా ఈనాడు వందల వేల బావులు తవ్వుతున్నారు. అన్నివిధాలుగా ఎమ్.డి.ఒ నుంచి రిపోర్టు వచ్చింది. వీరందరికీ కనెక్షన్లు ఇచ్చే విధంగా బోర్డు వారు, ప్రభుత్వం వారు తగు చర్యలు తీసుకో. వలసిందిగా కోరుతున్నాను.

పొల్యూషన్ విషయంలో హైదరాబాదు నగరంలో బయటనుంచి వస్తుంటే వందలాది వెహికిల్స్ వల్ల పొగ వచ్చి కనీసం రోడ్డున పోయే పరిస్థితి లేదు. దీనిమీద చర్యలు తీసుకోవాలి. నేను విజయవాడ వెళుతుంటే చూశాను. స్మోక్ క్వాషింగ్ మిషిన్స్ కిలో మీటర్‌లో 7, 8 ఉన్నాయి. అటునుంచి పోతుంటే మొత్తం పొగ ముక్కులోకి పోయి కనీసం ప్రయాణం చేయలేని పరిస్థితి ఉంది. వారు ఎస్టాబ్లిష్ చేసేటప్పుడు కండిషన్ పెట్టి చేయించండి. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- మేడమ్ స్పీకర్. అందరూ కూడా ఇప్పుడు చాలా ఇంపార్టెంట్ డిమాండ్ మీద ఎలక్ట్రిసిటీ కాని, మేజర్, మైనర్ ఇరిగేషన్ గురించి మాట్లాడుతూ చాలా సజెషన్స్ ఇచ్చారు. చాలా వాటితో నేను ఏకీభవిస్తున్నాను.

ఇప్పుడు ముఖ్యంగా నేను మాట్లాడదలచుకున్నది ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీ స్టేంటిఫిక్ సబ్జెక్ట్ మీద. ఈ డిమాండ్ మీద కేవలం రూ. 3 కోట్ల 26 లక్షల 50 వేలు కేటాయించారు. ఏ పరిస్థితులో సరిపోరు. ఎందుచేతనంటే మన అందరికీ తెలుసు. టెక్నాలజీ డెవలప్ అయిన తరువాత ఇండస్ట్రీస్ బాగా పెరిగిన తరువాత మొత్తం మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పొల్యూషన్ పెరగడం వల్ల ఓజోన్ పొరకు చాలా ప్రమాదం ఏర్పడింది. దీని వల్ల మొత్తం ప్రజానీకం క్యాన్సర్ మొదల్నైన తీవ్రమైన జబ్బులకు గురయ్యే అవకాశం ఉంది. ఓజోన్ పొరకు వచ్చే నష్టం లేకుండా చేయాలంటే భూమి మీద

ఉన్న పొల్యూషన్ కంట్రోల్ చేయకపోతే మనకు చాలా ప్రమాదభరితమైన పరిస్థితి మొత్తం మన జాతి ఎదుర్కునే ప్రమాదం ఉంది. ఆ యాస్పెక్ట్ చూసినప్పుడు మన రాష్ట్రంలో మనకు ప్రధానంగా ఇక్కడ మొత్తం జిల్లాల్లో 974 కి.మీ. కోస్టల్ ఏరియా ఉంది. 9 జిల్లాలో ప్రధానంగా సముద్ర ఒడ్డున ఉన్న భూములు అన్నీ కూడా పొల్యూషన్‌కి గురవుతున్నాయి. ఎందువేతనంటే ఇక్కడ ఫారెన్ ఎక్సెంజ్ సంపాదించుకోవడం కోసం రొయ్యల పరిశ్రమలు బాగా పెరిగాయి. పొల్యూషన్ కూడా బాగా పెరిగి కోస్టల్ ఏరియాలో ఉన్న సముద్రం ఒడ్డున ఉన్న గ్రామాలలో మొత్తం నీరు అంతా కూడా కలుషితం అయింది ముఖ్యంగా రాష్ట్రంలో కోస్టల్ బెల్ట్ అంతా కూడా ఈ చేపల చెరువుల కంటే ప్రధానంగా రొయ్యల చెరువుల వల్ల దానికి కావలసిన మెథడ్స్ అవలంభించకపోవడం వల్ల ఇంటెన్సివ్, సెమీ ఇంటెన్సివ్ చెరువులు ముఖ్యంగా రొయ్యల చెరువులు సిస్టమ్యాటిక్‌గా లేకపోవడం వల్ల చాలా జబ్బులు, వైరస్ వచ్చి వాటికి కోటాను కోట్ల రూపాయల నష్టం జరిగింది.

8.30 రా. అనేకమంది రైతులు అంతా దివాళా తీశారు. చిన్నరైతులు అంతా నాశనం అయ్యారు. క్రమశిక్షణగా ఏరియాస్‌ను డివైడ్ చేసి, పొల్యూషన్ కంట్రోల్ రూల్స్‌ను స్ట్రిక్టుగా ప్రవేశపెట్టి రొయ్యల ఇండస్ట్రిని డెవలప్‌చేస్తే రాష్ట్రం అభివృద్ధి అవుతుంది. లేనిచో, యిది ప్రమాదమైనది; పాల్తు వాజారుడ్ని వస్తాయి. చిన్న చిన్న రైతులు, రొయ్యల పెంపకందారులు చాలా దివాళా తీశారు. భవిష్యత్తులో నష్టాన్ని ఎదుర్కొబోతున్నాం. కోస్టల్ ఏరియా కాకుండా హైదరాబాదు సిటీ, గాని సికిందరాబాదు, విశాఖపట్నం, రాజమండ్రి, నెల్లూరు యీ ప్రాంతం అంతా కూడా ఇండస్ట్రీస్ బాగా డెవలప్ అవుతున్నాయి. అక్కడ బాగా పొల్యూషన్ పెద్ద ఎత్తున డెవలప్ అవుతోంది. పొల్యూషన్ కంట్రోలు బోర్డు వున్నప్పటికీ కూడా వారు విధించిన కండిషన్స్‌ను ఏ ఇండస్ట్రీ కూడా ఆమోదించడం లేదు, అమలుపరచడం లేదు. ఎఫ్లుయెంటు ప్లాంట్లు పెట్టుకున్నారు. పైకి మాత్రం పెట్టుకున్నారు కాని అవి వాస్తవంగా పనిచేయడం లేదు. దానికి ఎలక్ట్రిసిటీ కావాలి, డబ్బు ఖర్చుచేయాలి. అందుకు వారు నామకహా: కంటితడుపు కోసం పొల్యూషన్ కంట్రోలు కోసం యీ ఎఫ్లుయెంటు ప్లాంటును పెడుతున్నారు. ప్రతి ఎఫ్లుయెంటు ప్లాంటు ఫంక్షన్ చేయడానికి డిపార్టుమెంటుకు సర్వెన అడ్మినిస్ట్రేషన్, స్టాంపు లేదు. దాన్ని పెంచాలి. ఆ రకంగా లేకపోతే ఆంధ్రప్రదేశ్‌లో వైజాగ్, శ్రీకాకుళం జిల్లాలో బాగా ఇండస్ట్రీస్ డెవలప్ అయి పొల్యూషన్ బాగా పెరుగుతోంది. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ స్ట్రిక్టుగా అమలు చేయకపోతే మొత్తం రెండు జిల్లాలు ప్రజలు చాలా రోగాలమ ఎదుర్కొవలసి వస్తుంది. రాజమండ్రి పేపరు మిల్లు వున్నది. దాని కాలుష్యం గోదావరిలోకి వస్తుంది; భద్రాచలం పేపరు మిల్లు వుంది. ఎఫ్లుయెంటు ప్లాంటు వున్నప్పటికీ, కాలుష్యం గోదావరినదిలోక పోతున్నది. యీ రకంగా, గోదావరి బేసిన్, కృష్ణా బేసిన్, పెన్నా బేసిన్‌లోకి పోతున్నది. దీనిని చాలా జాగ్రత్తగా స్టడీ చేయాలి. ఎక్కడెక్కడ అయితే ఎఫ్లుయెంటు ప్లాంట్లు లేవో ఏ ఇండస్ట్రీస్ అక్కడ అభివృద్ధి అవుతున్నాయో వాటిని మనం కంట్రోల్ చెయకపోతే మన రాష్ట్రాభివృద్ధి కంటే, జనానికి లేనిపోని రోగాలు వచ్చే నష్టానికి గురి అయ్యే ప్రమాదం వున్నది. 324 లక్షల రూపాయలు యీ పొల్యూషన్ కంట్రోలు చేయడానికి వరల్డ్ బ్యాంకు

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన- (ఐదవరోజు)

వారు నిధులను యిస్తున్నారు. స్వీడన్ టెక్నాలజీ యిస్తున్నది. వాటిని సద్వినియోగం చేసుకోవడానికి పొల్యూషన్ కంట్రోలు బోర్డును స్ట్రెంతెన్ చేయాలి. ట్రెయినింగు యివ్వాలి. ఇండస్ట్రీస్‌కు సంబంధించి ప్రత్యేకమైన పొల్యూషన్ కంట్రోల్ చేయకపోతే, ఆంధ్రదేశంలోని ప్రజానీకం అంతా అనేక రోగాలకు బలి అవుతారు. హైదరాబాదులోగాని, సికింద్రాబాదులోగాని, విజయవాడలో గాని, ఎక్కడ అయితే ప్రధానంగా ఇండస్ట్రీస్ కేంద్రీకరించబడ్డాయో, అక్కడ కంట్రోలు చేయాలి. సిమెంటు ఫ్యాక్టరీలు, కెమికల్ ఫ్యాక్టరీలు, ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీలు ప్రతిపాటా పొల్యూషన్ విపరీతంగా వుత్పత్తి అవుతోంది. దానివల్ల మట్టుప్పక్కల గ్రామాలు పేదప్రజానీకం, సామాన్యులు రోగాలకు గురి అవుతున్నారు. యీ రకంగా వాటర్ పొల్యూషన్ వల్ల మన సమాజం చాలా నష్టపోతున్నది. యీ విషయంలో ప్రభుత్వం తగిన జాగ్రత్త తీసుకోవాలని మనవిచేస్తున్నాను. దానితోపాటు ఏయిర్ పొల్యూషన్ హైదరాబాదులో కంట్రోలు చేస్తామంటున్నారు. లారీలకు, ద్విచక్ర వాహనాలు, చిన్నకార్లకు ఎంతెంత పొగ వస్తున్నదో అలోచించాలి. అసలు కంట్రోలు వుందా? ఆ రకంగా నిబంధన లేకుండా షిపరీతంగా సిటీలో వున్నది. ప్రతిపాటా ఎర్ పొల్యూషన్ పెద్ద ఎత్తున జరుగుతూ వున్నది. దీనికి తగిన చర్యలు తీసుకోవాలి. యీ సమస్య రాష్ట్ర సమస్య కాదు, భారతదేశ సమస్యకాదు యావత్ ప్రపంచానికి సంబంధించింది. ప్రపంచం అంతా చర్చ జరుగుతూ వుంది. టెక్నాలజీని డెవలప్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల మానవాళి ప్రమాదానికి గురి అయ్యే ప్రమాదం వున్నది మీ నియోజక వర్గంలో కొల్లేరు సరస్సు ఉంది. ఎంతో పొల్యూషన్ వున్నది. 10 నదులు నుంచి వచ్చే మినరల్స్ వల్ల మొత్తం కొల్లేరు అంతా సర్వనాశనం అవుతోంది. పక్షులులేవు. మన శ్రేతాంగం వాడే కెమికల్స్ఫెర్టిలైజర్స్ వల్ల అంతా ఎఫెక్టు అవుతుంది. కొల్లేరు ఎఫెక్టు అయినప్పుడు ఆ పరిసరాలలో నివసించే ప్రజానీకం దానిలో నష్టపోతారు. యీ రకంగా రాష్ట్రవ్యాప్తంగా వున్న యీ పొల్యూషన్ ప్రమాదాన్ని సీరియస్‌గా ప్రభుత్వం తీసుకోవాలి; సీరియస్‌నెస్‌గా మన బడ్జెట్ కనిపించడం లేదు. యీ సంవత్సరం 10 కోట్లు కేటాయించండి? ఇండస్ట్రీస్ కాకినాడలో వస్తున్నాయి. ఫెర్టిలైజర్ ఇండస్ట్రీ వుంది; వారు చక్కగా బ్రిహ్మండంగా మొక్కలు పెంచారు. వందల కోద్ది హెక్టార్లులో పెంచారు; పొల్యూషన్ కంట్రోలు అవుతోంది. ప్రతి ఫ్యాక్టరీ మొక్కలను పెంచాల్సి వుంటుంది. పొల్యూషన్ కంట్రోల్ కోసం కోటి కోట్ల రూపాయలు మొక్కలు పెంచాలని, ఫారెస్టును డెవలప్‌చేయాలని కేంద్రం నుంచి డబ్బు వచ్చింది. వరల్డ్ బ్యాంకు, యుఎన్‌వో నుంచి డబ్బు వచ్చింది. పొగ్రామ్ పెట్టుకోవాలి. యీ పొమ్మ ద్వారా అనేక మొక్కలు పెంచడం ద్వారా పొల్యూషన్ కంట్రోలు అవుతుంది. అందుచేత వాటర్‌షెడింగు మీద మొక్కలు పెంచె కార్యక్రమాన్ని పెట్టుకోవాలి. లక్షలాది మొక్కలను డిస్ట్రిబ్యూట్ చేసి రక్షించి, అభివృద్ధి చేసే కార్యక్రమం చేయాలి. మొక్క వేస్తే వారంలో చనిపోతుంది. దాని తరువాత చూడడం లేదు. వాటిని బ్రతికించడానికి స్ప్రింక్లర్లను ఏర్పాటు చేయాలి. అడవులను పెంచాలి. యివన్నీ కాంప్రిహెన్సివ్‌గా రాష్ట్రవ్యాప్తంగా ప్లాను వేసుకుని కంట్రోలు చేయడానికి డబ్బు కేటాయించాలి. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి అవుతుందని మనవిచేస్తూ యీ అవకాశం యిచ్చినందుకు మీకు నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

8.40 రా. శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, యీ బడ్జెట్ ప్రతి సంవత్సరం మాట్లాడేదే. ఆఖరుకు కంఠశోషగాని లాభం లేదనే పరిస్థితుల్లో వున్నాం. ప్రతి బడ్జెట్‌లో ప్లానుకు ఇంత పెట్టుకున్నాము, ఇరిగేషన్‌కు, కరెంటుకు ఇంత కేటాయించాము అని చెపుతుంటారు. ఇంతకుముందు శ్రీ రోశయ్యగారు. ఎక్కడికి వచ్చామంటే, యిప్పుడు కేటాయించిన పద్దుల్లో మాత్రం కనిపిస్తాయి. పని కనిపించడం లేదు. ఏమి అయింది? పారకం తక్కువ అయింది. ఇదివరకు పారుతున్న దాంట్లో కూడా తగ్గింది. పెరుగుదల లేదు. అట్లాగే కరెంటు యిదివరకు వున్న పరిస్థితి లేకుండా పోయింది. అది ఛేంజ్ అయింది; యిది పారకుండా అయింది. ఇదీ మన పాలసీ. ఏమి కారణం, దీనికి ఒకసారి పరిశీలించుకోవలసిన అవసరం వున్నది. మొదటి విషయం మనం పెట్టే ఖర్చు సక్రమంగా పెడుతున్నామా అనేది మా అభిప్రాయం బడ్జెట్‌లో కోట్లు, కోట్లు కనిపిస్తాయి కాని ఆచరణలో కనిపించడం లేదు. చాలామంది సభ్యులు ఆనాటి నుంచి, ఈనాటి వరకు చూసిందే. బడ్జెట్‌లో అధికార పార్టీవారు బలుస్తున్నాం అంటారు. తరువాత నా నియోజకవర్గంలో అది లేదు, యిది లేదు, ఏది లేదని మాట్లాడడం మొదలు పెడతారు. అధికార పక్ష సభ్యులు మాట్లాడుతూ వీరు కూడా అదే పద్ధతిలో మాట్లాడితే పరిస్థితిలో ఏమి మార్పులేదు. అందుకని, ఇది వాస్తవంగా అభివృద్ధి జరగాలంటే, ఏమి చేయాలి? ఉన్నదాన్ని సక్రమంగా ఖర్చు చేసే పరిస్థితి వున్నది. ఇప్పుడు సభ్యులు కొంతమంది చెప్పారు. ఎంత కేటాయించినా మేసే యంత్రాం వున్నది. వారి సంగతి ఏమిటి? వారు మారకుండా ఏది మారదు. మనం చేస్తున్న పని ఏమ్మైనా వుందా? ఆ యంత్రాం అంటే ప్రభుత్వం యంత్రాంగం. ప్రభుత్వం నుంచి పైదాకా వున్నది. ఒక్క క్షణంలో చెప్పాలంటే అందరు కలిస్తేనే యంత్రాం అయింది. ఆ యంత్రాం వున్నది, యిది మారకుండా మీద మీద ఎంత మార్చినా కొత్తగా ఉపయోగపడదు. రెండవది – రెండువేల సంవత్సరానికి కృష్ణా నీరు ఉపయోగించుకోకపోతే ఉపయోగం లేదు. మనమందరం అనుకుంటున్నాము. కృష్ణా అన్‌గోయింగ్ ప్రాజెక్టులు వీటిని చేసుకుంటే 7 నుంచి 8 వేల కోట్లు కావాలి. ఏటా రెండు వేల కోట్లు ఖర్చు చేస్తే 2000 సంవత్సరానికి పూర్తి చేస్తారని ఆ శాఖ వున్నది. రెండువేల కోట్లు ఏవి? లేవు 800 కోట్లు పెట్టారు. 700 కోట్లు చిల్లర వుంటే, దీంట్లో తెలుగుగంగకు, సోమశిల యివన్నిటికి, కాక ప్రాజెక్టులకు లాండు ఎక్విడీషన్ క్రింద 311 కోట్లు ప్లెకము వున్నది. 311 కోట్లు లాండు ఎక్విడీషన్‌కు చెల్లించవలసి వుంది? యిది నాకు ఏమి అనిపిస్తుంది అంటే, హరిశ్చంద్రుడు దగ్గరికి నక్షత్రకుడు బాకీ అడగడానికి వెళ్ళాడు; వెళితే హరిశ్చంద్రుడు ఆయన భార్యను అమ్మి బాకీ కడితే, నక్షత్రకుడు యిది నా ప్రయాణ భత్యానికే సరిపోతుంది; అసలు ప్లెకము ఏమీ వున్నది అన్నట్లు వుంది. ఎంత కేటాయిస్తే అంత పోవడం తప్ప పని జరగడం లేదు. గత సంవత్సరం కేటాయించిన దానికి ఖర్చు చేసిన దానికి కూడా అదే పరిస్థితి వున్నది. మళ్లీ పద్దులు చెప్పుకుంటూ పోతే చాలా టైమ్ పడుతుంది. ఎక్కువ సమయం తీసుకోలేను. 5 కోట్లు డీకాలకే పోతుంది. యీ ప్రాజెక్టును కంప్లీట్ చేయడానికి ప్రభుత్వం స్థిర సంకల్పంతో వుందా? కొన్ని మార్గాలు వున్నాయి. కర్నాటక రెండు వేలు, మూడువేల కోట్లు కేటాయించి తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్లెకం గురించి మేము సలహాలు యిచ్చాము. పట్టిలో వున్న ప్రభుత్వ భూములను మొదట

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన. (ఐదవరోజు)

అమ్మండి. 2 – 3 వేల కోట్లు సమీకరించండి, దాంట్లో మొదలు పెట్టి జనం నుంచి డబ్బు సేకరించండి? బాండ్లు పెడతారు, ఆ రూపంలో సేకరిస్తే కొంచెం జరుగుతుంది. విశ్వాసం లేకుండా డబ్బు రావడం లేదని చెప్పదలచుకున్నాను. విశ్వాసం కల్పించాలి. గత 10 – 12 సంవత్సరాల నుంచి ఒట్టి ఖర్చు చాలా తక్కువగా వుంది ప్రాజెక్టులకు. మీరు తప్పుగా చెపుతున్నారు. ఇలా వేస్తే ప్రాజెక్టులు పూర్తి కావు. సాధ్యం కాదు. వాటిని అధిగమించండి? వాటిని పూర్తి చేయండి. ఇక్కడ కొంత అక్కడ కొంత పెట్టడం బాగాలేదు. ఇది కంప్లీట్ కాదు, అది కంప్లీట్ కాదు. మొట్టమొదట తక్కువ ఖర్చు అయ్యే ప్రాజెక్టులను, ప్రయోజనం అయ్యే ప్రాజెక్టులను మీరు పూర్తి చేయండి? ఇంకోకటి యీ ఆయకట్టు డెవలప్‌మెంట్లో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ఒక్క ప్రాజెక్టు చివరి బాగాలకు నీరు పారేసమస్య లేదు. సభ్యులు చెప్పారు. కనుక మళ్లీ చెప్పను. సక్రమంగా నీరు అందించగలగాలి. లెక్కల్లో యిన్ని నీళ్లు యిస్తామని ఇంజనీర్లు చెపుతుంటారు. యిన్ని క్యూసెక్కులు యీ కాలువలో పారిందని అంటారు. పారింది లేదు, దానిని చూడడం కూడా లేదు. కుంటలు తెగిపోతున్నాయి. మైనర్ ఇరిగేషన్‌కు ప్రతి పంవత్సరం 200 కోట్లు కేటాయించారు. శ్రీ శంకరరావు మినిస్టరుగా వున్నప్పుడు యిదే సభలో 100 కోట్లు మైనర్ ఇరిగేషన్‌కు కేటాయించామని చెప్పారు. 100 కోట్లు కేటాయించారు; ఎక్కడ ఖర్చు చేశారు? ఒక్క చెరువు కనిపించడం లేదు. గతంలో అట్లా నిర్మించబడ్డాయి. ప్రాజెక్టులు, చెరువులు, ప్రైమరీ ఇరిగేషన్ పనులకు 100 కోట్లు ఖర్చు చేశారు. చెరువు, కుంటల గండ్లు పూడ్చే దిక్కులేదు. వీరు అమలుపరచడం లేదు. దీని డబ్బు ఏమయింది. అనేది అర్థం చేసుకోవలసి వున్నది. అందుకని యీ సంవత్సరం, యీ సమస్యలను తీవ్రంగా ఆలోచించవలసి వున్నది. సమస్యలు, మొదలు యిక్కడ మారకుండా ఎంత చేసినా దండగ అని నా అభిప్రాయం. అయితే, కరెంటు సమస్య చాలా తీవ్రంగా వున్నది. ఎక్కడ పోయేది అక్కడ పోతున్నది. మొదట, ఛైర్మన్‌గారిని కోరుతున్నాను. అయ్యా, వ్యవసాయం పై, వ్యవసాయం చేసే జనం మీద భారం వేసే ఆలోచన వేస్తున్నారు. మీరు పిక్‌ఛేరేజ్‌ను ఎట్లా అరికడతారో ఆలోచన లేదు. అట్లాగే, గ్రామాల నుంచి యిది మొదలు అయింది. ఒకాయన డబ్బులు తీసుకుని యిస్తే రెండు, మూడు మూసినవారు ఆయన గ్రామాల్లో యిస్తాడు. దీనిని అడిగేవారు లేరు. ఒక కథ వుంది; కోడలుకు తిన వద్దు అని అత్త తిన్నది అన్నట్లుగా వుంది. యిటువంటి స్థితిలో మనకు వ్యవస్థ వున్నది. దానిని అరికట్టికుండా మీరు ఎంత చేసినా లాభం లేదు. మొట్టమొదట ఫిల్‌ఫెరేజ్‌ను అరికట్టాలంటే, మొదలు మీ వారిని కంట్రోల్ చేయవలసిన అవసరం వున్నది. మృధా పోకుండా చూడవలసిన అవసరం వున్నది. ఒకరి కథ లేదు. ట్రాన్స్‌ఫార్మర్లు ఎందుకు కాలిపోతున్నాయి. కేబుల్ వైర్లు లేవు. ట్రాన్స్‌ఫార్మర్స్‌ను 6 మాసాలకు యిస్తున్నారు తప్ప బైమ్‌కు యిచ్చే దిక్కు లేదు. ట్రాన్స్‌ఫార్మర్లకు ఎన్ని కోట్లు ఖర్చు అవుతున్నాయి? వున్నదాన్ని వినర్శించే కార్యక్రమం చేయరు. మెయింటినెన్సు చేసే పద్ధతిని ఆలోచించండి. ఏమి చెపుతారండీ, మా వల్ల కాదు అంటారు. ప్రైవేటైజేషన్ చేస్తామంటున్నారు. రామగోపాల్ మిల్లు, గుంతకల్ మిల్లు ఎందుకు పోయిందీ? ప్రైవేటు పరిశ్రమలు పోతున్నాయి. ప్రైవేటైజేషన్ ఒక్కటే పరిష్కారం కాదు. పరిష్కారం చెప్పలేదు. సక్రమంగా వ్యవహరిస్తే, దాన్ని కూడా కొంతమారించుకోవలసిన

అవకాశం వున్నది. లైన్ లాసెస్ 22 శాతం వున్నది. 8 నుంచి 9 పర్సెంటు తగ్గించుకోవాలి 12 శాతం మిగులు చేయగలము. ఆరు వేల మెగావాట్లు ఉత్పత్తి అవుతున్నప్పుడు 10 శాతం అంటే, 600 మె.వా. మిగుల్చుకోవచ్చు. అటువంటి పరిస్థితిని ఎందుకు ఆలోచించడం. మా బోర్డు సక్రమంగా నడుస్తోంది. మేము 72 శాతం ఉత్పత్తి చేస్తున్నాము, భారతదేశంలో ఎవరు చేయడంలేదని ప్రతిసారీ మన వారు చెపుతుంటారు. ఆంధ్రదేశంలో నేరాలను బీహార్‌తో పోల్చుకుంటే తక్కువ, పంజాబ్‌తో పోల్చుకుంటె తక్కువ వుందని అందుకు మేము గొప్ప అని అంత కంటె తక్కువ వున్నాయని, నిరుటి కంటె తక్కువ అయ్యాయని కాబట్టి, అప్పటికి యిప్పటికీ తప్పకుండా తక్కువ వున్నాయని చెప్పడం జరుగుతుంది. యిటువంటి పద్ధతిలో కాదు. ఎంతవరకు సక్రమంగా మెయిన్‌టెయిన్ చేయగలుగుతామనే ప్రశ్న? నేను ఉదాహరణ చెపుతున్నాను. మా నియోజకవర్గంలో సాలి గౌరారంలో 132 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మించి సంవత్సరం అయినా తీగ లేక సబ్‌స్టేషన్ పడుకొని వున్నది. దానికి ఎన్ని కోట్లు ఖర్చు చేసి తీగ లేదు కనుక మాట్లాడకుండా కూర్చున్నారు. తీగ అంటె – కండక్టరు వైర్. కాబట్టి, కండక్టరు లేక సబ్‌స్టేషన్ ఆగే పరిస్థితి ఎందుకు రావాలి? సబ్‌స్టేషన్ నిర్మించిన చోట్ల చుట్టు ప్రక్కల కనెక్షన్ యివ్వండి? ఆగిపోయాయి; ట్రాన్స్‌ఫార్మర్ ఒ.వె.టి. క్రింద కొన్నవారికి తీగ లేదు. కండక్టరు లేదు. పోల్స్ యివ్వ లేదు. ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ అవుతున్నాయి. లోడు ఎక్కువ అయి కాలిపోతున్నాయి. కాలిపోతే బాగుచేసుకుంటున్నారు. 48 గంటల్లో బాగు చేయించి యిస్తామని చెప్పినా నాలుగురోజులు అయినా బాగు చేయడం లేదు. బాగుచేసే వారు ప్రైవేటువారికి యిస్తామంటున్నారు. గవర్నమెంటు వారు సమ్మె చేశారు. 6 నెలల అయినా అట్లాగే పెట్టారు. మేము చేయమని వారు అంటున్నారు. వారంరోజులో 5 అయ్యే పరిస్థితి వచ్చింది. యిటువంటి పద్ధతిలో రెవెన్యూ తగ్గిస్తూ యిబ్బంది పెట్టడం జరుగుతూ వున్నది. గ్రామీణ ప్రాంతాలలో కొంచెం, దయచేసి నేను మొట్టమొదట చెప్పవలసింది ఏమిటంటే, దానిని సక్రమంగా వినియోగించుకుని దీంట్లో ఎంత ఎనర్జీని మిగిలిస్తే అది ప్రయత్నించండి? కొత్త నిర్మాణంలో సక్రమంగా చేసి, దుర్వినియోగం జరుగకుండా, వున్న డబ్బులు సక్రమంగా వినియోగించుకునేటట్లు మాడాలి.

8.50 | రా | అధ్యక్షా, మీకు తెలుసు వెస్ట్ బెంగాల్‌లో మన కన్నా బడ్జెట్ తక్కువ. మన కన్నా ప్లాన్ అలోకేషన్ తక్కువ. అయినా కానీ ఇయర్-ఎండ్ వివరాలు మీరు తప్పించుకొని చూసినట్లయితే వారు ఏ విధంగా అధిక విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారో తెలుస్తుంది. బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశ, విదేశాలకు పోతే, "అన్నదాత" వచ్చాడని చెప్పుకొనే వారు. అయితే ఈ రోజున మనం అన్నిటిలోనూ వెనుకబడిపోయాం. అనాడు వెనుకబడివోయిన రాష్ట్రాలు ముందజలో ఉంటే, మనం ఇప్పుడు వెనుకబడిపోయాం. ఇది ఎందుకు జరుగుతున్నదో అర్థం కావడంలేదు. ఎంతసేపు మేము దానికి అన్ని కోట్లు కేటాయించాం, దీనికింత కేటాయించాం అని చెప్పుకోవడమే కాని, అభివృద్ధి కనబడటం లేదు.

తరువాత పర్యావరణ గురించి అధ్యక్షా, ఇందాకే వంకా సత్యనారాయణగారు మాట్లాడారు. పొల్యూషన్ గురించి ఇంతకుముందు జర్మనీ, జపాన్, అమెరికా, ఇంగ్లాండ్,

ఇటలీ మొదల్నైన పశ్చిమ దేశాలు ఒక మహాసభను నిర్వహిస్తే, అందులో మన భారతదేశం కూడా పాల్గొన్నది· అయితే ఆ సభలో పాల్గొన్న చాలామంది పారిశ్రామికవేత్తలే· వాళ్ల నడిపే పరిశ్రమల నుండే పొల్యూషన్ వస్తున్నది· వాళ్ల నడిపే కార్ల నుంచి పొల్యూషన్ వస్తుంది· చెట్లు పెంచాలని చెపుతున్నారు· కాని వారి పరిశ్రమల దగ్గర నుండే ఖాళీ స్థలంలో కూడ చెట్లు పెంచడం లేదు· తప్పకుండా మనమందరం చెట్లు పెంచవలసిందే· కాబట్టి ఎవరయితే పొల్యూషన్‌కు కారకులవుతున్నారో వారి మీద పన్ను వేయవలసిందే· ఇంతకుముందు వంకా సత్యనారాయణగారు మాట్లాడుతూ, రొయ్యల సాగు గురించి చెప్పారు· రొయ్యలేమో అమెరికా వాడు తింటున్నాడు, లాభాన్ని మధ్యదళారీ తింటున్నాడు, ఎటూ వచ్చి, రొయ్యల చెరువుల వల్ల ఆ గ్రామంలో ఉండేవాడు ఉప్పు నీళ్లు త్రాగి బ్రతక వలసి వస్తున్నది కాబట్టి ఈ రకంగా పొల్యూషన్‌కు కారకులవుతున్న వారి మీద కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను·

చివరగా, ఈ మధ్య ముఖ్యమంత్రిగారు నార్కెట్‌పల్లి దగ్గర దోమలపల్లి సబ్‌స్టేషన్ నిర్మిస్తామనే చెప్పారు· కాబట్టి విద్యుత్ బోర్డు ఛైర్మన్‌గారు దాని మీద చర్య తీసుకోవాలి· దయచేసి దానిని తొందరగా నిర్మించేటట్లు చూడండి· అయన (ముఖ్యమంత్రి) మాటను నిలబెట్టండి·

ఛైర్ పర్సన్:– టి·డి· నాగరాజరెడ్డిగారూ మాట్లాడండి ····

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఒన్ సబ్‌మిషన్ ···· వెండింగ్ అప్ కూడ ఈ రోజేనా?

శ్రీ టి·డి· నాగరాజరెడ్డి (నల్గొండ):– మేడమ్ స్పీకర్, సాగునీరు ఆధారం లేనటువంటి రాయలసీమ ప్రాంతంలో వుండ్రీ – నీవా ····

శ్రీ కె· బాపిరాజు :– బిస్ ఒన్ మినిట్ ··· మీ సబ్జెక్టు గురించి కాదు ····· (ఛైర్ పర్సనుద్దేశించి) Are you going to close or not, you please give a ruling so that we can abide it. We can wait for some more time.

ఛైర్ పర్సన్:– వెండింగ్ అప్ ఇప్పుడు కాదు· రేపే·

Sri K. Bapi Raju:– O.K. then, we will wait for some more time.

Sri P. Ashok Gajapathi Raju:- Madam Speaker, before giving any rulling, parliamentary practices should be kept in mind. It is also an established practice that the time of the House is divided on the ratio of strength of the various political parties including the time of the Hon'ble Ministers based on which the number of speakers may be called, If the time of the House is allocated depending upon the strength of the House, it is better in all ways. Otherwise certain political parties may feel that they are being discriminated.

శ్రీ టి.డి. నాగరాజరెడ్డి:- అనేక సంవత్సరాలుగా రాయలసీమ ప్రాంతంలో వర్షాలు లేకపోవడం వల్ల చిన్ననీటిపారుదల శాఖకు సంబంధించిన అనేక చెరువులు అయితేనేమి, కుంటలు అయితేనేమి బీడులు వారాయి. రాయలసీమ దురదృష్టం ఏమిటో కాని, అతివృష్టి వచ్చినా, అనావృష్టి వచ్చినా, చాల ఎక్కువ మోతాదులోనే ఉంటుంది. ఈ నెలలో అయితేనేమి గత నెలలోఅయితేనేమి పడిన వర్షాల వల్ల పంటలు దెబ్బ తిని నష్టం రావడం జరిగింది. అంతేకాకుండా, వర్షాల వల్ల చెరువులకు, కాలువలకు గండ్లు పడ్డాయి. అంతేకాకుండా, చెరువుల ప్రక్కన ఉన్న రోడ్లు కూడా బాగా దెబ్బతినడం జరిగింది. ఈ చెరువులన్నీ కూడ కృష్ణదేవరాయల కాలంలో నిర్మించినవి. అయితే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలేవీ చెరువులను త్రవ్వించడం కాని, చెరువుల నీర్వహణ గురించి కాని పట్టించుకోలేదు. రాక రాక రాయల సీమకు వర్షాలు వస్తే, చెరువులకు గండ్లు పడి తెగిపోవడం వల్ల చెరువుల్లో నీళ్లు లేకుండా పోతున్నాయి. కాబట్టి ఆ చెరువులకు హెడ్ రెగ్యులేషన్ వాల్స్ నిర్మించి చెరువుల్ని కాపాడి, చెరువుల్లో నీరు ఉండేటట్లు చూడవలసిన భాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవి చేస్తున్నాను.

ఇరిగేషన్ పద్దు క్రింద కేటాయించిన నిధులు చాల తక్కువగా ఉన్నాయి. మరి కొద్దిగా పెంచి, ఈ చిన్న నీటిపారుదల శాఖకు సంబంధించిన చెరువుల్ని, కుంటల్ని బాగు చేయించి, రాయలసీమ ప్రజల్ని ఆదుకోవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. డిసెంబర్ నెల వచ్చేసరికి, ఇప్పుడున్న నీరు తగ్గిపోతుంది కాబట్టి వెంటనే హెడ్ రెగ్యులేషన్ వాల్స్ నిర్మించడం ఎంతైనా అవసరం.

రాయలసీమలోని అనేక చిన్న, చిన్న నీటి ప్రాజెక్టులకు ఉన్న క్రస్ట్ గేట్లు చాల తప్పు పట్టి పనికి రాకుండా పోతున్నాయి. చెరువులు, నిండిపోయినప్పుడు, ప్రాజెక్టులు నిండిపోయినపుడు నీరు వదిలే సమయంలో ఈ క్రస్ట్‌గేట్లు తప్పుపట్టడం వల్ల వెంటనే ఓపెన్ చేయడానికి వీల్లేకుండా ఉన్నాయి. ఉదాహరణకు నా నియోజకవర్గం అయిన నల్లమడ దగ్గర వెన్నారాయస్వామి గుడి ప్రాజెక్టు ఉంది. దాని క్రస్ట్ గేట్లు 10 సంవత్సరాల నుండి తుప్పు పట్టి ఉన్నాయి. అక్కడ నీరు నిలువ ఉంచడానికి చాల ఇబ్బంది అయి, నీరంతా వృధాగా వెళ్లిపోతున్నది. దానిని రిపేర్‌చేయవలసిన అవసరం ఉంది.

ఇక విద్యుచ్ఛక్తి రంగానికి వస్తే, పెంచిన రేట్లు ఏ మాత్రం అసహజంగా లేవు. సహజంగానే ఉన్నాయి. నేను కూడ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వాడినే. 1973 నుండి 1983 వరకు 5 హెచ్.పి. మోటార్ పంపులకు నెలకు 140, 150 రూ.లు చెల్లించే వాళ్ళం. అంటే సంవత్సరానికి సుమారు 2 వేల రూ.ల వరకు చెల్లించేవాళ్ళం. ఇప్పుడు 5 హెచ్.పి.కి కూడ 2500 రూ.లే అవుతుంది. కాబట్టి, అప్పటి రేట్లుకు, ఇప్పటి రేట్లుకు పోల్చి చూసుకొంటే, పెంచిన ఛార్జీలు ఏమంత ఎక్కువగా లేవు. అయితే ఒక విజ్ఞప్తి. రాయలసీమ ప్రాంతంలో 300,600 అడుగుల లోపల బోర్లు వేస్తే కాని నీరు పడదు. అక్కడ నుండి నీరు తోడాలంటే కనీసం 10 హెచ్.పి. మోటార్లు కావలసి ఉంటుంది. కాబట్టి 10 హెచ్.పి.కి యూనిట సిస్టమ్ పెడితే చెల్లించడం బాధగా ఉంటుంది. కాబట్టి 10 హెచ్.పి మోటార్స్‌కు మాత్రం స్లాబ్ సిస్టమ్ పెడితే బాగుంటుంది. ఈ విషయం గురించి ఒకసారి ప్రభుత్వం ఆలోచిస్తే బాగుంటుంది. అంతేకాకుండా, వ్యవసాయరంగానికి రాత్రిపూట కరెంట్ ఇచ్చే దానికన్నా, పగలే ఇంకా కొంచెం ఎక్కువ సమయం ఇస్తే బాగుంటుందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అనంతపురం జీల్లాను డ్రాట్ ప్రోన్ ఏరియాగా గుర్తించి, విద్యుచ్ఛక్తి రంగంలో కొద్దిగా రాయితీ ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

9.00 గం. శ్రీ ఎన్. స్వామిదాస్ (తిరువూరు):- మేడమ్ స్పీకర్, భారీ, చిన్న నీటిపారుదల, పర్యావరణ పద్దుల మీద ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ను నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. అయితే అధ్యక్షా, కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

రాష్ట్రంలో ఈనాడు ఉన్నటువంటి ప్రాజెక్టులు, వాటి క్రింద ఉండే ఆయకట్టు ప్రాంతాలు పూర్తిగా అభివృద్ధి చెందలేదు. స్థిరీకరించబడిన ఆయకట్టు గురించి కొద్దిగా ఆలోచించవలసిన అవసరం ఉంది. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌లోని మూడవ జోన్‌లో ఉండే చివరి భూములకు ఇంతవరకు నీళ్లు అందని పరిస్థితి ఉంది. ఉదాహరణకు ఒకటి చెపుతాను నా నియోజకవర్గమ్మైన తిరువూరులోని వేంపాడు మేజర్ శాంక్షన్ చేసి, 15, 20 సంవత్సరాలు అయినప్పటికీ, ఇంతవరకు కన్‌స్ట్రక్షన్ పూర్తి కాని పరిస్థితి ఉన్నది. నాలుగు కిలోమీటర్ల రీచ్ కూడ పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టు వల్ల 40 వేల ఎకరాలకు సాగు నీరు అందే పరిస్థితి ఉన్నప్పటికీ, ఇంతవరకూ నిర్మక్ష్యం చేయబడుతున్నది. చిన్న నీటిపారుదలకు సంబంధించి, మాస్టర్, మెట్ట ప్రాంతాల్లో ఉండే చెరువుల్లోని పూడికను 20 సంవత్సరాల నుండి తీయకపోవడం వల్ల నీరు నిలువ సామర్థ్యం తగ్గిపోయి, గ్రౌండ్ వాటర్ లెవెల్ కూడ తగ్గిపోయే పరిస్థితి వచ్చింది. దాని వల్ల మెట్టప్రాంతాల్లో వెల్ఫేర్ మెజర్స్‌ను పర్యవేక్షించే బి.సి., ఎస్.సి. కార్పొరేషన్స్‌కు సంబంధించిన బావుల్లో నీరు లేక నిరుపయోగంగా పడిఉన్నాయి. ఒక్క తిరువూరు నియోజకవర్గంలోనే అటువంటి బావులు దాదాపు 500 వరకు ఉన్నాయి. పేపర్లో మాత్రం షెడ్యూల్డ్ కులాల వారికి, షెడ్యూల్డ్ జాతుల వారికి బావులు త్రవ్వుకోవడానికి రుణాలు మంజూరు చేస్తున్నాం, సేద్యపు నీరు, సాగు నీరు ఇస్తున్నాం అవి గత ప్రభుత్వాలు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమయ్యాయి కానీ, విడానికి ఆచరణలో అవి బూడిదలో పోసిన పన్నీరులా

తయారయ్యాయి. ఈ వాస్తవ పరిస్థితుల్ని మనం ఇప్పటికే సరిదిద్దుకోకపోతే ఉపయోగం లేదు. పర్ఫస్ సర్వే కాకుండా, డబ్బులు వెచ్చిస్తున్నామనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించుకోవాలి. సక్రమంగా ఉపయోగపడే రీతిలో ప్రభుత్వం నిధులు ఉపయోగించాలి. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన జవహర్‌రోజ్‌గార్ యోజన క్రింద తీసుకొన్న బోర్లు మిలియన్ వెల్స్ స్కీముల యొక్క పర్ఫస్ సర్వే కాకుండా, మెట్ట ప్రాంతాల్లో సిరుపయోగంగా ఉన్నాయి. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల మేరకు, 36 అడుగుల మాత్రమే త్రవ్వాలి. దానికి 36 వేల రూ.లు మాత్రమే ఇస్తామని చెప్పడం వల్ల వీకర్ సెక్షన్స్ వాటిని ఉపయోగించుకోలేకపోతున్నారు. బావులకు కరెంట్ లైన్స్ ఇచ్చారు. అయితే బావుల్లో నీరు లేదు. అటువంటివి ఒకటి కాదు, రెండు కాదు కొన్ని వందల బావులు ఆ విధంగా ఉన్నాయి. గత ప్రభుత్వం వాటిని గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. వాటన్నింటికి తిరిగి కరెంట్ లైన్స్ ఇచ్చి, నీటి సదుపాయం కల్పించవలసిందిగా కోరుతున్నాను. పేరుకు మాత్రం బావులకు కరెంటు లైన్స్ ఇచ్చామని అధికారులు, రాజకీయ నాయకులు పేపర్లో పెద్ద పెద్ద అడ్వర్టైజ్‌మెంట్స్ ఇచ్చుకున్నారు. కాని పర్ఫస్ సర్వ్ కాలేదు. ఇది వాస్తవం.

ఈ ప్రభుత్వం ఈ సంవత్సరం నెదర్లాండ్స్ ప్రభుత్వ సహాయంతో ఎ.పి. వెల్ ప్రాజెక్టు అనే కొత్త ప్రాజెక్టును వేపట్టింది. 52.12 కోట్ల రూ.ల వ్యయంతో 5400 బోరు బావులు త్రవ్వడం జరుగుతుందని మంత్రిగారు చెప్పడం జరిగింది. కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, ప్రకాశం, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో ఈ పథకాన్ని వేపడుతామంటున్నారు. అదే సందర్భంలో, చిన్న చిన్న చెక్‌డ్యామ్‌ల విషయాన్ని కూడ దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను. ఇప్పటివరకు ఇచ్చిన చెక్‌డ్యామ్స్ యొక్క పర్ఫస్ సర్వ్ అయ్యేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాను. ముందు వీటి విషయం గురించి, ఆలోచించి, ఈ చెక్‌డ్యామ్‌లకు నీరు అందించి, తరువాత వ్రె స్కీమ్‌ను చేపట్టాలని కోరుతున్నాను. అయితే ఎ.పి. వెల్ ప్రాజెక్ట్ వేపట్టినందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను చిన్న నీటిపారుదల శాఖకు ఎన్ని కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో కేటాయించి, రాష్ట్రాన్ని, అభివృద్ధి పథంలో తీసుకొని వెళ్ళేందుకు రైతులకు ఫెసిలిటీస్ కల్పించడంలో ఈ ప్రభుత్వం ముందుకు వస్తునందుకు సంతోషిస్తూ, అభినందిస్తున్నాను.

నేను చెప్పిన విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని, వీకర్ సెక్షన్స్‌కు ఎక్కువ ఫెసిలిటీస్ కల్పించి, వాళ్ల బోర్లకు, బావులకు, విద్యుత్ కనెక్షన్స్ ఇప్పించి, తద్వారా నీళ్లు ఇప్పించి, రైతుల్ని ఆదుకోవలసిందిగా కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్.వి. చిన అప్పలనాయుడు (బొబ్బిలి):- అధ్యక్షా, భారీ, మధ్యతరహా, చిన్ననీటిపారుదల రంగాల పద్దులపైన, అదేవిధంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంట్ పద్దుల పైన ప్రవేశపెట్టిన పద్దులను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. అదేవిధంగా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన. (ఐదవరోజు)

రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాల్లో విజయనగరం జిల్లా ఒకటి. 1973లోనో, 1976 లోనో, మూడు మీడియమ్ ప్రాజెక్టులకు శంఖుస్థాపన చేయడం జరిగింది. 1976లో ఝుంజావతి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి, దాదాపు 20 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి, మూడుచంతుల పని పూర్తి చేశారు. అయితే ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న స్వల్ప వివాదం వల్ల మిగతా పని పూర్తి కావడంలేదు. దాదాపు 20 సంవత్సరాల నుండి ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం, అదేవిధంగా అటు ఒరిస్సా, ఇటు కేంద్రాన్ని ఒకేసారి పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఈ సమస్యను పరిష్కరించకుండా శ్వేతాంగానికి తీరని నష్టం కల్గించారు. 961 ఎకరాలకు సంబంధించి ఈ వివాదం పరిష్కారం కాకుండా ఉన్నందువల్ల ఈ ప్రాజెక్టు నిరుపయోగంగా పడిఉంది. 1994 డిసెంబర్‌లోని అప్పటి ముఖ్యమంత్రి ఒరిస్సా ముఖ్యమంత్రితో చర్చలు జరిపి, పరిష్కారం చేసేందుకు ప్రయత్నం చేయడం జరిగింది.

9.10 రూ. కాని ఈనాటివరకూ దానికి ఏరకమైన పరిష్కారమూ లేదు. 6 నెలల లోపులో దీనిని సెటిల్ చేస్తామని ఉభయ ముఖ్యమంత్రులూ నిర్ణయానికి రావడం జరిగింది. కాని 20 ఏళ్ళు అయినప్పటికీ పరిష్కారం కాలేదు. కాని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి దృష్టిలో రూ. 3 కోట్ల ఖర్చు చేసి రింగ్ బండ్ వేస్తే, 12 వేల ఎకరాలకు నీరు యివ్వడానికి అవకాశం వుంటుందని వుంది. వర్షాధార భూములవి. మంత్రిగారు శ్రద్ధగా దీనికి సమాధానం యివ్వాలని కోరుతున్నాను. వెంగళరాయసాగరు ప్రాజెక్టుకు 1976లో శంకుస్థాపన జరిగినా యింకా పూర్తి కాకుండా 15 వేల ఎకరాల వరకూ వాడుకోవడం జరుగుతోంది. గత సంవత్సరం ఆర్థిక శాఖమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారు నాబార్డు నిధులు కేటాయింపు చేసి, 1997 నాటికి దానిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పనులు జరుగుతున్నాయి. ఈ లక్ష్యం ప్రకారం ఆ నీటిని పూర్తిగా వాడుకునే విధంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అండ్ర ప్రాజెక్టుకి కొన్ని సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి వదలిపెట్టడం జరిగింది. అశోక గజపతిరాజుగారు చంద్రబాబువాయుడుగారు శ్రద్ధ తీసుకుని వాబార్డు నిధుల నుంచి పొందుపరచడం జరిగింది. ఆ లక్ష్యం పూర్తి చేయాలని మనవిచేస్తున్నాను. మైనర్ ఇరిగేషను పెర్కొలేషను ట్యాంక్సు మా జిల్లాలో అధికంగా వున్నాయి. కొన్ని ఏళ్ళుగా పనులు లేకుండా కాంట్రాక్టర్లకు మాత్రమే ఉపయోగపడే విధంగా 20 లేక 25 రూ.ల పనులు జరుగుతున్నాయి. శ్యాండర్సు అయిన పనులు జరిపించాలని కోరుతున్నాను. మొన్న బడ్జెటులో చెరువులు ఎన్ని తేగలిగితే అన్ని తెప్పి, శ్యాండర్సు పనులు చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాం. మా జిల్లాలో 1993 నుంచి కండక్టర్సు లేక పోల్సు పీకివేసి, వాల గ్రామాలకు, కాలనీలకు, వ్యవసాయ పంపుసెట్లకు, వీధిలైట్లకు పవర్ అందని పరిస్థితి వుంది. అనేక పర్యాయాలు ఛైర్మన్‌గారికి తెలియజేయడం జరిగింది. కండక్టర్సు సప్లయి చేయించి, నిలిపివేసిన పోల్సును సప్లయి చేయాలని, మంజూరు చేసిన సబ్ స్టేషన్సును పూర్తి చేయాలని కోరుతూన్నాను.

శ్రీ వై. ఎల్లారెడ్డి (మక్తల్):- అధ్యక్షా, మా మహబూబునగరు జిల్లా కరువు జిల్లా. తెలుగుదేశం గవర్నమెంటు అధికారంలోకి వచ్చేక అవసరమైన నిధులు కేటాయిస్తూ, జూరాల ప్రాజెక్టును గౌరవముఖ్యమంత్రిగారు జాతికి అంకితం చేశారు త్వరితగతిన దానిని పూర్తి చేయడానికి రూ. 25 కోట్లు ఈ బడ్జెటులో కేటాయించినా సరిపోవడం లేదు. దానిని యింకా పెంచాలి. నా మక్తల్ నియోజకవర్గంలోనే కృష్ణానది ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశిస్తోంది. భీమా నది కూడా కృష్ణానదిలో కలుస్తున్నది మా మక్తల్‌లోనే. కాని జూరాల నుంచి ఒక్క ఎకరానికి కూడా నీరు నా నియోజకవర్గంలో పారడం లేదు. భీమా ప్రాజెక్టు రావలసిన అవసరం ఎంతైనా వుంది. ముఖ్యమంత్రిగారు శ్రద్ధ వహించి, కృష్ణా డెల్టా మోడర్నయిజేషను చేయడం వల్ల వచ్చే 20 టిఎంసి వాటా నీరు కేటాయింపు చేసి సి.డబ్ల్యు.సి. ద్వారా క్లియరెన్సు తీసుకురావడంలో సఫలమైనందుకు వారికి నా ధన్యవాదాలు. ఈ బడ్జెటులో భీమా ప్రాజెక్టుకి రూ. 10 లక్షలు కేటాయించారు. కాని దానికి రూ. 740 కోట్లు అవసరం. భీమా ప్రాజెక్టులో అంతర్భాగంగా సంగంబండ ప్రాజెక్టు వుంది. ఆ ఆనకట్ట నిర్మాణం చేయాలి. గత డిసెంబరులో ముఖ్యమంత్రిగారు, మేజర్ ఇరిగేషను మంత్రి శివప్రసాదరావుగారు వచ్చి దానికి శంకుస్థాపన చేయడం జరిగింది. అయితే సంగంబండ ప్రాజెక్టు పెట్టినట్లయితే నా నియోజకవర్గంలో 16 వేల ఎకరాలకు నీరు వస్తుంది. రేపు రాబోయే భీమా ప్రాజెక్టు అదే రిజర్వాయరులోకి వస్తుంది కాబట్టి 3 సం.ల కాలంలో దానిని కంప్లీట్ చేయవచ్చునని, అందుకు దాదాపు రూ. 20 కోట్లు అయినా కేటాయించాలని, కేటాయించి ప్రారంభించాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో 4 లిఫ్టు ఇరిగేషను స్కీమ్సు ఉన్నాయి. అందులో అన్నీ కూడా బంద్ అయి నడవడం లేదు. ఒకటి మాత్రం గత నెలలోనే కరెంటు డిస్కనెక్టు చేయడం వల్ల ఆగిపోయింది. మిగతా 3 లిఫ్టు ఇరిగేషను స్కీమ్సు కూడా కరెంటు లేని కారణం గానే మూతబడ్డాయి. కృష్ణా నదిలో నీరుంది. అయినప్పటికీ ఎల్.ఐ.స్కీములను ఉపయోగించలేకపోతున్నారు. ఈ స్కీములను రైతులకు హేండోవర్ చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికుంది. చిన్న చిన్న ఎల్.ఐ.లను మాత్రం రైతులకు యివ్వండి. పెద్దవి వారికి యివ్వాలంటే యిబ్బంది వుంది. ఎల్.ఐ. లకు హెచ్.టి. ఛార్జి చేస్తున్నారు. ఎల్.టి. చేస్తే రైతులకు ఊరట కలుగుతుంది. అంతేకాకుండా 3 హెచ్పి, 5 హెచ్పిలకు శ్లాబ్ రేట్లు యిస్తున్నాము. ఎల్.ఐ. ద్వారా 20-30 కుటుంబాలు కూడా నీళ్లు తీసుకుంటున్నారు. కనుక న్యాయంగా అందరికి ఎల్.టి. రేటుగా పరిగణించాలి. అపుడు న్యాయం జరుగుతుంది. కాబట్టి ఎల్.టి.గా కన్వర్టు చేయాలి. పెద్ద స్కీమ్సును పూర్తి చేయాలి. 2వ స్టేజిలో చేయాల్సినవి పూర్తి కాలేదు. 10 - 12 సంవత్సరాల లెఫ్ గల మోటార్లు పనిచేయడం లేదు. ఈ పరిస్థితులలో రైతులకు యిబ్బంది కలుగుతోంది. కాల్వల లైనింగు గాని, స్కీము పూర్తి చేయడం గాని, లెఫ్ పూర్తి అయిన మోటర్ల స్థానంలో కొత్త మోటార్లను యివ్వడం గాని ఎల్.టి.లో నడిచేవి యిచ్చి రైతులను ఆదుకోవాలి. చిన్న ఎల్.ఐ. స్కీములను మాత్రమే రైతులకు యివ్వాలి. పెద్దవి ఐ.డి.సి. ద్వారా మెయిన్‌టెయిన్ చేయాలి. ఎలక్ట్రిసిటీ విషయానికొస్తే 9 గంటలపాటు పూర్తిగా మా ప్రాంతంలో సప్లయి కావడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్లు విపరీతంగా కాలిపోతున్నాయి. సబ్‌స్టేషన్లలో స్పేరులైన్మెన్ కూడా లేరు. సీజన్లోయ స్థితిలో పరిస్థితి వుంది.

మంత్రిగారు దీనిని దృష్టిలో ఉంచుకోవాలి· అనఫీషియల్ కనెక్షన్లు హౌస్·పి·కి రూ· 2000 వరకూ కట్టాలని అన్నారు· రూ· 2000 చాలా ఎక్కువ· రూ· 500 (అయిదు వందలు) చేస్తే రైతులు వాళ్లంతట వాళ్లే ముందుకొచ్చి కడతారు· బోర్డుకి లాభం వస్తుంది· లేకపోతే అలా అనఫిషీయల్‌గానే పెట్టుకుంటారు· మాది పెనుకబడిన ప్రాంతం· అందువల్ల ఎవరూ ముందుకు రారు·

9·20 వెంటనే రైతులు ముందుకు వచ్చి తప్పకుండా అవకాశాన్ని వినియోగించుకొంటారు· రా· నేను కోరేది ఏమంటే దానిని తగ్గించమని విజ్ఞప్తి చేస్తున్నాను· ఇంకా చాలా మాట్లాడవలసి ఉంది· గౌరవ సభ్యులు చాలా కొందరపడుతున్నారు· మీరు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినా వారు మాట్లాడనీయడంలేదు· మీరు ఈ అవకాశం ఇచ్చినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను·

ఛైర్ పర్సన్:– సభ రేపు అనగా 12·9·96 ఉదయం గం· 8·30లకు సమావేశ మగుటకుగాను వాయిదా వేస్తున్నాను·

(సభ తిరిగి 12·9·96 ఉదయం గం· 8·30 లకు సమావేశమగుటకుగాను రాత్రి గం· 9·21 లకు వాయిదా పడినది)

పేజీ.నెం.

1996–97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన: .. 183

1. అభ్యర్థన నెం. XXXVIII – చిన్నతరహా నీటిపారుదల

2. అభ్యర్థన నెం. XXXIX – విద్యుచ్ఛక్తి అభివృద్ధి

3. అభ్యర్థన నెం. XLV – శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం

4. అభ్యర్థన నెం. XXXVII – నీటిపారుదల (చర్చ కొనసాగుతున్నది)